# నిషాంధర .... ధుంధర 12.02.2026

1.**సాయంత్రమను రెండో రోజు.. విడిచిన చెప్పులు**

**( చీకటి పడడానికి ముందు ...)**

**Loneliness … supressed sounds … compared to other life's .. her silent sleep .. final verdict … synopsis of dream terminals … destiny against dramatical life …**

కలుషిత విశ్వ ధుని ... శరీర నిప్పోడీలు ... నిష్కర్షిక ఆది శాపన

రాపిడి ముఖాల జోలె.. తలలో కంటి శూన్యం .. మోసిన కాటుక పంటల నీరు

స్థాపిత నిరోధ .. కదిలే నిర్ఝర సిగ్గు.. తనలో నేననే నల్ల మాను.

కంటి పాతర .. శ్రమాయ జిలీన మెరుగు.. తోడు పడిన నొప్పిలి ..

గస తర్ఝర .. రెండు గడపల నీరు .. ఆవిరి పోలిమి ...

అరళ స్తవ్య ... సన్నని గాటు .. ఏడు వారాల తపస్సు

ఎంగిలి గాజులు ... కన్ను పొడిచిన నది..అదో ఛాయాకోళం

శ్రమ తీరకి .. కొండ పండిన సముద్ర ఊళ .. మ్యూట్ ఛాంబర్

మూడు రాత్రుల నవ్వు..పెద్ద కుంకుమల ఆరింద .. జంట తూగన

అవసిత నిద్ర గుండం .. మోసిన చావు తాళ్లు.. సలత నిడివి

గుబురు నిడివి.. అందిపోసుకొన్న నీటి గోడు.. సమర్ప నీలంలో కాచేసిన నాల్కలు

అంత కలిసి చేరలేం.. విడిపోయి బరువెక్కిన కన్ను .. నింపాది మరకలు

శేష తొడుగులు .. నిర్లిప్త మాయక ఋణం.. కలనీరు

అద్దిన శరీర నెలలు.. కథలో మోసిన నడక.. మూడు పగళ్ళ చీకటి

శ్వాస తీరికల అనుభవం.. కథలో నవ్వు .. ఉండిన నీళ్ల కలక

అటు పక్కకి సాగా దీసిన కన్ను..భయాక జీరమాయ నవ్వు.. లస లస

ఆనత జోడింపు..ఊల్కమ సెగ.. ఆ కొసన హెచ్చరిక

ద్రవల రోష్ణమి ...పట్టించుకోని శ్వాస రేవు.. సాధార ప్లోనీత నివార

ఉన్నప్పుడే... మంచు నిగ్గర .. గెడ ఊడిపోయి..

**2.ఒదిగిన హెయన కలలోమన ... తాకిడి**

**( ఆనక కలలోకి చేరగిలబడి....)**

**Dive into dreams .. personal anxiety towards to completeness. denoting factors of dark visuals... white nights ... misty signatures...defects of liquidity breaths..**

స్ఫుశిష్ట కేకల నిడివి.. బ్రహ్మాండ కంటి రుణాలు.. ఆ తలుపుల వెనక చెవుల దుద్దుల నిఖీరా

తోడుకొన్న మాటలు.. దుప్పటి నీడ .. వెన్ను నజ్జు

నియామ ఊరమ మసి.. పొగల నోరు.. చప్పిడి గొంతు

వయస్సు హేళకి .. లోపలి గుబులు పూత .. సాయి ఊడలు

విప శేషన .. మూడు కొండల బరువు.. ఇంకిన గొంతు చెలమలు

ఈసురు గండం .. దొర్లిన కెరటాల కుచ్చు .. హొగరంభన

తెర్లిన సస్త్ర కూడిక .. పూచీల గోడ .. నేల కమురు

గదిలో నాచు శంఖాలు .. నేల రాల్చిన ఉరుము.. హొరూయ వాలు

పచ్చి కొండల జీబురు .. నిరుద్ధ మండల పోరు .. మెదిలిక చిల్లులు

వాన బండలు .. రుణ తోపుల ఎర .. ముప్వర

నాలుగు దిక్కుల జ్వరం.. కంటిలో తెగిన నాలిక .. శిధిల నది

జుత్తు మొవ్వలో రొమ్ము పడకలు.. లోపల ఏదో మారకాల బెదిరింపు.

దుప్పటి కింద మరో శరీరం.. ఉరిమిన గది కలతలు. వదిలేసి వెళ్ళాక...

గొంతు నులిమిన నీటి బండి.. రెప్ప చాలని తలుపు.. ఇక రాదేమో..

చెప్పి తీర్చిన చీకటి ఊటలు.. దర్పరిత .. రుణ పీఠంలో అదే తల

తాపిత నిలకడలో పాత నీరు.. కూల్చిన పడక..నిద్ర కాదనే తాకిడి

శాస్రిత హద్దు... ధూళి కొండల పులుపు.. ఆ రోజు లేదు

మాటల మధ్య గాలినవ్వారు ..నిశిత కూలన..సగం వణుకుల ఊట

**3.ఆయాస్థగయ దండు పోతలు .. మూడు రాత్రుల వీధి**

**(నల్ల మాటలు రాత్రుల్ని ఈడ్చాక ...)**

**Night layers of toughened perceptions... fear souls .. destiny to mirror lands .. cream of dark lane inverted bed rooms ...**

మాటల ఎంగిలి గీటు .. ఎటు పోయి ఎటుగా ... నిర్ధార ఒప్పుకోలు..

ఇసుక ఊళన రుఖ్షః ... కదిలే తేమ లాలీన .. బొడ్డు బొట్టు చీరలు

శిధిల విషణ్ణ .. నాలుగు ముఖాల జడ .. ధూప జీర

గుప్పిన పెదాల మంట .. మూడు కళ్ళ రుణ మోడులు .. స్తనవి

సంభరాల నోటి గంట .. ఉడికిన నిద్ర .. గెంజి పైటలు

నలనేత దుఃఖకి .. కుదురు పట్టిన టాబ్లెట్ .. కిటికీ ఊట

గోటి ఒంపులు.. చూపరి ఋణీయ .. పాతర గవదలు

నెలల సాచి పూతలు .. కళ్ళు చుట్టిన మైల .. నిద్ర జడి

కావెడల ఏటి గట్టు .. స్థిభ్రమ సతాయ .. నిడివి చుట్టిన నిద్ర ఏరులు

కలిసిన తను .. మూడు వరాల గొంతు.. చెంపలకి అద్దిన పాట

ఒడ్డూ పొడుగు లేని వంట గది.. స్వప్నల చప్పుడు.. బూజు పట్టిన నవ్వు

ఒకరిలో ఒకరు.. రెండు కళ్ళ నివాళి.. అపరీత  కూడలి

బోర్లించిన గుడి నాలిక .. మూడు వీధుల ముళ్ళ చేపలు... నానిన కళ్ళు

కల వాల్చిన  మాటల రేవు.. కథలోని గడుసు చూపు ..ముందేం  చెప్పలేదు

ఊసు రాకడలు... ఒళ్ళు పొంగిన దుమ్ము పడవ .. కలలో నోటి జిగురు

తోవల అహలీకం .. పొడుగు  కలల రొద .. గాలింపు చెమట

ఆవల దృష్టి ... నిరోపం కట్టే దుప్పటి గొడవ.. నీరు గిల్లిన నవ్వు

ఎత్తు పోతలు.. నీటి పూతల కన్నెర్ర ...ఆలన కమురు మోత

**4.హద్దు పట్టిన సెగల జోడి.. తల జాడింపుల మెరుగు...నీటి పొగలు**

**( చితి కుండలు కాళ్ళ కింద గుచ్చుకొన్నాక ...)**

**Death .. page of dark ends. she herself define the beath ...gathering of frictional voices ... dream clusters to elevate the body .. final sentences of fear circles...**

పరారలీత హద్దుల కౌగిలీమన ... నిరోధ దేహ జిలుగు.. మాసిన నాలికల కలుగు

విన్మయ ద్రోహకి .. చేదు స్థలమ .. గుడి మేటలు

నసిగిన కూర్పు ... ఉండి - పొమ్మని.. కల నరాల మడి

బొమ్మ సెల ... ఆరడి నిఖావి .. ఐదు వేళ్ళ కలాటం

స్వరుగ్ధ ఆశ్ర కైపు.. కొండ చివర చెట్టు.. కొసల అర్థమ

దులిపిన మంచు మెడ .. నేసిన తేనె జల్లు.. స్నాన ఊళకి

ముసిరిన ఎండ లోతులు.. గజ్జెల పురుడు.. సాగిన ఋణం

ఏరువాకల రధం .. కలిపిన అన్నం .. పెరుగు కుండ

అంపక జాడీలు .. లోపల కలిసిన నవ్వు.. చిలికిన నేరం

కదిలే  నిద్ర గున్నం .. ఒడుల గట్టు ..మసిలిన గది కంకులు

బటన్ తీసిన ఏడుపు.. కలలో నీరు .. సాగిన వెక్కిళ్లు

ఈడ్చిన నెలల రంకె .. ఉండ కట్టిన గొంతు.. చెమట అలమట

కాల్చిన భోగ ముడులు.. పేర్చిన బరువు కెరటాలు.. నింపిన గట్లు

హోరు పట్టిన కాల్వుల పొగరు... శ్వాస నివ్వెర .. లోపల పొగ

కీడు మోసిన పల్లకీ .. గోకిన కొండలు. అక్కడ చెదర లేదు.

సమ ధీస్మాన .. నెగడు ఊపు .. లాగిన నిర్లక్ష్య అద్దాల పటం

అమాంత గేలం.. మూత పెట్టిన కంటి కబురు..మోస తీరులు

కలస్థిత పునః .. వీస్లీత నిహీల .. కదిలే సన్న గొంతులు

## నిషాంధర .... ధుంధర

ఒకే ప్రవేశం.. చిత్రమతి..చేదు నిద్రలో ఊడిపోయిన కన్ను.. అర్థం ప్రస్తావించిన పేటికలోంచి మాటలు.. దుఃఖ సాంబ్రాణీని వెలిగించిన ఇంటిలో తాగి రాలిన చావు.

అపార్థాల ఛాయకి తొడిగిన దేహాల ద్రవ భూమి.. సకిలించిన కొండ గిట్టలు ....

శ్వాస డప్పు పై నడుస్తున్న వెక్కిళ్లు.. తొడుక్కొని వెళ్లిన చీకటి ... సమాలోహక గర్జన

అర్థాన్ని కొరుక్కుతింటూ.. పేటిక నిండుగా గాలి ఖాళీలు.. నిధి ఎండల ఒడుపు .. విరళమ కూపం

భయం పర్చడానికి వెనక ఎవరూ లేరు.. తలుపులని దాటి పిలవలేని మసక కీడు..

సరిచెయ్యని శరీరం నదిలోకి చేరి కంగారు పడుతూ... వాన పిడుగులు.. రొప్పిన జడుపు

ఆ పెద్ద మైదానంలో దేహం పట్టుతప్పిన స్పృహని ఎవరూ చూడలేదు.అలమిత సగం...

సమయ విందుకి .. అన్నీ వదిలిన నిద్రతో రమ్మని ... ఎవరో చెప్పి వెళ్లడం గుర్తుకి వస్తున్నా .. వాళ్ళ ముఖమూ.. పేరూ జ్ఞప్తిలో లేదు.. దీనిని ఎవరూ వద్దనలేదు . పొసిగిన నుదిటి శిఖరత

చెప్పి చూస్తామని.. కుదిరితే గుండ్రనై ఆందోళనకి ఎర్రబారిన కన్నుని అప్పగించి..కక్ష్య సన్నని గోషమి ...

హద్దుని మోస్తామని.. ఎవరూ అనుకోని .. నిరాశక్త యుద్ధ తిరుగుడు గండం దాటి.. రుణ పూర్ణిక

నటించి తప్పుకోలేని.. వరుస నిందలు .. కౌగిలి నిండిన రాట్నాలతో వడికి ...

మెత్తని చావు ఒడి పీల్చిన చీకటి .. గాలికి రెండో అనుసంధాన మైలని తొడిగి.. ఎక్కడా లేని నిద్ర వాకిలి బరువుని కట్టుకొన్న అలముడు రూక్షతన... నిషాం**ధర**

సరీక్ష తెలియని స్థిమిత పోతల కొలుముడులో ఊగిన నిరగ్రహతని తట్టుకోలేని క్రియలు..

............................

కలవలించుకొన్నాం ...మాటని జాడగా దువ్వి.. కలని పట్టుకొని అక్కడ శూన్యంలో కట్టిన మర్రి చెట్టుని కూల్చేసారు.. నిషావి తిరుగుడు గంటలు..

భయమని చేరదీసుకొన్న మృత్యు క్షేత్రంలో పడి .. తలకిందులు చేసిన వణుకు కింద ... అదే దేహం .. నన్నుని పరాయిగా చేసి స్నానం చేస్తూ..

తేరుకోలేని నిబద్ధ శత్రు స్థాపన మోసుకు తెచ్చిన కిటికీలు.. రొప్పిన గడువు..

వివర్ణ తెలియని పాటకి పునాదిని కడిగిన కొసలని పిండి.. దుఃఖపు ఏడూ సానులయలు వదిలేసిన పెద్ద విడిదిలో... తాపత్రయ సర్ధన రంగు.. వెలిసిన చీకటికి ఆవరించిన కథ...

ఎవరూ ఉండిపోరు.. వచ్చి కలవరు. నిర్లిమాల గతి కక్ష్యకి జోడించిన కాపలా...

నిద్రకి చేర్చిన కలతని నానబెట్టి .. అక్కడే పాతేసిన ధుంధరతో నొప్పిని వెచ్చ చేసుకొని ..

ఝామునే దిద్దుకొంటారు.... సమ శిక్షల నిలకడ

ఏదీ వదిలిపోవడానికి లేని శత్రు ఊడలు అల్లుకున్న ఆ పెద్ద గదిలో .. ఇంకా తను ఉండిపోయిన ఆవిరి మడుగులో చీకటి అసహన కూర్పు..

........................

సమస్థయాలని అలుముకున్న నిండు జాడల కంటి రోషపు పునాది..

కాపాడి పోయిన రెండు చీకటి నివేశ ముఖాలపైనా .. ఉండిపోయిన నడకతో.. కదిలిన దీక్షిత కునుకుని దాటుకొని... స్వేద ఉలి కూతలు .. జోజుల మార్పిడిలో ఆమె చల్లని చేతివేళ్ళు..

నిద్ర ధరించిన చీకటి కేక పెట్టినపుడు.. రెండో దేహం కనిపించిన వణుకుతో.. ఇంకా ఉన్నానా అనుకున్నప్పుడు .. మోగిన మొబైల్

నల్లబారిన ఇంటి గోడలు .. నిద్ర తాగిన చెమట ద్రోణుల్లో తడిచిన ఖాళీ తలుపుల ఇంటిలో .. ఇంకేం కనిపించని ఆవిరి మండలం..

తను అటు జరిగి.. వింటావా? అని ఏడ్చి .... పాటని దాచిన వానకై .. washroom లోకి వెళ్లి ...ఇంకా రాకుండానే.. రుణ వికర్ష గాజుల చెట్టు...

పెద్ధ నల్లని చేతుల దోసిలి మింగేసిన కునుకు.. కట్టడి చేయని నిందలు గొడుగు చిరిగి...

కుమిలిన చీకటిలో పొదిగిన శ్వాస ... జంట పరిధులు .. మంద గతులు ... చెక్కేసి పోయిన అడుగులు.. చీకటి విప్పిన నసుగుడు కన్ను.. చూపు చేర్చిన మాట వెనుక కథలు..

...................................

నాపై కథలు.. తొలచిన గుమ్మాలతో కదిలే భయం కావలించుకొన్న ఆ కాస్త దూరంలోనూ..

.చెదిరిన నిద్రిత గ్రహణ శరణుని మోసుకొని.. నీటి విరుగుడు కక్షల్లో తేలియాడే రుద్ధిన కంటి శంఖాల తోపు..

నిర్ఘణ గ్రహణ ముఖాలతో తప్పిజారిన కలలు...విర్భశూల .. మన్నింపుల చావు ఊడలు..

భాహల ధ్యాన కత్తిరించిన రెప్ప పైన కలని తుడిచిన వానపట్టు

సంధి చేసుకొన్నఒద్ధికగా... అద్దుకొన్న కంటి వాలులో పడిపోయిన నడకలని ... తిరగబడిన ముఖాలని సమయాలతో పోసుకున్న అద్ధకపు నిందలు..

మృత్యు సాధ్యాలపై.. పరిమళ స్థితిని రుద్దుకొన్న చీకటికి రెండో వైపు కుమిలిన గండాలని...

నొక్కుకు పోయిన పగటికి ... విందోలాయ మట్టి ఊటలని తోడుకొని ..

పీల్చిన వెదురు చీకటి చుట్టి గొంతు పట్టుకొన్న అసహన నుదిటి పోటు...

.................................

సాధ్య నిగ్రహ తీరిక సర్దిన గ్రహణిత ముఖాలని .. భయం కమ్మిన చోటిలోంచి అద్ధి తీసి ... నిరస్థిత ఆనువాలులో పడి కొట్టుకుపోయే .. నిద్ర పూడికలు...

విశ్వ నిహమరితం .. జడ విప్పిన చెట్టులోని చప్పుడు పండిన ఊపు...మగ్గిన దేహ కథల సల్లేర

నేను ఉన్నచోటే సర్దుకొని కదలని మోడుని తవ్వి .. తీసేసిన మాటతో.. మైందుల ఊబి

దృష్టిని అరగదీసి.. దుఃఖ నిడువుల ద్రవ నిరుత్తర కథ.. భయ వారధి..

అక్కడ మాట చుట్టూ కూర్చుని మంట కాగినవారు కనిపించరు.

సంధి నిమ్నోన్న పూర్తి చెయ్యని గతి రవ్వల స్తూపం మోసి తెచ్చిన గది...

అన్నీ మూలల నేనే ...కాగిన చీకటి నిలువు గోతిలో దిగబడి ఏడుస్తూ

రెండో శరీర నిధి జావగారి.. గాలి సరుగుడుల ఊపు మధ్య మండుతూ.. తననే చూస్తుంది..

ఇల్లు అప్పటికే తన పని ఐపోయినట్లుగా .. చేతులు దులుపుకొని... కుండని వదిలి ...

## 1.సాయంత్రమను రెండో రోజు.. విడిచిన చెప్పులు

**( చీకటి పడడానికి ముందు ...)**

**Loneliness ... supressed sounds ... compared to other life's .. her silent sleep .. final verdict ... synopsis of dream terminals ... destiny against dramatical life ...**

ప్రార్థన తోడుకొన్న స్మశాన వాటిక పక్కగా .. ఉండీ లేకపోయిన మెళుకువలని దాటి .. మట్టి పోసుకున్న దుప్పట్ల మధ్యలో.. పాచి పట్టిన చూపు నిడివి..

కనపడనది .. కనపడి ఉండిపోయినది.. తెలుస్తున్నదీ .. తెలియక ఆగిపోయినదీ ...

కుప్ప పోసిన అనుమానాల నిందలు... కౌగిలి కాల్చిన హెచ్చరికని వదిలి.. హెలాంజ

ఒగర్చిన దేహ నికరణ .. నడిచిన చెప్పులకి చప్పుడు ఎందుకు లేదని తీసి చూసినపుడు.. అన్నీ తప్పిపోతాయి.. అదే ఊరు ఇక మరి దొరకదు.. కలుష ఊరణ

ఇక్కడే కదా? ఎప్పుడంటే అప్పుడే రావొచ్చంటాడు మావయ్య ?... వెన్నునింద

కానీ ఆయనే ఇల్లు వదిలి ఏటో వెళ్లిపోయాడని తెలిసి... నిషితోరణ నిసనిసలు

దుఃఖాల సంధి నాదపు కునుకుని తుడిచిన అద్దాలతో పోసుకున్న వాన కుంపటి వెలిగి..

మసి కారుతున్న ఇంటిలో.. బియ్యం నల్లబారి ఉడుకుతూ.. గోడలు చిన్నగా వణుకుతున్నప్పుడు..శత్రువు ఇచ్చి వెళ్లిన వెదురుబొంగుల సంచీ నుంచి పాము బయటకి వెళ్ళిపోతూ.. ధ్వని కోరల ఏకైక బిక్ష పాత్రలో విషపు భరణే ఉందని...

నేనిప్పుడు .. ఏం కట్టుకొన్న ఇంకంతే .. అని ఏడుస్తూ... ఊళదీన

**.........................**

చెప్పిపోయిన శాసిత కలల మధ్య ఇరుక్కుపోయిన చీకటిని తాగి ... వణికే నిద్ర గుర్తుల కొండని పట్టుకొని .. రుణ కలతలని కూడదీసుకొన్న చిత్రాలని తుడుచుకొంటూ.. పర నిశీథ....

పేరుకు పోయిన శిధిల ముఖాలని పారబోసి.. చెప్పుకు తిరిగే గొంతులోని గాలిని పీల్చి.. రుద్దేసుకొన్న కథలని వద్దని... కలిపి చుట్టిన చావు గాటులోంచి మట్టి రాలుతూ ...

రాత్రికి రాత్రే .. ఓ కొత్త దేహం తన లోపలి దూరిపోయినట్లు.. ఓ సాయంత్ర వర్తన కుదిరిన చూపుని కాల్చుకొంటూ... పక్కగా ఉండిపోయిన నడకని నానబెట్టి ...

కుదురులేని మత్తు జడలని విప్పుకొని.. కదిలే గట్టుపై కూలిన నడకల వృత్తాలు..

వికర్ష తడికి చేర్చిన కుదుపుకి పోసుకున్న ఊరటలోని వీధుల దీపం కింద దొరికిన పెట్టె

పొగరుగా కలిపి నెట్టుకొన్న పెదాలని దట్టించి .. కాచి పోసిన కునుకుతో దుప్పటి .. ఉన్నట్టుండి కదిలినట్లు... గోడ  పొగలని వదులుతున్నట్లు..

కొంచెం అలా జరిగిపోవడాన్ని ఎవరూ ఒప్పుకోలేదని.. శ్వాస నిర్జన శపథ కూర్పుని పట్టుకొని.. గస పోసిన గొంతు నీరుని తాగిన ఆ మాట .. గోడపై చెక్కే ఉంది.. సమాధని ..

అంతా మాట బిగించిన కన్నుకి .. రెండో దీపం పెట్టిన బొట్టుగా తుడిచి.. కసి రాకలు..

**.......................**

కప్పి కాపాడడానికి లేని నిరోధ పూడికలు సర్దుడిని తోసివేస్తూ.. కదిలే దేహ చలన పూర్ణతని కొట్టి .. తెగిన దూరంలోని కాస్త చలి ముంతలు ఎత్తిన గోడలతో... విలవిలల తాపకం..

అప్పటి వరకు అందరూ ఉండి .. ఖాళీ చేసిన వీధిలో పాముల గుట్ట..

చేదు మందుల సంచీని దులిపినపుడు .. గొంతులో మోగిన సర్దుబాటుల కీడుని వదిలి.. ఉనికి జారాలు తుడిచినా పెద్ద కళ్ళ నిడువు.. సాయరం

ఆమె ఎదురుగా కూర్చొని.. ఫ్రేమ్ కట్టిన చావుల గదిని సాగదీసి.. సాయంత్రమను రెండో రోజు.. వచ్చేసిందిగా అన్నప్పుడు.. బుడగ మొండాలు

దూరంగా విడిచిన చెప్పులు.. ఆరవేసిన టవల్ ... మడత పెట్టిన దుప్పటిలో చెమట వాసన..మరో గుప్పిన వాసనతో నిన్ననే కుండీలో పాతిన మొక్క... మట్టి గోళ్లు

అద్దంలోంచి నా మీదుగా కదులుతున్నాడు.. పీల్చిన నలత ..

వర్షం సగం చేసిన సిగ్గుని కాల్చి రెండో భుజం నొక్కుకొంటున్నాడు... వెన్ను చీడలు

ఇగిరిపోయిన దేహ సద్గుణ ధరల్ని కాదని.. వేరు చేసిన మాటల దూరంలో ... విషావి పుట్టగొడుగులు

.........................

కాదన్నప్పుడు పూడుకు పోయిన మంత్రాల నడక.. దిగమోతలు.. ధ్యాన విహీలమాలు

కాల్చి చెప్పుకొన్న తల బరువుతో.. హెచ్చరికని వదిలిపెట్టి.. అద్దిన కథల ఊరింపుని జోడించి..

కూర్పు విందులు .. కుట్ర మాత్రమే? ఎందుకు మళ్ళీ మళ్ళీ నమ్ముతావని నిలదీస్తూ..

పట్టూ .. పొడుగుల్లో .. నీరు తీసిన డేగ చూపుల దేహ నిపత్తుల పక్కగా ..

వణుకు బుట్టలో పాము ఉందనే చెప్పి వెళ్ళిపోతారు..... వాన పొదుగు దోసిలి పుండు

అటు కదలడానికి లేక ... ఇటు గోడకి బిగించిన అద్దంలోకి వెళ్ళిపోయాక .. దిష్టి మోతలు.

కలతో పొక్కిపోయిన శరీరం.. గాలి పట్టిన తిట్లని తాగి .. నిమ్మగిల్లిన ససర .. నసజీరలు..

కాల్చిన పళ్లెంలో వడ్డించి ... గుక్క పెట్టిన ఇంటిని .. స్నానానికి పంపి .. శరీరంలో చిక్కుకొన్నాం..

ఇది మళ్ళీ మొదలైనప్పుడు .. ఇక ఇటు రావొద్దని తలుపుమూసేస్తారు.

...........................

**కలుషిత విశ్వ ధుని ... శరీర నిప్పోడీలు ... నిష్కర్షిక ఆది శాపన**

సాయోమయ బంధిత చీకటికి చేర్చి పెట్టిన కంటి నలకలని తుడిచి ..

తెంపి పెట్టుకొన్న నిద్ర వాగుల్లో పడి కొట్టుకుపోతున్న చలన హేలత పట్టుకొన్న గొంతులో పడి..

మాదక చిరుగుల్లో పడి .. గాలి నలతల కొప్పుని విడదీసి.. తను అటు తిరిగినప్పుడు ..

కిందికి రాలిపడిన కన్నుని దాటుకొంటూ.. నిష్కర్షిక ఆది శాపన... చిహ్న అవధులు ...

దేహ మాయకి చేర్చిన కేకాని మళ్ళీ విని .. అటు చూసిన కనిపించక ..

నిగూర్పులోని సంధి కణ విచ్చిత్తికి ఊగిపోయిన నడకే నేనా?

ఎటు తిరిగి ఎటు పోయినా ... అటు నించి ఇటుకి చేర్చుకొన్న శూన్య స్నానాలతో ....

పడిపోయిన గదులు... రుణ జతలని పేరుకున్న తలుపులు..

పెదాలతో కుడి పక్కనే ఉండిపోయిన చీకటి నిల్వలు.. ద్రవ దూపులు..

తవ్వి పోయిన కునుకుని చేర్చుకొని.. సాధయ తీర్పులని కట్టి లాగుతూ.. నీరో స్థాపన

.......................

సాయంత్రంలోకి విడిచి పెట్టిన చెప్పుల జతని పలకరిస్తూ... శరీరంలోంచి .. హఠాత్తుగా మొదలయ్యే పొగలు.. కన్నుని గచ్చకాయల పొదలో వదిలి పైకీ .. కిందికీ కదిలే నాలిక ..

మెలిక పడ్డ నుదురు.. ఇంత పొడుగు చెవులు .. వాటితో బయటకెలా...

అద్దం వడపోసిన నోటిని .. పేరుతో చుట్టి.. కథ మిగిలిన ఇంటిలో .. కలుషిత విశ్వ ధుని..

రెండో రోజుకి ఏదీ మారదు.. కొట్టి కొట్టి వెళ్ళిపోయారు.. ఐనా తలుపు విరిగిపోలేదు.

అదే నిర్ణయిస్తారు.. శరీర నిప్పోడీలు అదే కాయం చేస్తాయి..ఇదేంటిరా బాబు ..వాళ్లంతా బొబ్బలే .. ఒకటే వణుకు.. కాఫీ అడిగితే .. సగం కిందే ఒలకబోసి ఇచ్చింది..

ఆ జుత్తు కూడా .. తుమ్మ జిగురు అంటించి పైకి లాగినట్లు నిక్కబొడుచుకొని...

అటు పక్క .. ఇటుపక్క కడిగి పెట్టుకొన్న కొండలూ.. నింపిన మంచు..

వణుకు మోసుకొన్న వీధుల్లో ..తెంచేసిన అరిపాదాల వేడిమి.. తలపిదప రంగులు

కని పెట్టి .. రాలిపోయిన చీకటి విపత్తుకి రెండో కథ తెలియని అనామహాలని తెగ్గోట్టి...

.................

విని పిండేసిన చీకటిని తాకి .. కదిలించే కంటిని ఊపుకొంటూ.. లేవదీసుకొన్న రెప్పని వదులుకొని..

కాల్చి ఉండిపోయిన నడకని లేవదీసుకొని.. కోప్పడే గదులలో కూలి

ధ్వని మండలంలో ఏక చిత్రగతి.. పట్టుతప్పిన నవ్వు.. కప్పి రాల్చిన మంచు.. లోలీమా

రాత్రంతా కాపలానే.. ఎక్కడా తలుపు ఒడిపోతుందని.. సమ్మోయ గధగధ... హెచ్చిపోతలు

లెగిసేసరికి .. పైన ఒక బొక్క .. అందులోంచి ఓ నిచ్చెన .. దానికి వెలుగుతో చుట్టిన మెట్లు

ఎలాగో బయటపడ్డాను.. నిస్త్రతి కడిగిన వాన కప్పులు.. ఎత్తి కట్టిన దుప్పటి....

ఏం కాదులే .. అదీ తనకి అర్థమై.. ఏర్పాటు చేస్తేనేగా .. పైకి వచ్చేసరికి .. ఉడకబెట్టిన చిరగడ దుంపలు.. గిన్నెలో ఇంకా వేడి చల్లారకుండా.. తిని.. నిస్పృహ గడ్డ కట్టిన కునుకుని దులిపి...

ఆ నిచ్చెన పైకి లాక్కొని.. కప్పు నుంచి కిందకి వేసుకొని బయటపడ్డాను..

ఏదో తెలియంది.. పట్టేసిన నిద్ర రాకల చెమట ముంపులు..ఊరుకి తుదీ .. మొదలు తెలియడం లేదు.. ఆ పెద్ధ మర్రి చెట్టుని మాత్రం పట్టుకొని అరిచాను.

నిస్పృహత గమనించే దేహ నిజాన కృతిని పట్టుకోకముందే ...

నువ్వున్నాళ్లకి వచ్చావో తెలుసా? అని.. వాడు.. సందోప కలువల పూడిక

ఒక్క రాత్రే కదాని నేను... సమయ క్షేమన చుట్టుకు పోయిన చలన ధారకి .. పోసిన పగటిని దాటుకొని.. ఉన్నప్పటి చూపుని పట్టుకొని ఊగిన నడకగా... స్వజా నిమ్మెర

వాడు నవ్వి.. కరెక్టుగా పదేళ్లు గడిచిపోయింది.. నీ కుటుంబం అప్పుల పాలై ..

ఇల్లు వదిలిపెట్టి వెళ్లిపోయారు.. ఇప్పుడు నిన్నెవరైనా చూసారో వదలరు..

ఆ పడవ ఎక్కి .. ఆ గడ్డం అలాగే ఉంచుకొని.. ఈ టవల్ ముఖానికి కట్టుకొని పారిపో.. నా మాట విను..

వాళ్ళు నిన్ను కొట్టి చంపేస్తారు.. వెళ్ళిపో.. నది పాకిన శాపాలు కలిసిన ఎండలో పడి .. దిక్కు వదిలి..

అస్థిమిత ధారా గహం .. కంటి చేసుకొన్న చికిత్స.. గొల్లుమని ఏడ్చిన వానల ఒడి..

చెప్పుకొని కూలిపోయిన ఏడు రంగుల మెడ .. కాస్త నీలోమిత చూపుల అండ

సరిగా అనుకోని.. జోడించిన చూపుకి అతుక్కొని.. కదిలిన దేహ ఝురులే మోసి.......

............................

**రాపిడి ముఖాల జోలె.. తలలో కంటి శూన్యం .. మోసిన కాటుక పంటల నీరు**

ఉండిపోయిన నిద్రని అరగదీసి .. కరకుగా చుట్టుకొన్న చూపు గారని ముగ్గుపోసి తుడిచాక..

తను దగ్గిన ధ్వని తప్ప .. అక్కడ తనెందుకు లేదో అర్థం కాలేదు..

కాలేనిదిగా భయమంటే.. అని ఊడలు వణికిపోయేలా నవ్వు.. కాస్త నీటి మేటలు ..

తడి గొంతులో పడ్డ రాతి ఊట.. సమేత నిఖరాలపై కలిపిన జోడు మాటలు..

అక్కడే నీరు పట్టిన పెదాలని తాగి .. మళ్ళీ చెప్పుకు వెళ్లిన కథలో ఉండిపోయి ..నిద్ర ఊతలు

చీకటి కమ్మేసిన చూపుకి వదిలిన కొంగుని పట్టుకొని... రాపిడి ముఖాల జోలె

కలిసి వచ్చినపుడే ... మళ్ళీ చూస్తే కిటికీలోంచి తనే ...

పరుగున వెళ్లినా ... ఫ్రంట్ డోర్ తెరుచుకోలేదు.. శరీరం సరిగా ఉడకనే లేదు..

విపరీతాలు ఎలానూ లేవని ఊరుకోక .. జోడించిన చూపులోని కరకు పూడికని దుళ్లగొట్టి..

నీరు పోసిన కొండలకి .. అమాంత రాజీతంలో ఉండి.. పొడుచుకొచ్చిన గొంతు నరాల మంట ..

..........................

దృష్టి నిర్మయ వెన్నుని సాగదీసి.. కంటికి చేర్చిన చీకటి పెనవేసిన దోసిలిలో ఊడి ...

నింపుకున్న భయ వారధిలో కూలిన కంటి రేవు.. మతి మజ్జెన ... గజ్జెల గుర్రు ..

అక్కడే ఆగి .. వెనక లేని శూన్యం కప్పిన నడకకి .. రేగిన గాలి తుంపల బిగువుని కట్టి..

అరగ దీసిన నిద్ర ఖాళీలని తుడిచి .. ఓపిక లేని నిద్రిత జ్వరం కమ్మేసిన రంగుల గోళం...

పట్టుకొని వదిలేసిన పాదాల గొడుగు .. కార్చిన నీటి బెదురు మాటలు.. కుట్రలు..

సమాహరించిన కళ్ళకి .. నేర్పి దూరమైన చీకటితో నడిచిన కథకి .. భయమూ ఒక ఎంపికని చుట్టిన నీటి గీరల నవ్వు.. కూల్చి కట్టిన ఇంటి పునాదిని మళ్ళీ చేరుకొని.. అక్కడే దేహం రాతిలా గడ్డకట్టడం..

వదిలేయమనడం.. ఉండిపొమ్మని కదలికనే తెలుసుకోవడం.. మసకబారిన నోటిని పిలుపుతో నింపి ఇంటిని తెచ్చుకోవడం .. వెనక్కి .. వెనక్కి.. ఉండిపోలేని మాటకన్నా వెనక్కి..

లేవబోయిన పగటి మెలకువలో పిండుకొన్న రోడ్లు.. అన్నీ అలాగే వెచ్చ జేసుకొన్న దుప్పట్లు..

మోసిన కాటుక పంటల నీరు... ఇక్కడ ఏదీ చెప్పుకోవడానికి మరేమీ మిగుల్చుకోలేదు..

..................

చీకటిని పాతినప్పుడు ... ధూళి పట్టిన కథలని నెట్టుకొని.. తలలో కంటి శూన్యంగా ఆవహించిన అరుపు.. పెద్ద గోడుల నిందని ఉడకబెట్టి .. ఋణం మాసిన నల్ల రేగడి కుండలు..

చీకి పోయిన చీరాల చాటున కదిలే ... నీటి గడువు పాకిన ఝాములో పోసుకున్న కునుకు..

తిరిగి పట్టుకొన్న నిరామ గుండంలో ఊగి .. తెప్పరిల్లిన మత్తు జాడలేని భయ నీరుని జోడించి .. ఊపిరి ఎంగిలి తాగిన చెమటలు పట్టిన గుండంలో తిరుగుతూ.. ఊరిన రాత్రులు.

సరి కానీయని నిద్ర విరుపులు .. లోపల ఉండిపోయిన కాగితపు కన్ను.. ఉప్పు నీటిలో తేలుతున్న చేతివేళ్ళు.. మాట దాచిన సీసాలో పొగ.....

.ఒకే ముఖమూ.. లోపల సర్దుకొన్న విడి విడి గదులని ఏకం చేసిన నటనకి కప్పిన ...

సమయాలతో పూడ్చిన వీధికి రెండో కన్నుకి  కట్టిన మెట్లని సరిచేసాక..

సరికాని ముంపులని ... పాట మరిగిన చీకటి దోషాలని దాచుకొని.. రుణపడిన కోరికలని లాక్కొని ..

నిరోణ శిక్షలపై ఒరిగిన మాటని  సన్నని పూసలతో అల్లుకున్న తలుపుల దగ్గర ఉంచి..

కలుపుకు పోయిన పురినిద్రలు.. తేనె పూసిన కుండల్లో నాలుకలు...

**...................**

తగలబడుతున్న ఇంటి చుట్టూ .. కనబడని దేహ వణుకుని సాగదీసి .. పగతో ముంచిన కన్నుని పట్టుకొని.. తెగి రాలిన చూపుకి .. విడమర్చిన వీధి బొమ్మల నాటకం మొదలై...

ఉన్నదే ఆగిపోనీయని కంపరపు పూడికలు ... నిందలు తగలబడ్డ కుదుపుని కలబెట్టి..

అద్ది పోయిన మసక చీకటి నెర్రులని పెంచుకొంటూ.. రెచ్చిపోయిన దేహ ఝాముల నిశితన...

ఉబలాత ... ఉబికిన జోరు నిందలు పోగేసుకొన్న కౌగిలిని దాటి .. వద్దని ఉండిపోయిన శత్రు సాధింపు.. మెడ నిండుగా నిద్ర రాల్చిన తగువు..

తను మళ్ళీ వస్తానన్నప్పుడు .. ఎడిటింగ్ చెయ్యని మాటని వదిలి.. ఏడుస్తుంది..

అదే కదా .. భయమని.. వాడు చప్పరించిన గోడలని నూరుకొంటూ.. పీడనకి దగ్గరై..

భయం ఉండిపోవడాన్ని వాళ్ళు దగ్గర చేసుకొని చెప్పుకొంటారు.

...........................

**స్థాపిత నిరోధ .. కదిలే నిర్జర సిగ్గు.. తనలో నేననే నల్ల మాను.**

అపస్మారక సంధిని చేసుకొన్న గర్భ దోషపు నిద్రని కుదిపి.. పదిలపర్చిన శ్వాస చట్రంలో ...

పీడన కట్టిన రుణాల బాధలో .. మొండిగా తిరిగే వాన చెట్టుల పొగ

నిర్దశ వాగుల్లో పడి .. తలకిందులు చేసిన ముఖం చేరదీసిన మంత్ర స్థలంలో..

కొంచెం పొగ మింగి నవ్విన నవ్వు .. మంచు తీగకి చుట్టుకొని.. ఏడ్చి చెప్పుకొన్న రుణ గుండాలు..

కుదిరిన ద్రవ రంగుల పుట్టుకని వదిలి.. ఆవిరి గోళంలో పడి .. తోడి తెచ్చుకొన్న చీకటి కంచెకి ..

భయం కప్పిన రెండో స్వర్గంలోని ... మసక తోరణాల గుప్పిన స్థాపిత నిరోధ...

పారబోసిన వాళ్ళు గడుసుగా తప్పించుకొంటారు.. దేహపు దోసిలిలో గాలి నిందలని వడపోసి చీకటిని చేర్చుకొని గదిని కడుగుతారు..

ఏదో కొత్త జిగురు పట్టిన నవ్వు దొరికిందని .. ఎదురు అద్దానికి అంటించి .. జారిపోతారు

పగలగొట్టి.. నడకని జోడించి.. పూడికని వదిలించుకొన్న నిరాశ కూపంలో తిరిగి .. ఏడ్చి తప్పించుకున్న ఇళ్ళని దాటుకొంటూ..

తేరుకోలేని దేహ దీపం నల్లబారిన భయం పొడుగై.. కునుకు పట్టిన జ్వరంతో స్నానాలు.

స్నాన కొండల్లో వదిలిన వణుకుని కప్పుకొంటూ.. పెద్ద హద్దులే లేని ఋణం ...

నొప్పి తెలియని అద్దకపు దేహాలతో.. పేర్చి పెట్టిన కాళ్ళని కప్పెట్టుకొని ...

...................

కదిలే నిర్ఝర సిగ్గు ...విప్పుకొని వెళ్ళిపోయినా చీకటి ఇంటిలో ... భావిని తవ్విన నిద్ర సాధనాలని పదునుపెట్టి.. కథని పక్క జరిపిన శత్రువు ఏడ్చుకొంటూ...

సాగిలపడ్డ నల్ల మట్టి ఖండాలు.. వరుస తప్పిన ఋణం కాక పెట్టిన కుంపటి..

సరళతకి తోడు పెట్టిన వీధుల్లో ... కప్పుకు పోయిన నిశావి జతుల పాటని తోడుకొని.. విరిగిన చీకటితో కలిసి ఏడ్చిన స్థాపిత నల్లమాను

దేహ నిభాన ... వదులు గోళంలో రంగుల ఊబి.. లోపల కూలిన నిచ్చెన మెట్లు.. సగం పండిన దుఃఖంలోని రెండు నాలికల శరీరం..

వేటాడి వదిలిన చీకటి కుండల నదిని ... కలిసి రాని నిద్ర కూర్పుల పెనవేతని దాటి.. బిగలాగిన పెద్ద వరుసల కథకి .. భయం వదిలిన జారుడు మెట్లు.. నాచు పోసిన నది..

అల్లిక తెలియని గట్టు చుట్టూ...దీపం చెప్పుకొని వదిలిన మాటకి అద్దిన పొగరు రొమ్ములు..

దగ్గరకి.. మరింత దగ్గరకి.. అక్కడి భయం కొలిచేటంత దగ్గరకి.. సర్దుకొన్నా శ్వాస ఉడికి .. పొంగు లేచిన దుఃఖపు నురుగుని మింగేంత దగ్గరకి...

శాసన కూర్పులో పడి .. నిలదొక్కుకోలేని ఝాము చూపులని అద్దుకొని.. పోటుపెట్టిన మాటలు..

పై మెడ కత్తిరించిన మాయకి ... వర్షశాలని పుట్టించిన నాలుగు మూలల పడి కొట్టుకు పోయిన నమ్మకం వేరుపడి .. బ్రహ్మాండ తలపోతకి చిక్కిన వరద..

......................

సన్నహించడం తెలియని దేహ రుచికి ... నానిన కంటి రేవులో దిగబడ్డ పొగ బండి కుదుపుకి..

చప్పున కదిలిన మాటకి .. రెండు భుజాలని అమరించి తిప్పిన కాగడాలు

ఉండమన్నది .. ఆగిపోవడానికి కాదు ... రుణ నిలువులో కాల్చిన చిచ్చుతో .. చేరగిలిన ఊష్లోత

మాట తీసుకున్నది..భయం కప్పడానికి కాదు.. చెమటని నేసుకొంటూ ద్రవ కీడులు..

కావెడలతో మోసిన చీకటి నదిని.. ఖాళీ చేసి పెట్టుకొన్న గదులకు దేహాలని కూరి .. మరిగించిన నిద్ర జాడలని పేనుకొంటూ ..

తప్పించుకు తిరిగిన నిద్ర బానిసల గుట్టుని విప్పి .. కనబడే దేహ వరుసల నిందని తాగుతూ .. కలబెట్టిన జాగారాల నిధిని లాక్కుపోతారు.

తెలియకపోవడంతో .. ఉన్న తలుపుని వదులుకొని.. వెనక్కి వెళ్లి ... వెక్కిళ్లు తప్ప .. ఇంకేం కనిపించలేదు.. పల్చని చూపుపై గాలి జారుతుంది.

కాగడాల వాన .. దూరంగా కొండలు కాలుతూ.. పెనవేసుకున్న నూనె మానుల దేహం ..

నాదిగా లేదుగా .. ఇంకెందుకు ఈ నలమట ...దా ... నా పక్కగా నీటి దుప్పటి పేర్చిన నల్ల శరీరాల్ని తగలబెట్టడానికి ...

తనలో నేననే నల్ల మాను. .. దేహం పట్టేసిన ఇరుకుల్లో చూపు పండుతూ.. తెలుసుకున్నది .. అప్పుడే ... అదే జరిగినట్లుగా నల్ల మానుగా మారినా ... శ్వాస ధగ ధగ మంటల్లో దొరికి ...

కుదిరికలేని నిశారీయ కూర్పులని తోసేస్తూ.. రుణపడని రంగుల కుండని దాచేసాక..

..................

**కంటి పాతర .. శ్రమాయ జిలీన మెరుగు.. తోడు పడిన నొప్పిలి ..**

కడదాకా చూపుకి దొరికిన మాటని సరిచేసుకొని.. ఉన్నప్పుడే నిల్చి పోయిన సూత్ర దారాలతో..

నిశి దుమారపు మంత్ర నిందలు .. తోడు పడిన నొప్పిలి... విచ్చీకర ధునిలో పొగ

శత ధారణల మెలియకని కరిగించి.. హద్దు నిండుగా భయం కాల్చిన రాపిడి కోతలకు చేర్చిన మసక గారడీలు... ఎత్తి పోసుకున్న నిందలని కరిగించి..

చీకట్లో అనునాద ద్రవ చలన ముట్టడికి చేర్చిన ఝాము..

అక్కడే పారబోసుకొన్న కునుకుల పడక.. నిండిపోయిన స్నాన బరువుతో ..

నేసిన రెండో శరీరం కాదని కప్పుకున్న కళ్ళ జాతర..

నిస్త్రాణ సమయ జతల చీకటి నెల .. మళ్ళీ చేర్చి పెట్టుకొన్న ఖాళీల నెర్రులు..

తను అంటూనే ఉంది.. ఇదిక వర్కౌట్ కాదు.. నన్ను వెళ్లనివ్వు... విశామ నిర్వ తందన

సంభాళించుకోలేని దేహ శ్రమకి .. వరుస తప్పిన నిద్ర రేవళి చూపుకి.. జిలీనాయత ..

పనిగట్టుకొని .. దూరం జరిపిన కాళ్ళని చాపుకొని.. బుస కొట్టిన మూడు గుమ్మాల చీకట్లో పడి ..

ఇంకా మసకబారిన పొంగులా ... మమోఘ దీర్ఘ శత్రువుల ఊళ .. విరిజ్ఞాయ గొంతు

ఊరిలో తిప్పుకొన్న నిండు కొండల నీటి గేలాలు....ఊట గ్రహణాల మైపు

కానీ దుప్పటికింద దీపం పుట్టిన వెలుగు... ఊరభావిలో దూకిన పెద్దమ్మ అరుపు చెవిలో..

కథకి .. రెండు మాటల దూరంలో ... కన్ను చెక్కిన అండని కూల్చి.. పెదివి కోసిన నల్ల జడ

.....................

నికర బరువులేని గురుత్వ తోడు చూపుకి కనిపించదు .. ఉందిగా అని .. ఎవరో వాదించడం తప్పు .

.అక్కడ లేని స్టేషన్.. కాగితాల బుట్ట,,. ముఖాలు ఇరుక్కుపోయిన అద్దం .. తుప్పు పట్టిన రైలు చక్రాలు..

గదిలో కూలిన మాటలకి రంగు అద్దక ముందే .. తను లోపలి వచ్చి కోపంగా చూసి.. మమోఘ దీర్ఘ శత్రువుల ఊళ .. విరిజ్ఞాయ గొంతు... ఎదురు బెదురుగా రాలిన వాన కళ్ళ పూడిక

భయం పారబోసిన నిద్ర గొంతులకి అప్పగించిన పగటి తలుపు ఊడిపోయిన శూన్య శూల ...

నిలబారిన పోలికని ఊడదీసి.. ఉరిమిన శిధిల భావిని కదిపి.. ఊడిపోయిన రైలు చప్పుడికి ...

వంతెన ఏడుస్తున్నప్పుడు .. ఎవరో భయంతో దూకుతూ.. పరాయి నిశి తోరణ ...

నది విప్పదోసిన నోటిలో నేనూ ఉన్నాననే .. తర్జిత చీకటి మానుని .. దేహంలోకి చెక్కి..

అప్పగించుకొన్న తడుముడు బరువులో ... దీర్ఘంగా లాగిన హద్దుని చుట్టేసి .. స్థిర దర్జన

తప్పించుకున్న దేహ ఊపులో శ్వాస గడ్డలు.. కట్టిన గదిలో నొసలు తిప్పిన శరీర ధార ..

గడించి చేసుకొన్న రాకపోకలు .. విలవడి నిద్ర శాపం పట్టుకొన్న గత్తర ..

మళ్ళీ చేరదీసిన కంపిత గుణం అరిగిపోయి.. ఛాయా రవ్వల క్షితి క్షేత్రంలో ఒరిపిడి మాత్రలు

విప్పేసుకొన్న పాతరకి .. నోటి చీకటిని ఒంపిన రైలు కూలిపోయి .. ఇంకెవరో లోపల..

ఇది మరో చెట్టుకి కట్టేసిన మర్ధన .. చెప్పులు దాచిన సాయంత్ర వేడుకలో.. తన చీర కనిపించలేదని.. చెమట మునకలు కట్టిన దీపం పాకిపోయాక... ఎవరో ఊదుతారు.

....................

నా ఇల్లు కప్పుకొన్న మంచు పాతర ... అలిగిన కంటి నిద్రలో కౌగిలి చేరుకొన్న కొండలు..

నింపి పోసుకున్న ఝాము రైలులో .. ఎంతకీ రాని స్టేషన్..

గోనె బస్తాల్లో కట్టిన శరీరాలు.. మాంస భాషణకి పెట్టుకొన్న పెద్ద బొట్టుల నైవేద్యంతో..

కాపాడిన ఆయుస్సుకి చేర్చిన కంటి నిషాల పడకని కట్టుకొన్న నింపుడు పడకలు

భయం ఎవరిలోని శూన్యాన్ని పట్టుకొని ఆగిపోదు.. కదిలే మరి చెప్పుకొన్న కథలో ఆగుతుంది.

మరలా ఉండిపోదామని .. ఇక్కడే తడబాటుని కదిలించి ... కలబెట్టిన శిఖర ఋణం మోసుకొన్న కళ్ళకి .. కాటుక చెమర్చిన పెదాలని తడివిన భద్ర పోలికలు అంటిపెట్టుకొన్న భయం..

తోడు పడిన పాతర కప్పుకున్న ... నిశమిత భూమిలో .. పరోక్ష కౌగిలిని గాల్లోకి విసిరి ..

ఇక అంతా నీ ఇష్టమే ... నేను తనతో మాట్లాడాను.. నదికి హారతి ఇస్తున్నప్పుడు ఇల్లు పరిమళంగా కరిగి వెళ్లిపోయింది.. నన్నెవరో ఈడ్చి సత్రంలో పడేసారు.

తేరుకోవాలని.. దానినే పెట్టుకోవాలనే.. ఇది కావాల్సిందేనని నా చుట్టూ ఏం మిగలలేదు.

......................

అక్కడే ఉండిపోయిన కథకి ... లోపల కళ్ళకి ఆరబెట్టిన చీకటి నివేహాలతో .. తోడు పేర్చిన సగం వీధులు.. వెదురు తలుపులు ఊయించిన పాటకి రెండో స్మరీకణ అవతలి తేలికల నిగ్గరమిత ..

శ్రమాయ జిలీన మెరుగు... గురుత్వ ఒబ్బిడికి వ్యతిరితపు పోటుని కప్పుకొని..

చేరగిలబడ్డ రెండో గదిని కప్పేసిన కశీథ భూమికి .. మూడు మలుపుల మంత్ర సాధ్యంలో లొసుగులు..

భయం చేవతో పట్టుకొన్న ఉమ్మడి గుమ్మంలో శరీరం ఒడిన చీకటి పల్లకీలు..

నసలు పోయిన బెరుకుతో.. పునాదిని తిప్పుకొన్న గోడలని నములుతూ .. ఆ పెద్ద కెరటాల శరీరం దూకుతూ... నీతో పాటుగా అనడానికి లేని పెద్ద మంట...

............................

**గస తర్జర .. రెండు గడపల నీరు .. ఆవిరి పోలిమి ...**

బావురుమన్న స్థిత భ్రమణలో .. గురుత్వ వాలులో కూలిపోయిన యాన మూలాన్ని దాటుకొని..

జడగుప్పిన ముఖాల వెంట కరిగిన శూన్య మరకల తిరుగుడు ...రెండు గడపల నీరు..

భయం అద్దిన రోడ్లపై దొరికిన నల్ల శరీరాలని కూల్చి.. మరిన్ని గోడలని కలిపేసి ... నిబ్రల గతి

చేరదీసి పెట్టుకొన్న హద్దుని దాటుకొంటూ.. అమాంత మితిలో ... గస తర్జర

ఉన్నప్పుడే మిగిలిపోయిన నడకల విందుకి .. చేర్చిన కంటి రాతని గుప్పిన కథ ..

ఇంకా దొరకని నిర్దేశ కొండల్లో ... తప్పించుకు పోయిన మరుపుని చేర్చుకొన్న గడపని బిగించి..

హద్దు చివర కదిపిన ముఖాలని వదులుకొని.. నిశ్శబ్ద భిక్షని మోసి తెచ్చుకొన్న చీకటి విరుగుడు..

చేర్చిన స్నానపు రంగుని పట్టుకోలేక .. ఆవిరి నిగ్రహాల బొమ్మ కన్ను పండుతూ.. స్వరూక్షణ

అవధి తెలియని బయట ఋణం కూల్చిన గదికి... వేలాడదీసిన భయం.. శృతక్షైపు

ఉండిపోవడం.. ఉండలేకపోవడం.. సర్దుకొన్న ఆ పక్కాగా .. మాట మిగిలిపోవడం.. అద్దుడు మందార భోగం

ఎవరో దాచుకొని తిరిగిన ప్రవేశాల మధ్య .. గుది గుచ్చిన ఆయుస్సుని సాగదీసి ...

ప్రయాణ నిద్రలో ... స్టేషన్ మర్చిపోయి....బరువెక్కిన దేహం పొగ వదులుతూ..

..................

తడబాటు లేని నిద్ర జాడలేని దువ్వుకొని.. కంటికి చేర్చిన కథని కొరికిన నటనకి రంగు దులుపుకొని..

మార్చి చెప్పుకొన్న నిందలని వద్దనుకుని.. నింపాయి కనికరం ఓర్చుకొని..

ఇదే తాళం చెవితో తీర్చుకొని.. మూడు గతుల చీకటిలో మోసి తెచ్చుకొన్న ... అపవాద శిక్ష

అనేక గోళాలు చుట్టూ తిరిగాక స్పృహ తప్పి.. ఏకం చేసి తప్పుకుపోతారు.

మాట కలిపి ఏటో చూపించి జారుకొంటారు. వద్దన్నా వడ్డించిన భిక్షని జోలెలో వేసుకొని..

ఆ ఎడారిని అడివి చేసి వెళ్ళిపోతారు... మాయ సగం కోసిన చప్పుడుతో అద్దిన భయం...

శత్రు పూర్ణం గుప్పిన నిందార మతి పోసుకున్న గుప్పెడు శరీర పోలికలు ..

ఆవర్త ద్రోణంలో పొడుచుకొచ్చిన జాడలు.. విసిగించినపుడు నిద్ర సవరించిన కథ...

చేదు గొంతులు .. బొంగురు నవ్వులు.. వణుకు బుట్టలో తడిచిన వాన కుండలు

బిగిని .. పురెక్కిన సమయ గ్రహణ చీకటిని మింగి.. తెల్లార్లు నింపి పోసుకున్న కెరటల శ్వాసలు..

వదిలిపెట్టిన భయం ఊరిపోతూ.. హేళనకి హద్దుని మింగేసిన నిద్ర ఊర్పుని చేర్చి..

.....................

చీర తడిచిపోయింది.. గడువు తెలిసిపోతుంది.. నెలల తీరికని వడపోసిన పెదాలని కాగబెట్టి ..

రెండో రంగు కడిగిన దేహం మోసుకొన్న బెరుకు వలయాలు.. మూడు మసి కేంద్రాలు

అంతా చెప్పమని వాళ్ళు తలుపుకొని పట్టుకొని ఏడుస్తారు.. నిషగాయ తామన

గ్రహణ తీరికని అల్లిన శరీరం తుళ్ళిపోతూ.. అంపక నిద్రలు లేని తీర్థం.

కోపపు గంటలు మోగిన గుడి తిరగబడి.. పునాదుల్లో పొగ .. గంభిన కెరటాలు.

వేల తలల మధ్య .. నాటకం అటకెక్కిన తెరలని పీల్చి .. పిడుగుని మింగారు.

గుర్తు పట్టాలనుకొన్న ఊరు.. వేషం మార్చిన ద్రవ వీధుల్లో మేకప్ కిట్లు.. నేర్పరి ఊట

ఇంకి పోవడానికి లేని .. సర్దుకో చూడని బిగుతుకి మోసి పెట్టుకొన్న రెండు గడపల నీరు..

నా కధే కావాలని.. తను పెట్టె తీసింది.. చేదు ఛాయమ అపార్ధాలు... నిండు సగం

చూడు ఏం లేదు అనే లోపే .. ఇల్లు దానిలోకి వెళ్ళిపోయి మూత పడిపోయిఇంది.. లేవదా ?

నిండా భయం.. మోహరించిన శూన్యమూ.. పెడ చెవిన పెట్టిన నిద్ర జతల చెప్పులు ..

హోరుమన్న మెడల నింపిన కేకలు.. ఉండనివ్వండని.. వాడు నెమ్మదిగా చెప్పాడు..

...........................

ధ్వని సాగులో గుచ్చబడ్డ ఏడుపుని .. భయం అద్దుకొన్న చీకటి ... రెండో గొంతుని ..

వండిన సగం ఖాళీ మూసి పెట్టిన నిద్రగా వరం చుట్టుకొని..

ఆగడం .. ఆగక పోవడం.. కలిసి విడిపోవడం .. విడిపోయి కలయికనే వదిలేయడం..

తగువులు పడుతున్న ఆవిరి పోలిమి ... పెద్ద శూన్యపు దారిలో .. తను కలిసి .. ఇటిక వెళ్లొద్దంటాడు..

చెబుతున్నప్పుడే కారే అనుమానాలు..గట్టు పంచిన పుట్టుక ..రెండో చంద్రుడి కినుక

అవునని .. కాదని .. ఒరిగే చీకటి ఇంటికి చూపు దూరంలో పండిన భయాల కక్ష్య ..

చెలరేగి పోయాననుకొని కూలిన విశ్వ సాదృశ్య ముట్టడిలో పోసుకున్న కళ్ళు

నిలబడి పోయిన కౌగిలికి .. ఆవిరి గోళం కూల్చిన భద్రతకు ఎగరేసిన దుప్పటిలో శరీరం ...

ఇక ముందు కోలుకోలేదోమోనని భయం చెబుతుంది

...................

**అరళ స్తవ్య ... సన్నని గాటు .. ఏడు వారాల తపస్సు**

వరస తప్పిన చీకటి నూనెల్ని జత చేసి మండిస్తూ.. పెడసరపు ముఖాలని నిందించుకొని...

సర్దుబాటు చేసుకొన్న ఆలాప నిందలు.. సరి చేతనకి చేదు మునకలు..

ఒపిక లేని చూపుకి.. మాటకి.. నిశ్చింతకి ..చెదిరిన గ్రహణాల కౌగిలిని ఏడు వారాల తపస్సుని నింపుకొని... ఇల్లుని వదిలేసిన చిక్కుల్లో పడి దొరకని ఝూము..

విసిగిన కథలని నేసుకొని .. చూపు విడిపోతని .. కూల్చిన ఇరుకుల్లో పొడుగ్గా ఉండిపోయిన ..

గరకు ఇటుకుల మధ్య రాపాడిన నిద్రలు.. మంచు రవ్వలు కలిసిన నిప్పు

సమయ భవం .. దిష్టి తీసిన నల్ల కలల గట్టు.. రుంజ పెట్టే నిద్ర కలువల భయమూ..

నిస్సారుమన్న శరీర నిడతిని వడపోసి .. గాలి లుంగలు పడే గొంతుని మూసుకొని..

చేదు గోడల పక్కాగా జారిన కథలని జోడించి.. హద్దు తొలచిన కంటి నరాల మోత ..

జ్వరపడ్డ భయం.. కప్పి జార్చుకొన్న గడపలని తుడిచి.. దీప బూడిదని పోసుకున్న కలని రెచ్చగొట్టి.. కలపని నాజూకు ఊపిరిలో శ్వాస నిర్గుణ ద్రోణుల్లో పీల్చుకున్న భయం..

......................

మగ్గిన భోగ దూరమూ.. మసకబారిన కంటి తపస్సు .. చిన్న చిన్న చీకటి అవధులని దాటుకొని ..

నేసిన కంటిలో దూరిపోయిన పొగ .. వెనక గొయ్యి తీసిన ఇంటిలో నాలిక చప్పరించిన దేహ కథ..

ఉండడానికి లేదని .. కదిలే నిద్ర సాధనకి చేర్చిన గంటల్లో పడి కొట్టుకొని ... స్తిరాకవ్వం

అలా ఎలా వెళ్లిపోయావని నిలదీసి.. గొంతు గుండంలో పాటని పేర్చి.. నీటి పోటుకి కరిగిన గట్టు..

ముంచుకు రావడం భయం కాదు.. కలిసిపోవడంలో కక్ష్యకి చుట్టుకొన్న నిందలు.. వదులు గురుత్వం

పచ్చి కట్టెలు రాలగొట్టిన వంతెనపై కాగుతూ.. దూర శ్రమలని వడ్డుకొని ఉండిపోయిన చిరాకు..

ఎవరో భయాన్ని ఎదిరించి వచ్చామని.. తలుపులు బిగించుకొని దుప్పటి కప్పుకొంటారు.

రక్కేసిన ఆధకపు నవ్వులో పడి.. తలమునకలు ఒబ్బిడి రాతని కూర్చి.. నిద్ర గుప్పిన చెమట

కథ వెనక కథలో ఊపిరి చప్పరించిన కాటుక సాగులు.. పెద్ద చెట్ల పొగ కప్పులు...

ఎంత కాల్చిన తడవని ఇంటిలో ... సన్నని మాటలని కట్టుకొని ... గతి సారపు పొగరుని కడిగి..

ఒంటి గాట్లని రుద్దుకొని.. అక్కడే తోచిన చెమట బట్టల మారకం.. పాతబడిన దేహం...

..................

వదులుగా ఉంది.. అందీ అందని నిర్మిత ధూపాలని పగలగొట్టి.. రుణ పూర్వపు మందకొడి నడకగా...

సరికాని విసుగుని పట్టుకొని దుళ్లగొడుతూ... నిండు రాతల కన్నుని కప్పిన ఏడుపు

వాళ్ళు వెళ్ళాక ఖాళీ చేసిన నిర్దయ గతుల ఇంటిని కనిపెట్టుకొని.. కథని దాచుకొన్న పూడికలని ....

నొప్పితో చుట్టి... చీకటిని చిలికిన కంటి నొప్పిని మగ్గబెట్టి.. ఆముఖ దర్శన

పలకరించిన దూరంలో పడి .. చూపు చప్పరించిన ఫొటోల్లో అదే నడక ఆగిపోయాక..

చెప్పి ఉండిపోవడానికి ఎవరూ మళ్ళీ కనపడి మాటని దాచుకోరు.... నిండిన స్వేద కోతలు

విశ్వ సమామయం మెరిసిన రెప్పలకి పట్టిన గుణ దోషం కడిగిన చీకటి అలముడు..

నిండిన గ్రహణ కూర్పులో ..పొదిగిన కంటి సాధనాల కైపుకి నెత్తిన రాలే ధూళి..
నిలువు కొండల దేహ గానుగ తిరిగీ తిరిగి.. ఆయుః రగడని చెప్పిపెట్టుకొన్న పోలికని ఊడదీసి ..
సరి చెయ్యని వీధిలో .. రోడ్డుకు రెండు పక్కలా నిలబెట్టిన అద్దాల్లో సన్నని గాటు నుంచి
పాలుకారే ముఖాలు... చీము పట్టిన కన్ను.. వంకర పోయిన గొంతు.. నీరు కారుతున్న చెవి...
మసి వాన .. గొంతు వాచిపోయిన చీకటిలో ఆయుధ చిత్రాలు.. కౌగిలిని మార్చిన దృష్టి నిఘారాలు..
వంతులేసుకొని.. దేహ చలనకి తీర్చి పెట్టుకొన్న గదులని జోడించి కదిలి..
ఒరిగిన నటనల రంగుకి తెరలో చుట్టి.. కనబడని వాళ్ళు .. ఇక ఎప్పటికీ కనబడరా?

.....................

అరళ స్తవ్య ... నిండు గడపలు మెత్తిన కరకు మాటలతో .. హద్దుని మార్చి పెట్టుకొన్న ..
నిరాకరణ మొండాలని పాతి.. అలుముకు పోయిన నీటి ఊంగారం...
సన సనల భయం పొదిగిన కక్ష్యల్లో పడి .. ఊరిపోయిన నిద్ర తవ్వకాలని వద్దని..
కూర్చొని పోయిన నటనల వేదికని కట్టిన గొంతులో ... ఆజానుత
వెనక ఆగి.. ముందుకి రప్పించుకొని.. చెమట దుప్పట్లని దులిపి..మత్తు నిద్రని కుదిపి..
ఎడమగా ఉండిన చీకటికి చేర్చిన కథని అతుక్కొని.. మళ్ళీ పాతుకొన్న గంటలు..
పలకరించేవారే తల పక్కకి తిప్పుకొని.. శ్వాసని నమిలిన చూపుకి పోసిన
నల్లమానుని.. కోరు తీసి .. మరిగించి పోతపోసినట్లు .. తనూ .. తన నవ్వులోని మజాను రాకలు
ముప్పు పెట్టుకొన్న సాధారణ పిడుగులని ..ఒంటరి తడబాటుని ... లోపల గస దువ్విన ఛాతీలని చెక్కి
నాటు మాటల మద్య వడపోసిన కుర్చీలని సర్దుకొంటూ.. తడి ఆరిపోయిన హాలు
వారాల తపస్సు .. లెక్కకి దొరకని అరళ అద్దాలని చెక్కేసుకొంటూ.. నిండు తోవలతో
కప్పేసుకొన్న కొండలు.. అటు ఏం లేదని చెప్పడానికి అక్కడకి ఎవరూ చేరుకోలేదు.

............................

**ఎంగిలి గాజులు ... కన్ను పొడిచిన నది..అదో ఛాయాకోళం**

బరువు ఋణం సర్దుకొన్న ఎంగిలి గాజులు ... తడబాటు లేని నిపేక్ష ఒలిపిడి చిరిగాక ..

నిండు మధ్యంతర మత్తుని తాగిన కథలతో.. తెగిపడ్డ చీకటిలో ఉండిపోయిన నాటకాలు..

సందోళ నిద్ర గదుల్లో .. పిసికేసిన చీకటిని పెదాలపై .. తోడు పెట్టిన వలసలు..నిర్గతి చేరుకొన్న

ఒంటరి గడపలని మోసుకొని.. జోడించిన కన్ను..

సంధికి చేర్చిన జాగార దర్శన కదిపిన గోడలని తాగి.. ఒళ్ళు తెలియని తూలుతో.. పీల్చిన గది మొండెపు తాళాలని వేలాడదీసి..

వణికిన కాళ్ళ జాతరకు ... పారబోసిన నడుముకి నొప్పిని గుంజి.. కళ్ళకి సమాంతర ముంపునీ .. భయం చెప్పిన రాతి గదిలో నిగ్రహ భుజాలు...

చెమ్మకి ... నిడివిని చేర్చుకొన్న గ్రహణ తాకిడిని ... స్వంతాయాలని చేర్చుకొన్న భయాలని కప్పిన నది..

అపార్థా జ్ఞాన భూమిలో కాల్చిన కన్నుకి మోసి తెచ్చిన కణతల గారడీ ..బుట్ట గొలుసులు..

విశ్లేమిత క్షణ చిత్రంలో పడి కొట్టుకు పోయిన నడకలని దాటి కదిలే నడకలో కూలిన జంట గోడలు.. ప్రభాణిత కదలికనే పట్టి తీసిన దూరంలో ఉండిపోయిన కథ..

................

సంయమ నిద్ర ద్రోణుల్లో ఏకం చేసిన కథకి .. రెండో వెన్ను నిచ్చిన ఛాయా గాజులు .

దేహాన్ని మింగేసాక .. కేవలం పట్టేసిన చప్పుడు.. రెండు కళ్ళు ఊసిన చీకటి

అనులోమన సరిహద్దుకు మోసిన కథకి పేర్చుకొన్న దవడ కండారాల బిగువుని చేర్చి..

కంపించిన సగం ధూప నిద్రలో కల ఏడుస్తూ దూరం పెట్టిన ఇల్లు.. ధూప పరీ గ్రహణ

వాళ్ళు ఇంకో పరిచయం కోసం ఇంటిని మార్చుకొని.. గ్రహణ భూమిని తలలోకి పెట్టుకొన్న

నిశీమయ కొత్తని ఉడకబెట్టారు. ... వెదురు బొంగుల అల్లిక నిండా కదిలి ఊడిపోయిన పాట .. వణికే గొంతు

ఉండిపోవడాన్ని ఎవరూ కోరుకోరా? మరి ఆ లోపల పడక ఇంకా తడిగానే.. నిరీమళం,..

పాకి పోయిన కంటి నిద్రలో .. నుదురు పండిన చీకటి వలలో ఇరుక్కొన్న .. నిషేధితా తీరులు

ఎద్దడి పడవల సంభరంకట్టిన గుడిని ... నీట ముంచారు..

తెల్లార్లు అదే ద్రవ నిర్మోక పట్టుకొన్న చేతులని కప్పుకొంటూ.. మంచు పాతర పంచిన వణుకు..

.................

ఒకరు బరువుగా .. ఒకరు నిద్ర జాలపు పొగరుని ఉడకబెట్టిన మాటతో.. కుదురు దొరకని ఎగ ఊపిరి .. తడిచిన నిద్ర కప్పివేతలతో తరుముకొచ్చే .. ఉండిపోయిన కసితో.. చీకటికి నేసిన కన్ను..

పరాయి చోటులో గుది గుచ్చిన కరకు భయం మోసిన బరువు కడుపుతో.. హెచ్చరికని నిలదీసే....

నిఘావి అయత్న దారుల్లో పడి ముక్కలై.. నిండు జడుపుని గోడల్లో తాపడం చేసి....

మరొకరు ఏమాత్రం కనబడని చీకటిలో .. కన్ను పొడిచిన నదిని లాక్కొని ..

వాళ్ళు ఇంకేం అడగడానికి లేని ఎంగిలి పళ్లెంలో ... గాజుల ముక్కలని మింగిన భయం వాడిపోతూ..

రెప్ప గడిచిన పాత ఇంటిని దాచుకొంటూ... అక్కడ తను నింపిన నీటి కుండ ఇంకా కదులుతూ....

రుణ ధారకి .. ఒళ్ళు తెలియని నిద్ర రూపసి ఇచ్చి పోయిన భయానికి ..

సర్దుకో చూసిన అపనమ్మక చీకటికి పట్టిన కోప ధారణ కూల్చుకొని... నడకని వడపోసిన కంటిలో దూపు..
పరాభ గుహలో కూలిన కాళ్ళని మోసి .. ఒత్తిడి కాల్చిన గుంభన ఎండ
తలపట్టుకున్న జాడలు.. కంటికి చెదిర్చి పెట్టిన నడకలు.. అనలేదనడం...
తలుపు వదిలిన దేహ స్నానం కాల్చిన వరదలో పడి కొట్టుకుపోతున్న సత్తువల ఊపుకి ...
కలిసి చేసుకొన్న ఒప్పంద మండలంలో పుట్టుక చెప్పుకొన్న మసక భయాల వరద..

....................

అవునని ఒప్పుకోవడానికి .. కాదని నేర్పిన మాటని తీర్చుకోవడానికి.. విసుగుని సాగదీసిన
పరాయి స్థితిలో కూడికగా ఉంచిన హద్దు.. అదో ఛాయాకోళం... పరాగ్రీవ నిందలు మోసిన ఇల్లు ..
భయం నిండిన పాత భావి..... ఎక్కడో నిండిన నూనె వెలుగులో కన్ను కారడం...
వాళ్ళు వచ్చి .. తల పట్టుకొని ఏడుస్తూ.. తేరుకోలేని నిద్ర గ్రహణంలో ఊరేగి.. తోడు రావడం
దిశా రొంధ లాగి పెట్టుకొన్న దేహ శిధిలపు పట్టుని కుదిపి.. ఒద్దిక లేని సాధనకి .. ఎదురేగి...
ముఖాన్ని మార్చి చేసుకొన్న ఒప్పంద తీరుకి దగ్గరగా ఉన్న కథకి రెండు పక్కలా భయం..
సమయ సాధనకి నేర్పిన కంటి శిక్షణ .. పొగరుగా చుట్టుకొన్న అదో నది..
కవ్వించిన గసత చుట్టూ తిరిగి చెప్పుకొన్న ప్రకటన ... ఒడ్డూ .. పొడుగూ చప్పరించిన.....
చీకటికి చేర్చిన మసక తీరులని సరి చేసుకొని.. ఉండడానికి పట్టుకొని..
మహా స్తూపమై ఎదిగిన భయం .. నేర్పిన కంటి శాలలో ఋణం చేర్చుకొన్న గండాలు.
పట్టుతప్పిన నిద్రని తుడుచుకొని.. పరాకుగా నీటి కథని వదిలేసిన చూపులకి దొరికి..
ఎవరో వద్దని కుదిర్చిన ఆయాస సగంలో తట్టిపోయిన మాటలకి రంగుని చేర్చుకొని...
తనలో పిసికిన చీకటి ఋణం కప్పుకొని.. చూపు చప్పరించిన ఎండలో పడి కలిసిపోయాక.....
విపరీత కక్ష్యల్లో పడి.. తలమునకల వీధి కప్పుకు తిరిగిన చలి కుంపటిని ఊది..
ఇంకేదో చెప్పడానికే మిగిలిపోయామంటారు .

..........................

**శ్రమ తీరకి .. కొండ పండిన సముద్ర ఊళ .. మ్యూట్ ఛాంబర్**

సాధ్య నిర్మాణ హద్దుని దాటుకొంటూ.. పేరుకున్న కథలతో చేరదీసుకొన్న గదుల్లో పడి ..

తెర్చుకొన్న తలుపులని..శ్రమ తీరకి... తేమ నేరపు గుహని ..కాగడా ఉంచి .. బయటపడుతూ..
చీకటి నిడివిని సాగదీసిన గంటలని దాటుకొంటూ.. పెళ్ళగించిన ఒగర్పుతో ..
పట్టిన గొంతులోని నల్ల ఊటల బిగువుని కాల్చి ... రుబ్బిన పాపపు వీధి
అవలోయమ చేదు గొంతులు .. హద్దు చెదిర్చిన కదలికనే పట్టుకొని ... అక్కడే ఉండిపోయిన....
నిద్ర చూపరి మోసి తెచ్చుకొన్న నడకని తిప్పి కడుతూ.. కడిగిన అర్ధర
హేయత .. పడి రాలిన చీకటి చిత్రపు పొడి రాలిన కంటిలో పడి .. తేలిపోతున్న నడక ..
పుట్టి వెళ్ళిపోయినా కన్నుకి చేర్చిన కథ.. Iniesta లోకి పిండిన thumbnails
విప్పబోయిన చెప్పుల పక్కాగా ... అతను నూనె రాస్తున్న కాళ్ళు .. పొద్దునే ఉండిపోయిన ఇంటికి .
. నిన్నటి ఇంటికి పోలిక లేదని .. పట్టి తెచ్చుకొన్న నుదురు.. నిరా సంధి
దేహ చాయకి నెరిసిన దృష్టితో పడిపోయిన చీకటి.. తెరలు ఊడిపోయిన నటనకి ...
వేషం నేర్పిన కథకి పట్టుకొన్న పోలికల మేకప్.. అలాస నికోశపు దండన
భయం నాకింకా కనబడలేదు,.. వెనకనే కాలిన నదీ మంటపం .. అడుగులు..
మరో చెదిరిన రంగు పునాదుల కింద ... దేహ నిశ్చరువుకి కట్టిన శ్వాస క్రియల నలతని కాలుస్తూ..
ఉండిపోవడం .. మళ్ళీ చేర్చిన కంటిలో దిగబడటం .. అందులోనే మిగిలి శరీర చిత్రం
తుడుచుకోవడం ... మళ్లించిన కన్నుకి .. భయం పొదిగి .. మాటని వెనక్కి తీసుకోవడం..
..............................
ఏకైకంలో సర్దబడని మసక బరువుల ఋణం కట్టుకొన్న కన్నుకి ... చిత్ర ఊడుపుని పట్టుకొని ..
స్తిమితంలేని అవపోత క్షమల మట్టిని దున్నిన సమయం చేర్చుకొన్న సవహేళత...
వెనకనే నువ్వు.. ముంచి తెచ్చుకొన్న ఝాము ముంపులో చేరదీసుకొన్న మంట..
గొంతులో పండిన భయం మాట మింగేసాక .. తెలీ తేలని చెమట దిక్కుల్లో ..
మసి పట్టిన చూపుల నిడివిని తోసుకొచ్చే పుట్టుక.. వాళ్ళు కడగని పచ్చి నెత్తురు
అక్కడే అంతా పట్టుకు పోయిందని .. చెప్పినపుడు.. ఎలా ఉంటుందంటే .. తెలియదన్నారు.
సమయ చికిత్సకి చుట్టిన చీకటి ఎగిరి పోతూ .. దేహం ఆచూకీని పట్టుకొన్న విందులో..
తానై పంపిన గజ్జెలు వణుకుతూ.. ఇల్లంతా మింగేసాక...
ఇంకా ఎందుకురా ? ఈ తలనొప్పంతా మోసుకు తిరగడం..
గమనత లేని దేహం తప్పించుకున్న మొండి జడలతో.. హద్దులు ఊడిపోయిన ... ఆ మూలలో
దృశ్య తీరికని కడిగి .. అద్దిన భయం.. కొన్ని నిక్షేప పంటి గాట్లు దిగబడి....
నిండుకొన్న బావిలోంచి తోడిన ఇంటిలో ... మళ్ళీ అలాగే కుదిపేసిన గజ్జెలు..
వెలిసిన ముఖాలని నెట్టుకొని.. సరి చెయ్యని నిందలని కట్టుకొని.. ఇక్కడే ఉండిపోయిన కిటికీలు..
నొప్పికి .. దీర్ఘ సంధిని కొంచెం నొప్పితో సర్దిన కథకి ... దూర గ్రహణ భూమి పట్టుకొన్న కునుకు..

సావలీల కుదిర్చిన కుంపటిలో చేరుకొన్న ముఖాలని తీర్చుకొని.. కావాల్సిన చీకటి ఋణం లోతుగా
కత్తిరించిన పోలికలతో.. దగ్గర పడి.. దగ్గి.. సొమ్మసిల్లాక .. అభయ నాలికల చిందు

..............................

బోర్లించిన రాగి బిందె .. దానికదే కిందపడి .. కొండ పండిన సముద్ర ఊళ ...
తాడు తెంచుకున్న గసలతో.. హద్దు పోసుకున్న నిరావి చెట్ల తోపుల్లో ... గడపల భూమి
కలశ తీరులని సరిచేసి .. చీకటి ఊపుని నింపుకున్న ఇసుక మేటలు.. రాకిడి తెలియడం లేదు..
నెలలు దాటిన వంతెన కింద నీటి గ్రహణం మింగేసిన చీకట్లో ... కెరటాలని తాగిన కొండలు..
కిటికీలోంచి .. మహా సంధాన దర్శనకి ఊతమిచ్చిన కుదుపు.. ఛాతీ నీరు
నీరు పోసుకొని ఉండిపోయిన సిగ్గు .. కొంచెం జార్చి పెట్టుకొన్న సందు మలుపులో ..
చెట్టుని తెగ్గొట్టి తలుపు చేసి ఏడుస్తారు.. కాగడాల వరద కనబడ్డాక....
ఏదీ వదలదని మళ్ళీ చెప్పుకొని .. కొంచెం చల్లని గోడలోకి వెళ్ళిపోయినా ఫోటోని లాగాలని చూస్తారు..
వేళ్ళ నిండా రక్తం .. కన్నుకి మసిపట్టిన బెంగని తాగి.. రెట్టించిన చప్పుడుకి ..
మళ్ళీ చేరదీసుకొన్న మాటని అరగదీసి .. సగం చిత్రం వదిలిపెడతారు... ధ్వని శిక్షణ
చప్పుడు కొరికిన మాటని.. తను మూసేసిన tap వెనకే ఉంచింది. నస నసలు..
వదులు బొమ్మల మంటలో పడి కల తీర్చుకొన్న ఆయాస గ్రహణ సాగులో పడి కనిపించక ...
మూసేసిన ఛాంబర్ బయట నుంచి .. ఎంత పిల్చినా వాళ్ళు ఉలకరు .. పలికరు..
అంతా మ్యూట్ చేసి ఉందని చెవిలో ఎవరో అన్నట్లయినా .. ఎటు చూసినా .. ఎవరూ కనిపించరు..
అయోమయ రాతల్ని తుడుచుకొని.. చెమట పండిన కథని తెగ్గొట్టి.. మట్టి వానల గూడు
ఉబ్బరించిన కంటితో మాట తేరుకున్న పొగలని దట్టించి... తోచిన వాయిదాలు
భయానికి రెండో పునాది ఇచ్చిన ఫోటో కిందపడి పగులుతుంది..
ఇంకెవరూ కలుసుకోరని.. రంగుని వదిలిపోయి బెంగ పెట్టుకొంటారని... కలబోసుకొంటారు.

**.................**

**మూడు రాత్రుల నవ్వు..పెద్ద కుంకుమల ఆరింద .. జంట తూగన**

అద్దం లోంచి వాడు ఎక్కడ బయటకి దూకుతాడోనని ... విసిగించిన కంటి గొలుసు చిక్కులు విడదీస్తూ..

రుణ పడిన గతికి .. గురుత్వ నిరోధ కక్ష్యని చేర్చి.. కథ లోపలి కథకి ..

చేర్చిన మూడు గదుల దశని .. సాగదీసి.. కొన్ని రుణ మార్మిత చలన కృతికి చేర్చిన ... చూయించిన

పంథాలని దాటి చేర్చిన కదలికనే ఒడిసిపట్టి.. మసిపోసిన దీర్ఘ గోడల కలయిక పెట్టిన నిప్పులో ..

భయ సాధన పంచుకొన్న తీగలు.. విసిగిన చెక్క పొట్టుతో దేహాన్ని పోతపోసి..

కలతకి తోడుపెట్టిన స్తూపంపై .. గోళం ఎర్రబారి తిరుగుతూ.. హెచ్చరిక లేని ఒరిపిడి తలలని ...

పట్టుతప్పిన కునుకుకి కట్టి.. కథల మాటని ఆరబెట్టిన గొంతు..

ఉన్నదీ .. లేనిదీ కలిపి.. చెదిరీ చెదరని దేహ నిఘూహమాల వృత్త ధారని పట్టుకొన్న

మూడు రాత్రుల నవ్వు... సగం పాలలో వేడెక్కిన భయం.. తీసేసిన చెవి బుట్టలు...

కోతపడని గది బయట పునాదులని జోడించి .. పైకి చేరిన శరీర జాలంలో

ముక్కలైన చీకటి సర్దుబాట్లని అద్దెకి తీసుకొంటూ.. అదే సరి చెయ్యని ఏక స్తంభం పై

కాచుకొని కూర్చొన్న విగ్రహాలు శరీరం పొందుతూ ... సంయోగ నిభ్రత

............................

కప్పేసిన దేహ జాతర మట్టిని .. గోళంలోకి విసిరి.. రుణ తీరికల మధ్య కదలాడే కంటి తూగుని సర్దుకొని..

పెద్ద కుంకుమల ఆరింద ... శిథిల నది గట్టుపై ... మాట తీసుకొన్న గర్భ గుడిలో వాన పోట్లు

ధూళి పట్టిన ఇల్లు స్నానిస్తున్న చప్పుడుని వెనక్కి తోసి... కదిలిన దోసిలి పొగలోని నిప్పు మడి

కాపలా లేని ఝాము మండలపు నీటి గంటని మోసి తెచ్చాక .. వెనక్కి వెళ్ళమంటారు..

భయాన్ని .. భయమని తెలియకుండా దాటివస్తే ఎట్లా ? అంటారు.

అక్కడ మిగిలిన నాటు కత్తి చెప్పే భయ జీతాల కథకి ..చుట్ట చుట్టుకొన్న రోడ్డు..

ఎక్కి వచ్చిన తీరికల మధ్య .. సగం దూరంలో ఉండిపోయిన కాళ్ళ కావెడకి ..

నొప్పి పెట్టిన భుజాలని చేర్చి.. ఏక సన్నాహపు నిద్ర గాలి ఊరుకొని ..

ఇరుక్కు పోయిన కళ్ళకి జేర్చిన పెద్ద గంటల గుడిని .. సరిపెట్టుకున్న నీటి దోషాల రుద్దన కుదుపు

పై ఉంచి న కథ కుండలని జాగ్రత్తగా దించిన పగిలిన గుడ్లని చూసి .. కూలగొడతారు.

.............

నిండు శాపం పరాకుగా ఉంచిన గాజు సీసాలని తురిమిన చీకటి సానవేతలు

ఒబ్బిడిగా .. తమక నిరల్పు మంత్రణ గుప్పిన కరకు మాటలతో.. ఎక్కువ కానీయని నలతకి ..

ఎత్తి పోసుకున్న స్మరీయాల గట్టి మేకుని దిగబెట్టి.. పల్చని గుమ్మాల దిగులుతో పొడి మంచు

ఇంటి డబ్బాలు కట్టి మోగించిన హెచ్చరికతో తోడైన చీకటి ఆరాలు.

సగలించి కట్టుకొన్న దిష్టి అండలు మతి దూరం జరిగి కూర్చొవు. తెలుసుకొంది

వాటా అడగడానికి ..ఆ ఇంటికి రెండో గది లేదు.. మాట మింగేయడానికి చీకటి చేర్చిన అనుమతిగా...

పట్టు రాల్చిన వెన్నుపాము తప్ప.. పూసలు రాసుకొంటున్న చప్పుడు.. నేల కారిన జిగురు

ఎక్కడికని పోతావ్? స్వజమంగా కదిలే నిండు కొండల్లో తొల్చుకొని ఉన్న మాటల గొట్టాలు ..
నేనేం వదిలి పెట్టి .. నీ మాటని దగ్గరకి తీసుకోను.. .అక్కడ వదిలిన చోటు....

..................

జంట తూగన ... గుప్పెడు బియ్యం ఉడికించి దాచిన ఆవిరి కొండల్లో .. తొందరపడి దొరికిపోయి
ఎందుకు చెప్పుకోవాలో.. ఏం చెప్పుకోవాలో.. తెల్సినా .. ఎంత చెప్పుకోవాలో తెలియదు..
అవధిని చేర్చుకొన్న ఒప్పంద నిద్రలకి .. అలవాటుని దూరం చేసి.. భయంలో నానబెట్టాక ..
ఎక్కడా లేని అరుపుని చుట్టుకొని... నల్ల కొండల ఊయలతో చేర్చి .. పుట్టుక రెండో గట్టులో ఏడ్చి
దాచుకొన్న కథని మోసి.. నింపి చెప్పుకొన్న కాస్త తోడుకి .. కత్తిరించిన కొండల చెమట
వడ్డించనా ? అంటుంది.. నాకెందుకు? అదేం వద్దులే.. నేను చాలనా? అని..
చీకటి సర్దుబాటు చెయ్యని నీటి దేహం మరిగి.. కళ్ళని లోపలి తోసి .. ఇంటి నుంచి దూకేసింది.
అదే అనుకొంటారు.. మాటని చూడమని .. ముఖాలన్ని తోడుకొని.. చెప్పీ చెప్పని మసక భయం
చేర్చుకొన్న చీరల బుట్టలో .. ఓ చిన్న డబ్బా .. గరళం .. చూపు మింగేస్తుందని..
ఎవరో సీసాలో ఆ కబురుని పెట్టి వెళ్ళిపోయారు.. జవాబుకి రెండో దోసిలి లేని చీకటి చర్యలు..
పాతబడిన మాయతో రుబ్బిన చీకటి .. నురుగు మాసిన సీసాలు దుప్పట్లో దొరికినప్పుడు
వలస సరిచేసిన కంటి యేరు .. అదే మరో దేహం.. వాదులవ్వని శ్వాసలో దూరి ఎగిరెగిరి పడుతూ ..
సరిపెట్టుకోలేని విశ్వ నిర్భీక ధ్వని స్తూపం పాతి పెట్టిన పెద్ద కుండల ఇల్లు..
తను ..నన్ను సగం చూసి.. సగం చీకటి నూనె రాసుకొని కరుగుతూ.. నా వీణ ఎక్కడా ? అంది.
నేనే ఆటే చూస్తూ.. నువ్వు ఏ జన్మ కోసం మాట్లాడుతున్నావో అర్ధమౌతుందా? అన్నా...
శ్వాస చప్పుడుకి దగ్గరపడ్డ కథని పట్టుకొని.. మరి కనిపించక ఊరుకొంది..

........................

**అవసిత నిద్ర గుండం .. మోసిన గుహల తాళ్లు.. సలత నిడివి**

ఒంటి సారం తీసేసిన దుఃఖ అనులోమ గర్భాన కదిలిన గుడి.. ఆ వెనక కొండల్లో గాలి పోసుకొని..

వానని పీల్చేసి.. ఊరుని దాటి ముందుకెళ్లిన కథతో మోసిన గుహల తాళ్లు...
మందకొడిగా ఉండిపోయిన నిద్ర కరుకుగా లోపలి చేరి.. అప్పటి రెప్పల మధ్య కుదిరిన... బెదిరిన
ఒప్పంద చీకటికి .... తెలియని అనుమానాల రుణ సగం కుప్పపోసి ... ఆరణింపు.
విసిరేసిన ఇసుకలో పది దేహం కొట్టుకు పోతూ .. నవ్వు పేర్చిన కోరల నిండుగా వదిలిన భయం.
తను చెప్పిన ఇల్లు అక్కడెక్కడా కనిపించలేదు..మందు పోసిన రంగుల కాపలాకి .. నిచ్చాతకి..
నింపి పెట్టుకొన్న చీకటి కుండలకు ... వెలుగు రువ్విన కంటి సముదాయ ఖాళీలకు... ప్రయారణ
ఘూము పోసుకున్న .. మాట తీసుకొన్న .. కథని దాటుకొన్న ... మంత్ర నీరులని తొలచిన చెమ్మతో..
నిషాయ ధ్వని కేంద్రాలకు కట్టిన రోడ్లని దాటుకొంటూ... గుమ్మాలు స్నానం చేసాక....
తీరిక లేని అవస్థ ఊర్పుని మోసిన దేహం... కొంచెం సర్దుకొని కూర్చొంటూ ...

...............

పలవరించడం బాగా తెల్సు.. కన్నుకి పెట్టిన బొట్టుని కాదని దూరం జరుపుకున్న మాటకి ..
దొర్లిన జ్వర రేగుడు ముంతలని నింపుకొని తాగి.. మళ్ళీ సంధి సూత్రపు తికమకని చేర్చుకొన్న నడకల తోపు
నిద్రలేని కాల్చిన ఊరి బయట కూడలిలో ... చేరదీసుకొన్న భయమే నిగ నిగ లాడుతూ..
అలుముకున్న చిత్ర తోపుల్లో .. విందుకి కూర్చొన్న శత్రు ధూపపు మత్తుని తిరగరాసి..
పడి పోయిన కొండల మధ్య కొట్టుకొస్తున్న ... అవసిత నిద్ర గుండం... తేలిక చూరులు
పాతిపెట్టిన జ్వర కుండల్లోంచి.. కదలాడే నిద్ర రోహపు ముట్టడికి చేర్చిన కునుకుతో.. హద్దుని చెరిపి...
దండ కట్టిన నిద్ర చలనతకి పెనవేసుకున్న దూరాలని .. నమిలిన కన్నుతో దగ్గర చేసుకొంటూ...
సరిగా చూడలేకపోయానని ఏడుస్తూ.. ఇళ్ళని దూరం నెట్టిన చీకటి గోళాలు ... నేలపోత
తీరిక లేని నిద్ర చెడుల మందుని కలిపి.. ఆ చీకటి జారబెట్టిన కుదుపుకి... వెచ్చబడి
ఇంకొక శత్రుశాల నవ్వుకొని.. ఇక రాలేదులే అనుకున్నప్పుడే ...

...............

నిద్ర ధరించిన భయం .. మధ్యకి కోసిన నలస దూరాల కొండపై .. కాపలాకి దిగిన రోషపు గొంతుని
అరగదీసి పడిపోయిన గుహల చాటుగా.. మంటలు పట్టుకొన్న సలత నిడివి ..
అనుకొన్నదిగా .. ఇదే మిగిలి ఆగిపోదు. .. ఇంకోసారికి వస్తుందని దాసిపెట్టారు
సరిహద్దు కట్టుకొన్న ఒప్పంద మిగులురాతకి ... కొన్ని దస్త్రాల కంటి రాతని ఆసరాగా ఉంచేసి..
కంటి శూలపు పోటుని దువ్విన మిగులు రెప్పల పక్కగా ... చల్ల కుండల దరువు
నల్ల గోడలని తురిమి.. కొంచెం దులిపిన భయం పారబోసుకొన్న నుయ్యిలో పడి ..
పోలిక దొరకని ఇల్లు బయటపడ్డాక... కొంత అనుమానం ఉడికించి ఎండని మూతపెట్టారు
అదేనని నేను ఎంత చెప్పినా తను ఉండడానికి ఒప్పుకోలేదు.

ఆ చీకటిలో .. గర్భ శిలని అక్కడే ఉంచి వెళ్ళిపోయాక .. రుణ రోషమి కట్టుకొన్న గదుల్లో గుహలు మొలుస్తూ..
సంధికి తీర్చిన నినదాయ ఒగర్పుని దట్టించి.. కాపలా కాసిన దేహ పత్రాల సంధి..
ఎదురు తిరిగిన సంతర్ప పగుళ్లలో పడి.. విలదాయ నివార్పు పొందిన అద్దుకొంటారు
ఏకం కాని రెండో దిక్కు వేషంతో ... తప్పుకొంటారు... మళ్ళీ దగ్గరకి రారు.

...............

అక్కడికే చెప్పుకొని ఆగిపోలేదు... వాళ్ళుగా ఏ కొత్త కథని తీర్చలేని కంగారులో నింపి ..
కూర్చిన సగం ఆయాస ఊపిరిలో మండిన దృష్టి కలతని పాడుకొంటూ..
దూరంలోకి చూసి ఆగుతారు..మన్నింపు పట్టుకొన్న కాళ్ళని జోడించి చేసిన నడక చివర .
మార్చి చేసుకొన్నా ఒప్పంద గమన మోసుకొన్న మోసాల కైపులో ..
ఒడి నింపి.. నిస్వత కట్టిన జంట శ్రమల కలుపుని తీసి.. భయంతో ఏడుస్తారు
ఉండిపోవడానికి ఇక్కడా అదే దూరంలో పాడుకొన్న కాళ్ళని తాగి..
మరో చిత్ర నిందకి దొరకని కట్టు రాతలు.. సరి చెయ్యని మంత్ర చావిడిలో ఊరేగింపు
పొగరు.. రుణ వికర్ష ఖాళీలని కట్టుకొని.. దూకేసిన గుహల మధ్య తిరిగే నది.. పట్టు వదిలి..
విరుచుకుపడ్డ చీకటిలో ఎవరో చేసిన కలత ఊరింపుల మసక రేవులు..
శరీరాలు మాట తీసుకోక వెనకబడి ఏడుస్తాయి..

.................

**గుబురు నిడివి.. అందిపోసుకొన్న నీటి గోడు.. సమర్ప నీలంలో కాటేసిన నాల్కలు**

కలిసి విడిపోయిన చీకటి ఆనవాళ్లని నింపుకొని .. జరిగిన నిద్ర కథలని లోపలికి  దాటుకొంటూ..

అదే ఇల్లు.. కలబెట్టిన దుఃఖపు నీళ్లతో తొలచిన కలత ఋణం పిండిన దోసిలి..

ఆ దూరంలో.. పాడుబడిన గుడి .. రాత్రి కూలిన చోట నుంచి ,.. ఇంకా వస్తూన్న పొగ..

మంత్రనీరుని తాగిన పడకని వేలాడదీసిన కంటిలో .. శరీర గ్రహణం పట్టుకొన్న అస్థిర గుర్రు.

సమయమని.. నిద్ర నీరుల కుండలో దొరికిన అరుపుతో.. హద్దు మార్చి పెట్టుకొన్న నలత..

గుప్పిన ఆయుస్సుకి .. నిందలని వాదులు చేసిన కథకి .. దగ్గరగా ఉండిపోయిన .. తడిచి పోయిన..

పునాదుల నొప్పికి ... గుబురు నిడివి.. ఎప్పటికీ వెనక్కి రాని ముందు గడపల ఊరు.. ఛాయా మొర

శరీరం కాచి పోసుకున్న రంగుల నిడివిని సాగదీసి.. వెళ్లి పోయే నిండు గుణాల రేవు.....

ఒకరి దూరంలో.. ఒంటరి గుర్తుకి లేచిపోయిన గోడలు.. ఇరుకు నవ్వుకి సాగిన నల్ల జిగురు..

గబా గబా .. మాటని మింగిన ఖాళీల బయట ... గోడల్ని  కాల్చిన పునాదిని సగం తోసి..

చేరగిలిన చీకటిని రువ్వి.. కంటి ఎరుపుని రాల్చిన మట్టికి నీరు చేర్చి.. భయం మెత్తిన బొమ్మ

ఎవరు చెప్పారో .. వాళ్ళు మళ్ళీ కలవలేదని అనుకొంటూ ఉండిపోయారు

.........................

చల్లబడిన గ్రహణ ధూపం .. పట్టి లాగిన శ్వాస జరుగుడు ఛాతీని నొక్కి పట్టి .. భయం సాగిన పాట

అటు మూల చెక్క ఇంటిని దాచిన కొండలు.. అందిపోసుకొన్న నీటి గోడు... సంభాల చోద్యం

బంధన కూలిపోయిన పై కళ్ళ శాపం.. ఖాళీ చేసుకొన్నా దేహం చేసిన అరుపు.. నిక్కిన చెమట

పొమ్మని అనేక ముందే .. నిండు రాతని కప్పుకున్న సమయ బిళంలో ఊరేగి ..

సర్దుబాటు కాని కథని ఊరేగించి చేసిన నిర్బంధ పూడికలు.. చెడిపోతలు

మందలింపుల మాట బొంగురు పోయింది.. హద్దు ముట్టని కథకి నీరుని పట్టి..

స్పృహ ముగ్గిం చీకటిలో తప్పిపోయాక .. నిండు శీతల సముదాయ నిడివికి చేర్చి..

తప్పుకొన్న కాళ్లలో మూత పెట్టిన కుర్చీలు... ఆ పైకి వేలాడదీసిన మంచం.. మూడు కుండల తాడు

ఉండాల్సిన చీకటికి రెండో నిద్రల అభయమిచ్చి.. కడవరకు పంపిన నాజూకు విగ్రహాల

తీరికని దాటుకొంటూ.. నజ్జు పట్టిన కథలకి .. భరోసా లేని మాటని .. రంగులో కలిపి చుడతారు

వీక్షణ కప్పుకున్న నిండు దోసిలిలో ఊగే భయం .. సంకెల పండిన చెట్లు విరబోసుకొని..

ఆయతమాల శ్వాస గొరుగుడు కేకాని .. పదిలంగా తోడిపెట్టినపుడు ఒరిసిపోయిన కథలు..

వేలాడి .. రెండు నిద్రల కథని దూరం చేసుకొని.. అక్కడే ఉండిపోయిన జోడు కిటికీలు...

చెదురు మదురు గొంతులని తడుపుకొని.. లాలపోసుకొన్న పారాణీ కాళ్ళని జాగ్రత్త చేసి.....

సగం చప్పరించిన నీటి భుజాలు .. కాపలా పెట్టుకొన్న నిరావధికి చీకట్లో ..

..................

సమర్ప నీలంలో కాటేసిన నాల్కలు .. నిలువునా ముంచేస్తాయి.. అమాంతం కూలగొడతాయి..

ఎక్కువా .. తక్కువా కాని.. పల్చని నిద్ర జోరుల తెరని చుట్టి.. కనబడని చూపుతో నింపుకున్న మాటలు..

చీకటి మోసిన కంగారుని .. వద్దని దూరంలో ఉండిపోయిన నిలువు బెంగల లోతుని .. తిరగబడి ..
త్రిజోతన కంట్లో ఉంచిన కాపలాకి .. రెండు పక్కలా ఊడిపోయిన మాటలకి .. శిధిల నిద్రకి ..
ధూళి గొంతుని నూరిన నడకకి.. మెత్తగా మెత్తిన కంటిలోని నూనె గాబులని తిరగమోసి .. గాలింపులు ..
వెళ్లి .. ఉండనని చేసుకొన్నా తీర్మాన రాత్రుల నిందనకి.. కలబెట్టిన రంగు దోషపు నిరవడికి ...
శాపిత సంధి గ్రహణం చేర్చుకొన్న మంటల్లో తిరుగుతూ.. ముఖాలు దాటిపోయిన
విరుగుడు భయం చేర్చుకొన్న నడకని తొక్కుకొంటూ.. పీడన .. ఆరబెట్టిన పిడుగు
మరింత నల్ల కమురుతో మళ్ళిన గట్టుని తెగ్గొట్టి.. విభిన్న తోడు గొంతులు పండిన నిప్పు
ఉండిపోవడం తెలియక ... నసపెట్టిన స్నానాల గదిలో ఇంకా ఆ శరీరం అలాగే పడి ఉంది.
శూన్య సారం మోసిన కంటిని కప్పుకొంటూ.. తీరిక లేని జంట పూడికలు చేసిన వంతెనపై..
మాట తీసుకొని.. సీసాలో పెట్టి .. భూమిలో పాతిపెట్టాక ... నివురు గప్పిన కలతని కూర్చి ...
అపనమ్మకం గుప్పిన కంటి ధూళిని తుడిచి.. నిప్పుల బుట్టని తిరగదోడిన కన్నుని...
అలాస మండలపు చెదురు మదురు గొంతులతో ఎదురై.. నిలబడి కూలిన రోడ్లని వదిలి..
సంధించిన ముఖాలన్ని పట్టుకొని.. తీరిక లేని సాధ్య దీపం చేర్చుకొన్న మసలింపు..
నేలడి రొమ్ములు.. కొరికి దూరం చేసుకొన్నా చీకటి అనుయాయి .. పైకి కట్టిన ఇల్లు..
ఇలా తెలిసిపోవడమే మరో అడ్రస్ తో ఇరుక్కొని .. దుఃఖ పడుతుంది.

........................

**అంత కలిసి చేరలేం.. విడిపోయి బరువెక్కిన కన్ను .. నింపాది మరకలు**

చెప్పుకొని తిరిగే నిద్ర నిడివి హద్దుల్ని .. పారబోసుకొన్న భయాలతో నింపిన నింపాది మరకలు

నా దేహం.. ఏకం కాని మంత్ర మత్తుని సాగదీసిన కంటి పాలని పిండి.. అసితామయం
అదే సిద్ధ మాయకి దొరికిన కన్నుని తాగి.. చిదిపిన చీకటి ఋణం తీర్చుకొన్న అవస్థ
నల్ల కళ్ళ  గుచ్చం విప్పుకొన్న కిటికీలకు ... రంగు కడగని గుమ్మాల జిగురుకి...
జిగురు నవ్వుని కాపాడి .. దండుకొని పోతున్న గాజుల చప్పుడికి .. శ్వాస దృష్టిని జాగ్రత్త చేసిన చీకటి ..
అనువాద దుఃఖ తీర్మాన కూడికని చేర్చుకొని.. మరో చివర తెలియదన్నప్పుడు...
అంటుకు పోయిన రెప్పల మధ్య గాలి సంధులు కడిగిన నడకని  తూచుకొంటూ..
ఇంకిపోవడం .. తెలిసినా అటు చూపు తిప్పక దూకేయడం.. వలవలలాడటం... శిలకూర్పణ
మార్చి పెట్టుకొన్న కొండల చివర యజ్ఞ పీఠం .. సిద్ధమని .. అక్కడ పట్టిన గాలిని తీసి...
సీసాల నిండుగా మత్తు పంచిన కాటుకల గోడుని.. ఇగిరిన శాపిత వలయ కీడుని అప్పగించి..

.......................

చేరలేమని తెలిసి.. విడిపోయిన మారకాలని వదిలించుకోలేమని భయపడి .. మరో పక్క
సవ్యనాథ గడువుని ఎర్రగా చేసి.. సర్దుకోవడం రాని రెండు చేతుల్లో చీకటి కరిగిన దాహపు మంచు పేర్చి.
ఇంకా అనుకోని కథల రంగుకి .. పీక నులిమిన మత్తుని కవ్వళించి..
సమయం దొరకని పెద్ద చీకటి ధ్వని రక్షలో .. పూడిపోయిన కంటి శిక్షని తొప్పుకొని ముందుకి జరుగుతూ.
. హేయమ హద్దుల్లో పడి కమిలిన చీకటి గడువులో .. తలుపు చప్పుడు..
వేరుపడి చెప్పుకొని.. మహా గోళం ఉడికిన కంటి లోకి చేరి .. విశ్వ నోహోళి కట్టిన గదిలో పురుడు..
అదే మాటకి దూరం జరిపిన కాళ్ళని కలబెట్టి.. రుణం తీరని కలలోకి నసిగి..
ఫిల్టర్ చేసిన దృష్టి ఖాతంలో ఊగే నిద్ర బరువు గొంతు తాగి.. హటాత్తు చేతుల మెలికని జోడించి..
కొంచెం వివరం లేని సన్నాహాయ తీరుకి .. బొటన వేలి బొట్టుని తుడిచి..

...............

వాడు నెమ్మదిగానే అన్నా .. ఖచ్చితమని తెలుస్తూనే ఉంది.. రెండు జడల పాల నవ్వులో .. ఏడ్చే భయం
అటు .. ఇటు చూడడు.. కళ్ళలోకి చూసి .. నీటి గ్రహణం కమ్మిన నవ్వుని విసిరి.. లోతు పగిలి..
నదిలోకి దూకి కాగడాల కొండలా మెరిసి.. ఎంతనుకొన్న అంత కలిసి చేరలేం ...
ముసిరిన దేహ చలువుల ఒబ్బిడి కాళ్ళని జోడించి.. కొన్ని ముఖాల నిండు కట్టడిని కడిగి..
ఆ ఇళ్ళకి .. నాకూ .. ఋణం తీరిందని ..తను తోసేసాక ... గోటి రొప్పుల మొర
విపరీతము.. సంధి చలనకి దొరకని అలముడి రసాయన గతికి దీపం పెట్టి.. చల్లనేత
రాసి పెట్టుకొన్న కొండల ముందే .. ఉరి పోసుకున్న ఖాళీలని దాటించిన శూన్యంలో ఊగిపోతూ..
ఎంపికలేని .. పేరుకున్న చీకటికి శాసన గతికి .. ఉండిపోయిన ఖాళీల మధ్య కోసుకుపోతున్న నది గాట్లు ...
నూరిన భ్రమణ గుండంలో నిప్పు గొంతులు.. ఎండ మడిలో ఉండ చుట్టుకొన్న భయం కరిగి..
ఊరుని పక్కకి తోసి.. వెళ్లిపొమ్మని అనకముందే కనిపించదు... దుఃఖపు వాటాలు సర్దుకోలేక

సాధన విడి గోడల మధ్య కౌగిలి కూపం కప్పిన కథని చేర్చి.. ఉడికిపోయిన దీపాల కావెడలో

ఉంచిన తలల పొట్టుని.. మళ్ళీ పోగులతో కట్టి .. చప్పుడు లేకుండా ..

చివరకి విసిరేసిన ఇల్లు.. చందన గనిలో పాతరేసిన కబురుని .. అంతా అయిపోయాక చెప్పి..

గాజు తలుపు చల్లబడి.. చూపుని మింగేసాక.. మంచు పాతర పేలుతూ.. చలి గొడుగులు..

మందలింపు.. మాట తీసుకొన్న దేహ జల్లుని ఊడ్చి.. అవధికి మోసిన దేహాల కూపం

విప్పిన రంధి చెట్లు.. విరిగి పడి.. చెప్పలేమని వెనక్కి దూకుతారు

........................

ఇదొక గుంభన రాత్రంలో పడి కథ చెప్పుకొన్న అలుముడు స్థితిని .. ఒదార్చి చేసుకొన్నా.. రాసుకున్న

ఒప్పంద దేహ స్థావర గడువుని దాటి.. సాగలాయన ఎత్తు గొడుగులు ... మూల కొండలు

ఇంకేమీ తెలియని మసక ద్రవ సెగకి .. రంగు వడపోసిన కసిని నులిమి.. కొలిమిలో తలలు

సవరించిన నీటి గుణాల మధ్య కదిలే ధ్వని శాపం మాటని తీసుకొని.. ఇగిరిన మంటలు.. రక్షాతోపులు

పాతి పెట్టిన బొంగురు నీలాల కెరటం చెప్పుకొన్న .. అసలు గుహల కథ.. భయంలో మెదిలి.. ఉలమడి రాక

క్షమించి ఉంచిన శత్రు ఛాయల ఊపుని.. కత్తికి కట్టి.. రుణ తాండవ పూనకాలని నెట్టుకొంటూ..

చేరదీసిన కొన్ని ఖాళీల చీకటికి ఇచ్చిన సముదాయ శకున ఊపులు పండిపోతూ..

ఎందుకో ఎదురైనప్పుడు ...విడిపోయి బరువెక్కిన కన్ను కనిపించి.. చేదు రాతల సవరింపు

హద్దుకి చేరిన శత్రు ఋణం కప్పిన మగత నీరుకి గట్టుకట్టి.. ఊరబెట్టిన గ్రహణాల వాసన

పొగరుగా ఊరిపోయిన చిత్ర నిద్ర కథకి చెప్పిన మలుపులు పట్టేసుకొంటాయి.

...............

**శేష తొడుగులు .. నిర్లిప్త మాయక ఋణం.. కలనీరు**

నిశిత గంధపు మత్తుని వదిలించిన కథలకి .. దూర గ్రహణ గొంతుని వడపోసిన మెలికతో నిగ్గుతేలి...

గుప్పుమని చేరగిలిన వాసన కరిగిపోతూ... ఎక్కువ కాని విపరీత వీధులు.. శ్వాస దోయలు

వదిలేసిన కత్తికి.. భయం గుప్పిన చెట్టుకి.. మోసపు ఇంటిని దాచి కనపడిన గుడికి.. శేష తొడుగులు ..
తిరిగి.. తిరిగి .. చేరుకొన్న మట్టి వంతెనల పక్కాగా చేర్చిన నుయ్యి. .. పెద్ద ఇటుకల కన్ను
పలవంత హద్దుల్ని చేరదీసి కన్నుని పాతుకొని.. వదిలేసిన ముళ్ళుతో కలుక్కుమన్న మాటని తాగి..
వరుస తప్పిన కథలకి గోడని కూల్చి.. వదిలిసి పోయిన ఇల్లుని కావాలని ఆగుతూ.. అడుగుతూ ...
చేర్చి పెట్టుకొన్న లిపి మాటలకి రెండో రుణపు మోతాదుల నిండు వేడుక..
వేరుపడ్డ కథలు లేక ఏడుస్తూ.. గ్రహణ చిక్కని ఋణం బరువెక్కిన చీకట్లో పడి .. తూలిపోతూ..
గట్టు రాలిన ఊపుతో.. నురుగు పట్టిన మోతాదుల మందుని గిలకొట్టి తాగి..
మత్తు జాడలు విరబోసుకున్న .. ఇంకిన సముదాయ గుండంలో పడి తిరుగుతూ..
అదే కథని మళ్ళీ చేరుకొని.. జరిగిన మాటలని తోడిపోసుకొని.. నిద్రలోమన కరగమోత...
కకావికలం దేహ నిందని భయంలోకి ఒంపి .. కింద మంట పెట్టాక .. తొందర పడుతున్న
శ్వాస శిల్పాల గడువుని రెచ్చగొట్టి.. స్వేద రుణాలతో పడగ విప్పిన ఛాయలు.
ఊరడి లేదు .. కథకి సాగిలపడ్డ చీకటి రేవులో అందిన సగపు ముట్టడికి చేర్చిన అద్దకాలు..
తురిమిన వ్యతిరేక కూర్పుని .. వ్యతిరేక తొడుగుల నిప్పుకి చేర్చిన శరీర మాయని చేసి..
తిప్పి పెట్టుకొన్న వీధిలో శేష మాయక నీరు గడ్డకట్టిన కథలు.. వెళ్ళుబోతలు...

.................

మామూలు గర్భ విందుకి .. దురా శ్రమణాల కట్టడిని కట్టుకొని.. దేహం నిండుగా ఉంచిన
నిప్పుల కొలిమిని .. ఇంకా ఊది.. లేవదీసిన నీటి ఆవిరి గొంతుతో.. ఉరిమిన ఆపత్తులు
అక్కడే ఏం జరుగుతుందోమోననే భయం ఊపేసాక .. త్వరపడి నిద్ర గతులని సరిచేసి..
ఊరట లేని కథని లాక్కొని.. మలుపు పట్టిన కన్నులోని కీడుకి చెప్పిన కథ..
కాలనీరు చేర్చుకొన్న కొండ గడపల దగ్గర ఉండిపోయిన ముఖాలని తాగి.. ఋణం తీరని ..
విడిదికి చేర్చిన శత్రు నిద్రల పుంజింపుని వదిలి .. రెండో రాక తెలియని .. నిర్లిప్త
అవశేష రుణాల ముట్టడి మోసిన చీకటిలో పట్టుకొన్న పునాదులు.. స్వేదన తేమ
అవే ఊగుతున్నాయని ఎవరో భయపెట్టాక .. నీరు పట్టని నది కదిలి .. రెప్పల పై నమిలిన చీకటిని మింగి ..
వద్దని ఏడుస్తూ.. చెల్లిపోయిన నడక రేవుల్లో పొడిగా చల్లిన గోడలు
పేరుకున్న నిద్ర జీవాలని ఆరా తీసిన కత్తికి పదును చేసిన గొంతుని అడ్డం పెట్టి..

...........................

ఊపిరి ఎండిపోయిన ఎడారి మండలంలో పొడి బారిన కంటి సూత్రం తెలియని హద్దుకి ..
చేరుకొన్న చీకటి నిరూప శిక్షల మలుపుకి ... మాట దాచిన కథగా అలసట.. గ్రస్తత తీవిని సరిచేసి
ఉబుసుపోని కిర్రింపులని వదులుతూ...భయం డబ్బాలో మింగిన చప్పుడు..
నిర్లిప్త మాయక ఋణం .. అదే దేహం తోడొక్కున్న రంగుల మధ్య చీకటి కాచేసిన స్పృహని బోర్లా పెట్టి ...

అదే సంధించిన ఖాళీలని తురిమి .. మరో పేజీకి దొరకని నిద్రలో కలుస్తుంది..
కుంటుకొంటూ పోయిన ఇంటి చేయాలని దులిపి.. సాయంత్ర తమన ఏడ్చినా ... ఇగిరిపోయినా
విరిగిన కొండ వడపోసిన చీకటి.. ఆ పెద్ద మెరుపు కప్పిన నిందని కలబెట్టి.. చెట్ల తోడు
ఉడికిపోయిన మాటలకి.. నొక్కుకు పోయిన పునాదులని జోడించి ఏడుస్తూ.. నిలకడ మెడలు
కప్పి పోయిన నడకకి ఊరబెట్టిన కథని తొడిగి.. హద్దుని లాక్కొన్న ఏడుపుతో నెలలు పండి..
ఊరబోసిన కథలకి .. రంగు దులిపిన పగటి రుణపు దృష్టి కలతకి ... నీరుని చేర్చి..
ఏదో తెలియాలి.. నటించి చేరదీసుకొన్న కథని తోడుకొని .. ఇగిరిపోయిన తోపుడు గ్రహణ రుజువులని సర్ది..
మళ్ళీ మొదలుకావాలి.. ఇంటిని అద్దంలో మూసిన గోడలకి చేర్చి.. కథ పండిన బిగువు చలి గుట్టలు..
అలా ఎందుకనుకొంటామో ఎవరూ వినరు.. ముందే తెలుసనీ ఒప్పుకోరు ... సయోమయ మధ్ధింపుని
సాగదీసి.. అటు పక్క ఆగిన స్థిత మండల కనుమల్లో పేర్చుకొన్న గుడి.. చందన పూతలు
వెనకా .. ముందూ భయం పెట్టుకొన్న చలిమండలంలోకి చేరాలని..

...................

**అద్దిన శరీర నెలలు.. కథలో మోసిన నడక.. మూడు పగళ్ళ చీకటి**

భయం .. అసాధ్య సాధనలో మెరిసిన కంటి జారు..రువ్విన దేహ సొరుగులో దొరికిన కథని పట్టుకొని..
ఊరట లేని శరీర నిఘ్నాతికి పట్టుకొని.. అరగదీసిన పెద్ద కలువుల ఊటకి..
గది మొత్తం నీటి బుడగలు లేస్తూ... మంచు ముంపులతో పండిన నల్ల వెన్నులో కాగడాలు..

లోపల మళ్ళీ శత్రు స్థితిని కదిపిన గోడలని ఉంచి.. వీధుల్లోకి లాగేసిన కునుకు..
పెద్ద పెద్ద అరుపులు.. గాలి పైటలు.. కొండలపై పురి తిప్పిన చెట్లు కవ్వాల్లా తిరుగుతూ...
భయమొక సాధ్య నిందకి పుట్టిన ఖాళీ మసకల ఋణం కూర్చిన నలుపు తెరలు..
చేదు మంటలని ఒరిగిన కంటి శిల్పపు ... పాత పునాదులని .. లేవదీసిన నిద్ర రాత్రుల మరుపుని
..చెదరగొట్టిన వెన్ను దాడుల్ని.. కందిపోయేలా ఉన్న ఇంటి ఎండల పాటని కరిగించి..
తాపత్రయ నిద్ర జాడలేని కట్టుకొని.. దోసిలిలో పండిన చీకటికి వదులు చెట్టుని కట్టి..
సాగిసలాటకి ... ఊయల ఊపిన భయ రుణాల గది చెప్పిన ఆనవాళ్ళకి.. దూరంగా ...
ఇంకో మాటని లేవదీసి.. అద్దిన శరీర నెలలు ...నిశీధి విచ్చిత్తికి చేర్చుకొన్న కథని కట్టుకొని..

..........................

వాడు ఒక శత్రుశాల వెనుక .. కాపలా ఉంచిన గుడి... ఇక కనబడదని చెప్పి.. ఇంకో మాటకి కూడా ఆగక..
ముందే సిద్ధమైన వాడిలా ..... కొండ పై నుంచి దూకేసాడు.. అసహన లుంగలతో హద్దుని చేరదీసుకొని..
గుర్రు పెడుతున్న మంత్ర కూడలిలో పెనవేసుకున్న చర్యలని పట్టుకొని .. చేదుగా మండిన కథ..
పోల్చి చెప్పుకొని.. చీకటిలో పోత పోసిన పోలికలు దొరకక గుక్క పెట్టి.. సర్దుబాటుగా...
నిమిత్త నది ఏకంలో .. గండి కొట్టిన తేలిక భయాల నటన కూరుకుపోయి.. కథలో మోసిన నడక...
అమ్ముల దీపంలో .. సారసారిగా వడపోసిన కన్నుని కడిగి.. ఊరబెట్టిన కుదురు నుదిటిలో..
దిగ్గొట్టిన రాతి కొండ గుచ్చుకొని.. పగిలిన నదీ రేవుల కథనీ వెనక్కి తిప్పి..
వదిలించి పెట్టుకొన్న స్వసాధ్య సాధకి.. మోసి తెచ్చుకొన్న నడకలో పడి .. తల తిప్పుకొని..
కదలక ఉండిపోయిన కరకు ముడిని .. ఖాళీ ఇంటిలో దేహ నీరుల ఆవిరి గొంతుని..
పూడి పోయిన శరీర దాపుల్లో .. పడి రాలిన చీకటి తలుపులు మోసి తెచ్చుకొని.. ఒంపిన కథ
నిండు గ్రహణ ఛాయావి కాల్చి పెట్టుకొన్న సరాసరి చీకటికి పోసిన నిలువెత్తు సహార్థ ...
మొండిగా తిరిగే కథలని జోడించి చేసుకొన్న ఒప్పందాలు. . లో మలుపుల జాడ
మళ్ళీ చెప్పుకొన్న పెను గుండాల నుదిటిని పోగుచేసుకొన్న కళ్ళు .. సాయాల నేలలో మొల్చిన భయం
మాట మండిన దేహ సారపు గందరగోళం ... తనివి తీరని శ్వాస దిగ్గున మంద్రతలు..
నింపి పెట్టుకొన్న బుసలతో పాకుడు పట్టిన నడకని తుడిచి...

....................

ఎంత చెప్పుకొన్న.. చెప్పిన చోట ఆగక .. ఋణం పోసిన కథకి చూపుని పంపక.. గాలి లుంగల పట్టుని జరిపి..
ఉనికికి చేర్చిన ఏమార్పు కూపాల్లో పడి ఆనవాళ్లు దొరకక ...
సాపత్య తీరికలని కట్టుకొని.. దేహతీర్థనలని జోడించే అతిక్రమ పోలికలు ..
భ్రమణ లాలాత చుట్టుకొన్న శరీర నెలలు .. కదలాడే కంటి చూపుని నేసుకొని.. మోసిన నడక ..

ఇక్కడే ఉండిపోయిన కంటిని విడదీసిన శూన్యంలో ... చిత్ర జ్వరం పోగలు రేగిన వాన ..
వాళ్ళు దగ్గరపడి చెప్పుకొని.. కొండలని దాటి.. ఆ ఎత్తులోంచి ఊరుని చూసి భయపడి..
మూడు పగళ్లు మోసిన ఆందోళ రాశుల్లో .. ఉబికిన నిద్ర కావెడల బరువుని ఈడ్చి.. మాట విప్పి..
విస్తృత మాయకపు స్తంభన మోసిన ముహూర్త కథన చప్పరించిన నుదిటిలో ...
కాపాడలేని దేహ ద్వేషం కప్పిన ఒరిపిడి ధ్వనికి చేర్చిన ఖాళీలని కట్టుకొంటూ...
మూడు పగళ్ళ చీకటి .. ఎర్ర బారిన నీటి మైదానపు చుట్టుని కొరికి.. లోపల ఉండిపోయిన
దేహద గుడి అవస్థని నెట్టుకొని... ఏడ్చుకొంటూ తీరిక తెలియని ముంపులో పడి..
ఆరాదీయ నిభీతం.. కాల్చిన పట్టుకి ..మరలా ఒరిగిన కంటి శోష మోసుకొని .. తప్పిపోతారు.
అక్కడ భయాల సంతర్పణ చేసి పంచుతున్నారు.. ఆ ఊరు ఎక్కడుందో దొరకనే లేదు.
పెద్ద కథల నదిని తాగి సొమ్మసిల్లిన భయం.. అందిపుచ్చుకొని .. అక్కడే ఆగి చూసుకొంటూ ..
చేర్చిన కంటిశాలలో ... పగటి కాగడాల మసిని రాల్చి ... నించుని కవ్వించిన ఓపికతో ..
తోడు పలికిన నుదిటిని కప్పి.. అక్కడే నీరు పట్టిన కథకి చేరిపోతారు.

..................

**శ్వాస తీరికల అనుభవం.. కథలో నవ్వు .. ఉండిన నీళ్ల కలక**

ఎటు పోయి ఎటు వచ్చినా .. కదిలే కన్నులోని మహా సావకాశపు చీకటి నింపుకున్న ఝాము పొద్దులో పడి.
ఇంటినిండా పసిగట్టిన శ్వాస తీరికల అనుభవం... ముసిరిన వాన బిగువులు .. నిందరపాటు
సాధ్యత తెలియని నిర్మయక శరీరాల ముట్టడిని .. భయం కొరుకుతూ...

భయం .. రెండోసారి వదులై.. మూడోసారి పిండేసినపుడు.. చిత్ర ధూపం కమ్మేసిన దుఃఖ శాసన రాతని
తుడిచి.. వెనక్కి చేరుకొన్న సమయ నిరాయ ధృవంలో ... కూలిన మసిపూతల గాజు తలలు
ఎంగిలిపడ్డ నోటి మాటలని దురుసుగా చేర్చిన హద్దుకి .. మిగిలిన వాన పైటల కింద నడుము వాల్చిన
దేహ సంధి ...కాళ్ళకి పెట్టుకొన్న ఇసుక గూళ్ళ కంకణం .. మోగుతూ.. స్థలపోత
ఆ రైలు మరిన్ని చీకటి సమయాల కుట్రని చెదరగొట్టి.. తెచ్చిపెట్టుకున్న నిద్ర జతల .. తిరగమోతల
కంటి మూటలని దులిపి ఖాళీ చేసి .. పైకి ఎక్కి నిలదీస్తుంది.
చెప్పి చెదిరి పోయిన కథకి .. రెండో చప్పుడు పీల్చిన కథని జోడించి..నోరు తిరగని చూపు
అద్దిన ఖాళీ గుండాల నూతిలో పడి ముక్కలైన అరుపులు.. రంగు తేలిన కంటిపోటు..
ఏదో తరుముకొస్తున్నట్లు.. ఉండక .. నిలబడలేని చీకటి నిల్వల గుట్టుని విప్పుకొని....
అక్కడ కలవడానికి వస్తున్నట్లు.. మరిన్ని నిందలని కాపుకాసినట్లు...

...................

తను .. నా శరీరం భద్రం చేసుకొన్న ఈ గది అలాగే ఉంచమని... కథని విని వెళ్ళమని
మళ్ళీ మనం కలిసి మాట్లాడుకొందామని కబురు పెట్టింది.. కథలో నవ్వు.. పుట్టిన గవ్వలు
దుఃఖం చిప్పిల్లిన మసక రాకలో .. కూలిన గుడి దగ్గర దీపం దేహం పొంది..
లోపలి అడుగుపెట్టి .. శరీరమంతా మెరుగుపెట్టినట్లు.. నిద్ర కట్టినట్లు
చీకటిలో .. గురుత్వ మాయలో తూఫాన్ నేను కొట్టుకుపోయి .. ఏదీ కనిపించని ఏడుపుని ..
తనలోకి ఒంపి.. క్షమించమందామని అనుకొన్నా .. .వీధిని కాల్చి చూడలేరు
చెరిగిన నిప్పు కుండల ఆవలింత కూర్పుల నడకని దాటి.. భయం నిగ్గదీసి..
కదిలే కన్నుకి మోసిన వీధిని పట్టుకొని.. సరిచెయ్యని ఛాయా ముంపునీ ముంచి..
కాల్చి పోయిన కథకి .. దూరం జరిపిన మాటలని పోగుచేసుకొంటూ.. పక్కకి జరిగిన చూపుని ..
మధ్యలోకి లాగి.. చేదు రంగుల కలయికనే జోడిస్తారు. మళ్ళీ ముఖంలో గుచ్చుకొంటారు
మాట బయటకు రాని స్పర్ధకి అంటుకట్టిన రుణ బరువుతో ఏడుస్తూ..
సాధ్య నిరావడి కట్టేసిన దుఃఖ నిదానపు మొదలుని తీసుకొని .. ఎవరో దొరుకుతారు..
ఎన్ని అడిగి .. మరిన్ని పోలికలు చెప్పినా ... సమయమూ బయపెడుతుందని అప్పుడే తెలిసింది..
వాళ్ళు ఒకే మాట అన్నారు.. అదేంటి.. శతాబ్దాల నాటి విసయమది..
మా పూర్వీకుల ప్రతిమాలతో మాట్లాడి తెల్సుకొన్నాం.. ఇప్పుడే .. అన్నారు..

........................

నిరాకర్షత ఉండిన నీళ్ల కలక పట్టేసిన చూపు చివర .. ఎవరిదో నురుగు కమ్మిన ఊపిరి చప్పుడు..
ఎత్తైన కొండ శిఖరం పై నుంచి కమ్మేస్తున్న గాలి సుంగలు .. సువాస మధింపులు
వడి వడి ఊపిరి రాళ్ళ సర్దుబాటు కథని పట్టుకొని.. నిశీర రంగు పిడుగులు లేని ... చేరుకోని...

చలన మంటప ముడులని బిగదీసి.. పక్కకి జరిగిన చూపుని .. విడిచిపెట్టి

మధ్యలోకి లాగి.. చేదు రంగుల కలయికనే జోడిస్తారు. పాలిపోయిన దృష్టి నడకని సర్దిన చీకటిలో

కనీ కనబడని నది కూల్చి .. బిగించిన చూపుతో చిక్కుకొంటారు. తెలిసిపోయాక.....

నిశ్చింత రాతల్ని పాతి .. పెద్ద పెట్టు దాడిని నమ్ముకోక నడుస్తూ.. భయం వద్దన్న కాపలాలని కనిపెట్టి..

దగ్గర పెట్టుకొన్న కథల గుట్టుని మోసుకొని.. తడి తేరిన నడుము మడతని తీసి..

సారస్థితమూ.. పిడుగుని పేర్చిన ఆవిరి గదిలో ఉడికిన చీకటి అయోమయ గారడీని .. నిలకడని

పొందిన కునుకుతో తప్పుకొని... సగం నిద్రలో పలకరిస్తారు.. మంత్ర కక్ష్యలో నీరు

ఉన్నామని కొందరు.. లేదని కొందరు.. వచ్చి మళ్ళీ కలుస్తారని కొందరు..

గడప గడపకి నీరుని కాటేసే కథని వదిలి .. దొరికి పోలేమని కొందరు ...

వచ్చి .. పచ్చిన వాగి వెళ్లే ముందు .. మరో సిగ్గుని కడిగిన ఉమ్మడి రాజీని మెదిపి..

కప్పేసిన కునుకుల జావ .. ఎప్పుడూ మరిగే ఇంటిలో... శత్రు కావలింతలు

ఉండిపొమ్మని .. మాట తెలుసుకోమని.. కథని రెండో చోటులో చివరకి చేర్చమని ..

రొందన గాలి అడుగుల శూన్యంలో ఎదురు తిరిగే నిద్ర సన్నిహితాలని తాగేసి..

కథ పేర్చిన చీకటి అనుభవ నడకని సరిచేసి ఉండిపోయిన చీకటిలో తప్పిపోయి..

ఒరిగి పోయిన నిశేష భయభూమిలో కొంత  రాకలు గడ్డకడతాయి.

............................

**అటు పక్కకి సాగ దీసిన కన్ను..భయాక జీరమాయ నవ్వు.. లస లస**

ఎప్పుడూ అంతే .. కాటుక పానాలని దున్నిన కంటి గోళంలో .. తప్పిపోయిన నిర్ణయ రీతిని కుదిపి..

అంచు తడిచిన కరకు నాలుకపై నిప్పుల బొట్టు... కట్టిన నిష్ఠూయ తీరిక

అక్కడే వదిలేసిన నిద్ర గతుల చుట్టపు చూపు.. పస లేని చెమట రాత్రులతో పాలిపోయిన కలల నిదర్శన ...

ఊదుకోని రాలిన చీకటి తర్జుమాలో పడిపోయిన వాన ముంతలు ... జిలిగింత కొడుతూ
ఉండిపోవడం తెలియని పగని పట్టుకొని.. బిగువు మోసిన కన్నుకి .. పాతిపెట్టిన నిప్పు స్తంభాల
పొగ రేగుతూ.. పైకీ .. కిందకీ లేని అనుమాన మెట్ల రీతిని కట్టుకొంటూ.. పక్క చూపులో నీటి గోడలు
పరిధి కప్పిన నవ్వు రీతులని సరిచేసి...అటు పక్కకి సాగ దీసిన కన్ను.. ఉండటం.. విడిపోవడమూ..
భయం మోసి తెలియని ఒడిలో పడిపోవడమూ.. ఇగిరిన ఛాతీలని నలిపి మరో చిత్రవీధి
నెరిసిన మాటల సగం కోపడి చూపుకి .. దిష్టి తగిలిన నిద్ర ఊరట పగిలిన సాగతీతలో
సాధించిన రుణాలు.. బుట్టలో పట్టిన వాన సెగల కొండలు.. నిరోప చలన
పట్టుబట్టి.. చీకటి సగం జోడించి.. హద్దుని మళ్ళీ చేరదీసి.. కథలో గొల్లుమన్న నీటి రొప్పుని కుదిపి..
తెలియని నడకని మోసి .. కూరుకు పోయిన మట్టి ద్రోణుల్లో శిధిల నిర్మాణం..

......................

అప్పుడెప్పుడో దొరికిన ఖాళీ ముఖాల కొరివిని .. ధూళి పోసిన లస లస .. గది నిండుగా .
. కమ్మేసియాన్ శ్వాసల చప్పుడు వెనక దేహం కనబడక.. మతి భ్రమణ
ఊరేగిన చిత్ర కంపరం కన్నుకి చేరదీసిన గడువుని పట్టుకొని.. ఉరిమి మీద పడ్డ కథ..
వాళ్ళు చెప్పుకొని .. విన్నామని దాచుకొని..ఎవరని ఎవరూ చూసుకోక ... గదికి రెండు చేతులతో నోరు తెరిచి
కిందకి రాలిపోయిన ఇంట్లో కుదేలైన గొంతుని చాపి .. మళ్ళీ చాటుచేసుకొన్న ఇబ్బందులు..
వినిపించుకోక వెళ్లిన చూపుకి .. మెల్లని కంటి శోష దీపం మింగిన కలబాటు మొవ్వుని దువ్వి..
పడిపోవడమూ.. నటనకి చేర్చి .. హద్దు బయట కుదిర్చిన విపరీత నలుపుని తుడుచుకొంటూ..
రెచ్చిన కాళ్ళ వెనక .. నొప్పి తీర్చిన భయం మగ్గుతూ.. చిప్పడిన గుక్క

....................

వాళ్ళు మళ్ళీ అదే అనుకోని.. పదే పదే .. అదే కథని జాడించి పెట్టుకొంటూ..
తేరుకోలేని సగం నిద్రలో చూపు పట్టిన కథ ఆగిపోతూ .. భయాక జీరమాయ నవ్వు...
బయట పడటం .. లోపలి గొళ్ళెం బిగుసుకు పోవడం.. ఆగిన నిద్ర ధూపపు పొడవు పెదవిని లాగిపెట్టడం..
నిలబడి కూలిన మసక నుయ్యిలో చిలకడం.. వద్దని రెప్పల నిందని వడపోసుకోవడం
వద్దని కదుపుకొన్న సన్నుడి ముఖం కప్పుకొని ... మాట జారిన నాలికతో.. కోత పెట్టిన.. రాత సర్దిన
సరంజామాలని పేర్చుకొని... నిడుమల దొంతరలో సెగ ... స్థిత మంద్రణల రేగడి చెవులు
వాడిన నిర్లజ్జ గడువుకు మోసి తెచ్చిన కథని లేవదీసి.. అక్కడే తెలియని బరువు మెలికలు..
ఊరట లేని గదికి .. మెడకి .. నడుము చుట్టిన కాస్త ఎంగిలి నోటితో నవ్వుకోవడం..
జరిగీ జరగని చోటులోంచి .. భయం గుప్పుమనడం.. నెమ్మది పోకడలు
పాదాలకి పుట్టిన చెమట ఏడ్చుకొంటూ.. గుహల్లోకి పరుగులు తీసి చల్లారిపోవడం.
కలిపినా నటనల రంగుని వదిలి.. తెరలని అంటిన భయం అలాగే దుళ్లగొట్టడం..

పెట్టి తీర్చుకొన్న నిద్రాలకి.. శాప రీతాల కథని బోర్లించి.. అంపకాల శ్రమలేని కంటి ధాతువుల
అరగదీతని నేసుకొంటూ.. మరి దొరకరు.. పట్టుతప్పి కిందకి దిగిపోతారు
పీల్చేసిన దుఃఖ పోటుని ... వెన్నులోకి పట్టిన చీము వణుకుని.. చెదిరిన అవాక్కు పుట్టు రాత తుడిచి.
దృష్టి నికారపు పెద్ద దుమారం కప్పిన కథకి .. రొప్పుని ఊపిన నీటి చెట్లు..
జత సవర ... నీజ్ఞాత కాల్చిన భయసంధికి కావాలనే కనిపించక ... విరోయ నిలుపుడు
విడిపోయాం .. నిద్ర ఋణంతో చొచ్చుకు పోయాం.. గ్రహణ తీర్పరి భయధార
వెనక వదిలిన నివ్వెర పాటుకి .. మాటని గట్టిగా తిప్పిన నిండు గతుల రంగు కూలడిని ..
అతికీ అతకని.. నిండు రాతల ఎత్తిపోతని దాచుకొంటూ.. రేగిన నిద్ర జీరల కంటి నులుముడు ..
పూర్ణ వినికిడి నిషూర్ణతో కమిలిన చీకటికి అద్దిన దీపాల అండ కమ్ముకొస్తుంది...

............................

**ఆనత జోడింపు..ఊల్కమ సెగ.. ఆ కొసన హెచ్చరిక**

దేహం పిండమై .. స్థితి చక్ర ఎక్కు పెట్టిన కేక భయమై .. నిర్లజ్జ .. నిర్దయ .. నిరాకార ధ్వని దీక్ష..
నిరూప నిద్ర వీధి.. ఊల్కమ సెగ .. అంటుగట్టిన నిద్ర గ్రహణాలు కొండని తొలిచి ..
కాటు పెట్టిన నల్ల పాల ఊపుకి .. ధారకట్టి.. రజో నీలంలో మూసేసిన దృష్టి ఖాతాలని దాటుకొంటూ..

భయం పుంజుకొని.. ఒగర్చిన ఒంటరి గడపాలి చెట్టుకి.. ఇంకా వేలాడుతూనే...

తేలికపడ్డ దూరాల్లో.. పీల్చుకొని ఉన్న గారడీ రుణాల కైపుని .. పొగలోకి చుట్టి.. కదలిక లేని

నిరాదీక్ష క్షణంలో పడి .. సర్దుకోలేక ఊగిపోతూ.. అస్థిర దేహ ఊంగన...

అద్ది పోయిన చిత్ర నడక .. పూర్తి కథకి చేర్చిన .. భయపు మొదటి మెట్టులోని నీరుని తోడి..

బరువెక్కి ఆ కన్నుని కాల్చిన రొప్పుతో .. ఒరిగి.. మనలో మన మాటని దూరం జరిపి...

వెళ్ళడానికి లేని రెండో గది గుమ్మం లో ఆ పెద్ద వచ్చి వెళ్లి .. అప్పటికి పదేళ్లయినా ..

కనిపెట్టుకొన్న దేహ నిద్రల వారింపుని తోడుతూ.. గట్టు కట్టుకొన్నామని.. వాగుకీడులు

.........................

ఆపాయ ద్రవం .. మోసి పెట్టుకొన్న కొండల్లో కూడిక లేని గంటని కలిపి..

ఉనికి చిత్రం వాడిన నడకని అదే పనిగా చూస్తూ.. ఆ కొసన హెచ్చరిక.. ద్రువరశ్మి

వెళ్లడం ఇక లేనప్పుడు .. మరో దొరకని జ్ఞాత అంపకాల కూడికని కూలదోసి..

పండిన రంగుల వెనక .. కూలిన కాళ్ళని పట్టుకొని.. చూపుని వెచ్చజేసి వణుకుని కాస్త సర్దాక..

పడమటి రెండో మధన చీకటికి చేరి .. దుఃఖం నములుకొంటూ... సెగ మాయణం

రుణ సంధీతన .. మరో గట్టు కట్టిన చేదు గ్లాసులతో తాగి.. సొమ్మసిల్లిన కంటితో ..

తెల్లబోయిన కంటి కునుకు .. మాసిపోయిన ఝూము మునకల గట్టుని లాగి

అలావాటుకి .. మరో చావు చుట్టిన కంటి శ్రమని తీర్చిన కథకి .. రెండో దోసిలిని చుట్టి...

గట్టు తెగిన ఉసూరు మాటలని ఏకం చేసిన కంట్లో పడి భయం నాని ... అరుస్తూ..

నెమ్మదిగా ఉండిపోయిన నడకని తూగించి.. అంతు తెలియని ఉమ్మడి రాతలు .. భయం

తెలియని హద్దుకి కట్టిన తలల ఒడ్డులో కలబడి.. చెల్లిపోయిన ఊపిరి రంగుని ఉడకబెట్టి..

పక్కకి జరిగి ఉండిపోవడంతో.. భద్ర తనిఖీలు పెట్టుకొన్న సమయ నీదరలో

.......................

హగిలిపడి.. బూడిద రాశుల్లో కప్పుకున్న శరీర నిండు రాత్రులు పండిపోతూ

అవధికి ఋణం గుప్పిన నెలలని కట్టుకొని.. ఆనత జోడింపు.. నల్ల గ్రహణాల కొండ

సాకారింపుకి .. సాధన గుట్టుల కలబోతని పట్టుకొని చెలరేగిన కథకి .. రెండు కక్ష్యల దూరంలో పడి

మత్తుగా తిరుగుతూ.. నిప్పు మింగిన పుట్టుకలో కథకి మిగిలిన రుబ్బుడు రాత్రు

ఇంకిపోయిన పచ్చ రంగుల ధూపం... నల్ల మెట్లు.. నీలం పొగైన నవ్వు.. నుదురు కమిలిన సిగ్గు

హుల్మీలన .. తాకిన చూపులు కట్టిన గోడని కూల్చి.. కొంచెం దున్ని పట్టుకొన్న సంధి శ్రమకి తీర్చిన

వీధి భాగోతం .. నిర్ధార చిత్ర కలకలం.. వంతులు వేసుకొని కట్టుకొన్న ఊరి గుడిలో .. శ్రవదీర్ఘన

మంచు పిడుగు కూలి ... కోప గుండం మూసుకు పోయిన జ్వర జీరలు.. కమ్ముకు పోయిన నిండివేతలు

తట్టి .. తట్టి ,. తీసిన తలుపు.. పిలుపుకి సవరదీసిన చీకటి నువ్వెడని కట్టుకొని..

కొంచెం బరువు పెట్టిన ఏక గ్రహం పూడికని తీసిన వెనక నీరు.. గట్టు తీసిన రేవు

మమేకం.. సూర్య నిహీలకం .. భయ సమేయం .. విశ్వ దర్జన అనేకం .. కసి నిర్జన గత్రైకం

నిస్త్రీత స్థిమిత రాత్రంలో పిండిన దేహ మతి... ఉండటమని .. లేకపోయిన కునుకుల స్థితి నీరకం

........................

పట్టూ బిగువులు మన్నికని దూరం చేసుకొని ...వదులు ఋణం తీర్చుకొన్న పీడనకి పిండిన

భయం మోసుకొని.. జోడించిన కంటిలో .. కొంచెం పగలగొట్టి లోపలి చూస్తారు.. కబురుని రాల్చి ..

రెండో కంటిలో నిండిపోతారు. మసక కీడుని కాల్చిన దేహ ఋణం పట్టుకొన్న కొండల్లో తొల్చుకొని..

నీరు పట్టిన నవ్వులోని.. నల్ల గోడల కూర్పుని .. చేతి వేళ్ళు ఆపలేక .. దుప్పట్లో నిండి..

ఊపిరి నలత పీల్చిన కొండలని దగ్గరగా ఉంచుకొని.. కాస్త ఆవిరి పట్టిన కసికి ఇగిరిన మూర్చలు.

ఒరిగిన శోధాలతో ...సాధనాల నిజ ధూపపు మండలంలో .. పెనవేసుకున్న ద్రవ పూర్ణ రుజువుని ..

సరాసరి కదిల్చిన చీకటికి ... మడమ తిప్పిన కథగా ఉండిపోయిన నిగ్రఝురులే ..

పట్టూ .. బిగువులు .. ఛాయమ కక్ష్యల్లో నిండుకొని.. కదిలిన మూటలని పోసేసుకొన్న గంటలకి ..

రుణపడి నేర్పిన కథల మధ్య ఇగిరిన అవధికి ... మైలల ఆరాణి ఊటకి వెలిసిపోయిన పెదాల పోటు

రెండు కొండలని దాటి.. సామ్య లీలకి నేర్పిన మాయా గ్రహణాలు .. తొందర లేని విపత్తికాల

మూతని తీసి పంచుతూ... కొంచెంలో కలిసిపోదామని..

............................

**ద్రవల రోష్ణమి ...పట్టించుకోని శ్వాస రేవు.. సాధార ప్లోనీత నివార**

పట్టుతప్పిన కంటి నడకకి నేర్పిన దుఃఖ తీరికని జోడించి.. అటు తిరిగి వద్దన్నప్పుడు కమ్మేసిన కోపం ..

ఏడ్చి పట్టుకొన్న నడకలో గాలి పట్టీలు.. ఉమ్మడి రాట్నాల ఎత్తుకొండలో చప్పుడు

నిద్ర పొక్కిపోతూ.. ఎర్రబారిన చూపుకి చేర్చిన దోషపు మోతాదుల కథకి ..

ఉండిపోయిన రంగు .. శేషభూమికి కదిలిన చీకటి అనుయాయి పరిధిని కట్టుకొంటూ ..
తెంచుకు పోయిన నిద్ర నాదపు పొడిని కప్పిన మునకల కథ.. పలదోళన
ఎవరమూ కాదు.. ఎక్కడా ఆగిపోలేం .. భయం దూసుకుపోతూ తగలబడింది.. మరల్పు గది...
కప్పుకు పోయిన నిద్ర కవాటాలు కూరిన చీకటి వలసకు.. రెండో గంటని వదిలిన కునుకుని సరిచేసి..
ఉగ్గబెట్టిన దేహ రహస్మిత ఉడికిన మట్టి కొండల్లో .. దిగబడి.. ఊపిరాడని భయం కమ్మిన రంగుతో
వెలిసిన  కలుషిత నిద్రకి ... అపారక ధ్వని చిత్రణ కథకి నొసటని దిద్ది... రంధి పొగలు
కూర్పరి చేర్చుకొన్న గోడలని దాటి .. పైకి చేసుకొన్న ఒప్పంద నిద్రలకి .. ఆనహేయన
సాధన సగం చేసిన శరీరం ఉరుముతూ.. హెచ్చరికలేని అవధిని కట్టుకొని..
లోపల ఉండిపోయిన కాస్త చిరాకుని వదిలి ... చెంపల్లో మగ్గిన దోష రూపులు
లొక్కుపోయిన శరీర వదులుని ఇగరబెట్టి.. ఉన్నదనే ద్రవల రోష్ణమి ...
పొత్తు దులిపిన కంటిని .. కూర్చి పెట్టుకొన్న ద్రోణుల్లో .. ఊరిపోతూ.. నిరాకార పూర్ణ
........................
విసిగిన చూపుకి .. వేడెక్కిన కునుకులోని ధూప పోతల రుణ ఘాడతకి .. మప్పిన రుచి
తప్పించి పెట్టుకొన్న కథల కూర్పుని విదిల్చిన కరకు మాటలకి . దండన రవ్వలకి
తోడు దొరకని విపత్తు గతుల రెండో చక్ర నింపాదుల ముప్పడి ... రుజు తీర్థ పెద్ద గట్లపై ఒద్దిక లేని
మహా ఝురులేసిన దాడి.. ఎత్తి పట్టుకొన్న దీయతకి నేసిన మెట్లు.
పెద్ద కన్నులో మత్తు కూలిన భయం పట్టుకొని దూకిన కొండల మెరుపు..
పారబోసుకొన్న కంటి క్షేత్రంలో పిసికిన చీకటి ఋణం .. మూలకి చుట్టిన కథల జాగార దండింపుని
హద్దుకి .. తీసి పెట్టుకొన్న చూపుల లోపల నీరు ... ఇగిరి పోయిన ఇల్లు
శ్రమ తీవ్రంలో .. నెట్టేసుకొన్న సగం కథ .. కాపాడిన నిమిర్పులని మోసే చీకటి..
నది మింగిన కొండల కింద ఒడిసి పట్టిన కథని తాగి.. పగిలి ఉండిపోయిన గది ఏడుస్తూ..
తేరుకోలేని  సాధార ప్లోనీత నివార.. వెళ్లిపోవడమనే .. పదార్ధ చింతకి ..
పోల్చి పెట్టిన నగర దోషం గుప్పిన గాలి నురుగులు కటిక నిజం మోసిన కష్టంతో..
హద్దుకి ఊరేగడం .. చెలరేగిన మాటకి కంగారు పడటం.. నిండి పడిపోవడం..
పికిలిన గొంతు ఖాళీలో నిండిన నల్ల గాలికి వణికి .. కిందికి రాలి.. మాటని మింగడం..
......................
ఆమె ఆ మంచం పైననే ఉండిన క్షిజయ చీకటి వదిలిన ధీరతని కార్చుకొని.. సవరించి
వీధి పండిన పెద్ద బజారులో .. కొన్ని నిదాన గుండాలతో .. తొరిపిడి కోపాలని వదిలిన స్పర్ధ
ఎవరో కని పెట్టుకొని మీదకి దూకుతారు. ... వద్దులే అని వదిలేసిన కథ...
ఎవరమూ .. ఇంకా అలాగే ఉండడానికి ఇది మళ్ళీ చెప్పుకొన్న ... నల్ల బొట్టు దిద్దుకొన్న పెదాల ఊసులు

చీకటి నివేది రక్షల ఇల్లు అసలే కాదు.. ఉన్నవి గోడలూ కాదు.. దయకి చేర్చిన నడకలో మిగలవు.

ఉండిపోయిన మాటలూ లేవు.. పట్టించుకోని శ్వాస రేవు దగ్గరగా వెళ్లి.. కొండని దాని పైకి దొల్లించి ..

నగర దోషం దిష్టి తీసిన కళ్ళని మూసుకొని .. సమయ మండలంలో ఉరిమిన కక్ష్యల్లో ...

పడిపోయిన నటనలు.. తీసేసిన మేకప్ లు .. పెద్ద నోటిని కప్పిన బట్టలు.. కొన్ని నిదాన గుండాలతో ..

తొరిపిడి కోపాలని వదిలిన స్పర్ధ .. ఇంకో అనుమానం మిగిలి లేదు .. పైకి రాదు

ఉమ్మళించిన దేహ గాధకి పుట్టుకని తోడి.. కథకి చేర్చిన నల్ల రంగు దీపం సాగదీసి..

కన్నుకి దొరకని దోష పాదపు ధూళిని కట్టుకొని.. చెమ్మరించిన కరుకు పాటల మిళనజతి

చెదిరిన నిరావాది కేకాని పట్టుకొని వడపోసి.. గాలి నల్లతని కుంగదీసి .. పొట్టకోసి..

అక్కడే చేరుకొన్న నిరాలయ చూపు గోడల్లో బీటలు పడ్డ నిద్ర భయాలు.

నిద్రని పిలవక ముందే .. తలుపు మూసి పరుగులుపెడతారు. శ్రమ ఊషణం

బొంగురు పోయిన నిద్ర సంకేత జరుపుడికి .. పట్టి తీసిన కాళ్ళ పొడుగు గాలి నుదురుల కెరటాల పట్టుకి ..

జేరబడిన సగం రంగులతో వెలిసిన కథకి.. లోపలికి జరిగి ఉండిపోతారు

.........................

**ఉన్నప్పుడే... మంచు నిగ్గర .. గెడ ఊడిపోయి..**

బలమైన .. కంటికి తగిలిన .. నిశిత కరకుతో తప్పుకొన్న చీకటి వలస .. చేదు మండలంపై పడి

ఆనవాలు లేని దుఃఖ నిద్రని ఇచ్చి వెళ్లిన ఆ భయాల కొండ చల్లగా నిద్ర పోతూ... విశ్వ రూక్షణ

చలన క్షితిజ గుండ్రల్లో ఊరేగే నడకని దాటి.. చిత్ర పరిధిని కాచి రక్షించిన చూపు.. సన్నితాపం

వదిలేయమని.. ఉన్నా అదే చోటులో మర్మగురుత్వ తమాషాని పట్టుకొని.. కాసేపు కనిపించదని
ఉన్నప్పుడే మరింత సమయ విగ్రహాల పూడికని కాదని .. విఙ్ఞ రాధీన కూలబడి .. ఒంట్లోంచి
చూపులో పోసుకున్న వాన గాట్లు దిగబడ్డ కునుకు పండించి.. మాటల చలిని గిలిగించి....
కలబెట్టి నేసుకొన్న ఊరట కప్పుకొని.. జోడించిన మహా సర్దుబాటు కూర్చిన కంగారుని . గసరాల్పుని.
కూర్చోబెట్టి.. మైల కార్చిన చీకటి తలపడ్డ కథని ఊరబెట్టి.. చెప్పడం వివర్ణ సాధికారంపై ..
ఊదిన గొలుసు మెడల నలుపుకి పండి.. కథలోకి తెలియకుండా దూరి.. వినికిడి రాతల కైపుని తోసుకొంటూ..
అదే మళ్ళీ తిరగబడి కోతగా ఉన్న గోడలపైనా ఆగి.. కొత్తగా కనిపించినా.. నిషి రాకల నిద్ర గెడ

........................

గుభిల్లిన దేహ నిడువుల కక్ష్యల్లో ... శరీర నిస్సత్తు పూడికలని వద్దని.. ఊపిరిని చూడాలని .. నిమరాలని
దగ్గరకి జరిగి.. భయం విడిచిన వస్త్ర నిద్ర కి ... శ్వాస నిగ్రహంలో కథని తెలియక పిండి....
కలబెట్టిన నది వికార పలమార్పుని చేదుగా నానబెట్టి.. ఉండిపోయిన రాకపోకల చప్పుడు మరిగి
ఇంటినీ .. కథలు చెప్పి మూసుకొన్న కిటికీలని .. నిర్భ వంతుల దూరంలో తాగి.. ఊరిన గతిలో
మళ్ళీ అలికిడి లేని గట్టి నిద్రల ఆనవాల్పు పిడికిలి ... సర్దుకొన్న నదీ వాలుల కుట్రలు
మంచు నిగ్గర .. మట్టి కొట్టుకుపోయిన నిద్ర దేహళీ కథనాన్ని ఉంచేసి .. ఖాళీ పట్టుని పిసికి...
కన్నుకి నింపిన వ్యతిరిక్త నిడికిడి వేవెల్లకి భయం కలిపి .. గిరా గిరా తిప్పాక ...
ఇంకేదీ వద్దని శెలవు తీసుకొన్నప్పటి ఖాళీలు తిరగబడుతూ.. ఒంట్లో పోసుకున్న స్నాన బరువు.
యత్న రాజీల్లో అంతా తెలిసినట్లే అనుకోని.. రాత్రికి రాత్రి వదిలేసిపోతారు.

...........................

అదే సాధ్యం కాని ఓర్పుకి ఉడకబెట్టి.. కళ్ళలో నూరిపోసుకొన్నగంధక అనులోమ విగ్రహాల పట్టుని ..
విదిలించి.. కన్నుకి చేర్చి నిలువు వీధి కథ తాకుతుంది.. తాక కుండానూ వెళ్ళిపోయి అబద్ధాల్లో ముంచి ..
కొసలు కోసిన నిద్ర చలన ఊగిన మర్రి గుబులుతో దూకి .. నీటి శరణు పట్టుకొన్న మాయమాటలు..
కొండలు మోసిన రాస సమయ నిద్రని వదులుకొని .. అక్కడే వాలిన నదికి . సాక్షిత ధీమా కలిసి నెరిసాక
.తన చీరని కట్టి .. దూరంలో ఇల్లుని చూపించి.. కురుచగా ఉండిపోయిన నవ్వుకి .. ప్రపాయ
యఙ్ఞ భూమిని చేర్చి.. కునుకు పట్టిన దోసిలిలో కుదిరిన ఒప్పంద తీరులని తిరగరాసి..
హద్దు ఎలానూ మరో చూపుని ఉన్నప్పుడే చూడక మసకలు పడుతూ.. హేళన పట్టిన కునుకుతో..
రెండు వైపులా కత్తి నూరిన మంచు నిగ్గర వణుకుని .. అద్దంలోకి పట్టి ఏడుస్తూ.. కుదుపేస్తూ
తనది కాని దూరం ఇరుక్కొన్న గుర్తుత్వ మాయీకరణే ... తెల్సిన తేలికల్లో ఓలలాడి...
తనని చేతుల్లోంచి దూరం చేసిందని ఏడుస్తూ.. రెండుసార్లు మార్చి పెట్టుకొని.. జడలు కట్టిన కొండలు
ఉండిపోవడానికి రాలేదు.. కాని కబురు దొరకని మాటలని మింగేసి.. దృష్టి నిమిత్తంలో పడి ..
చేరువ కాని నిషేశపు మంటని మింగిన కట్టెలతో ఇల్లు.. ఇంకా వంట మొదలుపెట్టలేదని చల్లగా చెప్పి...

.....................

అంతా ముందులా లేదని .. కలిపిన కథకి తెలిసిన ఊరుని కప్పుకొని .. భయం మర్రిచెట్టులా ఊడలతో లేచి..

దోసిలిలో విరిగి.. పెద్ద తూఫాన్ల గాలిని కోసేస్తూ... విరిత విపరీత సంధానంలో పడి.. ముక్కలైన కథకి ..

రెండో మలుపుని జోడించిన హద్దుకి సవరించిన కాటుక మండలంలో .. చీకటి దొరకలేదని మింగేసి ...

మాయమై.. చేదోడు వాదోడుగా ఉండిపోయిన ఆశత్రు స్థావర నిర్మలతని కట్టుకొని.. తోసిపోతూ....

ఇల్లు కోసం అబద్ధం చెప్పి గుడి ముందు స్తూపంలో శిక్షకి బడులడిగినపుడు..

దూరం జరగమని కోప్పడి.. నల్లబారిన నిప్పుతో నిద్ర పోయి.. తలులని భయంలో నానబెట్టి ..

ఇక ఈ రాత్రికి ఇంతేనని... గుట్టుచప్పుడు కాని దుప్పట్లకి  చెప్పుకొని.. నీరు పట్టి కుండల్లో తల వదిలి....

అదే గుర్రుతో .. నిద్ర జడని బిగించి లాగిన దేహం తిరగబడి.. ఒడిలో కూలబడి.. విశామూరణ

తేరుకోవడానికి లేని.. ఉండిపోయి సర్దుకోవడానికి లేని విపరీత పోలికని చుట్టుకొంటూ.. సంధి కూర్పు

విసిగిన ఋణం ఎదురేగి కదిలే నిద్ర విరుపులు గుట్టుని కదిలించి..  గెడ ఊడిపోయి.. వశీ స్థితం

మళ్ళీ అంతా బయట పడ్డాక .. మరో మాటకి దూరం చేసుకోలేని మధింపుకి కాల్చిన నదులని చిలికి ..

మళ్ళీ తెలిసిన చోటనే కదిలే నిద్ర రూపకాలు .. పండిపోయిన నిద్ర విధూషికాలు

నుదురు మాసిన భూమిలో దాడికి మోసిన కొండలు.. దేహాలని దాచుకొని ఇక కనబడవు

...........................

**2.ఒదిగిన హెయన కలలోమన ... తాకిడి**

**( ఆనక కలలోకి చేరగిలబడి....)**

**Dive into dreams .. personal anxiety towards to completeness. denoting factors of dark visuals… white nights … misty signatures…defects of liquidity breaths.**

విందేహ శరీర లాలకి తోడి పెట్టిన ఆందోళ తీవ్రాల కథ చేరిన ముట్టడి.. ఉండిపోవడానికి ఎవరూ లేరు...

రంపపు శ్వాసల నిద్ర గుండాల కైపుని తిప్పి కొట్టిన ముఖాలన్ని ... నిసృలుంగ ... వేడి హూనత
నిద్రకి చెదిరిన వర్ష గుండంలో పిసికేసిన కెరటాల కట్టడి .. తాకిడి... కలలోమన ..
నదీ సాయుజ్య రాతి భుజాలకి దమ్ము కాస్తూ.. ఆనక కలలోకి చేరగిలబడి ఒదిగిన హొయన ...
యధా నిజమపు సాధ్యంలో మెరిసిన చూపుకి .. వగరు నిడివి గుచ్చిన ఊరి చెట్టు.. కాలువలు
ఇరికిరుకు రోడ్ల మధ్యలో ఆ పెద్ద చెట్టు.. పైన వేలాడుతూ.. చిన్నప్పటి నా బడి.. షోడా కొట్టు.
తాయిలాల బండి.. రేకుల షెడ్లో గూడు తెరిచిన టాకీస్ .. అ పక్కాగా నేను చూస్తున్నప్పుడు
ఎగిరే రెక్కల గుడి.. నివాళి ఉరుముని జోడించిన కేక .. అప్పుడే మాటలు ఆపిన నది
తొమ్మిది బరువుల నిద్ర ఋణం కాచేసిన తీరికలో కలని తాగి... నిద్వార చేలన నిర్గతి
గొప్పడి తప్పించుకున్న వంతెనల కింద తన చీరని ముడేసిన కాళ్ళు ఇంకా తడుస్తూ..
విశ్వపు దేహ ధ్యానపు నిహీరణ .. పడిగాపులు పడుతూ.. కలబెట్టిన ఊపుడురాళ్ళ ఎద్దడి
నివేశ ధారణకి కలిసిన శతృ నివీరపు పుట్టు రాళ్ళని కరగదీసి .. పేర్చుకొంటూ..

.......................

గర్భ సహాయపు దుప్పటిని కప్పుకొని.. దొరికినంత గాలి కొండల బెంగ పట్టి తెచ్చుకొని.
ధుంధర పోసుకున్న .. కలకి లోపల కలల చీకటి తలుపుని తీర్చి లోపలి తోసినప్పుడు గమనించనదీ
తెల్సిన గొంతునేనని.. విలయ ఆజ్ఞన .. పరస్పర గురుత్వ గోళపు నున్నుడి . శ్వాస చుట్టూ కల కట్టేస చీకటి.
ఏదో అలక...అలాగని కాదనడం లేదు... కాని ఔననీ అనలేదు.. చడీ చప్పుడు లేని నిద్ర గోతులు
విందుకి రుచి తెల్సిన అయోమయంలో ఊగుతూ.. కదలని దేహ గుహల కూర్పుని వడికి...
విశ్వధ ముగుంపు పలికి రాకకై .. కలని మేకప్ తో రెడీ చేసి.. భయాన్ని touchup చేస్తూ.
కదలక తిరిగి పోయిన నీటి కథ బలికోరుతుంది.. కణుపుల ఉరి .. తరిగి పండిపోతూ
నిద్ర మోసిన సందడికి ఊరబెట్టిన కలని వదిలి .. సర్లే అన్నప్పుడే.. ఎవరో ఊగి వెళ్లిన ఛాయ...
గంగ నుయ్యి లోంచి పైకి లేచిన చీకటి నురుగుల అలపట మధ్య కూర్చిన వరద గజ్జల నూలు తాడు
పేనిన కథ.. కుండలు పగిలిన వంట.. నూనె కలిపిన స్నానం.. సంజ్ఞత
కత్తిరించిన నీటి కాగితాల ఫోటోలని పట్టుకొని.. చూపుల మధ్య నింపుకొంటూ ..
కదిలే నిద్ర విచలిత పట్టు రాలిన కంటితో... నులి పెట్టిన ఫలన భూమి వంతపాడుతూ..

................

సిగ్గు పడలేదని .. తన రెండో నాలిక తెర్చి హెచ్చరించాక.. భయం కప్పిన మూడో కన్ను సగంలో
కల ఆవలిస్తూ.. రెప్పలా జోడు భుజాలు కూలిపోయిన మెట్లని తోసుకొని..
ఉండాలని అనుకోక ముందే ఊరు కాలుతుంది. ముఖాలు కలలో దొరుకుతాయి.....
రెప్పలా కొలిమిని నది తాగి.. లోపలి తీసుకుపోయిన .. ఒళ్ళంతా గంపల గంపల చలితో నింపి..
ఊడలతో కట్టి.. కలల ప్రవాహ నిద్రని పెదాలలోకి వదులుతుంది. పరి నిషాయ కూడిక.....

అరువు తెచ్చుకొన్న నిద్ర దేహం చుట్టూ తిరిగిన తను ... ఇంకెంత సేపని విసుగ్గా చూస్తూ..
తన చీరలోంచి పోగుల పోగులుగా కలని తీసి మీదకి విసురుతూ.. మాటని వదిలేయమని..
రా.... మరి ... అన్నప్పుడు ... ఉచ్చరింపులు లేని దేహ బిక్ష ఖాళీగా.. కలలో పడి...
మత్తెడ కట్టిన జాజు గేలరీలు.... ఎవరో తోసుకొచ్చి వెనక నుంచి తొందరపెట్టిన...ఊపు మోడులు
ధ్వనిరేవుల్లో మహా సంతాప అంతః స్వేదకి మట్టి గూడుని సర్దిన హద్దుని విరిచి..
.కలబెట్టుకొన్న మంత్రం ఋణం ఊగుతూ.. గదిలో కూర్చొని ఏడుస్తున్న దిశా గోళపు నిండు కథ
.కలని వదిలేయమనడాన్ని  ఒప్పుకోలేక గుక్క పెట్టి ఏడుస్తూ...... నిద్ర సెగ ఊడదీసిన కంటి శోషకి..
స్వాందాయ కలవిడి నిద్రలేని ...  చురకలు పెట్టుకొన్న చీకటిని జోడించి చెప్పుకొన్న
ప్రపత్త శరీరాలని కప్పి రాల్చిన కంటి నొప్పిని సరిచేసి రుణ మెరుపులు .. ఎర్రబడిన నోరు
పెనవేసుకున్న .. ఒత్తిడికి .. నిండు గడపలని.. మూర్తవ గాలుల కొరవడి మూలాలు
తప్పి జారిన  కంటి చూపుకి నిద్ర గడువుల రక్షని కట్టి .. కనిపించని గదిలో ఎవరో ..
కల ఉంచి.. ఎంతడిగినా ..ఇంకేం చెప్పక వెళ్ళిపోతారు.. అది ఆక్రమణ మొదలుపెట్టాక..

.......................

ఉండటమంటే ... నేనడిగితే .. నీలోపలి కొండని పిల్చి.. చెట్టుని ఊపి ..
అ దూరంలోనే నాకో కల ఇచ్చి వెళ్లిపోవడం కాదు.. కలని ఇచ్చి కలలో ఉండిపోవడం ...
సర్దుబాటు సాధన ఏడుస్తూ .. నీటి కల్లోల ఊపు తిప్పిన భుజాలని కట్టుకొని.. చాటుగా..
ఉన్నానని లేనప్పుడు .. లేదనుకున్న కల మీదకి దూకి నొక్కినప్పుడు.. నిద్రాణ స్వరోలం
కాని ... లేననడాన్ని తెల్సుకోవాలనుకోవడం లేదు.. కూలిపోయిన చీకటి సజ్జన మూలాలు
అది భయమైనా సరే.. నీ దేహం సంపూర్ణ సమర్పణల గస చప్పుడు.. నుసివిన కన్ను
మృత్యువు ఎగిరిపడ్డ దేహ నిద్రల ఎడారి మొత్తం నది చుట్టుకొని.. రాత్రికి రాత్రే పుట్టిన అడివిలో
అనామకంగా తిరిగినప్పుడు.. ఆ ఊడల మధ్యల లోయలలో నేను అలిసేదాకా ఊగుతూ...
అదొక శరీర హుందన ... పరాయి నలసలపాటుతో అలమడి కట్టుకొని ... అమాసల తడి
అంతా ఎత్తు బిగువుల రసాయన క్రియగా కల కనబడుతూ.. మళ్ళీ ఆవహిస్తుంది

..............

**స్పుశిష్ట కేకల నిడివి.. బ్రహ్మాండ కంటి రుణాలు.. ఆ తలుపుల వెనక చెవి దుద్దుల నిఖీరా**
నిశ్చరించిన సాధ్య ద్రోణుల్లో పడి.. తమకపు నిద్ర ఊపులని పట్టుకొని.. అకారణ నిడివి
భయం పల్చబడి పాకుతూ....ఆ తలుపుల వెనక చెవి  దుద్దుల నిఖీరా... ఎండిపోయిన కంటిచూపుని తాగి.
. ఊగిన నిండు చీకటికి బయటనే కూలిన చేదుకలలు... సస్మయాల సంకీర సడుల
నువ్వు లేవన్నప్పుడు .. వాళ్ళు ఒప్పుకొని ఉండిపోయిన రోటి నవ్వులని దుళ్లగొట్టి..
అక్కడే తురిమిన అంటు కోతల చప్పుడుని పాముకొంటూ.. రుణ నేరవు గదిలో పడి..

ముక్కలైన గంటలు .. కన్ను తెరవని ఊగిసలాటల నొప్పి.. ముడి పెట్టుకొన్న కలతకి ...

కరుడు కట్టిన చీకటి చీరల గట్టుని కూల్చి.. రవికల బరువుని తొడిగి .. ఊరుకోక... పొమ్మనీ అనలేక

నిద్ర రోషం ముగ్గిన వాసనతో చీకటిని తోడుకొని .. మరి కనిపించక వెల వెల పడి....

నిదానమయ్యే ఊరి గాలింపుని పట్టుకొని .. ఊపేసిన కంటి రుణపు వేడిమిని కప్పుకొని..

హద్దు మోసిన గోళంలో పడి .. తొందర లేని కాళ్ళని తోసుకొంటూ.. మహా లోయల బరువు..

తేలికై వెళ్ళిపోతున్న నిండు నిడివి .. పాత పుట్టుకని కడిగిన అలుపు..

..............................

మళ్ళీ అదే భయం ఉడికించిన కల .. తన లోపల నొప్పి పెడుతున్న ఊరు.. తాను గుడిగా మారినప్పటి ..

వేల పాము తలల నదిలో ... వాన నిరువుల కట్టడికి చేర్చిన ఆయుస్సుకి..

బ్రహ్మాండ కంటి రుణాలు .. కప్పుడిపోతూ .. రెండోయ్ రాక లేని కరకు పుట్టుక ..

నూనె పులిసిన శ్వాస గాటుని లోతుగా దింపుకొంటూ.. విశో నిర్మిక ధ్వజన .. పై పై నిద్ర

సవ్య సహకారపు శ్వాస గమని మోసి తెచ్చిన కంటిలో పడి దుఃఖం అలిసిపోయాక ...

ఉండటమంటే .. శరీర కక్ష్యలో .. నిండు గురుత్వ మైకాలని దాటినా ఖాళీ ఋణం....

ఒడిలో కూలిన నిద్ర పోటుకి .. సంధి చేసుకొన్న మహా తీర్థం .. మళ్ళీ లేచి.. ఇదే నా దేహమని ..

కలకి నమ్మకమిచ్చాక .. పొంగిన నవ్వుని దుఃఖంలో పట్టి.. భయంతో కలిపి గోడలపై ఒంపాక

నిరుటి ధ్వని కలతని నమిలిన ఝామునే పట్టుకొని అక్కడే కొత్త రాతల మధ్య కుదిరిన రుణ పొద్దునే కట్టి

తప్పిపోతారు... విసిగిన దేహ బరువుకి .. నదిలో పడిపోయిన మెరుపులా ఉక్కకీ..

................................

సొమ్మసిల్లిన మంత్ర జోరుకి మతి చుట్టిన కంగారుని మొత్తుకొంటూ .. విలల దర్పణంలో పట్టి తెచ్చిన

ఆవిరి గుండాల కట్టడికి నెట్టుకొన్న వంతెనలు.... లోపల కట్టుకొన్న ఇల్లు మరి దొరకక

సరళ నిద్రల గాధకి మోసి తెచ్చుకొన్న కల నాదే .. మళ్ళీ నిన్ను చోటు అడగ లేదు..

ఊరికినే అక్కడ భయం చెప్పిన కలల రూపం ఒప్పుకోలేక .. దూరం జరిగినా .. రుణ పడటం బరువెక్కినా

వదలక ఏడుస్తూ కలకి దగ్గరైనప్పుడు... ఊరి చాటులో బరువుగా తడిచిన దుప్పటి

తిరిగి అక్కడికే వచ్చానని వికృతంగా నవ్వుతూ.. నిండిన ఎద్దడి గాథని తప్పించి కుదురుతో పండిపోతూ..

హద్దు ఊడిపోయిన కలకి చేరిన మసక రవ్వల కుదుపుని కట్టి.. అక్కడే ఉండిన నిద్ర తాకీదులు ..

మళ్లించిన నది బయట కూరుకు పోయిన భాషణ .. ఏకైక నిద్రాణ గడించిన కంటిలో పడి ..

మరి చుట్టుకొన్న అలమట రంగుల్లో గాజు రవ్వలు... పొడి నిప్పులో కుండలో .. పైన ఆవిరిని మింగిన కల

రెండో గడపలేని పొద్దులో పడి .. పోలికలేని ధ్వని కోరలు దిగబడ్డ కదలికనే దాచుకొని..

అక్కడే ఆగిపోయిన తచ్చాటకి నెరిసిన కలని అతికించి.. అదేనని నమ్మిస్తారు.

..........................

అప్పుడిక సర్ది వదిలి పెట్టిన ఇల్లు .. అ ఊరు నుంచి వెనక్కి రాదు.. భయం కళ్ళకి కట్టిన మట్టి పొంతనల ఊసటని నెమ్మదిగా తురిమి.. ఎవరు లేరో.. వాళ్లనే కదిపి నిండు గ్రహణం పట్టేసిన కంటి దోషంతో..
కలకి .. రెండో ముఖం ఇచ్చిన చోటులో పడి.. కౌగిలిన మార్చి చేసుకొన్న నిర్మాణ గతులని జార్చుకొంటూ..
స్పష్టత కేకల నిడివి .. తెగిన తలలు.. రక్తం చుట్టిన మొండాలు.. డబ్బాల్లో సర్దిన వందల చేతులు.. గాజు గిన్నెలో కూరిన కళ్ళు.. స్పూన్లతో కలబెట్టిన సొనల మధ్య రంగులు కక్కేసిన కల...
సమయ గోళాలు ఆగినప్పుడు.. మళ్ళీ తిరగడానికి లేని నిరాపేక్ష కలకి చేర్చిన రంగులని దాటుకొంటూ..
పెనవేసుకున్న దీపాల కొరివి.. మరి మూత పెట్టుకొని .. తలుపుని కొట్టుకొని.. రాత్రి అరగదీసిన ఓటమిలో సాధ్య ఛాయలకి ఎత్తి పెట్టిన నిద్ర సాగవు రంగుని కాదని.. అదేం చెప్పడానికి రావద్దని..
హెచ్చరించిన ఊరి నిడివిని సాగదీసిన రుణ గతుల సావాహనకి .. ఎవరో ఎదురుపడతారని ......
పక్క దారిలో నొక్కేసిన గొంతుకి . గండి పడిన కన్నులో ఊరేగి.. తెలియని నేతల చీరకి దొరికిపోతూ.....
నదికి దారి మళ్లించి .. ముంచేసిన ఊరిలో .. ఇంకా తను పట్టుకొన్న గుడి మిగేలే ఉంది.

..................

**తోడుకొన్న మాటలు.. దుప్పటి నీడ .. వెన్ను నజ్జు**

భయం తోసుకొస్తున్న జ్వర నిద్రలో పగగా ఉండిపోయిన చెమట హోరులతో..
కదలాడుతున్న నడకని వడపోసి... చూపు ముసుగేసిన కలతో పట్టుకొని..
చెమ్మబారిన కునుకుని కాల్చి.. రెండు పక్కలా కుదిరిన చీకటి తోరణాల ఇంటిని కట్టుకొని..
తనలో తనగా ఉండిన చేదు మంత్రపు తన్నుకులాటని జరిపి.. సంధి ధీరణ రీతులు
అద్దుకొన్న స్థితి మండప పునాదిని సరిచేసి .. తోడుకొన్న మాటలు... అలవాటుగా ..

దూరంగానూ .. పలవరపు చిత్ర స్తంభాలని ఒరిగిన చీకటి తన్నుకులాట పట్టుకొన్న ...

అనుసారపు మడతలు.. దోసిలి మోసి చేర్చుకొన్న పునాదులని సమర్ప దేహం ...

ఇగిరిన కళ్ళకి రెండో ఛాయలని ఏకరువు పెట్టి.. చీకటిని జోడించిన బరువుని ఈడ్చుకొంటూ...

ఉండిపోవడానికి లేని నిద్ర గదుల శబ్దంలో కునుకుతో.. తడబాటు లేని చూపుని పట్టుకొని..

నిశ్చరువుల కలలో నిండుకొన్న అమాస సముదాయాల కైపుని బిగించుకొని..

కనిపించని దుఃఖంలో పడి సుళ్ళు తిరుగుతూ.. . పులపరింపుల కన్నుకి చెవులతో జోడించిన హద్దులే కైపు.

చల్లారి పోయిన దేహ ఖనిజాల రొప్పుని అరగదీసి,.. సగం చనిపోయిన నిప్పులో మండుతూ..

కప్పుకున్న మాటలు. ... వెళ్లిపోయిన కంటి రథాల కొప్పుని సరిదిద్ది.. చీకటికి రుద్ధిన..కలిసిన చూపుల కక్ష్య..

.........................

వాళ్ళు కదులుతారు.. భయం వడికి .. చంచల మూర్తిని కనుక్కొన్న నడకని జోడించి..

హద్దులే పట్టుకొన్న బయట నడకని వదిలేసి.. పరిభ్రమకి ఉండిపోయిన కునుకుతో దుప్పటి రాల్చిన

గమ్మత్తు.. విసుగెత్తిన శ్రమలని మోసి తెచ్చిన పడకలు... రంగు బెంగల నలుపు పొగ

కలలకి నిద్ర పోయిన కంటితో.. హద్దుని కలిపి.. దుప్పటి నీడ చనిపోయిన పరాకు చప్పుడుతో..

అవధికి రెండో ముఖం విప్పుకొన్న కుదురు పాటని కదిలించి ... చేరగిలిన ఇంటిని ... నిమిత్తాలు

వసరాలతో పొడిని చల్లి .. కథలకి జోడించిన వీధి వీధికి .. రెండు వైపులా పడిపోయిన విసుగుని..

ఇంకిపోయిన అదురుపాటుతో.. కాళ్లతో అనుభవ ముంపులని.. వివర్ణాలపై తడిచిన కంట్లో

కాలబెట్టిన చీకటితో.. అనుమానపు శరీరాల్ని .. నిల్వరాతల కేంద్రంలో పడిపోయిన కేకలు

తల్లాడిన బయట కలలని ... సమయ గతికి అపవారణ ఇంకిపోయిన కలని వదిలి పైకి వెళ్ళిపోతూ..

జంజాటపు ముప్పులని కదిలించి పైకి తేలుతూ.. నజ్జు పెట్టిన చీకటికి తలుపులని కట్టి.....

ఒరిగిన గదిలో చుట్టలు చుట్టుకొన్న పాము... బుసలతో నిండిన గోడల్లో పగుళ్ల భయం...

వెళ్ళమని చెప్పిన శత్రు గుహల హద్దుని ... నీతో వెళ్లిపోయిన విసుగుని ...తడబాటుగా వాన సజ్జలు

గుట్టలు పడిన చీకట్లో పోసుకున్న నటనలకి అద్ది తీసిన ...వేలుని కట్టుకొని..

నియోమాల దొంతర్లతో పెనవేసుకున్న అపసవ్య కూపాలపై చీకటి జోడించి..

.........................

పెట్టిపోతలు .. నులిమిన కలలోని నిద్ర పూతలతో కమిలిన నాజూకు చూపుల యార్ధనకి ..

కొండల్లో రాలిన వాన మునకల సర్దుడికి .. విసిగిన రంగుల ముడుపుకి .. నిలువు కొండ

చుట్టేసిన ముఖాల మధ్య కుదిరిన చీకటి ఋణం ఏడూస్తూ ... సాధ్య నిద్రలేపి జారిన బండలు

చూపుల్లో పెట్టుకొన్న చీకటి నిస్తేజాలతో .. తోడిపోసుకొన్న మాటని కడిగి .. రుణ బరువుల సందడికి

నేసిన కథని దాటుకొంటూ.. తేరుకోలేని కంటికి నపాయపు భయాన్ని పట్టించిన పగటి బండలపై కలలు..

పెకిలించిన దీపాలని దాచినప్పుడు మొదలైన కల .. దగ్గరా వచ్చి వణికిపోతూ..

దోసిలిలో పోసుకున్న నిద్ర పూర్ణాలు ... కలబడుతున్న నడకలని దాటి.. ఒంపిన కుండలు
ఉండడానికి.. లేవదీసుకు పోవడానికి .. శరీర సన్నద్ధ ఉరుములని కురిపిస్తూ.. అస్త్రాణ ఛాయమి
తేరుకోలేని కెరటాలని కనిపెట్టి కలిసిన ముహూర్త దొంతర్లపై కదిలే మెరుగులు ...
తలపోసుకొన్న కదలికనే కనిపెట్టి.. ఉన్నాననే కంటి పోగుల అల్లికని తురుముతూ,,
కప్పుకున్న చీకటి వెనక పండిన వెన్ను నజ్జుని సరిచేసి కుంపటిలో ఉండిపోయిన
పునాదుల ఊపారింత .. ఉనికిని పట్టుకొని లేవదీసిన మిగతా నిప్పు పొదల్లో చెల్లిపోయిన నడక
చేర్చి పెట్టుకొన్న చలన కీడుని .. పట్టి తెచ్చుకొంటూ.. మరిన్ని కథలని కాల్చిన నడకని ..
వెళ్లి పోయిన శత్రు రవ్వలని మెత్తి.. హద్దుని మోసుకొన్న నిశ్వాస రాజీలు చేసుకొన్న
నిర్బంధ మైమీకరణ.. నిమిత్త కారణాలతో ఉన్నప్పుడే .. కలబడే దేహ ఉరుములని ...
ఇసుక పండిన కొండలు..కలిసి రావాల్సిన కునుకుకి వెచ్చ జేసిన ఉత్పాత తగువులా ముద్దని ..
పిండి.. పోతపోసి... రాళ్ళ కుప్పలా మధ్యలో కలిసిపోతూ..

.......................

**నియామ ఊరమ మసి.. పొగల నోరు.. చప్పిడి గొంతు**

విస్తుపోతున్న చీకటి చుట్టూ పట్టుకొని ఉండిపోయిన శ్వాసని కొరుకుతూ... నిద్ర పొంతనలు దొరకక
ఊడిపోయిన కల... ఉంచుకొని వెళ్లిపోయిన తన స్వాధిత శ్వాసలపై ఎర్ర కన్ను ఉంచిన సంతకం
ధ్వని మొక్కు తీర్చిన కల పట్టుకొన్న మాటలకి అర్ధం దొరకక ... చీకటి పట్టేస్తుంది...
నిప్పుజడలు అల్లిన చెట్ల వేళ్ళతో ఊడిపోయిన కొండల పక్క కారే మాటలు....
ఊరిపోయిన పొగల నోరు .. మిగిలిన ఒక్క పెద్ద కన్నుని భయంలోకి వదిలి .. దూకుతారు...
వెనక్కి రాలేవా ? అని అడిగినప్పుడు కదిలే నిద్ర గురుత్వ తిప్పటని నూరిపోసిన రంగులు..

వెలిసిపోయిన గోడలు.. నీరు పట్టిం గొంతులో మగ్గిన దేహ రాశుల కల్లోలం మునకేసిన నిందలని జోడించి..
ఊరు .. అ దూరంలోనే .. చీరని చుట్టుకొని మాయమౌతుంది.. తడి శాపాలు నింద .. తెల్లార్లు బరువెక్కి..
నిమిత్త దీప దేహపు సానుసన్న కొండకి దిగువున .. గొంతు ఊడదీసిన చాటులో...
విపరీత సగంలో కనబడ్డ కోసివేతలని పట్టుకొని.. పీల్చేసిన కథలని దాచుకొని.. కల
ఇంకేదో చెప్పాలనుకున్నా మాట అలాగే అరిగిపోయి నిందలని కదిలించి పూసుకొన్న భాషణల
కూర్పులో పడి .. ఇంకేం చెప్పుకొని దూరాలని దాటుతుంది.

......................

హేయన కల్పంలో నూరిన నిద్ర గంధకపు మంటని ఎగదోసి.. నియామ ఊరమ మసి..
తెల్లార్లు దగ్గినా సంకేత నిర్వాణంలో .. వాడు వచ్చి .. చడీ చప్పుడు లేకుండా వెళ్ళిపోతాడు.
కరిగిన కొండల మధ్య .. దీప పనలని దున్నిన కలకి .. ఏడు గొంతులు చూపుని నిచ్చి ..
కంగారు పెడుతూ.. సమయ గోడని బద్దలు కొట్టి .. భయం చూపించి .. చప్పట్లు కొడతారు.
అపప్రధ .. నిద్ర ధరించిన శూన్య చిత్రికల జంట రాతని తుడుచుకొని.. హశీర్ష ధుని
మరిన్ని ఝాముల కౌగిలో నేర్పిన ముఖాలన్ని పట్టుకొని... హై హీల్స్ టక టకలు
ఎవరికీ మరేం చెప్పుకోవడానికి మిగిలిన మాటలు లేవు.. భయాలు తిరిగిన జుత్తు పోగులు
కథకి నీరిచ్చిన కన్నుకి పోసుకున్న దేహ వరద విరిసిపోతూ ... నిలబెట్టిన ఇంటి ముందు.. ఉరి ఏర్పాట్లు...
కొంచెం మాసిపోయిన గుమ్మాలని.. కిటికీ నీరులోంచి పండిన గ్లాసులని.. నిస్త్ర కాపన
అ మూల భయం ఉడకబెట్టిన కొండ పల్లంలో దాక్కొని.. గడుసు శుభ్రతల లొసుగుని పట్టుకొని..
పలమారిన చీకట్లో తడుముకొంటూ ... దీపం చూపించి ఎగిరిపోతుంది.

........................

నిమ్మతొనలు ఊరబెట్టిన శరీరం .. ముసుగేసి చెప్పుకొన్న నటనకి దాటిపోయిన కలని .
కోప్పడి.. దేహం పొందని అనుమానం ఊరడిల్లాక.. హద్దులు తెలియని స్వయద శిక్షణ కరిగిన
చీకటి వరుస సంతలో తప్పిపోయిన కసి.. అన్ని మూలల అదే సవరింపుని కదిపిన చీకటి నిద్రవేటులు.
కొండలు ... అక్కడ చెక్కిన దారి గుర్తులు.. ఆ తాటి చెట్టుతో కొల్లబోయిన గుడిని నిలబెట్టి
పగిలిన కల్లు కుండలు.. ఏతావాతా దొరకని నీటి గుర్తులని చెరిపి పట్టుకొన్న దేహ ద్రవ నిరూప విఖరి...
పట్టు బిగింపులు లేని అవహేళమా గుంజాటన కాల్చిన దూరంలో పడి .. సమాలోవన కలతోపులు
సణిగి తెల్లారిన కలకి పట్టి తెచ్చిన నడకని ఊరడించి కనిపిస్తారు..
అన్ని మూలల అదే సవరింపుని కదిపిన చీకటి నిద్రవేటులు.
సర్దుకొని ఉండిపోవడం ఎటూ చేతకాక .. ఉరిమి మీద పడ్డ కలకి .. నిఘూరావణ
మూడు మూర్తుల శరణుని పట్టి తెచ్చిన చీకటి ఆనవాలులో చెలరేగి ... కాల్చి పోసుకున్న సహంకృత
చీకటిని జోడించి కప్పుకున్న .. ఇంకిత సత్తువుల కుట్రకి దూరం జరిపిన కథని తీసుకొని..

కలని మాత్రమే దగ్గర పెట్టిన భయాల చాపలో చుట్టిన తెల్ల పట్టీల నది.. స్వాంత సకిలింపు
గోడలనిండుగా .. కల్లు తెరిచిన కలలో పరుచుకొని .. నిద్ర చాటు కవ్వింతని తాగి ..
మరో ఉసురుకి దొరకని నీటి పాదపు నిర్జన మితిని కదుపుతుంది.

....................

అంత దగ్గరగా మరింకేం జరిగిపోదు..మాట మార్చుకొని .. రెండో భుజం కట్టుకోదు..
మసకని తుడుచుకొని.. అద్దం కోసం చూస్తే .. అదీ ఇక పనిచేయదు..అలారం లానే..
గదంతా భయం నిండిపోయి .. నల్లకోరల మొండి చెయ్యి రక్తం కార్చుతూ ... సలివల జోరు
తరుముకొచ్చిన  ఊపిరి ఒత్తిడిలో.. చెయ్యి తగిలి గ్లాసు కిందపడ్డప్పుడు .... పొగరు రోళ్ళు
కల తలుపు తెర్చుకొని బయటకి పాకుతూ వెళ్ళిపోతుంది.. కొండ అటు పక్క మాయలా ...
మళ్ళీ మళ్ళీ చెప్పుకొన్నా.... విడిచి పెట్టి తప్పుకున్నా ... చెదిరి నురుగుల కాపలాకి కట్టుకొని.. ఊళ డబ్బాలు
తప్పు ఒప్పుకొన్న చీకటి చీరల మధ్య చిక్కడి పాట బయటకు తెచ్చిన   చప్పిడి గొంతు మళ్ళీ దొరకక ..
తీర్చుకొని ఇంటి బయట కాపుకాచ్చి.. కొంచెం దాహమై .. నదికి వెళ్లి వచ్చేలోపు ..
అక్కడిక ఏమీ మిగలలేదు.. ఏదో తెలియనిది కమ్ముకొని .. చొచ్చుకు పోయిన నిద్ర తోపుల కలకలం
ఎదురు తిరిగిన కొందరి జాతక ఊపులని నలిపి.. పెద్ద గొంతుతో తూలి పడ్డ కథని పట్టుకొని..
మరో చలన స్థితి మంగళ గొంతుతో .. దూరం జరిపిన మొండి పగళ్ళని జోడించి కట్టుకొంటూ..
ఇంకొంచెం మాట చెప్పుకొని.. భయాన్ని దువ్వి.. దుప్పట్లో దాచుకొంటారు

................

**వయస్సు హేళకి .. లోపలి గుబులు పూత .. సాయు ఊడలు**

కొండలలోంచి దొల్లుకొంటూ .. కాళ్ళ ముందు పడ్డ ఇల్లు.. లోపల తలుపులు .. తలుపుల్లోంచి తలుపులు.
నా చిన్నప్పటి సైకిల్.. ట్రంక్ పెట్టెలో దాచుకొన్న పుస్తకాలు.. తురిమిన మామిడి తొక్కు.
పనస పండు తొనలు .. తేనె బట్టల్లో నానిబెట్టిన వర్ణ తీరికల నవ్వు చెవుల్లో దిగబడి..
అవి ముగ్గి వదిలిన వాసనలోంచి.. చూపుకి దొరకని చీకటిని దాటుకొంటూ.. ఆధ్య నిలాస కూర్పు
తను నా ముందు...ఇకిప్పుడెలా ? అంతా మాసిపోయింది.. మీ ఇల్లు వాళ్ళు ఎత్తుకెళ్లిపోయారు..
అ దెయ్యాల బావిని పూడ్చి .. అపార్ట్మెంట్   కట్టారు.. కాని ఆ చెట్టుని తియ్యలేకపోయారు...

మాయ మరిగించి పెట్టుకొన్న .. నిరా ద్రవ మైకంలో ఊరిన చీకటి తొందర చేస్తూ..
కలబెట్టిన రుజు నిద్రల కైపుని సాగదీసి.. కళ్ళలో పోసుకున్న నిద్ర రీతులని తెగ్గోడతారు.
మర్రి చెట్టా ? అదెక్కడా .. ఎప్పుడో చచ్చిపోయింది.. కాలువలు పూడికలు తీస్తున్నారు..
గుడి .. దానిని కూలగొట్టి పెద్దది కట్టి.. టిక్కెట్లు పెట్టారు.. అ మంటపం లేదు..
వయస్సు పేళకి నులిమిన నుదిటిలోంచి.. కల పోసుకున్న నిద్ర నూనెలకి ఏడుస్తూ
కదిలే శూన్య కూర్పులు... భయం రెండో సారి దొరికిన నిద్రతో ముడుచుకొని ..
ఊరిపోయిన కలని వదిలేస్తూ.... ఎవరమై ఉన్నామో వాళ్ళు గుర్తు పట్టలేదు.

...................

తెలుసుకోవడం.. ఇంటి నిండా సాయి ఊడలు లేచి.. బుజాలని.. ఛాతీని.. నడుముని చుట్టుకొని..
శ్వాసని వెనక్కి కొట్టి.. ముందుకి పీల్చేస్తూ... ఎగరేసి తెచ్చిన కునుకుని కాపాడి ..
దిక్కుని కదిపేస్తూ రుణ తీరికలు... బండబారిన నిద్ర చూపరి ఒంటరి గోళాలు
ఇంటిని చేదు మంగళ ధునితో అంటించి .. నటించిన కన్నులో పడిన ఆచూకీ
నిండు గ్రహణం పట్టిన లోయలకి ... వాన కుప్పలు పోసిన కన్నుని అరగదీసి..
సగం వాలిన నిద్రకి వదిలిన కథని తోడుకొని.. అదే కలకి రెండో భయంలో..
రుణ సాధ్యమాల పొడువుకి అద్దికని చేర్చే నీక్ష్యాలు... పరిధిని వడపోసిన నీటి చుట్టుల బరువుకి వేలాడే కల
నది మింగేసిన ఊరుని ఉంచి.. ఇక ఆ కొండలకి గుద్దుకొని ఆగిన చీకటి దుమారపు పుకారాల్ని
అంటగట్టి.. ఇంకా కొంచెం అనుమానం మోసిన నుదిటిని పిసికి ..
తీరిక లేని విసుగు నిద్రలకి చేర్చుకొన్న జోడింపులని దాటుకొని ..
మరే పుట్టుకని దాటిన కూర్పులని కాదనక.. కోసిపోసుకొన్న దేహాల గింగిరపు అద్దరింపు..

.....................

తను నిద్రపోతున్నప్పుడు లోపలి కలలోకి వచ్చి.. ఏదో చేతులతో రాసింది.. తెలుస్తూనే ఉంది ..
లోపలి గుబులు పూత.. కాని ఎంత అనుకొన్నా రెప్పల జిగురు ఊడక కళ్ళు తెరవనే లేదు..
కాని ఆ ఊరుని.. చందన పరీమళం.. మోకాళ్ళు ముడుచుకొని కూర్చొని మాట్లాడుకున్న మంటపం.
. చల్లని కొబ్బరి బొండాం నీళ్ళలా ఉండే నుయ్యి... అప్పుడప్పు దూది పెట్టెలోకి దూకే వెండి గంటల
చప్పుడుతో ...ఆ దూరంలోంచి ఎవరో కొడుతున్న గంట.. ఎవరో .. శాపాన్ని వదిలి గోడలపై తచ్చాడుతూ..
వర్ణ దిగులుని జోడించి.. అద్దంలో దొరికిన పెట్టెని తన ముందు పెట్టి.. భయం కాల్చినప్పుడు...
కన్నుకి చేర్చిన నడకని సాగదీసి.. మరలా చెప్పుకొని .. కూలబడి ..రగులుడు రంగుని దులుపుకొని..
వివర్ణ నిద్రలతో కూర్చిన కలకి అదే సూచనని కప్పుకొంటూ..
నీరు పట్టిన బెంగాలని కాపాడుకొంటూ.. ధ్వని కుదిర్చిన పడకలపై తిరుగుతూ..
హద్దు కురిసిన విశ్వ రగుడ్డుకి మళ్లించిన కన్నుగా కల ఉండిపోతుంది.

ఊ .. చెప్పు.. ఈవేళ ఎవరిని చదివావ్? మాటవరసకు .. జవాబు అవసరం లేదని తెలుసు....

............................

కలిసిరాని రంభీర నాలికలపై.. ఇంకా గుర్తుకు రాని .. కాని శిలా విగ్రహాల్లా మారిన ఆ చిత్రం..

ఇది నీతోనూ.. నాతోనూవు.. కాదు.. ఎక్కడ మర్చిపోతానోననే భయం చుట్టూ తిరిగి అలానే ఉంది..

ఇక కదలొద్దు.. వినడానికి మళ్ళీ దగ్గరకి రావొద్దు.. ఈ గుడి నదిలో కలిసిపోతుందని..

ఆ పెద్ద కల ఊరిని ముంచి .. లోపల కన్ను చనిపోయి .. భయమై లేస్తుందని ..

ఎవరో కబురుని కట్టుకొంటారు. నీరంతా ధూపంలో పడి .. ఆవిరి కొండలుగా లేస్తూ..

గుర్రాలని వదిలిపెట్టాక .. స్వానుత దేహ రుజువు కలుపుకుపోతుంది.

ఎవరో చెద వేసి నీళ్లు .. తాగమని దోసిట్లో పోస్తున్నారు.. కాని ఆమెని చూడగానే .. వణికిపోయి..

స్పృహ తప్పి పడిపోయానని.. నీళ్లు కొట్టి.. విసెనకర్ర తో విసురుతున్నారు..

అదిక .. ఎనేళ్ళయినా .. పూర్తి కాని కలలో నేను ఉండిపోయానని .. వాళ్లకి తెలియక వెంటిలేటర్ పై..

మరో నిందని మోయలేక చల్లబడి పోతారు.

.......................

**విప శేషన .. మూడు కొండల బరువు.. ఇంకిన గొంతు చెలమలు**

చేరగిలిన ముంపుల కైపుని నానబెట్టి .. కదిలే నిద్ర గ్రహణ పోలికలని తుడిచి.. పక్కకి జరిగి...
కంటిలో పోసుకున్న విశ్వపు నిరాకరణ కౌగిలిలోని కల భయం చేర్చుకొని..
పోత పోసిన శరీర ఋణం చేర్చిన విప శేషన దిగులు పడుతూ.. ఎంపికలేని శ్వాస గుణం గుద్దుకొన్న
ఒరిపిడి క్షణపు ముట్టడిని చుట్టుకొంటూ.. కాల్చిన కబురుకి చేర్చిన రంగుల కలతని దగ్గర చేసి ..
వదిలేసిన చావు గదిలో ఊగే ఆ శరీరం .. కొంచెం ఖాళీగా చూసినపుడు..
చీకటి విదిల్చిన కఠిన నటనలతో.. తోడు పెట్టుకొన్న భయాలతో.. మెడలు తెగిపడి..
మామూలుగా ఉండిపోయిన నిద్ర తోపుల్లో .. అప్పగించిన కంటి పాటుతో..పిడుగులు..
వెన్నులోంచి కత్తి జారిన నొప్పి.. కప్పించిన నిద్ర తొణుకుల్లో.. కలకి చేర్చిన బొట్టుని దులిపి..
గుర్రాలు కొండని తీసుకొని పైకి ఎగిరిపోతూ .. పట్టు తప్పిన కొండ రాల్పుని కలలో ఉంచుకొని ..
రెండో దిక్కు లేని కంట్లో జారి ... పోలికని కడిగిన కట్టుకథకి గుమ్మాలని కట్టుకొని..
పిసికిన చీకటితో.. తోడు నింపుకున్న సగం దుఃఖం కంగారు పడుతుంది.

.....................

అక్కడే బలంగా బిగించిన మూడు కొండల బరువు.. శ్వాస నిగ్రహపు వెదుకులాటకి .. బట్టలని కట్టి ,,
తాళలేని ఊరేగిస్తూ.. తేరుకోలేని గమనిత చప్పుడుతో నిండిన కల ..
వెదురులో గాలిని తీసి .. పండిన శూన్యంలో ఊరేగే బొమ్మల కొలువులో .. మైలాల ఊరట
తన అప్పుడు దాచిన భరిణ కనిపించి.. . కొన్ని మాటలని కరిగించి .. ఏడ్చుకొంటూ ..
తడబడి ఉండిపోయిన కలకి ... నిండిపోయిన వెనక పెనుతాపపు చీకటికి అనువాద గదిని హద్దు చేసి..
నా కాళ్ళని దాచుకొన్నప్పుడు.. మంచు కొండలు కదిలిన రొప్పుతో.. మరోసారి ఆ ఊరి మీదుగా ..
గుర్రాలు ఆ కొండని దించుతాయి.. నింపి పోయిన చీకట్లో కరిగిపోతూ.. నిగ్గర తీగలు
నది వదిలేసిన ఇంటిలో .. ఇంకా దీపం వెలుగుతూ.. లోపల నుంచెక్కడో .. ద్వాదర్శ కంటి తోపులు
తను స్నానం చేస్తున్న చప్పుడు.. పొయ్యి మీద సజ్జ ఉడుకుతుంది.. నిద్ర ఊపిరి పొగలు
ఎదురుగా ఉండాల్సిన గుడి.. కిటికీ వాలిపోయి .. కొంచెమే కనిపిస్తుంది.. ఏం అడగకుండానే ...
నేను అర్ధాన్ని సర్ది.. ఆ శబ్దం వింటూనే ఉన్నాను.. తను రాలేదు..ఆ నీటి చప్పుడూ ఆగలేదు..
ఏ ఇల్లుని చూసిన ఇప్పటికీ అదే భయం..

...............................

కోపానికన్నా .. ఎత్తి పోసుకున్న నడకలని జాడించి చెప్పుకొన్నా తీర్థ నివ్వెరల విగ్రహం చూసినపుడు.
అవే పోలికలా ? అనే ఆ పెద్ద వణుకు.. అరుపు.. గాలి చరుపు.. వెనకెవరూ లేక పోయిన

ఏదో కొండ కదులుతున్నప్పటి .. భూమి పొరల అలజడి.. నీళ్ల పాతపు పెద్ద అడుగుల కంపన

ఇంకిన గొంతు చెలమలు .. దేహ సహకారమిత ఎడారిలో పడి .. ఇంతకీ దొరకని చావుని ..

భయంతో చుట్టి కాల్చుతూ.. హద్దులు చెదిర్చిన జంకుతో కుమిలి ... జగ్గరింపు

మరో చిత్ర పోలిక లేని మాటతో .. త్వరపడి లేవదీసుకొన్న చీకటి రాళ్ళ పూడిక

నిద్ర నివ్వెరల కూర్పుని కట్టుకొని.. ఉన్నదే అనుకొన్న కొండలని దాచుకొని..

పగటి గుణం తెల్సిన  కన్నుకి నీరుని పట్టి... తోసుకొచ్చిన కలవర మూర్చ....

....................

సాధన మరేం చెప్పకపోయినా .. నాటకపు చివరి అంకం తెర్చుకొన్న ఖాళీ దేహాల మగ్గర

కమురు మంట ఊగిన ఇంటిలో రోడ్లు పరిగెడుతూ .. దీపం సంచీ లోంచి తీసినా .. వెలుగుతూనే ఉంది

కథకి మార్చి చేసుకొన్న ఒప్పంద కలకి నీరుని అర్పించి ,, ఉండిపోయారు ..

భయం సగం .. తను సగం .. కలని మధ్యలో వదిలేసి గుర్రాలు మరో చోటులో పడి..

ఎగురుతూ నదిలో కూలతామంటాయి. ఇంకో మాట వినక మారాం చేస్తాయి....

కొంచెం వినిపించుకోక పోవడం.. మసి రాసిన గోడలని దున్ని .. గొంతులో కారం నూరిన

మంటతో తేరుకొని.... కంటి నిండా పండిన నీరు.. సెగల గోతిలో మత్తెర కాసిన గాలి పొంగులు

గోళం చుట్టూ తిరిగే రైలు.. కొన్ని శ్వాస అనువాదంలో దొరికిన స్టేషన్లు ..cooling chamber

కొన్ని కొన్ని పొడవైన నడకలని దాటి.. ఇంకిన గొంతు చెలమలు .. ఎండిపోక ముందు

అక్కడే నిండిన కలలకి చెదిరి పోయిన దేహ నిద్రలేని కరిగించి ఒట్టు పెట్టుకొంటారు.

ఎదురుగా వచ్చి.. ఊరబోసిన నడకని కట్టుకొని.. చలన ధీరపు మండలంలో పట్టు తప్పిన నడకతో..

ఉరుములని మింగి.. ఐనా భయంతో ......  దగ్గరగానే నిలబడతారు

...................

**ఈసురు గండం .. దొర్లిన కెరటాల కుచ్చు .. హాగరంభన**

ఆ ఊరిలో దిగినప్పుడు.. బాగ్ నిండా బరువెక్కిన భయం.. అస్థిర మతి పట్టుకొన్న నిండు ద్రోణుల కూల్చివేత
ఊపిరికి తరిమిన నిద్ర జోడింపుని కట్టుకొంటూ.. ఋణం తీరని కలతని బిగించుకొంటూ ..
మరిన్ని కాళ్ళ విరుపులని దాటిన చీకట్లో పిండుకొంటూ.. సమసిన నిద్ర దొరకక ముందే
కథని పట్టుకొని వాళ్ళు మారిపోతారు ... బజారు నిండా తలలు లాగిన చేతులు దొరుకుతాయి
తేరుకోలేని కదలిక .. మోసుకు పోయిన కొండలు.. పుట్టి సరిచేసిన నది
ఏదీ తెలిసిన ముఖమూ లేదు.. మళ్ళీ చెప్పుకొని కదిలిందీ లేదు. కప్పుకొని ఉండలేదు
పగతో.. రుణపడ్డా బరువు మధ్య పాతుకొన్న చీకటితో కెరటాలు మీదపడి.. చర్మ సవ్వడీలు
.ఈసురు గండం...కొన్ని బండ గుర్తులు దొరకక .. ఎదురైనా వాడు .. ఒక్కో దేహమూ ..
భయం మింగిన కళ్లతో దిగబడి.. అమాంతంగా కట్టుకొన్న నా ఖాళీ దేహ మన్నింపుని
తొడుక్కొని రాలిన భూమి .. రాయు నీలంలో పడిపోయిన కళ్ళ గంతలు ఊడిపోయాక..
శత్రు ఝాముకి లేచిపోయిన గదిని తాగి.. పడిపోయిన కలల వెంట నలిగిన ఒడుపుల్లో ...
పడిపోయిన గదులని .. పేరుకు పోయిన భయాలని నెట్టుకొని.. సమయ ఆలోయన
సాధారణ జాగ్రత్తలతో నిండిన మాటలకి తుప్పు దులిపి .. నిగ్గారణ దొంతర్లు
వెన్ను పొదలో నూర్చిన దగ్గుని దాచుకొని.. మాటలని లోపల పెట్టుకొని..

........................

మంత్ర తోవలో పడి.. వణికిన నిద్ర ద్రోణుల్లో పడి పోలిక దొరకని మాటతో.. దొర్లిన కెరటాల కుచ్చు..
వీవీల నిండు రాత్రంలో పడి పోలిక దొరకని జోడు నిద్రల కుదుపు ... ఒరిపిన కూతలు...
ఎంత లేదని అనుకొన్న మరో దేహం జోడించిన పొగకి .. రుద్దేసిన కళ్ళతో జోగుపడుతూ..
అంపకాలు లేని కాళ్ళని కదిపి .. దుఃఖంలో మసలుతారు.... వికార దండన
పగలబడిన నిద్ర పూడికలని దగ్గరకి తెచ్చుకొంటూ.. గుడి బోర్లా పెట్టిన కలకి మోసిన గుర్రాల కొండని
దాటుకొని.. నిస్త్రీకర విరుపుని పట్టుకొని .. వదులైన నడక .. మోసి కట్టిన చీకటి మడుగులు
గర్జించిన తోడుతో.. కనబడే తోపులతో.. లోపలికి అద్దిన రంగులపై ... తాకీ తాకని .. నిద్రచాటుకి..
పక్కకి తోసిన రంగుల దుప్పటికీ నీరు నిచ్చి .. రుణ ఖండాల్తో దిగబడి ఊసిపోయారు
పుట్టుకని కప్పుకొని అక్కడే ఉండిపోయిన నాటక నిర్మాణ రీతులని కప్పుకొని..
ఇగిరి పోయిన కలకి రెండు రంగుల తీరికని పట్టుకొని .. దిద్దుకొన్న మాటలు..
కొన్ని మహా పూనికల ఎత్తుగడకు దొల్లిన కన్నుని ఇచ్చి.. కలకి వదలక పట్టుకొని వేలాడుతూ ..
రుద్దేసుకొన్న గోడలని వదిలిన గుర్రాల కొండలో చెవులు పగిలేలా సకిలింపు..
వద్దనుకుని ఉన్నవి.. అవుననుకొని దగ్గర చేసుకొని విడిపోనివి..

...................

హొగరంభన ... సమయ ద్రోణుల్లో పడి నెట్టుకొన్న నిద్రలేని కలని జోడించి.

పడిపోవడానికి లేని సమూహ అనుపానులపై నిండి పోయిన గదుల విలాస దీపం

ఒరిగిన చీకటి అనుసంధాన ఛాయల గుట్టుని తవ్వి.. రెండు గుమ్మాలని ఒకేసారి తోడి పెట్టిన కళ్ళతో ..

గూడుకి కమ్మిన మంచు పాతర.... భుజాలని ఏకం చేసి .. దులిపిన గోడలతో

విరిగిన నిద్ర పూడికలని .. భయంతో చుట్టి అదే దేహంగా నమిలేసిన శ్వాసని కరిగించి లోపాలకి

పోతపోసిన కలతని పేర్చుకొంటూ .. రుణ పీడనాల గురి.. ఏదీ ఉండి తప్పిపోక

విసిగిన నిద్ర రేవుల్లో .. కలబెట్టుకొన్న నిశ్వాస కదలికనే మోసుకొని.. గానుగ రేవులు

కుంపటి రాళ్ళకి సర్దిన గొంతుతో.. తిరిగి పోయిన చూపులు.. రెప్పల గొడుగు

పాతిపెట్టి వెళ్లి పోయిన ఇంటిని కడిగి..సాయం దొరకని మాటకి రంగుని ఊడదీసి..

సఫల బొమ్మల కొలువుని మాటకి అద్ది.. లోపలి కళ్ళకి కాటుక ఋణం విదిల్చిన గొంతు ..

పాచి పెట్టిన ఛాతీలని దట్టించిన చూపుకి .. విప్పుకొన్న వీధులని లేవదీసి.. సందలింపు

దృష్టిని కప్పిన చీకటి ఆదమరచి ... కొంచెం నసిలిన సన్నని దీక్షలని పట్టుకొని.. అలుపుని పట్టి

ఉండిపోయే భయమూ కాదు.. ఎదురు తిరిగే నటనగా లోపల చతికిలబడ్డ తలుపులు

లోపలి చెదిరిపోయిన గడపలని దాటి కలకి నీర్నిచ్చి .. భయాన్ని తుడిచి.. పెద్ద గొంతుతో ఆశ్వీరదీస్తారు.

కనబడని నిద్ర తీరులని కట్టుకొన్న గదుల మధ్య కుదిరిన దేహం మసకగా ఉండిన

కొంత వంట సామాన్లు.. రెప్పకి కట్టిన విగ్రహాలు.. పెదాలు మాసిపోయిన నవ్వు..

కీడు ధరించిన చీకటి ఒంటి పూతలు.. కథ పట్టుకొన్న ఝాము తెరల పొడుగులో వడపోత

దుఃఖ మొండాలని పాతి.. ఇల్లుని ఏమారుస్తుంది..

..................

**తెర్లిన సగ్స్త కూడిక .. పూచీల గోడ .. నేల కమురు**

చెప్పుకు పోతున్న నిందలని ...చేర్చి పెట్టుకొన్న ఇంటికి తెర్లిన సగ్స్త కూడిక... పాదాలు కలిసిరావు..

వాడి పోయిన నిద్ర తోరణాల మధ్య ఎండిపోయిన కల ...నిగ్గబెట్టిన భయం

చేరదీసుకొన్న .. ఉంచిపోయిన కంట్లో దిగబెట్టి.. అపనమ్మకపు పగటి బూజుని ..

నింపి ఉంచేసిన నటనలని కలబోసుకొన్న ఒంటి పొగలు ... ఆరిపోయిన కునుకుని దిగబెట్టి..

కాటుక గొలుసులు.. మెడ బిగువులు.. రాలిన తలుపుల వెనక దేహం .. కలువల మడి

అక్కడే అంతా ఉందని ఎవరూ ఒప్పుకోరు.. అదే భయమని .. భయపడక .. నవ్వుతారు..

మాటని వెనక్కి తీసుకోవడానికి.. శరీర విడిచిన గాలుల్లో కూరుకు పోయిన జాగ్రత్తని తాగి.

వివరాయణ ముగింపులని పట్టుకొని.. విడిచి పెట్టిన కథలు.. ఎక్కి రాలిన గుమ్మాలతో తగువులుపడి

లోపలి గుమ్మలని.. కలబెట్టిన చీకటికి నెరిసిన జుత్తుని ఊపి .. ఊపి .. ఆరబెట్టి ..

వ్యతిరేకం కాని నిండు స్నానం కూల్చి దేహ భూమి పగకి .. రొమ్ము పండిన కథని తోసి .

మండిన కలకి ఉంచిన పట్టూ .. బిగువుల ఊసుని తాగి .. తన్నుకులాడిన మాటలు..

విపరీత భాషణ .. కొప్పు చుట్టిన చీకటిలో కదిలిన కాళ్ళు.

....................

కంగారు.. ఝాము పండిన నడకకి లేవదీసుకొన్న ఝాముకి పొడవైన మాటని గుచ్చి..

కాపాడుకోవడానికి లేని విపరీత పుట్టుకలు.. మరింత కప్పుకున్న నటనల స్టేజి ..

మేకప్ లేని ఆయాస దేహంలో .. కాక పెట్టిన చర్మం .. డప్పు మోగుతున్న అద్దాల గది..

భయాన్ని సాగదీసి .. సుత్తితో.. మరింత ఎర్రగా చేసి కొడుతూ... దొరికిన గోళం

విలోమ సన్నని మంత్ర జడతో లాగి కొట్టి.. కన్నుకి చేర్చిన కలని తోసుకొంటూ ..

ఊరడిల్లిన మసక భూమి ఎండిపోతూ.. నేలపోతల గొంతు

పుటమి కుంపటిలో ఆయాస కణుపులతో ఉంచేసి కునుకుని చేర్చుకొని.. అనవసర గతి పూతలు..

పోగొట్టుకోవడానికి దీనికి మించి దూరం లేదని .. కల .. గుద్ది మరీ చెబుతుంది..

చెంపల్లో ఏమార్చిన మెరుగులు.. కంటికి చేర్చిన నలుపు చీరల గుచ్చం విప్పుకొని.. నడుము పట్టుకొన్న

దీపాల కన్నుని చింపి.. ఆ పెద్ద బుజాల ఇంటిని కట్టుకొంటూ.. పిసికేసిన దుఃఖం చుట్టుకొన్న కలలు

భయం ఒక తాడు తెంపుకోలేని లోలకంలా తిరుగుతూ.. పైకీ .. కిందికీ కానీ ఉరుములని మింగి..

తేలికయ్యే నిద్ర సముదాయ ఒత్తిడిలో కూరుకున్న నడకలు..

............................

కడిగిన అమాస పుట్టుకలని శుభ్రం చేసి ... మంచు ఊడలతో చిక్కు తీసి ... చెట్ల కొండలు

పూచీల గోడని పైకి లేపాక .. ఉండిపోయిన కాసారు ఋణం తీర్చుకొన్న ఖాళీలు..

విపరీతం కాని దృష్టి ని చేర్చుకొన్న కథలు .. మించి పోనీ కంటి పొడుగులో ... మలుపు ఊసులు

విరక్తి బోర్లింతలో కదిలే చేసుకొన్నా ఒప్పంద ముఖాలన్ని దాటుకొని.. ఊసూ పలుకూ లేని
ఆధార నిందలతో తురిమిన వృత్త దుఃఖం.. రంగు విడిచిన రాత్రీ పగలులోని ఎండల  ఇసుక కొండ
కలిసిన దేహపు పొడి కొండల ఒడ్డున ... కప్పుకున్న నడకల ఖాళీని  దాటి .. కిటికీలు లాగి
ధూళి పండిన భయాన్ని ఊది.. కదిలిపోతూ.. చెదురు మదురు గాలివానలు
రూపం మాసిపోయిన కథకి చేమ్మాలని చేర్చి.. రక్త మూర్తుల ఫోటో ని జోడించి.. కనిపించారు..
తడబాటు లేకుండా అడుగుతారు, భయం చెప్పుకొని కాపుకాయ మంటారు.

....................

అక్కడే ఇల్లు .. సమాధి పక్కగా ... ఊరబావి నిండా నది వదిలిన ఎంగిలి.. కల మోసిన
చెక్క రథాల కొండ దిగబడి.. అక్కడి నేల కమురు .. పెద్దగా ఊగిన గుడి.. కొన్ని మారిన ఆనవాళ్లు మింగేసి
వెళ్ళిపోయినా నది .. కునుకు తీస్తూ.. మాటని తిరగమోసి చీకట్లో విడిచిపెడుతూ ఆగూరణ ...
ఆవలించిన  దేహారీతుల ముద్రని కనిపెట్టి .. అరిగిపోయిన కాళ్ళని దిద్దుకొంటూ..
ఋణం తీర్చిన కంటి శోధన ... మూట గట్టిన కళ్ళకి దిద్దిన కల .. పోటు పెట్టె శ్వాస... కల ధీష్మ
సిగ్గనీ .. పొయ్యి పై మరిగించిన భయం.. కొన్ని గడపలకి రాసిన పసుపు.. దండ లేని ఫోటోలు
పోలిక దొరకని తోరణాలు.. తేరుకోలేని కలకి పోసుకున్న స్నానాల మాయలో నురుగులు..
సమష్టిత గడింపులని చేర్చిన కంటికి రెండో చోటులేని కథ మార్చుకొని..
రెండో గుమ్మం నుంచి కొండ దిగిపోతుంది..

.......................................

**గదిలో నాచు శంఖాలు .. నేల రాల్చిన ఉరుము.. హెూయ వాలు**

సహస్రరణ మొండి కొండల్లో ఊడిపోయిన నడక.. వచ్చి వాలిన చూపు పరిధిని దాటించి ..

ఒరిగి పోయిన కంటి చమురు ఇగిరిన నిద్రలో .. తూలి దూరం చేసుకొన్న కోపాలు ..

దుప్పటి నీరు.. ఊరబెట్టిన పొగలకి కన్నుని పట్టి రుద్దుతూ .. విచ్చిపోయిన కలలో దూరి ..

చీకటి తచ్చాడుతున్న కౌగిలికికి రంగు ఖాళీని చేర్చుకొని.... మెరిసి పోయిన కథలకి ..

చుట్టిన బొమ్మల నలతలో పట్టుకొని.. కలబడుతూ .. మాట వెనక చిదిగిన భయం కరిగి .. బొడ్డులోంచి

లోపలికి వణుకుతూ వెళ్లి.. ఆ లోపల కప్పుకున్న పెద్ద కొండ ...నేల రాల్చిన ఉరుము ..

పట్టి తెచ్చిన కన్నుకి చేరదీసి కథని తాగి .. మళ్ళీ చేర్చుకొన్న ఒడ్డుకి లేవదీసిన దేహ కెరటం కూలుతూ.

తపపు ముఖాలని ... నిండుగా దొరికిన అనుమాన నిద్రలతో .. తురిమిన కలల నిప్పుని కలబెట్టి..

ఇగిరిన నిద్ర గతుల నిర్మితాలని దాటుకొంటూ.. ఉండిపోవడం తెలియని చీకటి...

కొట్టేసి పోయిన గదులు ... ఒంటి పై మిగిలిపోయిన గాట్లు ... కాళ్ళ ధ్వనిలో పేరుకున్న నిండుపోతలు

కలబోసి మారిపోయిన భయాలని చేతుల్లోకి పెట్టుకొంటూ.. నిల్చి పోయిన కళ్ళ కి తొడిగిన మాటలని

దాటుకొని.. నిద్ర చెంపలు మెరిసిన చీకట్లో.. నింపుకున్న గదులు

....................................

పొడిబారిన ముఖాల్లో బీటలు తీరిన ముఖాలు..శంఖాలు... విడి విడి నిద్ర శకునాలు ..

హద్దు చెదిరిన కథకి చేర్చిన కల .. పైన తీసిన తెట్టుని చెదరగొడుతూ వేరు పడ్డాం ..

కలకి చెప్పుకొన్నాం .. ఇంటిని వదిలేసి కొండల్లోకి పరుగు పెట్టాం. గందర ఊళం

ఇప్పుడిక ఆ భయాలన్నీ లేవు ఇంటికి రమ్మని .. వెలిసిన వెన్నులో చెద పట్టిన ...రంగు ఊడిన...

దుఃఖం తీసుకొని వెళ్ళిపోతూ.. మరింత నల్లబారిన ద్రుష్టి చిత్రంలో ఊగి.. చెల్లిపోయిన కంటి చూపు

ఎలా నమ్మాలో.. ఎందుకు నమ్మాలో తెలియని అయోమయంలో పడి .. మెలుకువ రాల్చిన కంటి పర్రేక్షతో..

నులిమేసిన శూన్య శ్రేయం పట్టుకొన్న తెరల మాటున నడక ... ఇంకొకరు తీసిన తెరలు

వివరాలు లేవు .. కలిసిన నిద్ర తీవ్రాలతో పడి లేచిన ఝాము మునకలు..

ఇళ్ళకి .. భయాల వీధికి.. ఋణం పండిన మాటకి .. చెదిరిన మంటల మధ్య .. కలబడే కలకి ..

నిండిపోయిన దేహ దృవాల్లో పడి కనపడని కలనీ .. కొన్ని రంగుల మారకాలని దాటి..

నుదిటి చేరదీసి కన్నుని కప్పి .. గుద్దేసిన తలుపులని పట్టుకొని..

తేలికగా రాని కొన్ని పునాదులని కప్పుకొని.. విరిగి పోయిన ముఖాలని దాటుకొంటూ ..

చెదిరిన పూర్వపు మాటలని అక్కడే ఉంచి.. మళ్ళీ చేరదీసుకొన్న ఊపిరి గొట్టంలో ఉంచేసిన మునకలు..

మంచు మోసిన నిద్రల కప్పివేతలు .. కొప్పు చుట్టిన కలలకి తాడు బిగించిన పునాదులు

............................

విడిపోవడానికి .. అనుకోని కలిసి పోవడానికి .. వద్దని దూరం జరిగిన నిద్ర దోషం మాసిపోవడానికి ...

హొూయ వాలుని తడిమిన చీకటి విసుగులు ... వదిలి పోయిన పుట్టు గొలుసులు
ఇంకా ఏం  చెప్పుకొంటావని నిలదీస్తూ.. రొమ్ము పోసుకున్న నిద్ర గొంతుకి .. చెదిరిన కంటి చూపుని  ..
ఇగిరిన  నిద్ర రాతల్ని చెరుపుకొంటూ వెళ్లి .. ఆ కొండ చివర కాపాడడానికి లేని భయం నాదే.
అని వాళ్ళు చెప్పి పట్టుకుపోతారు....బోనులో నిలబెట్టి ముందు మంచం పరుస్తారు
తొందర పడడానికి లేదని .. పీల్చి చేర్చుకొన్న ధ్వని ఛాయల్లో .. కాస్త తీరికగా  వదిలేసిన
కథని చేర్చి తొందరగా కాల్చిన గోడలు....భయాల కొరివిలోంచి రాలే కొండలు..
విష్పరిత కలకి .. ఏడ్చి పిండుకొన్న పునాదులని పగలగొట్టి .. మరిన్ని జాగార రుణాలని వదిలించుకొని .
సెగలో ముంచిన నిద్ర మూర్తుల కావలిక పోసిన సదా దోషాల కడుపుని కత్తిరించుకొని....
గుర్రాలు ఎగిరిపోతాయి. ...గిట్టల చప్పుడుని మింగేసిన నిద్ర .. భయంలోకి కూలుతుంది
పేర్చుకొన్న కటిక చీకటి రుణపు బరువుని కరగదీసి.. కొంచెం గాలి రాల్చిన పై మెడ  చూపులో కుదిరిన చీకటి.
వాళ్ళు చెప్పుకొనే ఉంటారు.. తను అలానే అన్నానని .. వద్దని దూరం జరిపి ..
మరో చీకటి పగలదీసి కటకపు నిష్పుర ఏటవాలుని కప్పుకున్న మాటలు.
కలిసి విడిపోయిన కథకి .. వదిలేసిన రంగులతో .. హద్దు చెదిరిన దోసిలిలో పుట్టి..
చెమట గదుల్లో భయం ఉడికిన నడకని లాక్కొని.. ఇగిరిన ఛాతీలు పొంగిపోతూ ..
తొలచి పెట్టుకొన్న ఝాము  మండలంలో   పడి   మళ్ళీ  చెదిరిన ధూప పగలు
అంతా తెలిసినట్లే ఉన్నా .. ఏదీ తెలియక ముందే మాయమై పోతుంది....
..................................

**పచ్చి కొండల జీబురు .. నిరుద్ధ మండల పోరు .. మెదిలిక చిల్లులు**

భయం ఆ ఆకు పచ్చని కన్నుకి ఏడవడం చూస్తూంది ..పలుకు వదిలిన నిద్ర తొణికిసలాటలో పడి ..
ఇంకేం పరాయి వరమూ దొరకక ... ఉండిపోవడం తెలియని మహా నిద్రలో పడి కొట్టుకు పోతూ..
వదిలేసిన భయం... పరిమళ ఋణం కోరుకొని నింపిన భయం శరీరంలో తిరుగుతూ
ఏడ్చుకొంటూ పోయిన కథకి రెండో సారంగా ఉంచిన చీకటిని చల్లార్చి ... నిశ్య ధారణ
మాయం కాని విపరీతాలతో తడబడి ...పచ్చి కొండల జీబురు .. ఉండి చేర్చుకొన్న
ఆ ఊరు పక్కల అంతా తెలిసినట్లే ఉన్నా .. ఆ కొండ వదలడం లేదు .. కిందికి దిగడానికి..
పై నుంచి అంతా మసక మసకగా .. తలలో పోతపోసుకొన్న నిందలని దాటి .. గట్టు తెగిన
పెను తీగల విరుపు ... ఉండిపోవడం ఎందుకని నిద్ర పొడుల కలయికనే దాటుకొని.. జేర్చిన కునుకు
ఇంతే .. ఇక ఇలాగే వెనక్కి వెళ్లిపోవాలా ? అనుకున్నప్పుడు .. ఉరుములతో వాన ..
పెద్ద పిడుగు పడింది.. ఎదురుగా తను.. తననే దేహ నీలపు పుట్టుకలో ద్వంజీర
నిన్ను రమ్మన లేదుగా ? అని నిష్టూరంతో చూస్తూ.. నేనేదో ఇలా ఉంటే ..
నువ్వు చల్లగా చూడలేవా? అవస్థ నిద్ర మోతాదుల కట్టడిని రాజీ చేసుకొంటూ.. పేనుకొన్న చీకటి
విసిగిన భయం లోపల ఏదో కరిగిస్తూ.. అయ్యో .. ఏదో చూసిపోదామని .. అంతే..
ఆ అద్దం నీ గదిలోంచి తీసేసావా? లేదంటే నాకు రావాల్సిన అవసరం లేదు..
ఆ అద్దం ముందు నువ్వు నిలబడితే .. నాకు .. నా గది అద్దంలో కనిపిస్తావు?
ఆమె .. అందుకేగా .. దాని స్టోర్ రూంలో పడేసాను.. అదీ .. నీవన్నీ ...
అతనికి శ్వాస ఆడని భయం పెరిగి కుప్పకూలిపోయాడు. ఇది మాత్రమేనని ఎవరూ అనుకోలేదు

................

సర్దిన యాగాల మంటకి లోపలి అలసట జత చేరి.. ఉనికి మొత్తమూ కదిలే చీకటికి
అననుస్వేదాయ తడిచిన దుఃఖం చేరుకొని... పగటి ఇంటిలో కూలిపోయిన జిగురు గోడల
తమక నీరులు .. అల్లికలేదు ... విశ్వపు రెండో అనువాదంలో కనబడే మాటలు
పెద్ద గుండాల ఊపిరి కొసకి.. ఇంకా పట్టుకొన్న కంటి కబురు ఎంగిలి పడుతూ..
కొంచెం చాటుగా జరిగిన నిద్ర స్థితిని కలలో పోసి .. నీటి కప్పుని కట్టుకొన్న వానబువ్వ ..
ఓ ముద్ద తినిపించాక.. నిరుద్ధ మండల పోరు.... పగులగొట్టిన వంటిల్లు
ఇంతకంటే వద్దని.. గురుత్వ విరుద్ధ చేరిక భయంలో పడి .. మరి
ఆచూకీ లేకుండా కొట్టుకు పోతుందని.. ఇప్పుడిక ఈ వయసులో ఇదంతా అవసరమా? అని..
అద్దిన కథలో రంగుని ఊడదీసి.. కళ్ళలో పడి ... సవరించుకోలేని దేహ తంపర నిద్రలో ఊగిన
కలల నీటి తురుము ... పాక్కొంటూ పోయే నిద్ర సవ్వడిని సరి చేసిన కళ్ళతో కథని ఊపి .. అటు జరిగినా
రుణ విభక్తం తప్పుకొని.. కంగారుపడి దేహ సువిధ రంగుల రాట్నం వడికిన నిద్ర జపం ...
చూపు పుట్టిన నీట గదిలో ఏడుస్తూ.. ఎందుకు జరగని ఆనక ఆ ఆరాటం.. పనిలో పనిగా .

తను వచ్చి వెళ్లిన ఇంటిలో దేహ సంధాన నడకని .. నడిమి చుక్కానీ తెంపి ..
కుదిర్చిన ఒప్పంద నిరూపంలో మంధన... కూర్పులు వదిలేసిన ఉమ్మడి కల
ఏదో కూలిపోతుంది.. దుఃఖం చేర్చుకొని ఊరేగి ... ఆనక ఇక కనిపించదు.
ఎంత ఉగ్గిపెట్టి దాచుకొన్న .. ఒత్తి పెట్టలేని భయం పగిలినపుడు..
ఆ అద్దం పెద్ద చప్పుడుతో పిలుస్తుంది.. ఇంకేం మళ్ళీ తేల్చుకోదు.

........................

చెప్పు ..ఆ అద్దం గోల వదిలెయ్యి.. పగిలి ఆ ముక్కలు అలాగే మింగేయడానికైనా భయం లేదు..
భయమల్లా.. మరో బాధ్యతలో కొట్టుకుపోతున్న.. నీ వల్ల అదెక్కడా వదిలేస్తానని భయం..
ఇంకాసేపు ఉంటే .. నా ఉనికి మాయమై.. ఎప్పుడైనా .. నా పచ్చి ఊపిరి ఉనికి కూడా
నీకు దక్కకుండా పోతుంది.. ఒక్కసారిగా మీదపడ్డ నా చావుని కడిగిన నిద్రలో పాతుకుపోతూ.. హద్దు
అతని శ్వాస నిండా మెదిలిక చిల్లులు.. ఒత్తిగిలిన మోతాదుల మందుని తాగి సొమ్మసిల్లిన
కొండల మధ్య.. అప్పుడే చూసా .. మాట పడిపోయినట్లుగా ఉండిపోయా... ఆక్రమిత నిండు పోతల చీకటి
మొత్తం ఊరు కొండ పైకి వచ్చేసి.. మా చుట్టూ చేరి .. నమ్మలేకుండా .. శబ్దం వడికి
ఓ వికారపు కళ్ళతో చూస్తూన్నప్పుడే .. పెద్ద పిడుగుల వర్షం పడింది.. కొండ కరుగుతుంది
ఆ తర్వాత ఏమైందో.. భయమైనా మిగిలిందా ? ఎవరికీ తెలియదు.
ఇదంతా కలగా మారి.. నేను నిద్రలోంచి లేచినప్పుడే .. భయమంటే తెలిసింది

**........................**

**వాన బండలు .. రుణ తోపుల ఎర .. మువ్వర**

పురుష ఋణం తీర్చుకోలేని దేహనీరుగా ఏడుస్తూ.. దుఃఖం కాని విశ్వ లీల చనిపోయిన కథకి ..
పేర్చుకొని వదిలేసిన వానబండలు కుదిర్చిన చీకటిలో అది దిక్కుతోచక అరిచినపుడు..
వెనక్కి చేరి వెన్నుపాముని సరి చేసి .. అరచేతులతో రాసిన నిద్ర కలగా మారి...
చేర్చి పెట్టిన భయం చేదోడుగా .. చిదిపిన చీకటి స్వయోమయంలో పడి కొట్టుకొంటూ..
మతి పోగొట్టుకొన్న నడక... అందుచాపుడు చీకట్లో .. పనిగట్టుకొని రాలిన కథని ఎత్తిపోసి...
వాళ్ళు వాంతులు వేసుకొని దూకినపుడు.. చేర్చిన కథని నమ్మినపుడు..
ఏమీ లేని గుడిని చేరినపుడు.. విసిగిన నోళ్లతో.. ఇక్కడేం ఉంది.. కూలిన గుడి..
ఎండిన నది.. మొండి గోడల ఇల్లు.. కదలిక లేని కొండ.. ఏదో తెలియని వాన మడుగులో కొన్ని నమూనా
ఊర్లు సగం తేలి సగం మునిగి.. అరుస్తూ.. అదొక వాసన .. దగ్గరగా రానివ్వని భయం ఉడుకుతూ..
హద్దు మాసిన కథకి దూరం జరిగి .. కళ్ళలో పోసుకున్న ఊపిరి ఎగసిన రాత్రంలో పడి ..
ఊరేగే అండదండల మధ్య కూర్చుకొన్న పాటని సరిచేసి వదిలాక.. వారూ ముందుకు రారు..
తెలుసనీ.. మరింత చేర్చుకొన్న కునుకుతో పడి కొట్టుకుపోతూ.. నిర్చ ధారల నిడువు
మురికి పట్టిన భావి.. ఊడల ఊడలతో భయపెట్టే మర్రిచెట్టు.. దీనికేనా .. నువ్వింత చెప్పింది..

............................

కప్పిపోవడానికి ఇది ఒక దేహ విరమణ .. లేదా ఒక రంగు లోలకపు ఒత్తిడికి పుట్టిన కనుసన్నల తీర్థం కాదు..
అద్దిన సహంకృత నొప్పిని తిరగదోడి .. మసక పూసిన కథకి ముఖం తొడిగి..
వడపోసిన కంటి చూపుకి నొచ్చుకొన్న కథని చేర్చి.. రెండో ఊసు లేని కంటి అద్దం పగలగొట్టి..
కథ పట్టిన కల... జ్ఞాన ఊహన పగులగొట్టిన రాతల్ని తుడిచి.. కాల్చిన కంటి కాపలా....
భయాల మడుగులో లోపలి దిగబడి .. ఆ లోపల చేస్తున్న ప్రయాణం ..
నువ్వు ఏది చూడలేవు.. కథని పట్టుకోలేవు.. ఉండమని అనని మాటలతో కుమ్మేసిన
చీకటి ఆనవాలుని కట్టి.. కుదిపేసిన చూపు సర్దుబాటుకు .. నిండు పొగల ఊబి
మీద పడి ఊగిన ఖండాల మధ్య కదిలే నిద్ర పూర్వాల గుడి.. కోసిన నిద్ర పూర్వపు పాటలు
విశ్వ రార్జన కట్టుకొన్న విపత్తుకి చేర్చిన కథలో పడి .. ఇంకేం దొరకక
దుఃఖం ఒరిసిపోయిన కథతో ఊరేగే నిద్ర రాత్రపు తగవులాట.. మతి పోసిన రేవులు
ఇలాగే కావాలి.. రుణ తోపుల ఎర కమ్ముకొని .. భద్ర అనుకూలన తెలియని కథకి .
. రెండు ముఖాల నిద్రని తోడి.. మతి తప్పిన కాలనీ గోడకి దిగ్గొట్టి.. తెల్లార్లు చప్పుడు చేస్తూ..
తినీ తినక ఏడ్చుకొంటూ.. పిసికేసిన నిద్ర ఝాములో పడి . పనలు దున్నిన ఇంటిని దిద్దుకొని
మైకం కమ్మిన పట్టు వదిలి కలిసిపోతూ.. రాత్రి కోతలని కలిపి ఆరబెడుతూ.....

......................................

సరాసరి చుట్టుకొన్న ఏక బరువులో .. కలిసి పోయిన నిద్ర ఊడల దేహం చెప్పిన శబ్దాల ద్రవ వర్తన

కుదిపిన చీకటిలో.. తన శరీరమని .. చీకట్లో గుర్తుని వదిలిన మువ్వర ..

పెద్ద పోగుల అల్లికలో కల దొరికి .. పురుష నిధి తవ్విన ఆయాస నవ్వులో పడి పోలిక దొరకక గుక్కపట్టి..

మళ్ళీ వద్దనుకుని ఊరిని వదిలి ... కైపులోయలో ముసుగు తీసిన కలకి .. వేరు దేహాల కూర్పుని పట్టి తెచ్చి

కథ మొదల్లో పడి .. రెండో ప్రమిద మరిగిన చీకటిని పెట్టుకొంటూ ..

నది చెరిపేసి కంటి శూలపు నొప్పిని కుదిపి.. మసకబారిన నొప్పికి కదిలిన బాధ ....

ఇగిరిపోయిన రుణపు నూనెని మరిగించి.. కొండల పై నుంచి పోసాక .. విపరీత వ్యతిరేకంలో

ఉండిపోయిన కొండలని దాటుకొని.. నిర్దేశ రాత్రంలో ముఖం చేర్చిన కన్నుని కుదిపి..

ఒరిగిన ఇంటిలోనే .. పేరుని అడిగి మర్చిపోయాక.. పుట్టి పోయిన నది అడుగులని కొల్చి

చేరిన గుడి ముఖాలతో.. అటుపక్క చెట్ల కింద జరిగే సంతర్పణ ...

జోడించుకొన్న అపార్ధ రక్షని ఒడించి .. కాసిన కౌగిలి నిడివిని సాగదీసి..

తడి గుర్తుల కొండపై .. కట్టుకొన్న చీరల బరువు బుట్టలో .. నది చేరుకొని..

ఊపిరి పట్టుకొన్న బాధని కప్పుకొంటూ.. చలి మడుగులో చిక్కుకొని వణికి

పోసి తెచ్చుకొన్న కంగారులో పడి .. తలమునకల ఊరట కప్పిన జరుగుబాటుతో..

హద్దుని చేరదీసిన నడక ఏడుస్తూ .. పెద్ద బరువు కప్పివేతని వద్దని..

విడిపోవడం .. దూరం జరగడం .. ఆయాసపడటం.. మందలించడం.. కోపపడటం.. ఏదీ తెలియదు..

దుఃఖం ఒరిసిపోయిన కలకి .. పట్టుతప్పిన రంగుల నడకని చేర్చి ..

అక్కడే ఆగిన కుదురు మాటని వడపోసుకొని ఊరుకొంటారు

............................

**నాలుగు దిక్కుల జ్వరం.. కంటిలో తెగిన నాలిక .. శిథిల నది**

సంపర్క స్థితి మూలకాలు .. చేరదీసిన పగటి శూన్యపు .. మంత్ర గతికి విడిపోయిన చేదు పుట్టుకలని ..
దోష నివారింపుని చెదిర్చిన కలకి మాటతీరులు.. తిమ్మిరి నిద్రల భయం పట్టుకొన్న నుదిటిలో రేగిన వాన
బరువులు.. చిందిన నలుపు తలుపులు... రాళ్ళ వంతెన కూలిన అడుగుల జోడింపు
నాలుగు దిక్కుల జ్వరం .. పరాకుగా హద్దుని వదిలేసి .. కప్పేసిన మంటల్ని ..
శరీర ఝురులే మధ్య మధ్యలో వణికి ... నిలువు ముఖాల సాగులో దొరికిన నిద్ర బొమ్మల పొగ
సాధిత సాఫల్య సన్నాహపు ముట్టడిలో .. చిదిగిన కట్టడికి చీకటికి పట్టుకొని ..
చాపల్య బంధానికి జోడించిన కలుపుకొని.. సర్దేసిన కునుకుని పట్టుకొని.. కల
దృష్టి మూలకాలని .. పెదవి దాటని సంకల్ప మోతాదులతో.. ఏది దగ్గరపడి దొరుకుతుందో ..
అది మాత్రమే ఉంది.. రంగుని వదిలి పెద్ద కంటిలో రాలిన మెళుకువలు ఆయాసంగా ఉంది..
కుదుపుకి చేర్చిన పెదాల గుట్టుని చేర్చి మరో మాట లేకుండా .. ఇహం తీసుకొని ఉండిపోయింది.
పడగొట్టిన నిద్రవేతలని .. సూటిదనపు చీకటిలో జోడించిన ... మసి పూసిన ఖాళీలు ...

.............................

పిలుపు పేర్చిన నిద్ర దోషిత కథకి .. మోసపు దుప్పట్లని నీళ్లలో నానబెట్టి..
కలగా ముంచేసిన కన్నుని తాగి.. కడిగి పెట్టిన శాసన భూమి కంపనకి తెగిన దేహ శూన్యం
విరబోసుకున్న నడకలా ఉంది.. మరోసారి చెప్పుకోవడానికి లేని తొందరలో పడి .. అటు ఇటూ జరిగి
మాట జారిన కథగా ఉంది. మంచినీళ్లలో శ్వాస తచ్చాడిన నాలుగు ముఖాలు చుట్టిన భయం ఊరేగి ..
పట్టి తెచ్చుకొన్న నిద్ర చూపరి కుదుపుని అల్లుకొంటారు
నిష్కర్ష నిద్ర తోవలో పది.. ఇంకేం ఆనవాలు లేని దర్పపు ముఖాలని తొడిగి..
పీల్చిన చీకటికి ఆవహించిన దుఃఖ రేవులో మునిగిన పోలికలు .. మళ్ళీ రాని
ఎడ్డడి దీపాల కాళ్ళ దగ్గరే కూలిన పాట.. అనుకోవడానికి ఏదీ లేని అంటు రాత్రుల కుదుపు.. మందలింపు
వాళ్ళు చెప్పుకొంటారు .. అదే నుకోవడానికి లేని దూరం పట్టుకొని ..
తిరగబడుతూ.. చేతుల్లో ముంచేసిన చీకటి కట్టుబాటుని తుడిచి.. కుమ్మేసిన కుదుపుతో..
హేళనకి పొడిచిన కాపలాని చుట్టుకొని.. ఎవరికీ ఊరట లేని మాటలని దాటుకొని ఏడ్చుకొంటూ..
అదే సర్దుబాటు చేసుకొన్నా చీకటికి కంటిలో తెగిన నాలికని జోడించి..
కూలబడిన కుదుపుని కాల్చి.. నిద్ర పొడుగు శూన్యంలో పడి ముక్కలై.. నిలబారిన రొమ్ము బురద
ఒద్దిక లేని కంటి నిషార తూలులో పడి .. పోలిక దొరకక నిల్చొన్న కథ.. తప్పుకు పోతూ

...............................

వికార కృతం .. కుదురు చుట్టిన అద్దకపు చీకటికి .. దేహపు నిద్ర చూపులని వడికి ..
నల్ల మానుకి చెక్కిన ... నిలువు కొండల మధ్యలో కోసిన గోడలు.. చిరిగిపోతూ...
సఫల ముడులని బిగించి.. అపనమ్మక కుదుపుని ఋణం పట్టుకొని.. శిధిల నది ..

సాయం తెల్సిన పడకకి నించో బెట్టిన కథనాలతో తురిమిన ... గోషలతో ..

నిం(ద్రతర దోషాలు .. మరిన్ని చిక్కులు పడ్డ కదలికల ఊటలు .. కప్పి నూర్చుకొంటూ

నిండు కలలని నిద్ర పడిలో పడి .. అద్దకపు రంగులని.. నింపుకొని.. తేలిపోయిన నీటి తొనలని .

. పీల్చేసిన మాటలని.. ధూపపు నివ్వాలి మళ్ళీ కట్టుకొన్న నిద్ర జీరలు

తేటనీటి గండంలో ఒరిగిన చిక్కటి దేహాల ఉరుముని.. పెనవేసుకున్న నిండిపోతాలతో..

భయం తురిమిన కన్నుతో.. అవధి దాటిన వంతెన .. ప్రయత్న నిడివిలేని కథకి దూరం జరిగి..

అనూహత నిబ్బరపు గండంలో ఊగిన కన్నుని పట్టుకొని .. దేహ జీరలని తుడిచిన చీకటి ఆనుపానులు .

దిగులు నిద్రలు.. మొండి కడియాలు దొపుకొన్న నిడివికి చేర్చిన కునుకుతో పడి

రొమ్ము పీల్చిన కల అటుపక్క జారుకొంటూ .. పొడిచిన కన్ను. నింపి పోయిన భయం

చెల్లిపోయిన కంటి అలసటని తీర్చి .. కప్పేసిన గంటలని సాగదీసి.. ఉక్కిపోతూ

రుణ పేర్పులని కప్పిన మంచు ద్రోణుల్లో పడి ... ముఖాల నెరుపుగా . కొప్పు చుట్టుకొని

తీర్చిన ఉనికిలో పడిన మాటలని ఊడదీసి ... కలగా పులగపు చీకటి రాసిన మాటలని.... చేతలని..

దాటుకొని వెళ్ళిపోతూ... పట్టుకొన్న గొంతులో ఆగిపోతూ.. నిల్చిన పాటలో పడి చీకటి దొల్లుతూ ...

భయాన్ని పట్టుకొన్న నిద్ర తొనల రసం పిండుతూ.. అస్తిత్వ ఏటవాలులల పథకాన్ని సర్ది..

దూర గ్రహణాలు కౌగిలిలో మండుతూ.... కొన్ని సరిపుచ్చుకొని ఉండిపోయారు...

..................................

**జుత్తు మొవ్వులో రొమ్ము పడకలు.. లోపల ఏదో మారకాల బెదిరింపు.**

తగలబడి .. వేలాడే గదులకు చేర్చిన కన్నుని తాగి.. హద్దు చెమర్చిన నిద్ర చాపుకొని..

పడి పోయిన కథలో .. ముఖం మార్చుకున్న కలకి దొరికిన పునాదులని పట్టుకొంటూ..

కూలిపోయిన నిద్ర ద్రోణుల్లో కూరుకు పోయిన సహనాలు.. విపరీతంలోకి కూలిపోయిన నిందలు

పొద్దు పోతుంది. మరకలు పది ఉండిపోతూ .. నిద్ర జాతరకు నేసిన బిగువు గాలిని తోసుకొంటూ..

రుణ తీరికల వదులుని కాపాడుకొని.. త్వరపడుతూ.. హెచ్చరించిన మాయకి తేల్చి పెట్టుకొన్న

చీకటి సంతులనతో ఊగిన మాటలని వడపోసి.. జుత్తు మొవ్వులో రొమ్ము పడకలు...

కట్టుకొన్న కుండల్లో నీటి బరువు అలసటకు తొడిగిన హద్దుతో .. పొడుచుకొస్తున్న కల మారిపోతూ..

ఏమార్చిన పోలికలని దాటి.. పొగరుతో కుమిలిన నడకలు.. అలవాటుకి దూరం జరిగిన రంగుల

కోలాటంలో పడి తడబడే పునాదులని.... .. శరీర జ్వరపు ఛాందసాలని... మారిపోవడానికి ..

చీల్చిన కథని తట్టుకొని .. మరలా లేని చీకటిని అతుక్కొంటూ.. పడిపోయిన నిద్ర నీలపు పట్టుని వదిలి ...

అంతా డొల్లగా మారిపోతుంది.. పట్టి లాగిన కంటి సూత్రాలతో కూలబడిన ఇల్లు..

కాల్చేసిన కునుకుని చెలరేగిస్తూ.. పిడచ కట్టిన నిర్మోహ పునాదులని వదిలించుకొని

పట్టించుకోవడానికి లేని అవపోస రాజీలేని కట్టుకొని.. ఇగిరిన గొంతు నొప్పితో పండిన నిద్ర గంటలని

చప్పుడు లేకుండా దాచిన కథ .. ఇంకా ఉండడానికి ఒప్పుకోని కలలో చీకటి తోడుకొంటూ...

...............................

మాట మసకబారి కలలో పడిపోయిన నిద్ర జోడింపులని కట్టుకొని.... గర్భ రాత్రంలోకి

ఊదిన మాటలని దాటించుకొంటూ.... లోపల ఏదో మారకాల బెదిరింపు.

వదిలి పెట్టిన శరీరం తప్పుకొన్న నిద్ర బేరీజులు చల్లారి ... పట్టి రాలిన గోడలు..

మరేదో చెప్పుకొన్న పరాయి కలయిక ఊడిపోయిన చిత్రాలతో కడిగిన మండపంలో ఊగిన ఊయల..

అక్కడి నిద్ర మోసిన గోడలతో.. హద్దు చెరిగి .. మళ్ళీ ఏదీ వినని కూర్పుల మధ్య ఇగిరిపోయిన

నిద్ర చిత్రాల గుండ్రని కైపుని పట్టుకొంటూ... విడిపోవడం తెలిసిన వేరు రాతలు

ప్రభావ లయలోపడి .. తాడు తెగిన నిద్ర గ్రహణ ముట్టడికి కట్టిన గొంతులో ..

వడిగా తిరిగిన కలత పేచీలు తీరక.. ఘూము పట్టిన మంచు తలపోతలతో కన్నులో పండి..

బయటకి తన్నుకొచ్చే దుఃఖం.. ఏదీ మళ్ళీ చెప్పుకోదు. ఉన్న చోటనే ఆగిపోయినా ..

కౌగిలిలో మోసి తెచ్చుకొన్న వరుస నిద్రల మైకం మోసిన కథలకి దూరం జరిగిన మునకలని ..

చేరదీసుకొని .. నిండిపోతారు ... విపరీకర తర్జన రాత్రంలో పడి చేతుల మెలిక

.........................

సంభాలించబడ్డ కంటిలో తోడుకు పోయిన నడకలని దాటుకొంటూ..

పేరుకు పోయిన కనుసన్నలని దాటి పైకి చేరిపోయిన చీకటి తెర్లిపోతూ ..

పడిపోయిన కళతో కూలిన వంతెన .. కదలిక లేని అటు ఇటు ముఖాలని పట్టుకొని..

చెదిరిన నిద్ర తోరణాల మధ్య ఊరేగే కథని పండించి .. సవరించబడ్డ దేహ రుచిని కూర్చిన
దుఃఖం కప్పిన భయం ... మండిపోతున్న శరీర శృతులతో ... కనుసన్నలని ఎంచి చూసిన చూపుని ..
పట్టుకొని.. తలబడే ఉండిపోయిన భయాలని దాటుకొంటూ చెలరేగిపోయారు.
తలలని తెగ్గొట్టి చేసుకొన్న ఒప్పంద రేవుల్లో .. కూలిపోయిన కథని చేర్చుకొంటూ..
పీడనతో ముగిసిన కంటికి చేరిన కల. ... నిప్పుల దొంతరలని ఒడిసి పెట్టిన ఇంటిని కట్టుకొని ..
మాసిపోయిన గోడలని కదిలించి ..నిస్సారపు మందలింపుని దాటి వెనక పట్టుకొన్నారు.
పొడుచుకొస్తున్న నిద్ర తీర్మాన ఒడుపుల్లో .. దేహ నిత్యత చుట్టిన పగటిని ఇంటిలో పాతి పెట్టి
వెళ్ళిపోయినప్పుడు .... బయటంతా ఏం కనిపించలేదు. ... కలబడటం తప్ప.....
మాట చనిపోక ముందే .. కన్నుకి చేసిన తీర్మాన ఖండనలని వదిలిపెట్టి ... ద్రోణీ దీపాలు
పారబోసుకొన్న శరీరాన్ని లేవదీసి.. పిల్చి చేర్చుకొన్న చెదిరిన చీకటి నిందలని తట్టుకొంటూ..
కదిపి తీర్చిన అడుగులతో .. పగలు మోసి తెచ్చుకొన్న ముఖాలని వదిలించుకొని..
చేర్చిపెట్టిన కలకి .. రంగు చెదిర్చిన మాంస ధరువులతో పట్టుకొన్న కట్టు దారాలు
పీల్చి .. పీల్చి .. వదిలేసిన కంటిలో రుణపడి తీర్చుకొన్న పట్టూ విడుపులు.. విలావి
భయం నాదీ కాదు.. నీదీ కాదు.. సరి చెయ్యని చీకటిలో ఉండిపోయిన కాపలాకి ..
దూరం జరుపుకున్న నీటి యుద్ధపు ముంపులు.. శ్వాస చిక్కబడ్డ నటనలని చేర్చి..
మేకప్ తీసేసిన గదిలో తను దొరికిపోతుంది..... మళ్ళీ కలుద్దాంలే అంటూ.....

..................................

**దుప్పటి కింద మరో శరీరం.. ఉరిమిన గది కలతలు. వదిలేసి వెళ్ళాక...**

విశ్వాస  గర్భంలో  నిరాశ  కుమిలిపోతూ .. చీకటి తోడైన రెండో గంటలో.. వీధి నదిలో మునిగి....

గుర్రు పెడుతున్నప్పుడు .. మహా శూన్యం చరిచిన జాగ్రత్తని పట్టుకొని..

అటు తిరిగి చూసినపుడు.. విఫలత చంద్ర చూపుల విడిదిని చేర్చిన నదికి ..

ఇసుక మెడ ని కట్టి.. సర్దుకోవడానికి లేని నిద్ర కోతని ఆపడానికి కట్టుకడుతూ....

గెడ పెట్టిన తలుపు అలా ఉండగానే.. దుప్పటి కింద మరో శరీరం.. విమర చందన

ఎందుకు తియ్యాలో .. తియ్యాలో .. వద్దో అనుకొనేలోపు.. అద్దం పద్ద చప్పుడుతో పగిలి ..

ముక్కలు ఎగిరి దుప్పటి పై బడి చీల్చేస్తూ.. చిత్రం చిన్న అరుపు కూడా లేదు.. చిందని రక్తం

కొంచెం అటు తల తిప్పినప్పుడు .. అక్కడే శ్వాస ఆగిపోయినట్లుగా .. అదీ నేనే..

కాటుక స్నానం చేయడానికి కరెంటు  పోయింది.. లోయలు మునిగినప్పుడు.. ధూళీ ధామం

గాలి ఋతువు పెట్టిన కేక.. శాప నిర్జన సముద్రం గుక్క పెట్టి ఏడుస్తున్నట్లు..

ఏటవాలు సూర్యుడు మునిగి.. సముద్రం మింగేసాక చీల్చుకొని వస్తూన్న ఎర్ర చంద్రుడు..

ఒక మెళుకువని తాగే చెమట ఛాతీలో పండుతూ.. లోపల సుత్తితో మోదుతున్న చప్పుడు .

అతుకుల శూన్యంలో పడి .. మసకబారిన కలని  తోడుకొని.. మసిబారిన గోడలని తరుముకొని..

విపత్తు రెండో ముఖంలో నూనె పోసి.. నిప్పు దొరకక .. నీటి గాబుల కింద ఇరుక్కొన్న చేతులు

కథలోని చీకటి సయోధ్యకు జోడించిన నిద్ర.. కొన్ని భయాలు వదిలిన కలలోకి పుట్టు నిప్పుని కడుతూ

.............

యుగాల ముందే తను వెళ్లిపోయింది.. కలతకి తీర్చుకొన్న సమయ నిరావి గతిని మార్చిన కథకి ..

మోసపోతున్న గడుసు మాటలకి.. ఉరిమి మీద పడుతున్న రంగుల నిడివికి ..

పోటుపెడుతున్న  నిద్రఉరిమిన గది కలతలు ఛాయల్ని తాగి.. సాసర్లని పగలగొట్టి

నిరూప విగ్గతి మోసిన నిరూప తలంలో పడి కదలక .. తప్పిపోయిన ఆయుస్సు లోపల మీటిన గంటని

తోడుకోలేక.. సంధి పాడుకొన్న అనుభవ నిర్మతిని కరిగించి.. నింపి ఉంచుకొన్న సుఖ శ్వాసల

నిడివిని సాగదీసి.. కథలో పడిపోయిన రంగు తీర్థాల గుబులుని వడికి .. బీటలు తీసిన నవ్వు

పడిపోయిన నిద్ర కూర్పుని విడిచి.. కళ్ళు మాయం చేసిన పెద్ద గుమ్మాల గుడిలో చతికిలబడి..

పట్టుకొని వెళ్లిన గోడలని మరో చోట  దించి.. కొండలని కాపలా పెట్టి.. లోపలి అడుగుని వెనక్కి తీసుకొంటారు.

విసుగు నిద్రల ఆయుధపు పగటిని తోడి మళ్ళీ చేరదీసుకొన్న మసక భూములు.. కళ్ళ  కార్ఖానీ

ఆ గది పూర్తిగా వదిలేసిన ఇల్లు.. కలని మర్చి నిద్ర ఊగిన సంతర్పణలో .. అంటు ఊరులు

వడ్డించాక ముందే సొమ్మసిల్లిన భయం పాలమారుతూ.. పరాకుతో నమిలిన దేహ ద్రవం

పోత పోసిన కంటిలో చూపుని వడికిన దొంతర్ల ఆందోళ దీపం కునుకుతూ.. ధూప గాజులు చిట్లి

చీల్చిన సగం చూపుకి నేర్పిన మాటని వదిలిపెట్టి.. పరాయి నగరాన్ని కుదువ పెట్టిన ఇల్లు..

మళ్ళీ  తోడుకు రాలేని నది .. అక్కడి కొండలనే పట్టుకొని.. నాచుని వదిలి దూస్తూ.. పెట్టి మోతలు

పొద్దు చుట్టిన కథకి దూరంలో ఊరేగి.. కాపలా లేని కన్నుకి కారం నూరి.. ఆంగన జూల
బయపు ముద్దని ఆ మూల మంచం కింద పెట్టెలో దాచాక.... విస్తరపు నిర్లతి

,,..............

అనుభవ గోళాల్లో తిరిగిన దుఃఖం వదిలేసి వెళ్ళాక .. కదిలే నిద్ర రొమ్ముని చీకి ..
మరో కలకి చేరదీసి కన్ను పూడిపోయాక ... భూమిని చుట్టుకొని వెళ్లిన నల్లని తూఫాన్
అన్ని ఊహలు మరిగిన గోడల మధ్య తీరికగా అల్లుకున్న శ్వాస తీరికని పట్టుకొని.. ఏక మైకం
సాదబాటు బొమ్మల తీరుని పసి గట్టి.. ఇంకేం అడుగు కదలని కంపిత మూర్తిని పగతో
తురిమిన దేహ రీతిని కుదుపుతూ.. హద్దుని మార్చుకొని.. తిరిగి తిరిగి పరాయి నవ్వుతో .. స్వార్ధణ
కూరుకు పోయిన లఇంటిలో .. భయం వేలాడ దీసిన ఫోటో ని పట్టుకొని.. దేహ నీరుని దులుపుకొంటూ..
చెదిరిన చీకటికి .. ప్రసార గతి చుక్కానీని కాదని పెట్టుకొంటూ.. సందర్బ మర్మతి
ఇంకో గడువు లేని బయట చప్పుడు .. కొండలని నూరుతున్న గాలి అలలలు .. లోయలోకి దూకి..
బయటకి రాకుండా ఏడుస్తున్నప్పుడు .. ఇంకా .. ఏం జరగాలి? ఆ రంగు వదిలేసిందిగా ?
తాను రాదని అర్ధం కావడం లేదా? వచ్చినా ఆ గుర్తులు ఉంటాయా?
తిరగబడిన కథలకి చేర్చిన కునుకుని పట్టుకొని.. ఇంకా వదలక ముందే ఎవరో తోసేస్తారు..
మరో నిర్భయ విడ్డూరంలో పడి ... ఏదో తెలియని భయం ఊరడిల్లాక కంగారు పడుతూ..
తేరుకోలేని నిరాదీక్ష కూర్పులు.. మరో భయం కట్టుకొన్న కొండల వైపు చూస్తూ.....

................

**గొంతు నులిమి.న నీటి బండి. రెప్ప చాలని తలుపు.. ఇక రాదేమో..**

సహకారపు మధ్య గతికి చేర్చి విసిగిన నిద్రని దాటుకొని.. మరో చలన గతి తెలియని నది

ముందు సాగిలపడినా ఏదీ వినక .. శబ్దపు తలుపు తెరిచిన గుడిలో పెనవేసుకున్న నిద్ర గతులని కలిపి..
దూరం జరిపిన కథని తాగి.. తూలిపోతూ.. సరాసరి నేలలో పాతిన రంగు కలనీ ..
భయంతో చుట్టి ... అక్కడ నిండి పోయిన నదీ ఋతువుల నడుముని పట్టుకొని లాక్కొని పోతూ..
కొన్ని తెలియని అవధులు వెంట కాల్చిన చూపులు.. రంగు తీసిన రుచులు
ఆ ఇల్లు రెప్ప చాలని తలుపు .. ఆగడువు తెలియని శాపం.. ముసుగేసిన గదిని కడిగి..
దుఃఖ రాతిని ఎంత అరగదీసినా .. సమయం ముందుకి జరగక .. వెనక్కి కట్టి
ఉంచి పోయిన ఖాళీలు కోరిన కన్నుతో.. కల పొడుగు దర్శనకి .. ఒళ్ళుని అరువు తెచ్చుకొని..
ఆ పెద్ద శ్వాసల రోడ్డుపై తలకిందులుగా జారిన నదిని ... చాపలోకి చుట్టి..
వెలపరపు నిద్ర గుంఘానీలో పడి .. ఊపిరాడక .. శ్వాస కంతల్లోంచి ... నాలుగు పక్కలా హూస్తూ..
తెలిసిన ఏ సరిహద్దు కనిపించక ఏడ్చినప్పుడు .. మార్చి పెట్టుకొంటారు
కొండ పైకి తీసుకు వెళ్ళుతుంది.. కలబెట్టిన కొండలని తురుముకొంటూ ... కలసరపడుతూ
చీకటి మళ్లించిన నవ్వుని తెచ్చుకోలేక ఒడిపోయిన గంటల మధ్య తెలియని రుణ మూర్తిని ప్రతిష్ఠిస్తూ ...
మరో మాట చెప్పుకోవడానికి ఇంకేం లేదు.. కమ్మేసే భయం తప్ప..

................

ఊరట లేని మహా గంభీర కూడలిలో పడి .. కూర్చి పోయిన చలన మొండి మాటని కూర్చి..
గొంతు నులిమిన నీటి బండి .. ఇక బొట్టు తీసుకొని రాదేమో.. కొండ అంచుని తడుపుతూ వెళ్ళుతుంది
వాళ్ళు నవ్వు ఇంకా అలాగే ఉంది.. ఆ కన్ను ఎంత పాతినా ఇంకా మెరుస్తూనే ఉంది
భూమి ఎర్ర సవరింపులతో కట్టుకొన్న కలని కడిగి .. చీర కట్టుకొని.. గ్లాసు బోర్లించి..
నడుము సర్దుకొని.. వెన్నుకి ఇంజక్షన్ చేసుకొన్నాకా.. బుజాల నొప్పికి కందిన కావెడని దించి ..
భయం ఆరబెట్టినా నీటి బండి దిగబడి .. సయాస పడుతూ.. ఉక్కిరి రొక్కిరి గాలుల్లో...
రెప్పలకి మాట తెచ్చిన నీటి కునుకుని .. జోలలో పట్టి.. అరగదీసి చీకటిలో ఉండిపోయిన రెండో గదిని
తవ్వుకొని.. మసక బరువుల నిద్రని సరిచేసి.. అద్దం తుడిచి.. స్నానపు గదికి తాళం వేసి...
నిర్మోహ దేహం కుట్టిన కదలికనే ఒడిసిపట్టి.. ఋణం పోసుకున్న దీపాల కింద చెట్టుని ఊపి..
కలబడే నిద్ర గతిని జోడించి.. అనుయాయి నీరుని పాకించి.. కథ చెప్పమని పదే పదే ఊరు అడిగి
దిగిపోయిన వాన కుంపటి ఏడుస్తూ... వినిపోయిన నిద్ర జాతరలో కల....
గాడ్పుకి రాలిన నవ్వుని తీసేసరికి .. ఇంకేం అర్ధం కాక ..

.....................

పగటి ధ్రువపు దగ్గుకి మందు లేదని ఏడుస్తూ.. ఋణం తీరని చీకటి వాలులో కూలిపోయిన కన్నుని కట్టేసి ..
వదిలేసిన నిద్ర బిగువు దూరంలో .. కూత పెట్టిన రైలుని లాగి.. పరుగులు పెట్టే నీటి గోళం
కొండ దారిని గునపంతో ఏళ్లగా తవ్వుతూ.. తడిపి పోసుకున్న నిద్ర నెంపకాల నొప్పిని ఉడకబెట్టి...

పర్వాలేదనుకొని మాట తీసుకొని .. పొగరు మోసిన చీకటి నిలువుల  నదిని లుంగ  చుట్టి..

 అద్దుకొన్నా మాటల వెంట .. ఇంకా చూపు రాని  తేమతో ఆరిపోతూ ... పగ పోసుకున్న

పడిపోయిన సొరంగాలు.. భయాల పెళ్లలు రాలిన .. కంటి   గంటల సూచీ అరుపుకి .. ఎక్కుపెట్టి

 బట్ట చుట్టి దూరం తీసుకు పోతూ .. కదలికనే కరిగించిన మెడలో ముడి బిగించి.. రంగు రాల్చి

 ఎప్పటికో తెలియని దేహ తీరుని చెక్కిన చేతులని చెట్టుకి వేలాడదీసి..

ఇక రాదేమో ... అదే మాట పదే పదే అంటే .. నిజమైపోతుందా ? అని .. నా తగువు..

దేహపు నివ్వెరపాటు సాధ్య  కంటి గడపని చిక్కుకొని.. ఇంటి గాటుని దాచిన వాన పొడుగుల  మసక నవ్వు

అర్థం లేదు.. రాదూ.. కనబడదు.. కొవ్వుని కరిగించుకోదు.. మాట వినిపించుకోదు..

మళ్ళీ మళ్ళీ ఏకం చేసిన రంగుల ఊపు కింద సొమ్మసిల్లదు.. నిప్పు ఆరదు

మతిని సరి పోసుకొని.. దుఃఖంలో పడి  ఆయాసం చాటుకొని ఎగిరి వెళ్ళిపోతుంది..

ఊడిపోని నిద్ర నిర్మాణ కూడికలని.. ప్వాడికలని.. దేహ నర్చన కలవర నిప్పుకి

వదిలిన పొగలో పడి కనిపించక ఏడుస్తూ .. దిగాలుపడి .. ఏమార్చిన బంధకాల కబురు...

 సరిచేసి సగం నీటి కొండని వెనక నుంచి ఎత్తుకొని ... కొందరు కనబడకుండా పోతారు

........................

**చెప్పి తీర్చిన చీకటి ఊటలు.. దర్పరిత .. రుణ పీఠంలో అదే తల**

భయం పాకులాడిన చీకటికి రెండో నడకని ఎత్తిపోసిన కలతో .. పిడుగులా పడిన

 నీటి గాలుల మధ్య ఇరుక్కొన్న ఇంటిని కదిపి.. త్వరపడి నిద్ర దీపాల కబురుతో కలబెట్టిన

కథకి దూరం జరిగి .. నిద్ర పోసుకున్న అలసటని కట్టుకొని.. ఉండిపోవడం తెలియక ...
రుణ పీఠంలో అదే తల .. మరో చెప్పి చూడని ఆణుకువని పట్టుకొని.. వేలాడే కథకి .. నిండు ముఖం
 ఇచ్చిన కరగమోతలో పడి  దిక్కుతోచక ... ముఖం చెల్లక మసకబారిన రొప్పు
విడిపోయిన నడకని దాటుకొంటూ.. పీడనకు లేచిన కంటి ఋణం తీర్చుకొన్న కలనీ లేవదీసి..
 లొంగిపోవడానికి లేని కుదుపుకి ... మరుపుకి.. మంధన రుచికి .. శిధిల పూరణ పాకులాటకి
చేదు చెమటలు కూర్పులో పడి .. పోలిక మాసిపోయిన గదిలో అద్దం దూరంలో పెట్టి ..
 పరాకుగా విన్న ఆ మాటనే మళ్ళీ  పట్టుకొని.. చేరదీసుకొన్న కలలో ఇరుక్కొని....
విప్పి హూసుకొన్న భయాల కొలతకి లేచిన గుమ్మం ఏడుస్తూ.. తీరిక లేని ఆయాస రొమ్ముని పీల్చి
అట్టుకొన్న ముఖాలు .. ఆ దాటిన పోలికలు... చెప్పి చూడడానికి ఎవరూ లేరు...

...........................

మాట చెప్పిన విగ్రహంలో తిరుగుతూ .. మళ్ళీ  చేర్చిన అనుకంప ముడిని వదులు చేసి..
ముఖాలు మాసిపోయిన నుదిటి రేవులో ... పడి లేచిన కంటి తగువుని పట్టుకొని లాగుతూ .
. శరీర నిర్మిత పొగలని జాగ్రత్త చేసి.. దుఃఖపు సొనలని  పదిలం చేసి కదిలే నిద్ర ..
చూపుకి సవర దీసిన నిద్ర రూపుని కప్పుకొని.. దర్పరిత అణు దీపమూ..
కదలికనే నింపి పెట్టుకొన్న దేహ నిడివికి చెమర్చిన దుఃఖపు కలని చేర్చి పట్టుకొన్న చీకటి పోలికలు..
ఎవరో చెప్పుకొని .. దూరం జరిపిన కంటిలో  నీరుపోసుకొని.. మాట నుంచి తప్పుకొని...
దుఃఖం అడిగిన నీరు చెప్పని గొంతులో ... తడిచి.. భయం కప్పుకు పోయిన వారధిగా  ....
అనుసారపు పై గదిలో లేచిన చెట్టుని కదిపి.. పూనకాలే పట్టుకొన్న పునాదిని  కలబెట్టి.. ఉండిపోయిన
కబురుకి కింద మాట తీసుకొన్న పునాదులని దాటి.. పై మెట్లని తుడిచి..
నీరు పోసిన కథకి ఋణం చుట్టి.. పడి లేచిన కంటి తగువుని పట్టుకొని లాగుతూ ..
 శరీర నిర్మిత పొగలని జాగ్రత్త చేసి.. దుఃఖపు సొనలని  పదిలం చేసి కదిలే నిద్ర ..
మళ్ళీ చేరిపోయిన నిద్ర గుబులుని చేరదీసి.. కథకి పట్టిన మైలని కడిగి.. తోడుపాటులు...
పోత పోసిన గోడలని ఎక్కక ముందే .. సగం తెగిన కాళ్ళు..   నీరు పట్టిన చేతులు..
అద్దెకి  తెచ్చుకొన్న ముఖాలని ముంచి తీసిన చీకటి పెదాలు  ...కొంచెం చుట్టుకొన్న లోపలి గోల
అక్కడే ఉండమని.. గుమ్మం ఒప్పుకొని ఒడంబడికని కదిపి.. ఇంకో మాటగా లేని నిర్భయ చూపులో
ఆరిపోయి.. కునుకుకి దొరకని రెండు రెప్పల పొట్టుని నానబెట్టి..

...........................

తోడుకొచ్చిన నొప్పి కంపాలు .. మోసి తెచ్చిన నిరుటి   తలకి చెదిరిన రక్త ముద్రని దిద్ది ..
 చెప్పి తీర్చిన చీకటి ఊటలు ... కదిలీ కదలని నిద్ర పాటలని .. నిండి పోయిన ముఖాలతో ..
 తెల్లబోయిన మాటల మధ్య చప్పుడు కడిగిన అసాధారణ మొండాల స్థిరత

అటు ఇటు పక్క .. కాకపోయి.. పాక్కొని వెళ్ళిపోతూ.. కథకి చేర్చిన చూపుని కాపుగాసి..
ఋణం మోసిన కల .. అటు శత్రువు.. ఇటు అదే గదిలో శిక్షా మంత్రం..
సంధికి చేరిన ముఖాలని దాటుకొంటూ.. రుణ మీటని కదిపి .. ఒదిగిన ఒంపులని నిచ్చెనలని ..
పాటని వెనక తీసుకొన్న సడీ చప్పుడు లేని ముంపులని కప్పుకొని ఎదురు దాడులు..
ఆ పెద్ద చెరశాలలో భయం మండిన కిటికీకి నొప్పి గాట్లని జతచేసి ఏడుస్తూ ..
కదిలే నిద్ర మాగన్నులో పడి .. మరో ఋణం తాగిన నిద్ర జడుపు ... సేవిక నిండుపోటులు
అదే ఊరు.. తల తీసేసిన గుడి.. మొండి మొలతో తిరిగే నది.. నెత్తిపై బట్ట లేని కొండ ..
నీరు మండిన ఆవిరితో.. ముసుగు మోసుకొన్న ఎద్దడి గొంతులు**.. గోళపు ధ్వనులు**
చెప్పి సాధించుకొన్నారు..మాట మాసిపోయిందని కన్నుకి తోడైన చీకట్లో తిరిగారు..
రొప్పిన గతి హద్దు నిర్మాణంలో పడి .. గొంతుని సరిచేసుకొని .. నిలదొక్కుకోలేని
చీకటి ఒడ్డుని తెగ్గొట్టి పోయిన కళ్ళు... విస్పర ఆనుపానులు ... పెదాల నిడివికి పట్టిన మాటల కట్టుబాటు
గింజుకొన్న మాటలతో రంగుని వాంతి హెసుకొని .. దర్ప మందలిక చూపులో భయం అల్లి ..
ఇంకో తీరికలేని కథని తెరిచి .. రుణ పీఠంలో ఊగుతూ.. వాన దిక్కుని సరి చేసి కప్పుకొని తిరుగుతారు
ఇది ఒక ఆయుస్సుని .. కలబడే నిద్ర ఋణం చెప్పిన కాలనీ పట్టుకొని..
తోయాలని దూకించి.. భద్రపడ్డ కొండలా ఉండిపోతుంది. . ఇక స్థిరపడుతూ ...

...............................

**తాపిత నిలకడలో పాత నీరు.. కూల్చిన పడక..నిద్ర కాదనే తాకిడి**

విప్పుకొన్న ధ్వని పోకడలు ..పరిధి బయటా .. లోపలా మిగిలిపోయిన కథని దాటుకొంటూ....
చేదుగా తడిచిన మాటలు.. వెళ్లిపొమ్మన్న నిందలని మరగబెట్టి .. ఒద్దికగా లాగిన దేహ గుణాల తీపిని

కరగదీసి.. మళ్ళీ  చేసుకొన్నా నిరా సేఖరింపుల గుస గుసలు.. కొసరిన కల...
ఎందుకు కనబడరో చెప్పుకొని.. తొట్రుపడిన ఖాళీలని కూల్చి.. చెరబెట్టిన గదిని నింపిన రోడ్లపై కుదిరిన
అయోమయ తీరికలు.. నాభిలో పండిన కంటి రేణువుల గుట్టుని తోడుకొని చీకటి వదిలిపోతూ....
నిస్వాక్ష మండలంలో తోడుగా దొరికిన చీకటి నిండుగా .. భయం మోసిన కథకి .. ఆ చివరి పేజీల్లో
 తుళ్ళిపోతున్న నిద్ర దర్శన మత్తులని ఊపుతూ.. చెలగాట మూర్తులు... విరామ స్థాపన
అవధి తప్పిన కాళ్ళని కట్టుకొంటూ.. స్పర్ధిత గోళంలో పడి ... నిద్ర కాదనే తాకిడి ..
నిండిపోవడమూ.. జోడించిన నడకని కాదని .. పక్కకి జరిగి ఒప్పుకోవడమూ.. తడిచిన వర్ష గోళంలో
తప్పుకొని..మాయని పీల్చుకోవడమూ.. ఉండాలని అనుకోలేదు ... ఒడ్డుల మోఖరి
కాలబెట్టిన దేహపు చీకటిలో సగం తెగిన కలకి దూరంలో కనబడి .. ఉండిపోయిన ఇంటిని పక్కకి లాగి..
 నిర్భర తెగిపోతల గట్టుని బలంగా కట్టారు. నదిని మళ్ళీ పట్టుకొని గుర్తు పట్టారు....

........................

ఒక్కసారిగా మారిన  వర్ష కేంద్రపు మగతని తొడుక్కొని .. మాట తీసుకొన్న నిరాహాల కుదుపుని సరిచేసి..
 పైకి చెప్పుకొన్న మసక ద్రోణుల్లో పడి కొట్టుకుపోతూ.. చెల్లా చెదురు నిద్రలో వదులుకొన్న
 జ్ఞాన పొగరుని దాటి.. ఆ మూలకి చేరిన దృష్టి పైకి చేరిన నడక.. అడ్డు దారుల్లో ముఖాన్ని .. చిత్ర తూగుని
దులిపిన కథకి కూర్చొని ... మరు మాట లేకుండా చెక్క పడకల మధ్య కిందపై..
ఎక్కువా .. తక్కువా కానీయని నిందలని దులుపుతూ...  పూత పూసిన చీకటి నిందలు
పసి గట్టిన దేహ గంధపు అరగతీతలో ... పూత పూసిన కంటి రాతకి జాగ్రత్తలు
తాపిత నిలకడలో పాత నీరు... ద్రవ నిర్మిత ఖండన కూర్చిన నాజూకు మంత్రపు ..
 త్రిభుజ గతికి కట్టిన రెండో కొండ .. అక్కడికే .. అరిచి చెప్పుకొని వెళ్ళడానికి ఏదీ లేక ..
నిద్ర పేర్చిన పుట్టుకని మోసుకొంటూ.. వదులు చెయ్యని   శ్వాసని చెమట మూటల్లో కట్టి....
స్వవర్ణ  కలశపు ముఖాలకి చేర్చిన కన్నుని బిగదీసి.. సగం కొరికిన చూపుని కప్పుకొని..
 విసిగిన ఛాయల ముంపుని వడపోసి.. తాడు తెగిన నిద్ర పూరక మందలింపుని సరిచేసి..
 మళ్ళీ  తెచ్చుకొన్న మంత్ర రూపులు.... శిల పోసిన దేహ రాజీలు... ఒంటిపై శిధిల వంతెన పూనుతూ
భుజాలపైనా కురిసిన బూజు నిద్రని వదిలించుకోలేక .. అవధి మోడుని కిందకి దించి....
 మాట తీసుకొన్న గుక్కెడు భయాలు లాగిన గుట్టుతో.. పక్కన పెట్టిన రుచులని కలుపుకొంటూ..
 మళ్ళీ తెలియని దుఃఖ శేషపు మంత్ర దీపం కురిసిన పొడి కళ్ళు..

.........................

బోరున ఏడ్చి .. సర్దిన గొంతులో దాడికి కరిగి.. హద్దు చనిపోయిన నిశిత తలుపు .. కూల్చిన పడక...
మాసిపోయిన కంటిని తొక్కేసి .. మసకగా ఉండిపోయిన చీకటి దారికి నింపుకున్న కథలని కట్టి..
 తేరుకోలేని మంత్ర స్థితి గుబులుని వడపోసి.. వాళ్ళు చెప్పుకొన్న భయాల కథ..

మొక్కు తీర్చిన కంటిలో బిగిసిన ధ్వని కవాటాలు పట్టుకొన్న కైపు.. లోపలికి తీర్చుకొని ఉండిపోయిన
జోడు రంగుల వెలుగు.. నీరు పట్టిన ఏడ్చిన సగం గోళంలో పడి .. తొందర చెయ్యని కంటి రాతని తుడిచి ..
సయాసపడి.. కుదిరిన పుట్టుకలు ఊరటని తాగి.. హద్దు మాసిన గోళంలో పరుగులు పెట్టుకొంటూ..
అవసర స్థితుల కలాపపు నిద్ర శూన్యంలో పడి కదిలే గ్రహణం .. దూరం జరిగి ఏడుస్తూ..
తెచ్చిపెట్టుకున్న చూపుని పారబోసి ... కప్పేసిన నిద్ర గుణాలని చప్పరిస్తూ..
పేరుకొన్న దేహాల నీరుని పోతపోసిన నిప్పుని కట్టుకొంటూ.. ఊగులాడిన సగం పాటకి మళ్ళీ చీకటితో
కనబడని ఇల్లు.. ఇప్పటి ఇనుప తాళం చేసిన చప్పుడుని కుదిపి.. వెనకపడి కుంగిపోయిన కథకి
తాళలేని సమయాన్ని జత చేసి ఏడుస్తూ .. మరేం తెలియని సంధి తాపకాలు ఊరిన మధ్య రేవుల పుట్టుక
అలార పోడు భూములు.. తాపిత నిలకడలో పడి తేలిన కథకి .. ముఖాలని మార్చి చేసుకొన్నా
ఒప్పంద ముడులని బిగదీసిన భయం చేరుకొన్న ముప్పుతో ... .అదే దేహం కదిలే చీకటి కట్టుబాటుని
తెంచుకొని.. నిరుద్ధాల పెనువిప్పు... .ఏకరువు పెట్టిన చీకటి శంకాలని ఎత్తి ఊదుతూ..
కూలిపోయిన కొండల చుట్టూ.. నది తిరిగి బెంగ పడి .. బెడిసి కొట్టిన చూపుల నిడివిని సాగదీసి ..
పగటి నోరుని తెరిచిన కదలికని జోడిస్తూ.. ఉండిపోవడానికి మరో నిస్త్ర వేడుకని సరిచేసి
రుణపడ్డ బీడు భూముల పరిధికి సాగదీసిన దుఃఖ చిత్రం పలుచన చేసి .. మళ్లించిన పాత నీరు
తెగిపోయిన ఆయుధ భూమిలో భయం వేరుచేయలేని కల మరుగుతూ.. ఇక నిండి ఉంది...

........................

**శాస్రిత హద్దు... ధూళి కొండల పులుపు.. ఆ రోజు లేదు**

దేహ నిర్గతి రుణంలో పడి తేలలేకుండా ఉన్నప్పుడు .. మసకబారిన కళ్ళలో ఇగిరిన మంచు
దీపాల కథని పోసుకొని.. రాకడ గాథని చేర్చుకొన్న నిస్సంశయ అనుమానమే భయమని..
విడిపోయిన కంటి రాతలో .. ఒంటి గడపని పట్టుకొని .. దీపపు కొమ్ముని అరగదీసి..

కొండకి నిప్పు పెట్టి కల కొంచెం నిద్రకి వచ్చినపుడు .. మరో కన్నుకి తెలియని మాయ వాడిన
నల్ల గూడులో .. కమ్ముకొచ్చిన భయం చిక్కబడి.. తొడతొక్కిడి రసాయన అంపకాలని...
లేవదీసుకొన్న సమయ కూడిక .. ముచ్చెమటల తాడు తెగి.. విశ్వపు నిద్ర గోళంలో
అలిసి రాలిన అడుగులు పొడుచుకొంటూ.. ఏడవడం నిశ్చయమని హెచ్చరిస్తూ తలుపు తీస్తుంది.
తేరుకోలేనివి.. తేలిపోయి.. రెండో కొండ చివర మోగిన పాటని లాక్కొని. .. రంగుని సవరించి..
వివిధ దుఃఖాల కైపక నిండురాళ్ల పొందిక.. కొంచెం బయటకి కనిపించని పెద్ద వానల ఇల్లు.. వణుకు
కొన్ని వరాలు.. గుట్టు విప్పని శాపాలు.. తత్తడి రుణ గుండంలో  నిద్ర కూర్పుల నిలివిడి పోటు..
మహా శ్వాస చుట్టిన గుండ్రాల్లో పడి .. నొప్పి తెలియని కథని పట్టుకొని.. విడిచినపుడు
తెలిసీ తెలియని కంటి నొప్పికి .. వెచ్చని నిద్ర మెరుపుల రాతని  తురిమి .. విగ్గరణ
ఇంతకీ పట్టుకొని చీకటిలో పడి .. దిక్కు తోచని నిద్ర కూపాలని నింపేసిన కళ్ళు.. నిజా  అఖేరి
తీర్చి పెట్టుకొన్న గోడలకి వెలిసిన చీకటిని తొడిగి .. మళ్ళీ  చేరుకొన్న .. నిపాయ సుడి
ధూళి కొండల పులుపు వంట చుట్టూ కూర్చొని.. ఆయాస నిడివిని తిప్పుకొన్న కదలికనే జోడించి
కదిలే నడకకి మోసుకొన్న శూన్యం తిప్పుకొన్న దేహాలు..  నికర భయ సోయపు మిథ్యర

...........................

అనుమతి లేని చోట .. మాట కట్టుకొని నిశిత నిఘా ఏడ్చిన పెద్ద చీకటి నిరుగుపాటుకి
దగ్గరగా హద్దుని రాల్చి.. కలబెట్టిన ఇంటి గోడలని గుహల్లో కూరి.. నల్ల బారి ఏడుస్తూ....
ఉండిపోవడం తెలియని దృష్టి  కథని కోసిన కథకి మళ్ళీ గానుగ పట్టి.. నీరుని చుట్టి
అదే ఇల్లు ఎక్కడ తిరిగినా కనిపిస్తూ.. ఎక్కడా తను మాత్రం దొరకక .. నిండలేమంటూ
ఊరడిల్లిన మాటలకి చేర్చుకొన్న నిద్ర అనువాదపు ముట్టడికి చేర్చిన కంటి నాదపు పురిని ...
తోడు మరి లేదు.. రాదూ.. శాసిత హద్దు .. కెలికినా వినని భయం కూలబడి..
పెదాలు నల్లబారిన కంటి కింద ఊసిన మాట దిగబడి.. మెత్తని గొంతు రగలబడి
నిద్ర బిగువుని కట్టుకొన్న వెన్నులో.. చలి కుంపటిని ఎర్రగా చేసి .. నీళ్లారచాటు
అడ్రస్ లేని చీకటి అనువాదపు ఇంటిలో అడ్డుకొన్న మాటలని పట్టుకొని.. వడపోత కలని ..
మెత్తని గుద్దలో కట్టి వేలాడదీసి .. కలబడే వెన్నులో పాతుకొన్న నిక్కచ్చి రాత్రుల్ని కరిగించి..
పోసుకున్న తల వార్పుల మగతకి .. కొత్త చోటుని పట్టుకొని.. బొడ్డులోకి పోస్తూ భయం
పుట్టుకని వదిలిన కొండల్లో పడి .. పోలిక లేని నదిని లాక్కొంటూ... అవాయ సాధన.....
పగిలిన కొండలని చాటు చేసుకొంటూ.. తాను వచ్చి మాట్లాడిన కంటి భాషను తిరగ రాసిన .. అద్దిన
కంటితో ఊగి.. \నిలువు నదిని .. ఎత్తుపల్లాలు దుఃఖం చేసి.. కరిగిన హద్దుల్ని మోసుకొని..
జోడించే కదలికనే కప్పిన కథకి రెండో చోటుని పట్టుకొని మాయమై.. స్వకర్షయాలు

...........................

భ్రమిత హద్దుకి కరిగిన వెచ్చని చీకటిలో .. నూలు బట్టని నేసిన కన్నుకి చేర్చిన గదికి
మోసిన ఇసుక కొండలు.. అక్కడికే చేరి సరిపెట్టుకున్న చేదు బంధన వలయ నదిని కాదని కట్టుకొన్న
ఊపిరికి ... ఏడు కుండల ఉట్టిని కట్టి.. ఆపైన కన్నుని తోడుపెడతారు..
తీర్చుకొన్న పుట్టు నరాల దుఃఖ సాకల్య పూడికని .. మొత్తంగా చేస్తూ.. తీయబడని చూపు సాధనకి మోసి
తెచ్చుకొన్న ఉరమడి రంగుని జల్లించి.... పెద్ద దేహం యేలిన నిద్ర బెంగ లో వదలబడి...
కల మరి కదలదని చెప్పి వాళ్ళు కూర్చొండి పోతారు. కవలాలతం... నిలవరం...
అవునే అదే ఒప్పుకొంటారు.. ఇల్లు కూలిపోతూ.. మగత పాటని లాక్కుపోయే ఆ బజారులో ..
తను ఆ రోజు లేదు ... మళ్ళీ రోజుకి వస్తుందని చెప్పరు .. మాటకై ఒకరినొకరు కొట్టుకొని మాయమైపోతారు
పంచి పెట్టడానికి నడుచుకొచ్చారు.. మాట తీసుకోవడానికి అంది చూసారు. మైల నిరోధ
మళ్ళీ రోజుకి వస్తుందని చెప్పరు .. మాటకై ఒకరినొకరు కొట్టుకొని మాయమైపోతారు
కంది పోయిన నిద్ర గుణంతో హద్దుని సాగదీసి .. చూపులో పొడుగ్గా ఉండిపోతారు.
పాతుకొన్న పాత గోళాల కమ్మిన రోత కంటిని నాకి.. పగలుని మోసి తెచ్చిన కథకి తప్పించిన
విసుగుతో తురిమి.. పెద్ద రాళ్ళ బిగువుని కట్టిన మునకల భయం చేర్చుకొన్న మాటలతో
కుడ్డలించి.. వెళ్లిపోయిన నిద్ర పురుళ్ల ఘటనపై ఇంకా మాట్లాడకుండానే వాళ్ళు పారిపోతారు..
...................

**మాటల మధ్య గాలినవ్వారు ..నిశిత కూలన..సగం వణుకుల ఊట**

కొండల్లో మంచాల గుట్టలు.. రక్తం తడిచిన బట్టలు.. సగం విరిగిన ఉత్సవ విగ్రహం.
కొబ్బరి కాయల గుట్ట.. శ్వాస గ్రహణంలో పడి .. ఊపిరికి అడ్డం పడిన ఉద్రేక తీరులని కలిపి ..
మెత్తగా దొరికిన నిద్ర సన్నాహాల్లో ... సమయం దొరకని .. చేతి గోళ్ళతో రక్కిన జోడింపులని దట్టిస్తూ..
వెనక తెచ్చుకొన్న కంటి చూపు.. ఇంకి పోయిన గొంతుకి నిప్పుని పట్టించి.. విషిత కూలన

అవధిని లేవదీసిన సగం భయం. మాయమైపోతారు కట్టుకొని ఉండిపోయిన నది వెనక్కి పిల్చి...
ముందు చోటులో సగం హెరుకొన్న తలని తీసేసి.. భయం గుప్పెటలో దొరికిన నడకల ఊట.
ఉడికీ ఉడకని ఊరు పట్టించుకోక నా నడక కుంగిపోయాక .. ఎక్కడో ఏమారిపోయి...
ఇంకో వివరపు చోటులేని కంటితో తిరిగి పోయిన ఆపాయ నీరుని వడపోసి .. నిద్ర నిర్గణ
నిద్రలోకి పెట్టుకొంటూ.. ఋణపడ్డ కథ .. చిక్కబడ్డ భయం తీసుకొని.. నది కొలతలు పట్టుకొని..
రోజు చుట్టూ తిరిగిన భయం చేరదీసిన చోటుకి ఊరు దిగి.. మళ్ళీ భాషణ కానీ పాటని తెచ్చుకొని...
దిగాలుపడుతుంది. మళ్ళీ కొండని ఎక్కుతానంటుంది. గుహని వదులుతానంటుంది ...
అలాని.. తప్పించుకు తిరిగిన హద్దులే తెలియని చీకట్లో కలిసిపోయి.. క్రమ ఛాయన
మాటల మధ్య గాలినవ్వారుతో చేసిన మంచాలు కనిపించవు.

.............................

మాట తప్పిన నిద్ర గ్రహణాలు .. చించి పోయిన కంటి రాతల కుట్రకి .. నెరిసిన నవ్వులో పోసుకున్న నూనె
మంటల చిత్రాల నలుపుకి .. పొగ చిమ్మిన పెదాలని నింపుకొని.. అదే పనిగా నల్లబారిన కంటిని తాగి..
నిలబలేని దుఃఖం ఊదుకోని.. రొప్పుని సగం నానబెట్టి..మధ్య మధ్యలో వాన గతిని తేవాలని ఒడిపోయి ..
భయం కార్చిన మంచుతో పట్టుకొన్న .. వణుకు బుట్టలో పాము సంగతి చెప్పక ఇచ్చి వెళ్ళిపోతూ
అదే పనిగా లేచిన పునాదులని కలుపుకొంటూ.. ఊదేసుకొన్న ఖాళీ గడువు గది వద్దే వద్దని ఊరుకొని స్తూ...
సాయం చేసుకొన్నా కంటి రాతల పుట్టని ముంచి .. నది ఏడ్చినా కథల మధ్య తడిచిన ఊరేగింపు..
మాటకి ... మాటలోని పొట్టి పొట్టి చప్పుడుకి .. చెదిరి పోయిన కంటి రాతల గుట్టుకి
చేదుగా పట్టుకొన్న నిందలని కలిపి చుట్టుకొని.. మాసిన ఝాము పొద్దులో కూరిన గాలి సంతతి
నేసిన కలకి తిరిగి వెళ్లి ... వెసులుబాటు మరిగించిన పుట్టుకని ... భయం మోసిన కథకి అద్ధి ..
ఆ హొరులో ఉండిపోక రెండో మాటని అడిగి.. ఇల్లుని వెనకా ముందూ పలకరించి... వింధీర
ఇంకిపోయిన నిద్ర గడువు వర్తనలో కూలిపోతూ.. హద్దు నెరిసిన కుట్రని తాగి.. ప్రేలాయన
మరో అపనమ్మకం కదలికనే కవ్వించి.. గడువు తెలియని రాకకై ... రెండు పుట్టుకలు
అపరాత్రంలో ఒదిగిన భయ పాపం ఊడిపోయి ... అటు కాళ్ళని.. ఇటు వెన్నుని సాగనంపి..
పిండి తెచ్చుకొన్న పాటని కట్టుకొని.. దోరగా పండిన వంటలు.. భయ రాకడలు

...................

నివైకల్యం .. అద్ధి తీసిన కథలో తెగిన తల .. పోత పోసుకున్న నిరాశలో కూరుకు పోయిన ఆయుధ చలనం..
మొద్దుబారిన కంటిలో గుచ్చుకొన్న ఫోర్క్ .. తను వాడి వదిలి పెట్టిందేనని .. వలస పొత్తు..
నిండు కథని జార్చిన ఆ పెద్ద దూరంలో .. దుమారం లేపిన కథ తనది ఆదని.. తనపై రుద్ధారని..
నిజానికి భయం అలిగినప్పుడే .. తను అక్కడ నుంచి వెళ్లిపోయానని చెప్పుకొని .. నిలువు గడపకి ముందు
గొయ్యి తవ్వి నాముందే నీటి చెట్టుని పాతి.. ఇక ఏడ లేనంటుంది . ఉన్నమాట చెప్పుకొంది...

కల చెప్పుకొన్న చేరవేతలకి .. నెట్టుకు రాని  చూపు సాగులో తిరిగే నిత్య సతాయపు దేహ కక్ష్య ..
పరిధిని దాటి గురుత్వ మధ్యంలో చెలరేగిన భయం వదిలి.. నిశిత కూలన ..
మిరుమిట్లు కట్టిన కంటిలో పడి .. ఎక్కడా లేని సగం కూతలని .. సగం గోడలని..
పెద్ద కన్ను చెప్పుకొన్న నల్లటి గొంతుని ఉడకబెట్టి.. చేతులు కదిల్చిన కొండ  మెట్లు...
అరిగిపోయిన కళ్ళతో.. అంటు  కట్టిన రెప్పల దిగువున పూనకపు ముంపునీ కట్టుకొంటూ..
చెవిలో దాచుకొన్న మునకల నొప్పికి .. ఊపిరిని అతికించి... గట్టు తీసిన మాయ కమ్ముకొని..
జ్వరం పట్టిన ఛాతీలో పడి .. గుప్పిన భయ చిత్రాలు రంగు వదిలిన చీకట్లో దిగబడి..
ఊపిరి అంటుకోతలో సగం మోసిన రోజుని నది వెనక్కి లాగిన దాహపు ఇంటిని చూపించలేక ..
సంధి లయం .. మళ్ళీ చేర్చుకొన్న నా మాట .. కుదుటపడని నివేద రాశుల భూమిలో పాతుకు పోయి ...
ఉమ్మడి దేహ రుజువులని కట్టుకొన్న చీలికలని దాటి.. ఇంకా ఏదో తెలియని సగం వణుకుల ఊట ..
పట్టి పట్టి లాగి.. నిదానించి.. అదీ కాదని అబద్ధం ఆది.. పైకి తెచ్చిన నమూనాల విగ్రహం
మాట్లాడుతున్నప్పుడు.. ఊరు అక్కడ లేదు.. అత్తా సర్దుకోవడానికి ముందే మునిగిపోయింది.
హద్దు పట్టుకోవడానికి .. చీకటి పాత కొండల వెనక నింపుకోవడానికి .. అలవాటుగా చీకటి భయంలోంచి దూకి..
వాళ్ళు మళ్ళీ అనుకోని ఎదురుచూసారు. కలబడమని చెప్పివెళ్ళారు....

............................

**3.ఆయాస్థగయ దండు పోతలు .. మూడు రాత్రుల వీధి**

**(నల్ల మాటలు రాత్రుల్ని ఈడ్చాక ...)**

**Night layers of toughened perceptions… fear souls .. destiny to mirror lands .. cream of dark lane inverted bed rooms …**

చీకటి చిదిమిన వాంఛ .. శరీరం తొడుక్కొని తిరుగుతూ.. అవధికి చెమర్చిన హద్దుని దాటుకొంటూ.

ఇంటిలో రొప్పుతున్న నడక వెనక తను రావడం ఉందని ఎవరో చెవులు కొరుక్కొం టూ..

రాత్రి నిద్ర పగులు తీసి.. కలలోకి మాటలు దిగుతున్నప్పుడు .. చెవిలో కలిసిన రస గోళపు చిత్ర మైధున స్థితిని కాల్చి.. నుదిటి ఉరుముని .. యజ్ఞ గుండం చేసిన వారంతో కలిసి ఊగుతూ భయం..

ఆయాస్థగయ దండు పోతలు... అలుముకొన్న దేహ నిద్రకి కట్టి పడేసిన కునుకుని వడపోసి రాలిపోయిన దేహ చర్యల ధూళిని కట్టుకొంటూ.. పచ్చి ఛాతీలపై బీటలు తీసిన దుఃఖం కరిగి.... ధ్వజ వాంఛ

విడిచిన చెప్పులు.. తాగిన గ్లాస్ .. పడేసిన సీసాలు.. కలని పగులగొట్టిన అద్దం..

ఎగిరి చెమటలు కక్కుతున్న గుర్రం.. కాటుక పులిమిన గోడ .. ఆ పెద్ద దుప్పటిలో .. కడగోళ్ళు

కథ చెప్పుకొన్న దేహం ఏడుస్తూ.. పల్లపు కొండల్లో పొడుచుకొచ్చిన రక్తపు తేమ..

తీరిక లేని ఆయాసం వడపోసిన కథకి .. కొన్ని కాళ్ళని దూర్చిన నడక.. తలుపు బిగించక ముందే..

గదిలో వాన.... మరోసారి తీరిక లేని కంటి చూపుని కదుపుకొంటూ .. జిగురు బొమ్మలు

ఒక క్రమమూ .. రెండు దారి తొడిగిన వైన రాత్రుల కమ్మిక .. పొడి పొడిగా దొరుకుతూ..

తేల్చి పెట్టుకొన్న సవరింపు కాచివేతల గుట్టుని తగిలించి కథని పట్టుకోయ్. దగ్గరకి జరిగి..

అదే తెల్సుకొన్నప్పుడు మోగిన గంటల మధ్య కుదిరిన శంక.. ఎదురూ పడటం లేదు.... నియామి మైల

.....................

ఈడ్చిన నల్ల మాటల కోసం తను పదే పదే చెబుతూ... కళ్ళు ఓ వాన కుండకి చేతగోళ్ళతో కొక్క పెట్టి తాగుతూ... ఆ పొడుగు రాత్రి .. మళ్ళీ మళ్ళీ చెప్పుకొన్న నిద్ర గేలాల కుదుపుని మింగి..

చిక్కుకొన్నాక .. ఎవరికీ ఎవరో అర్ధం కావడం లేదు . ఇంకా అసహన దీర్ఘపు నెల సరిపోలేదు

ఇలా దగ్గరవడమూ భయంగానే ఉంది.. ఎర్ర బడిన దోసిలిలో పేరుకున్న నిద్ర ఊటల కన్నుకి ..

వెచ్చ చేసిన చీకటి ... అలుముకు పోయిన ఝూము గదిలో ఒక్కటే ముఖం... నిద్ర సంధిని సారించిన నిమిత్తాల కైపుని రాల్చి.. ఆ చల్లని స్నానాల గదిలో అప్పటికే బట్టలు తీసేసిన శరీరాలు

ఏదో మనలని ముంచి.. రెండో చివర ఆ చీకటికి తేరా లేపి.. కప్పిన బట్టల నాచుని అరగదీస్తూ....

మరో వదలాల్సిన కథని చూపిస్తుంది.. ఇలా నాకే ఎందుకు జరుగుతుంది? మళ్ళీ చేరుకోలేమా?

ఆవిష్కారతకి ... రెండో నిద్ర మైనాల పోతతో కరిగే మూడు రాత్రులు.. వాటిని కప్పుకొని ..

అలవాటు వదిలి మళ్ళీ దగ్గరయ్యే వాటి వీధులు.. కాలిపోయిన నల్ల విగ్రహాల పొడి దగ్గు.

వెక్కిళ్లు పడుతున్న నిద్ర కూపాల మధ్య కుదిరిన దుఃఖాల సంధి... నిమిత్త దేహ మెరకలు.

ఎవరు పిల్చినా కదిలే ఒంటరి గడపలని తన్నుకొంటూ.. రుణ ధీరణ ఏడ్చిన వీధిలో

మూడు రాత్రుల స్తంభం పాతి.. కొందరు హెచ్చరించి వెళ్ళిపోయినా ... ఎప్పటిలానే ఆ వీధుల్లోకి అడుగు పెట్టగానే .. ఇంకేదో మెరుపు ముంచేసి .. మరుపు కరిగినప్పుడు .. దేహ కంగాళీ.. చెంపలు మింగి

దోసిలి ఖాళీగానే ఉందని.. కొన్ని ఫోటోలు పెట్టి వెళ్ళిపోతారు. వెనక అడుగులని దాటి.....

కథని ఏమాత్రం పట్టుకోలేదని.. అదో పిచ్చి వాగుడు వదిలేయమన్నా .. నిండు పూడికలు

ఇంకేదీ లోపల నుంచి రావడం వాళ్ళు వినలేదు.. వినబడని కదిలికని గడ్డ కట్టిస్తూ ..

ఉనికికి మరో చోటు దొరకని మరో చోటులో దిగబడి కన్నుకి కాల్చిన చీకటితో వేరు చేసిన పునాదులని కట్టుకొంటారు... పూర్తి వదులులో గుప్పెడు పట్టిన నిద్ర... ఒడుపు శిల

....................

అక్కడే ఏదో మూడు రాత్రుల వీధిని తాగి .. తడబడుతుంది. రశ్మి పూతల నిగువు... రాళ్ళ గుంత దుఃఖం చిక్కబడటం తెలుస్తూనే ఉంది.. దేహం .. ఓ నిరాగ్రహ తూనికని అదిలించి .. ఆవిరి సేరు గ్రహణ నొక్కుతో గొంతుని ఊదినప్పుడు.. ఇంకేదో కబురు దూరమైందని ఒప్పుకోక ఏడుస్తారు.. వినడానికి ఎవరూ లేరు. చూసి వెళ్ళమని చెప్పినా .. ఎప్పటికీ రారు... నిర్వా గంధకం గర్భ దోషణ జరిగే నిద్ర తానుల బట్టని చింపి.. గదిలో నీరు పట్టిన కథని తాగి.. జేగురు మొండెం మళ్ళీ రావాలా? అని .. అడుగుతారు. కొట్టి కలబెట్టిన గుమ్మాల్లో నీళ్ల బెరుకు... ఆలగింపు చప్పుడుకి అంత మాత్రమే అలజడి కోసం రాయడం తెల్సు.... రెండో పూటకి కల్సిన చావు.....

...................

అన్నప్పుడే మార్చి తెచ్చుకొన్నారు .. ఇంటి పేరుని పట్టుకొని .. మాటకి చేరని కథని .. బట్టలిప్పి కల తెరపై చూపిస్తూ... దేహం చెప్పే నీటి కథలో .. వీధులు అలానే కొట్టుకు పోతాయి.. నూగు మెడలు మళ్ళీ చెప్పుకోవడానికి సిగ్గు పడక ముందే .. అంతా అలా కదిలి .. సూచిత నొప్పి కనబడక మండుతూ.. సరిహద్దు కాపాడిన చేతులతోనే ఈడ్చుకు పోతారు.. నిగ్గర కలల ఆందోళ చెవిలో హెూరు... ముద్ధర ముంపు..

దీనికి అలవాటు పడాలిగా ? అని వెటకారం ఒంపి.. ఇంట్లో గంటని తెంపి వీధిలోకి విసిరేస్తారు..

వినికిడి మాయలో ఒంటరి మతిని తిప్పుకొని.. చిలికిన చీకటితో.. భయం తోడుపెట్టి.. నిరుము మూడు రాత్రుల మధ్య వేలాడదీసిన చెట్టుని తలకిందులు చేసి... కథలో బూడిదని దులిపి .. సర్లే .. అంటారు.

ఇదే నీ నిద్రని అనవసరంగా చంపేస్తుందని .. అరుస్తారు.. తలుపు పట్టి నిస నిస లాడుతూ....

...........................

**మాటల ఎంగిలి గీటు .. ఎటు పోయి ఎటుగా ... నిర్ధార ఒప్పుకోలు..**

పెదాల్లోంచి రాలే ఇసుక బొమ్మల చప్పుడు.. మాటలని వదులుతూ.. నది ప్రవహిస్తూనే .. ఇంటిని కని .

అక్కడ వదిలి పెట్టాక .. ఎక్కి తొక్కి వెళ్ళిపోయిన రజో నిర్లక్ష్యం...సంపర్క నిధి

దేహాల నిద్ర సంభరం మరిగిన చీకట్లో పొడిచిన కంటి చూపుని.. నల్ల బారిన పొగ అవలింతలని ..

మరొక కబురు లేని దుఃఖం తడిచిన అవమానవ వీధుల్లో పది తిరుగుతూ.. చల్లారి పోయిన కలకి దూరంగా ...

ఉదకబోసిన కథని పట్టుకొని.. పురుష నాడి ఉడికిన శరీరంలో పడి .. తలమునకలు గా తేలిపోయిన చీకటి

నింపుదలనై కనిపెట్టిన ఇంకో దేహం ఉనికి.. విగ్రహ సమాయ రొందన ...గుల్లింతపడి ...

లోపలే ఉందా? ఆ ఇంటి అద్దం అదే చెబుతుందిగా ? ఎవరో గట్టిగా నవ్వుతారు.. దుప్పటి పోస్తారు

రుణపడిన అంటి శూలం దిగబడి.. కరుకుగా నవ్వుకున్నా సరిహద్దుని పాడుతూ.. తవ్వుకొని పోయిన చలన ఊర్తి..

మాటల ఎంగిలి గీటుగా స్పష్టం చేసి .. కథలో పండిపోయిన నీటి బొమ్మల బిగువు..

...................

అంతా జరిగిపోయాక .. నిందలని ఏకం చేసిన కంటి పునాదులని దాటి .. నిర్ధార ఒప్పుకోలు .. ఆ రాత్రి

కలుసుకోవడానికి వెళ్లాలనే.. నిస్త్రామ జడల మరుపుల్లో గదుల మూట...పొయ్యిలో నీరు

ఎవరో భయం నింపాలని చూసి.. డిపోయిన నవ్వుతో దూకి .. ఇక చాల్లే అన్నట్లు ఇగ్గుపడతారు.. మరలింపు...

మరేం లేదు .. అంతా కరిగిపోయిన .. నది మధ్య ఇంట్లో పాతిన శరీరాలు కనబడుతూనే ఉంటాయి..

కప్పుకున్న కొన్ని చీకటి అడ్డగింపులు ...వదులుకోలేని నిర్సశ మిత కంగారు. నిలువు. వరద గొట్టాలు

వాడిన మాటల మధ్య చిరిగి మిగిలిన చిల్లులు.. మంగళ పసుపు మెడకి అద్దుకొని.. గోళ్లు దించుతూ

పోతపోసుకొన్న కథల మధ్యనే కరిగిన మంచు ఊడలు పట్టుకొని .. ఛాతీ బిళంలో గాలి అలకలు

చల్లారిన కంట్లో పడి పొగ కమ్మిన నివేశ ధారల అధ్యయ నిద్ర జోడింపుని కుదిపే .. శిధిల రోష్ఠ జలదరింత...

పునాది రంగుల భుజంపై కప్పిన భూమి రెండో కన్ను.. వెన్ను మోగిన వీధి.. తడిచి పాలిపోతూ.....

రుద్ధ గొడుగులు చేరిన కథని అడిగి .. బుర్ర తిరిగిన మాటలతో .. చేరుకొన్న నీటి మెట్ల మొక్కు కొట్టుకు పోతూ..

ఉక్కిరిగా తడిచిన భయం గదుల్లో ఉండిపోయి.. కొత్త పోలిక మార్చుకున్న చీకటి నోరు.. రవిక తొడిగి

పొగలని ఊసి నిందలని కలిపి చుట్టి... పూర్వ గాల్పుల చీకటి చల్లారిపోయాక విసుక్కొని

.........................

ఎటు పోయి ఎటుగా వచ్చి .. ఊరు ఊగిన .. హద్దు తెలియని ఆయాస కన్నుని కదిపే చపల నిస్తితికి తెరిచిన దుఃఖం

మోసి ఇచ్చుకొన్న కదలికనే కదిపినా నిగృహ మధింపుని నేర్చుకొన్న నడక.. మళ్ళీ కోసిన ఇల్లు...

కాదనడానికి ఏదీ లేదు. చేర్చి నిద్ర గుహల మొదటిని కత్తిరించి.. గంధక పూతల శరీర మైల

మళ్ళీ చేర్చి చెప్పుకొన్న నిద్రుడ అంపకంలో ఊగిన శరీర శ్వాసితాల కంటి పోగులు కాలిన గతికి .. నీక్షణ

చెదిరిన రుణ బరువుని కరిగించి.. మాట మారుస్తారు . సుగ్ధ ముఖాల పుప్పొడి... అల పూడిక

నిద్ర కవాటాలు దిష్టి పెట్టిన మాటలకి తలకిందులు నిరవడి వేడితో.. కలకి దేహమిచ్చి .. నికరణ వాగులు

రాత్రంతా తనతో ఉన్నానన్న ఎవరూ నమ్మరు.. యిల్లు మరేం చెప్పడానికి లేక ..

అది మింగి వానగా కురవడానికి వెళ్లిపోయిందని.. కొట్టి తెచ్చుకొన్న గదుల్లో రంగు చెట్టుగా తను మారి ..

ఎవరూ నమ్మరు ... ఆ పాత తలుపుకి గొలుసు కట్టి.. గాలి నలతని వేలాడదీసి కప్పుకొంటారు....

నేనై ఉండిపోయిన .. తన లేని ఇళ్ళని ఒప్పుకోలేక .. బరువెక్కిన వెన్నులో .. ఉడికిన వణుకుని పట్టుకొని .

పైకి ఎగరేసి .. కింద పడుతూ.. వదులు ఇయ్యని బొటన వేలి ని పైకి చూపిస్తూ పట్టి లాగి..

ఊరడిల్లాం ... చీకటి సానునాద కూర్పుని కాదని కరిగిన దుఃఖంలో ఉండిపోయి.. ఎదురైన శరీర రసాయన వాసన

కమ్మిన హద్దులో .. తనకై ఆగి .. చీలిన నదీ నిగ్రహాలని కదిపి.. ఊరడింపు.. రోహణ లుప్తత

చల్లని మోతాదుల నడకని కట్టి.. కాంతిలో పోసిన ధూళి కొండని అరగదీసి.. ముడివేసి కథని కలుపుకొని.. ఏటవాలు

ఏకంలో పడి పోలికలేదని .. నిర్భర దేహ రుజువుని పాతుకొంటూ..

..........................

**ఇసుక ఊళన రుఖః ... కదిలే తేమ లాలీన .. బొడ్డు బొట్టు చీరలు**

అవును అచ్చం అలా చెప్పే లోపలికి పిల్చారు.. నిద్ర దోషం అబ్బిన నవ్వుతో.. దీర్ఘాలు తీసి ..

వదులుగా నింపిన ఖాళీలని పట్టుకొని .. వేలాడే దూరంగా తోసేసి .. రక్కుడు గున్నాల కొండ

తెరిచిన నిద్ర ఉక్తంలో పడి కొట్టుకు పోయిన కథకి .. తట్టి లేపిన గుహల మధ్యలో .. నివ్వెర బరువు

పొడిబారిన పెదాలని తడుపుకొంటూ.. గొంతులోంచి ..ఇసుక ఊళన రుఖ్యః.. కల గూర్ణత

ఆ పెద్ద చీకటి గదిని కట్టుకొని.. తడిచిన కాళ్ళ ధారలో పడి .. కోసుకు పోతున్న అరచేతులని గట్టిగా ఊపుతూ...

కుదిపిన చీకటి వాళ్ళలో.. పురుష శరీరం కొట్టుకొని వచ్చాక .. అదే కథని .. తిప్పి అటు చూడకుండా .. నెట్టేసి...

ఇంకోసారి కలిసిన చీకటి గుక్క పెట్టి.. సమయ కక్ష్యలు పండిన ధ్వని గోళం.. నిషా రారాలన

దేహ నిగ్రహ కదలికనే కని పెట్టి.. ఋణం తీరిన జోడింపుని కాల్చి.. బొడ్డు బొట్టు చీరలు .. నడుం మచ్చ

వాడి వింత చూపు.. మోసగించే అద్దం .. తీరికలేని దేహ నిందల నిష్ఠుర స్థితికి మోసిన గంటలని పట్టుకొని..

చెదిరిపోయిన కథ.. వెళ్లగొట్టిన శత్రువు .. పెట్టెలో ఉండిపోయిన తన చీర ... కీ విరిచిన నవ్వు

ఎప్పటికీ తడవని మాటలని కలిపి.. చీకటి పుట్టిన చూపుకి నిరీమళాల మాటని చేర్చి .. తెగిపడి

చెమర్చిన గడపలనే పెట్టుకొంటూ.. నిద్ర జరిపిన పీడనాల కేక.. ఒంటికి పెట్టుకొంటూ....

.....................

చీకటితో నెట్టుకొని చలన గతితో.. పిండుకొన్న మాటలని.. అదే కనపడని తలుపులని తెంపుకొంటూ.. సాగీరణ...

రుణ తీరికలేని జోడిస్తూ.. నిస్సారయ పుట్టుకలో తేడా లేని కదలిక ... అందుచాపుడుగా లేచి...

కప్పుకున్న బొడ్డు బొట్టు చీరలు ... మరలా చెప్పుకొన్న నిరాశతాల కంటి మొనలు గుచ్చుకొని..

మరో నిద్ర కలిసిన మోకాళ్ళకి అడ్డం పడి ... లేవదీసుకొన్న తొడల మధ్య ఎర్ర మొక్కల పులుపు వాసన

చేదుగా ఉండిపోయిన ఆ స్పర్శ వెనకాల ఉండిన కథని తాగి.. ఉన్నప్పుడే మాటకి రెండో ద్రవ గతిని చేర్చుకొని..

ఇంకిన నిద్ర జోడింపులని సాగదీస్తూ.. ఆ గదిలో కొన్ని నిద్ర కూర్చిన కలలకి .. మాంసం తో పోతపోసిన పోలికలని ..

వాంఛలో తడిపిన భావులని నింపుకొంటూ.. పేరుకు పోయిన చీకటి అనువాదపు ముఖాలతో కుదిపేసిన మంటని ఊదుకొంటూ ..... పంటిని కార్చిపట్టుకొన్న బాధ తలకిందులవుతూ .. బూడిద మింగిన కెరటం తలపడుతూ.

గొళ్ళెం పెట్టిన కథ పాకిపోతూ.. అద్దిన నిద్ర కుదురు తుడుచుకొంటూ... పొరపడ్డాక.. నిద్ర వేవిళ్లు...

వెలబోసుకొన్న దుఃఖ ఊడలు పేనుకొన్న కొండల మధ్య ఒళ్ళు విరుచుకొన్న దేహం గుక్క పెడుతూ..

తొడల్లో పొడుచుకొన్నాకా .. భయం ఊడిపోయిన కథకి వాళ్ళు మళ్ళీ చెప్పుకొన్న కబురు..

ఊరి ఎంగిలి పడి .. నివాళి కొప్పుని .. రాత్రికి రాత్రే మారి వెళ్ళిపోయాక... సూదులు అల్లిన దుప్పటి

................

సర్దుబాటు చేసిన గదులని .. అంపకపు అనుసారపు అద్దకాలని నెట్టుకొంటూ ... అంపక నిగురు భయం

దోసిలిలో పండిన కళ్ళ గతిలోంచి.. చెలగాటపు .. కదిలే తేమ లాలీన...గంటలని పోతపోసిన కథకి చేర్చిన ఎన్ని కాపలాల మధ్య ఊగిసలాటకి నేసిన కంటి పోతలు .. నీళ్ల రాతలు ... నిగురు రొమ్ముల వగరు

గదులకు .. శాసన మూర్తులని గుర్తులుగా ఉంచి పోల్చుకొంటూ .. కళ్ళు మూసుకొంటూ.. కలని  బొమ్మ చేసి ..
పూనకపు నీళ్లలో దొరికిన దేహపు రుచిని అరగదీసి... సవరించలేని సణుగుడు వెనక ధూళి రాలుతూ...
కొండ  చేరుకొని .. ఎత్తులని దాచిపెట్టి.. తాళ్లతో నేసిన చీకటి పేనిన కథలో పొడిచిన చీకటి నిర్వీక దొంతర ..
చెమట పోగులు చిట్లిన ఆయాస నవ్వులో కుదరని ఏడ్పుని శుభ్రం చేసి .. తేమ రాహ్నవి
కథకి చేర్చిన చీరల గుట్టని తప్పించి కన్నులో ఉండిపోయి.. నిద్ర కుదరని భయంలో ..
పోతపోసిన గంటల మధ్య సమయం పట్టుపడక.. ఐక్య రాజ్యంలో పునాది బరువు శూన్యం
పోసుకున్న వాన కుండల కింద ఊడిపోయిన కథని దిద్దుకొని.. జరిగిన కొన్ని మాయలని తుడిచి..
సముదాయపు నిద్రలేని ... ముప్పెరతో.. నిస్త్రీజాయ కవ్వపు చిలికిన నిప్పుల కుండ .. ముసిరిన కీడు
సగం చేసిన ముఖాలని .. సగం పంచి వదిలిన వాంఛలని .. శరీరం చేసి .. ఎగరేసి.. ఎత్తుకుదుపులు
నిద్ర దూపుల మగతని దాటుకొంటూ.. క్షేత్ర దీపన .. ఎంతకీ  అడుగంటదు
..............................

**శిథిల విషణ్ణ .. నాలుగు ముఖాల జడ .. ధూప జీర**

నల్ల మాటలతో నింపిన విగ్రహం మోసి తెచ్చుకొన్న నిషార కైపుకి.. నిభంగాల చైత్యకి మోసిన కన్ను
ఏమూల ఒరిగి పడున్న పురుష శరీరం తోడుగా .. లేవదీసుకొన్న నిద్ర దేవులాటకి ..
కట్టుకొని పోయిన నిద్ర మూటలని ముడి తీసి ..కదిలే రంగు మూలాల పుట్టుక చుట్టూ ..
దొరికిన భద్ర నీరుని తాగిన భయం తిరిగి పట్టుకొన్న ఇల్లు.. ఉండమన్న అతిథి.. టీ మరుగుతూ...
తానుగా అక్కడ నేర్చుకొన్న శరీర పూర్ణ ని దూరం జరిపి..  కొండలని ఎత్తి తాగుతున్న.... స్వలకర్ష
నది వెన్నులో పొడిచి దొరికి పోయాక శిథిల విషణ్ణ,.. కాపలా పెట్టుకొన్న పగటి కుండలు
ఎంత చెప్పినా వినలేదని .. ఎవరో .. మాట ఒప్పుకోక ఏడుస్తూ .. కోసిపోయిన మాటల కూజా..

విసిగిన రెండో నిద్రలో వదిలిన కల .. భయపు మెడ... నిలబోసిన స్నాన భూమిలో ఎండల స్తంభం
కదిలే మహా సాయపు పొగరుని వడపోసి .. కుంటూ కొంటూ.. వదిలి వచ్చిన వాన బుట్టల రాళ్లు
రుణ తీరికని వదిలించుకొన్న నిషణ్ణ పోలవరంలో పడి కొట్టుకుపోతారు.

................

ఎందుకు ఇలా మారిపోయావని అనేక ముందే .. గత జారాలు తుడిచినా గోడల పక్కాగా ..
నిల్చొని మాటలాడిన కథకి .. జడ గుప్పిన చీకటి ఏడుస్తూ కదిలే మాటల చుట్టూ కట్టిన నది....
ఒడ్డుని పోసుకొని.. ఇంకిపోయిన కంటి రాతని తుడిచి మళ్ళీ చెప్పుకొన్న మాటలుగా ... నిఘాజి
మోసగించిన హద్దులే తెలియని దుఃఖం వెంట ఖాళీగా నేర్చుకొన్న పాటని కుండలో ఉంచి వెళ్ళిపోతారు..
మూత పెట్టలేదని వాళ్ళ భయం.. ఇల్లంతా కల ఆక్రమించుకొని.. రాకలు వదిలేసిన
నాలుగు ముఖాల జడ దువ్వుకొని.. నేను సిద్ధమే అంటుంది.. వెనక పడి ఉండిపోయాక....
నిశ్వాసితా నుభవ సగం పోల్చిన చీకటి గోడలు.. ఆ ఊరి సత్రంలో నిద్ర వదిలిన చూపుని లాక్కొచ్చి
అద్దంలో బిగించాక .. ఇక నేను చేయగలిగేది ఏదీ లేదని ఏడుస్తాడు. మళ్ళీ అడిగినా కనిపించడు....
తలని పుట్టించిన బావిలో ఎంతకీ ఆగని అరుపు నెట్టుకొంటూ...

..................

దగ్గరపడడానికి లేని అయోమయం మోసిన కంటి నాదపు పొగరుని దాటుకొని.. వినికిడి కూడిక...
నిశ్చల ముఖాల తీరుని అరగదీసిన నిద్ర ధోరణులు తిప్పి మార్చికొన్న కటువు చప్పుడుని పట్టుకొని..
ధూప జీర అడుగంటిన మాటలు.. కల పోసుకున్న నీటి దుర్గలా కదిలి కాపాడిన చీకటి...
మళ్ళీ ఒప్పందానికి ఎవరూ ఒప్పుకోరు.. ఇల్లు మళ్ళీ రంగులు మార్చి .. ఊరుని వదిలి ..
కప్పుకున్న కొండల మధ్య భయం పోసుకొని తలని కొట్టుకొంటుంది.. నిచ్చెన కూల్చి పట్టుకొని...
కలకి ఒప్పుకోలేదు.. నేరుగా కలుస్తానంది.. అతనితో రస దిగ్ధ నిద్రలో పడి .. ధూప నికరాల నిర్గతి
తనని తాను వదిలేసుకొని చిత్ర నీరుని వదిలి పెట్టి.. ఆ పెద్ద అరుపుని పట్టుకొని పైకి ఎగిరిపోతానంది.

..............

చెప్పి తుడిచిన నాలుగు ముఖాల జీరని .. పట్టు తప్పిన నది మీదకి చేరాక .. కొన్ని మలుపులు ..
ఏ బొట్టూ చదవని చీకటికి కలిసిన చూపుని విడదీసి వడపోస్తూ.. సరిచెయ్యని వెన్ను
తేరుకోలేని కల మోసిన బరువుతో .. మన్నిక తెలియని చావులో గెడని తిప్పి .. ఇల్లుని తడిపి
ఆ ఇంటిని అటు కాపలాకి ఉంచిన కాళ్ళ జతని సరిచేసి వదిలాక .. నల్ల మట్టి పాకిన కొండ
నిన్నకీ దొరకని సర్దుబాటు.. మళ్ళీ నీరు పట్టిన చావులో కూలిన వాన గట్టులని తెగ్గొట్టి..
అలమాటపు దేహం పోసిన కక్ష్యలు ..వెంట వదిలిన నురుగుతో గొంతు పండి.. కెరటాలని దిద్దుకొన్న మాటలకి తెరిచిన తలుపు.. ఆ పాత కుండల గది.. లోపల నల్ల చీరలో శరీరం ఉందా?
కొండలు భయపెట్టి ఏడ్చిన చీకటిలో తడబాటు నిద్రల ఒప్పికని మార్చుకొంటూ..

నిర్భయ ఏకపు చుట్టూ రాతని తలచుకొని ... ఏమార్చిన శత్రు నింద కలబెట్టిన చీకటిలో ..
వాంఛ చుట్టుకొన్న కుండలని .. గోడల్లోకి తోసి .. అక్కడేం జరగలేదని నమ్మిస్తారు.

.........................

**గుప్పిన పెదాల మంట .. మూడు కళ్ళ రుణ మోడులు .. స్తనవి**

నిద్ర కవ్వించి .. వదిలి పెట్టని దుఃఖం ఊడిపోయిన చూపుని పట్టుకొని.. సంబంధ నడకలు .. రీవిని రాల్చి..
ధూళి దులిపిన స్నాన రేవులోంచి.. ఇంతకీ బయటకి రావడం లేదని తాను అలిగాడు..
ఆమె చీకటి రేవులు చిట్లిన పెదాలతో .. ఆ దూరం నుచి.. మండుతున్న నదిలా నవ్వి..
నీకున్న అర్హత ఏంటి? అని నిలదీస్తే.. తనదనే సానునయ గడపని పట్టుకొని ... వగరుస్తూ...
అతను ఆ చూపుకే కరిగి మంచు చుక్కానీ వదిలేసిన పెద్ద నిద్ర కొండలా మారి భయపడుతూ.. ఇక అంతేనా?
నీకోసమే అన్నీ వదిలి వచ్చిన వాడిని .. మళ్ళీ కొత్తగా ఈ కొలతలు దేనికి?
ఇప్పుడు  అలవాటు లేనిదీ ఏం చేసి నిరూపించుకోవాలి?
ప్రశ్న లోపల దుఃఖ సంయోగ నిడివిని సాగదీసి.. కంపించిన కంటి చూపుని తాగి ... నిగరపడి...
లోపల అడిగిన ఖాళీ గొంతుని చేర్చిన హద్దులో పడి .. ఎగిరిపోతూ ... సంధానిక.. తాండవ కూలన...

......................

నల్లని వానని పట్టుకొన్న కుండలిని కాల్చుకొంటూ.. ఋణం తీరిపోయిన కంటి సోదాని వదిలిపెట్టి..
ఖాళీ గదుల నిద్రలో శుభ్రపడని కలతని తాగి.. ఉన్నదీ మొత్తమూ తలపై పోసుకొని.. బమ్మెర స్థితి
గుప్పిన పెదాల మంట .. మెడ వాలులో కూలిన కొండల కుదుపుని ఊపుకొంటూ.. నికుంభన
వాంఛ సంధి చేసుకోలేని నా శరీరం ఎగిరెగిరి పడుతూ.. అంపకపు పరిధిని దాటి..
చేదు బొమ్మల నిస్సత్తుని ఊపుకొని..కంట్లో పోసిన ఎర్ర గొంతుల పుండు... తమనత
కొండలకి వేలాడిన నది మాట్లాడుతూ.. రక్తం కక్కుకొన్నప్పటి భయ నెగడు... పొక్కుకొని
కందిన నిద్ర రాతల మధ్య భయం నిలువునా పట్టుకొన్న చెమట పొదల్లో కూరుకు పోయిన ..
ఇంటి కలలకి మోసిన నిందలు... ఉబికిన దేహ నిండిపోతల ముంపునీ కట్టుకొని.. జల నిద్రలు...
పొగరు పండిన చీకటి అనుభవ కొట్టడి కి చేర్చిన నిద్ర పాటుని ఊపి.. శరీర స్థలంలో కదిలే నిద్ర రుచిని
చప్పగా చేసి .. కదలిక వదిలి పెట్టిన పోలికల్లో కొండని తవ్వి మాటలని వదులుతారు.

.................

ఎటు చూసి ఎటు పోయినా ..చేర్చిన కథకి నది ఇంకే మాటలు జోడించిన .. ఉండిపోయిన కంటిలో .. దుఃఖపు పుట్టుక ఎంత ఊపి పట్టుకొని .. సొలిసిన నిద్ర తీరుని మార్చి లేవదీసిన .. చూపుని సగం కోసి..

కదలికనే మార్చి చేరుకొన్న ఒడ్డుని కప్పి .. నిద్రాణ గతికి ఊడదీసిన వెన్నులో చెదిరిన బరువు

ఎంత కూరి లాగినా మూడు కళ్ళ రుణ మోడులు తీరక .. ఒంటి పై మచ్చలు వదలక..

వదిలితేగాని రావొద్దన్న తన మాటని పదే పదే మోస్తూ .. మంగళ దీపం వడికిన నీటి పీఠాలు..

రాకకై కొండని చిదిమిన ఆ గాలి గొంతులో పాటని వినలేక .. అక్కడే కుదుటపడి...

అపార్థ శిథిలం పట్టి.. అరగదీసి తలుపు హిట్టూ ఎంత తిరిగి .. లోపలి చూసిన చప్పుడుకి అర్థం తెలిసిరాలేదు.. కొందరు వెనక్కి రమ్మని పిల్చారు.. కదలికనే పట్టి ఊపి .. కంటి రేవుల నిలకడ

మాటల్లో పడి కొంత కథని చేరదీసి కునుకుతో గొడవ పడ్డారు.. భయం దూరం జరిపారు

................

తాను మళ్ళీ ఏడ్చింది.. సరే .. వస్తే వచ్చెయ్యిలే.. అని .. ఒప్పుకోవడానికి ఎవరమూ సిద్ధంగా లేం..

మళ్ళీ చేర్చుకొన్న ఏటవాలు చీకట్లో పడి .. నిందలని కాదని .. కొట్టుకు పోతున్న కొండల మధ్య ..

దేహం కందిపోయిన గదిని సాగదీసి.. రుణ నేరవి కాల్చి పెట్టిన గోడల మధ్య ఇక చాటు లేదని ఏడుస్తూ..

తేరుకోలేని దుఃఖ మలుపుని పట్టుకొన్న .. నాలిక రుచుల కోలాటం తప్పించిన మాటలని చేర్చి..

చెదిరి పోయిన కలకి .. దాపుల్లో ముంపు ఉందని.. కోరికని నములుతూ చేర్చిన చెమరింపుల ముట్టడికి

కప్పిన నిద్ర దోషాల మధ్య కూరుకు పోయిన స్తవవి ఊపిరాడక .. అంచనా పట్టలేక...

సొమ్మసిల్లిన కలని కుండలో తోడు పెట్టి నది.. నాకంతా తెలుసులే అని చూసినపుడు..

ఇదంతా మోసగించడం కాదని అరవాలని .. ఎవరూ ఒప్పుకోరు.. తాడో పేడో తేలనివ్వరు..

అన్నీ కలిసిపోయి ఒక్కచోటనే గడ్డకట్టి పోతాయి... వెనక్కి చూడలేమని మళ్ళీ చెప్పుకొంటారు..

................

**సంభరాల నోటి గంట .. ఉడికిన నిద్ర .. గెంజి పైటలు**

నిండు చంద్రుడు ఊడిపోయిన రెండో గంటలో మెరిసిన నిద్ర కథలని దాటుకొని.. అప్పగింతలు

జోడించిన దుఃఖం వెంట కదిలే పగలూ.. ఋణం ఎసరు మరిగిన చీకట్లో .. నల్ల పలమార్పులు

చూపుల దిక్కుని పట్టుకొని.. వేలాడి ఉండిపోయిన కథకి ముఖం తోడి .. నిస్సలుపడి...

కలని వాంఛలో ముంచి ఏడుస్తూ .. ఆ తలుపు దగ్గరే తెల్లార్లూ... ఊపిరి కట్టుకొని...

సంభరాల నోటి గంట .. శరీరమంతా పండిపోయిన నవ్వు.. తాగి తూలిన నిద్ర ద్రోణుల్లో పడి ..

దుఃఖం తెలియని నడకని పట్టుకొని .. ఊగుతూ.. హద్దుని మోసిన కలకి పట్టిన రంగుల పొడిని సీసాలో

కలిపి.. వీధుల్లో చల్లాక ఏడ్చిన నిద్ర చెరుగుల మట్టి కుంపటిలో ... వాంఛని ఆరబెట్టుకొని..

మళ్ళీ పిలవడం కోసం అల్లాడిపోతూ .. నీరు పట్టిన నదిలో కూళనల గది నెంపకాలు

..........................

అదే సమయంలో భయం ఏడ్చి.. కుదిరిన ఒప్పంద నిద్రలేమికి కన్నుని ఇచ్చిన కుదుపుని ఉడకబెట్టి ...

రంగు వదిలేసిన నిద్రని పట్టుకొని.. జారిపోయిన మాటలని పెనవేసుకున్న నొప్పిని చేర్చుకొన్న

ఒరిపిడికి మోసి తెచ్చుకొన్న చీకటి బండి.. కొండని పట్టుకొని దువ్విన కాళ్ళని భయంలో నానబెట్టి ..

ఉడికిన నిద్రతో భయం తోడుకొని.. ఇంకా చేర్చక ఉండిపోయిన కంటిలో పడి .. ఊలబోత

మసక బారిన నోటిని తీరికగా ఆ శబ్దం కోసం దాచి.. ఉండిపోవాలని కథకి బొట్టుని తుడిచి..

కొన్ని కుదిరిన నిద్ర పంపకాలతో .. తడిమిన ఆచూకీలని గట్టిగా నులిమిన శశిత రుణాల బరువుకి..

శరీరం ఊగి.. అద్దం లోకి పారబోసి దేహమై పగిలిన మెట్లని వడపోసి.. అక్కడి నిద్రలో పాకుతూ ఉక్కిన నడక

ఇంకో చోట నలిగిన కథని మార్చి ... అక్కడే చేరవేసిన సేవలతో పట్టుకొన్న మడుగులో పడి ..

కొట్టుకు పోతున్న మసక ముంపులు.. ఒక ఒడ్డు.. మరిన్ని జత కట్టిన రుణాల కూర్పుని చేర్చిన

చీకటి నిందన .... మాంస ద్రోణుల్లో పడి దొల్లుకు పోయిన కథలా ఊరుకొన్న..

సమయ నిశ్శరపు కోపం పట్టుకొన్న రంగుల్లో నానబెట్టిన స్వశిత నిద్రలు...

...................

తను చాలా ఒబ్బిడిగా .. ఒక శిలని చెక్కే ఉలి మెరుపులా .. తడి రేవుల్లో నదిని కాపాడిన ఒడ్డుని కందించి..
మోసపు కొండలు... ఆది ఛాయలని .. పుట్టుకలతో అదిమిన కంటి నిడివిని సాగదీసి..

సరి చేసిన దేహాలతో.. కంది పోయిన చూపులని .. మెత్తగా నిండిన చీకటిలో ధ్వని వాలులు

నిద్రలో పెదాలపై ఒక పాము ఉంచిన నీటి బొట్టుని చూస్తున్నట్లు.. కదలిక లేని శ్వాసకి పుట్టిన రాతి కొండలా
. ఆ కుర్చీలో .. తన చీర గెంజి పైటలు .. చెదరకుండా.. నిరూప శిధిలాలని పండించుకొని..

తడబడిన సంకెళ్లతో.. రూపసి ... నిర్జనని తడబాటుని నేర్చుకొని.. అప్పక మందలింపు..

భయమూ.. మోహపు మెలికని సరి చేసుకోలేని.. హద్దుని పొడిగించి .. నిపీయం

కంట్లో పడదోసిన కెరటాలని జోడించి ఏడుస్తూ .. పడిపోయిన కంట్లో రుణ గతికి వెళ్లి వస్తున్నా

నడకని తెగ్గొట్టి.. విడిపోయిన అలసట పేజీలని తుడుచుకొని.. దిగ నిడువులు...

ఎవరమూ లేవని దుఃఖం తీర్చుకొన్న చీకటిలో పడి కదిలి మోసిసిన కంట్లో పులుముకున్న పడక..

తనకి తెల్సు.. నేను వచ్చి వెళ్లానని.. తన కదలని గెంజి పైటలానే ... తెలియనివ్వదు .

.................................

**నలనేత దుఃఖకి .. కుదురు పట్టిన టాబ్లెట్ .. కిటికీ ఊట**

కారణం కదిలిన హద్దుని పట్టుకొని.. చెర వేర్చిన కట్టు రాతల్ని అప్పగించి.. రెండో చరుపులేని...

గదిని నెట్టుకొని.. పారబోసిన మంథన పొగలు ...ఒత్తిడి నీరు పొంగుతూ...చూపు నిల్వలు

ఒత్తి పెట్టిన కన్నుకి తడిచిన చీకటిని చేర్చి.. నలనేత దుఃఖకి... వచ్చి వాలిన కథలో పడి ..

దుఃఖం నమిలిన కథని వదిలిన రంగులని పట్టుకొని .. భయం విసిరిన కాళ్ళని చేర్చుకొని..

పట్టి రాలగట్టిన నలుపు బూజులని దులిపి.. పెడ చెవిన పెట్టిన అనునాయతని .. కదలాడే విశ్రమ

తెగిపెట్టిన నిలువు గోడలని దాటుకొని.. నిలదీసిన చేతులని అల్లుకొంటూ...ముఖ జీరలు

ఉండిపోవడానికి ఎవరూ ఒప్పుకొని వాంఛని కప్పి .. తప్పి పోయిన కళ్ళకి చేరదీసిన కునుకుని చల్లారబెట్టి ..

రెండో చరుపులేని గదిని నెట్టుకొని.. పారబోసిన మంథన పొగలు...నీటి పొంగుల మరుగు

తీరిక లేని కుదుపులకి .. అసహజపు మత్తుని ఊడదీసి.. సగం తీర్చిన ఆలపాలని కప్పే కక్ష్యకి

ఊడిపోయిన నిద్ర పాతకాలు...శ్రమ మోగిన గంటలని తోడుకొని నిండుతూ...

.............

పులమార్పు ధ్వనులని కడిగి .. ఉండిపోయిన కన్నుకి గుచ్చిన నెలలని పట్టుకొని..

ఇంకిపోయిన అద్దకాల చీరని ఆరబెట్టి.. బొడ్డు పట్టిన నిద్ర సవారీలు .. పోత పోసిన గట్లని కడిగి..

చెంపలని సగం రుద్దిన .. అంపక మూలాల్లో కదిలే మాటకి కట్టిన గొంతు నీరు

ఇగిరిన ఇంటికి ..మెట్లని తుడుచుకొని.. కుదరని మెల్లని కథకి గురిపెట్టి.. సంభాల్య యత్న కూర్పు

కట్టేసిన చీకటికి నిలబెట్టిన అడుగులు .. వెళ్లిపోవడం తెలియని రంగుల నిప్పుని ..

నిలువెల్లా చలి పట్టిన మడుగులో ఊపిరి పోసిన అద్దకాల నొప్పి ... చేజారిన కంటి పోలికలు

నిద్ర చెరిగిన దేహాలని పాతుకొని.. గదిగా పండిపోయిన కునుకుని వడపోసి.. నులిచిన ముద్దు

కలకి పోసుకున్న నిరూప కక్ష్యని అరగదీసి.. ఒప్పుకొని నిండి పోయిన క్షణ నింగారాలు..

కుదురు పట్టిన టాబ్లెట్..... ఊగిన అద్దకాల నేరువుల్లో పడి కూరుకుపోతూ..

..............

చిత్రిక పట్టిన కన్నుకి దృష్టిని నేసిన చీకటి ఇసుకలో పేర్చిన దీపాల కొండ.. నుసి మెడల కవ్వేర ఘాటు ..
పడి లేచిన ముసుగు ...వేలు చుట్టిన ఇంట్లో .. అన్నం ఉడికే నిద్ర జాప్యాల కొండ

తడబాటుని .. పట్టు తప్పిన చీకటికి అపాయ మిగిలులు .. కట్టి తెచ్చిన కలకి నీరు

పొడిబారిన పుట్టుకలు .. తోడుకు రాని నిద్ర పంపకాలు.. నిల్చిపోయిన నిద్రలు .. కథ కుదరనంటుంది...

కిటికీ ఊటకి .. మాటకి దొరికిన నీటి ఛాయల్ని దులిపి .. పోసుకున్న నడకలు.. నిలపరం

నలనేత ఊటలు చిక్కబడి.. మాట వరసకి దొరికిన నడకని ఊపి.. అద్దకపు మాటలని రంగుల్లో నానబెట్టి..
ఋణం తీర్చుకొన్న .. నిషారింపు..పోతే పోయేవి .. మాట వరకు దొరికి కథలో పడి ..

మెట్లు కొట్టుకు పోయిన చీకటి కెవ్వేరపాటు అరగదీసి.. ఇల్లుని రెండో తలకి గుచ్చిన విగ్రహాలు

పారబోసుకొన్న దేహ టాబ్లెట్స్ ని చాటుగా తెచ్చి .. కిటికీలో ఉంచినప్పుడు..

పోతపోసిన నులినొప్పికి కరిగిన గాలి.. నింపుకున్న శ్వాస నిరూణ నివ్వేరకి ..

మల్లి టాబ్లెట్ కరిగిన నీళ్లు దాహం కడుతూ.. భయం.. సాధారణ నిబ్బర గంటల ఊపు

నిజంగా ఆ గదిలో దుప్పటి కింద తనే ఉందా? ఇంకేదైనా కన్నుని తెచ్చుకొందా ?

ఆగలేమని .. ఉండిపోవడం తెలియదని మాటతో .. పొరల్ని చింపి దగ్గుని దాచుకొన్న దోసిలి.

కథకి మరో దూరంలో ఆగిపోయిన భయం నిండా వాంఛ ముంచుకొస్తుంది.

...........................

**గోటి ఒంపులు.. చూపరి ఋణీయ .. పాతర గవదలు**

నీరుకారి పోయిన నిద్ర గదుల్లో దేహ నివార కట్టిన ముఖాలని నెట్టుకొని .. కాపరి పొడిచిన చీకటి

చెదిరిన కథకి రెండో కప్పివేతని అల్లుకొని.. నిందలు పండిన కుండ వెలుగు...

పారబోసుకొన్న గోటి ఒంపులు ..పల్చగా నవ్వుని ఆరబెట్టి.. నిరా ద్రోణుల్లో కురిసిన చింత

దేహంలో పెదాలని అక్కడక్కడా బయటకి తీస్తూ .. నింపుకున్న గాలి నలతల వణుకుని వెచ్చజేసి..

నిద్ర సాధనాలతో పండిన నొప్పిని కడిగిన కల పాడుబడి.. ఊడ బెరికిన గుహలతో..బట్ట లేని కొండలు..
దూరంలో ఊడిపోయిన కాళ్ళని కాగబెట్టి.. నిషాద ఔషధ గుణంలో స్పృహ గుప్పిన వాంఛల అల్లిక
వృత్త నివ్వెర గతిని కదిపి.. నీరు పట్టిన ఆవేశాలు.. పట్టి వదిలిన కునుకుని సాగదీసి.. నిరా అగ్గర
మరి చెప్పుకొని .. కాపలా పెట్టుకొన్న నివ్వెర గతుల కన్నుని సాగదీసి మోసుకొంటూ..
ఋణం తీరని కథకి వేలాడుతూ.. ఇగురుడు గొంతులో కూరిన నిప్పు ముద్దలా ...

............

అలాకడి .. మాట మన్నించి పెట్టుకొన్న నీటి గదిలో పాతుకొన్న చూపరి ఋణీయ మడతలని సరి చేసి తాగుతూ.. తాను అదే మాటకి చిన్న చిన్న గంటలని కట్టి .. మాటకి నాలికని చుట్టి..
ఇంకిన చప్పుడుతో.. హద్దుని కూల్చి.. పగగా తోసుకొంటున్న నిద్ర ఆవిరితో ఆయుస్సు ఉడికి
ఇబ్బంది లేని మసక మందపు కక్ష్యల్లో .. మూసుకొన్న తలుపులని కట్టుకొని.. పగగా తోసుకొంటున్న
నిద్ర ఆవిరితో ఆయుస్సు ఉడికి... పక్కకి రాలిపోయిన కళ్ళని నింపుకొని.. బోర్లించి ఖాళీ చేస్తూ
నిలువెల్లా వణికిన కథని విని.. రెండు గదుల మధ్య పారబోసుకొన్న రంగుల చింతకి ..
అదే దేహం కబురుని విని కొత్తగా ఏడుస్తున్న మసక మన్నింపులు.. తొడ గీరలు .. నిండు పోతల అలిమిడి
ఝూము కొండల్లో పది.. గతికి దొరకని నెలల కథని.. ఆ చీకట్లో వదిలిన వాంఛల కొండ పక్క
దేహం పైనుంచి జారిన నాచుని.. కొండలని కనిపెట్టి.. దేహం లాక్కొని.. నదికి చేర్చిన చీకటిని కట్టుకొని...
నిడివి కట్టిన శరీర దూరాల్లో పడి .. ముక్కలైన వాంఛకు పక్కన ఏడుస్తూ... సార్ధ దప్పులు

...............

మాటకి నచ్చని శరీరం మరేదో చిహ్న నిద్రని కాపుగాచి.. కుడి ఎడమల్లో పండిన ఎండని కలబెట్టి..
పరిధి దొరకని నిద్రలో గాజుల చెట్టుని వదిలించుకొని.. దాహ విడిమిని సాగదీసిన కథకి ...
ఒంటరి గాలి పైటని సర్దమని... మూడు వీధుల కన్నుకి కాపలా పెట్టిన నదికి వంతెన తెగ్గొట్టి.. దూరంలో
కాటుక పులిమిన నిద్ర రోషాల వేడిమిని కప్పిన దుప్పటికీ .. నదికి.. శాప దేహికం
కాపలా కాసిన లాంతర్ల వినికిడి వానకి .. పోసుకున్న నదీ మన్నికల ఒంటికి .. చెమరింపులు
పట్టి లాగిన ఇంటిని .. దాని పునాదిని పట్టుకొని.. మోతాదు మించని క్షమని తొలచి.. ఒద్దు పట్టుకొని..
సంకెల పట్టిన సాయుజ్య గమనిక ఏడ్చిన హద్దులో పురుష శరీరం వణుకుతూ.. ఆయుర్దాయ పూనికలు
శ్వాసల కాపలాని అడిగిన పెద్ద ఇంటి స్తంభాల ముందు కూల్చిన గ్రహణ వాంఛ ...
మసకబారిన నిద్ర వెడల్పుల కల... పొంగు తీసిన కుండలని సాన పట్టిన చీకటి అంటు నిద్రలు
దీవుల్లో పండిన శ్వాస దీపాల మంథన మింపుకొని.. గతి తప్పిన శరీరం మెదిలిన చూపులో పడి ...
కరిగిన మంచు దీపాల కొండపై మొదటి లైట్ వెలిగినప్పుడు .. ఎవరమూ అక్కడ నిద్రని పంచుకోలేక పోయాం
మళ్ళీ చెప్పుకోవడానికి లేని ఆయూపు కవ్వెరపాటు తో దేహం కందిపోయాక.. ఊరుకొంటారు.

.........................

**నెలల సాచి పూతలు .. కళ్ళు చుట్టిన మైల .. నిద్ర జడి**

ఎదిగిన చీకటిలో ఒళ్ళు తడుపుకొన్న వాన బొంగరాల ముడిని లాక్కొని.. విసుగుడు శిక్షితాల నుడి
దేహం చేసుకొన్న ఒప్పంద తాకిడి కంగారుపడుతూ.. అక్కడ ఉంచిన గదిలో కల కోసం అడిగి..
అంతలోనే అలిగి.. అద్దంలోంచి వానని తీసి .. గాలి బుడగలతో దిద్దిన కథని .. మధ్యకి కోసి..
తేరుకున్న కాళ్ళ మధ్య చూపుగా తెరిచిన తలుపులకి తీసిన ఆయువుని పాడుకొంటూ..
శరీర నిర్జర గతికి మోసి తెచ్చుకొన్న నాజూకు రంగుల మత్తుని ఊది.. నెలల సాచి పూతలు ..
తను అదే చెప్పిందని నాలో మొదలైన భయం.. వణుకు పొడిచిన గోడలని తట్టుకొని లేస్తూ....
కలిసి ఉండిపోయిన కాళ్ళ దూరంలో ఊసు తెచ్చుకొన్న గర్భ నివేళిని తోడుకొని .. రవల్పమిత
కలిసి ఉండిపోయిన ఖాళీలని వద్దని.. ఆ ఇంటిని దాచాలని చూస్తారు.. స్వేద దాయన
కానీ ఓ అర్ధరాత్రి వీధి నడుచుకొని వస్తుంది. పొడుగు బొమ్మలు .. ఏడ్చిన కంటి పాటలు..

నిలువు మడుగుల పల్లకీలో పడి .. ఏదీ కనిపించక మసకపడిన నది .. ఊరికి వస్తావా అంటుంది.

...........................

పాత బజారులో నూనె పోసిన విగ్రహాలని పట్టుకోలేక దారి మూతని తీసుకొని.. అడుగంటిన జేజి గంటల
తగువుని రాలగొట్టి.. కసి తీరని ఝాము బుడగల నీటిలో తేలుతూ  కల  తేరుకొని ..
ఆయాస రుణంలో పడి సూచిత నిద్రని కాపాడి నేర్చుకొన్న మాటలు.. భయానికి గుచ్చిన...
 శ్వాస ఖాళీల్లో పడి .. కథ విడిచిన చీకటిని తడిపి .. గొంతులో గడ్డకట్టిన నిడివి ద్రోహం కూలిన
వేడుకని కాదని .. కట్టుకొని వెళ్ళిపోయినా నిలువు స్తంభం కార్చిన వాన.... భ్రమణ నాచుల కైపుకి
 దొరికిన ఆనవేతలు... పొట్టి పొట్టి నవ్వులని కడిగి అతికించి.. హద్దుని కాపాడే నల్లని గాజుల చెట్టు
 సీసాల కొండపై కాలనీ ఊపుకొంటూ.. నెలల జడి..కథకి పొరలు విప్పి నవ్విన గాజు గుట్టల గుహలని
పట్టుకొని.. దేహం కోసం తిరుగుతూ.. టైం ఉన్నప్పుడు ఒక్కసారి వచ్చి కలవమని.. ఎన్నిసార్లైనా ...
అదే మాట .. కనబడని రంగుని తాగిన నిరాశ రుజువుల్లో పడి తోడుకొన్న కథలకి వణుకుని అతికిస్తూ..
 పైకీ కిందికీ కానీ ఆయాస నిమిత్తంలో పడి తలకిందులై.. దుఃఖం వార్చిన కునుకుతో ..
 అప్పటి పగలుని దూరంలోకి పట్టుకొని.. మరి కనిపించకూడదని చెప్పుకొంటారు
కప్పిన ఇంటి రాతని తుడిచిన గోడలు .. లోపల మత్తుని తుడుచుకొని ఏడుస్తూ ...
రుణ తీరికని కలబెట్టి .. ఉన్నదీ మొత్తం .. కప్పేసిన ముఖం తోడుకొని.. నిండి పోవడం ....
తెలియని గాలి ఎండల తంపట్ల చెమట... ఇంకిపోయిన నటనలని చేర్చుకొంటూ..

...................

తేరుకోలేనివి.. పట్టి పట్టి చూసి .. ముఖం మీదే వద్దని చెప్పి వెళ్లిపోయేవి ఎప్పుడూ ఉంటాయి..
 మరో కలతని వార్చిన కుదురు మడతల నెట్టుడి శరీరాల వేడిని దించాక .. బిగువు బొమ్మల ఊరట
 తను కొండగా మారి .. మెట్లు కడిగిన పెదాలని చేర్చిన కథకి.. భయం ముంచిన రంగుతో నల్లబడి..
 సంధి చేసుకొన్నా నిద్ర దూరపు మసక రోడ్డుని ఊరికి లాగుతూ..
అవధి కాల్చిన మంటని చల్లారబెట్టి.. దొరకని నీటిని నది చేసి పీల్చి.. చీరని అడిగి
 ఊరి వెనక నిలబడుతుంది.. కావలిపడ్డ నిద్ర తోరణాల నిలకడ రుజువు.. మడి రొప్పులు
కళ్ళు చుట్టిన మైల.. కారణం లేని గర్భ బరువు.. ఊగిసలాడే కక్ష్యల్లో... కావలపడ్డాం
 కూరుకు పోయిన నీటి పూతలా ఊపుని చల్లారబెట్టి.. కథకి నెరిసిన జుత్తుని దువ్వి..
బోర్లాపడ్డ కథని పేజీలకి తెరిచిన హద్దులో మత్తుతో తిరుగుతూ... వెనక్కి తిరిగిన.. ముందుకీ పోక...
 గురుత్వ మోసపు బరువుని కడిగి.. హద్దుని లాగిన నవ్వుని పోసుకొంటూ .. విస్మపు గుండాల సుడి
 భయం ఊరబెట్టిన పింగాణీ జాడీల్లో .. మైల పట్టిన దుప్పటి.. గార పట్టిన గ్లాసు .
అప్పుడే చెప్పిన .. ఇంకేదో నమ్మకం ఊగిసలాడిందని .. మసక పడిన కథకి . మళ్ళీ  వీలవని
 తొక్కిడితో పేనుకొన్న వెన్నులో కూరుకు పోయిన నిద్ర తోరణాల ముట్టడిని కట్టుకొన్న

నిన్నటి చీకటి అంటుకట్టిన నులి వేడి... శరీరం పురి విప్పి.. నీటి దోషాలతో కలిసి కరిగిపోతూ....
నీటి ముఖం పూత పూసి .. మంగళ బరువుని కరిగించి ఏడ్చి .. ఎత్తి పోసుకున్న మాటల ఎంగిలి
పట్టు తప్పిన కథలో ఊరేగి కథకి నిల్చొని కాపలా కాసుకొందని ఏడుస్తూ.. విల ధోరణి
అప్పటికే ఆ గదిలో తలుపుని మూసేసరికి మొదలైన నిద్ర జడి .. భయంలోకి ముంచి వణికిస్తూ ..
కథకి రెండు వైపులా కాపుగాసిన నెత్తురు ఊపుని అద్దుతూ .. గండాలని కాల్చి పెట్టిన ...
దోసిలిలో ఏక రుంధన... కౌగిలిని తడిపి హత్తుకొంటారు...

..................................

**కావెడల ఏటి గట్టు .. స్థిభ్రమ సతాయ .. నిడివి చుట్టిన నిద్ర ఏరులు**

తను అప్పటికే చీరని నాకై పడవగా చేసి .. పెద్ద కొండల కలని బోర్లా పెట్టిన నిద్రలో పొడి చేసి కలిపి..
ఎందుకు ఇంకా ఆ ఊరికి వెళ్లాలని.. ఎంతైనా మాంచి పోతూ మీద ఉంది.. ఈ నది..
ఇప్పుడవసారమా? అని.. చూస్తుంటే నాకే భయంగా ఉంది.. దీని మీదే బతుకుతూ వస్తూన్న దానిని..
స్థిభ్రమ సతాయ .. మిరుమిట్లు రాల్చుతూ.. పాడుబడ్డ కొండల మధ్య సగం పిలిపు కూడా
దొరకని చీకటిలో నానిపోతూ .. ఆ చీర పదవికి తెరచాపని అడిగినపుడు.. కుండలని ఉడక బెట్టిన
మట్టి వాసన రేగిన చీకటిలో .. తరిగిన కెరటాల మోటు రంగుని కడిగిన వాన గుప్పెటలో పడి దుఃఖం
తేరుకున్న మాటని కట్టుకొంటూ .. పీడన కట్టిన నిద్ర జాగారపు మండలంలో పడి తేలిపోతూ.. అమరికలు..
తను చెంప మీద కొట్టి.. ఇంకేం విప్పి ఇవ్వాలని .. ఎర్రగా చూసి.. మాటని సగం మింగి.. గొంతు రుద్దుకొని
నల్లగా జారి నిలబడుతూ.. వంతులు పట్టి మాట తీసుకొన్న మీగడ శ్వాసల నిద్రకి కూరుకు పోయిన

సాయుధ్య ముంపునీ కట్టుకొన్న పగటి తాళాల ఇల్లు .... నీరు పట్టిన కిటికీల ఆయాస చూపుల వణుకు
కాస్త నలత ముగ్గిన భ్రమ తీర్చుకొన్న సమయ నిక్ష్యత .. ఉండలేమన్న నిద్ర బిగువుల .. కథానితల
కేకలో పడి తప్పుకొంటూ.. ఎటూ చేరని ఎదురు గదిలో గుమ్మం దొరకక తడుముకొంటూ..
దూరం జరిగినప్పుడు కథ మళ్ళీ పట్టుకొని.. ముఖాన్ని మార్చుతుంది.

..................

పలకరించగా ముందే తెలిసినట్లు.. ఊరు మార్చిన నదిని కట్టుకొని.. ఎవరమూ ఉండిపోవాలని లేదుగా ?
ఆ నీరు పట్టిన ఇంటిని ఆరబెట్టలేక .. మల్లి దుఃఖానికే ఇచ్చేసి కలతపడుతూ సగం చెప్పుకొన్న కథని
కొండలకి వదిలి పెట్టి.. కాళ్ళని నమ్మలేమని ముందే జారిపోతూ.. గదిని శ్వాసతో కడిగి....
నది పారబోసుకొన్న కక్షల్లో తేరుకోలేని మసక ఊరటని చేరదీసి.. అది జరిగి ఉండకూడదని..
మళ్ళీ చెప్పుకొంటూ .. లోపలికి చూస్తుంది. ... అవసరం లేని ఆయాసాన్ని ఉడకబెడుతుంది
నిడివి చుట్టిన నిద్ర ఏరులు పాతుకొన్న భయం ఊగి.. వెళ్లగొట్టినపుడు రెండో మాటకి ఏదీ ఆగిపోదు
పొరబడానికి లేదు.. మాటకి చెక్కిన రాళ్ళ నిప్పుని ఊదడానికి లేదు .. పొక్కిన నోటిలో ఖాళీ మాటలు..
పరిస్థితి తెలియని బాషణతో ఇల్లు మూసేసాలా చేసిన కోప్పడడానికి లేని భయం చుట్టుకొని భరిస్తూ ..
పరిధి నిద్రని .. నది మింగి.. సుడుల్లో పడి కోసుకు పోతూ .. చీరలు మింగిన కెరటం తట్టుకొని..
కలలో పడి నిండిన నీరప ధ్వనుల కట్టడి రంగులని వదలగొట్టి.. కాల్చిన హద్దులో వినబడి..

....................

తలచుకొన్న కొద్ది వీధుల గోడలని ఎత్తి కట్టి.. పోలికలని మార్చి.. ఎగిరి చెప్పుకొన్న నిద్ర రేవుల ఇసుక
బొమ్మల పోటుని .. ఆవహించుకొన్న చీకటి కథగా పట్టుకొని .. విదిలించిన నడకతో కలుపుకొని ...
.కావెడల ఏటి గట్టు కట్టుకొన్న మాటలని తిప్పి కొడుతూ.. నేను ఇంకా మిగిలి ఉన్నానని .. అనీ అనక
ముందే ... తగువు పడ్డ వాన గడువుల గుహ .. చలికి ముడుచుకు పోయాక .. దారి తప్పి ..
ఒప్పుకోక ముందే కథకి దూరం జరిపిన మహా చీకటి అంచుని పిండిన సగం దీవిలో కోసి తెచ్చుకొన్న
క్యాలెండరు అదే కథని మళ్ళీ దగ్గరకి జరిగి వింటూ.. సఫల నిడివి ఊగిన శ్రమలకి తేలిపోతూ..
ఋణం తీరని విసుగుని నానబెట్టిన కథలో పడి .. పోలిక లేని ఆయాస నిడివిని కట్టుకొని..
బోరుమన్న నిద్ర పోలికల రుణ తీరికని కాదని .. కలపని జిగురు బరువు ఋణం అరగదీసి కంట్లో పడి ..
వెళ్లగొట్టిన కథని అలతకి పోతపోసి చుట్టి.. ఘర్ష నిడివి.. నిగదోసిన చీకటి కలతలా పొగ చిమ్ముతూ
చక్ర నీరుని పోతపోసిన తన దేహ నిద్రాణ కథకి ఆందోళ భయం చేర్చి ఉడకబెడుతూ .. మళ్ళీ
చేరదీసుకొన్న నిర్భర పూడికలని దాచుకొని కలిసిపోతూ... నిఘాగింపు .. పడి లేచిన తలుపులు...
అక్కడే మాటకి దూరం జరిపిన కంగారుని పిలుస్తూ.. ఇంకొన్ని కుర్చీలు కావాలంటారు.. అది అదే సైగ..
గాలి నడవాలి పీడన .. వేరు నవ్వుల ముద్దని పిసికి .. పిసికి తినిపిస్తూ.. నిలబెట్టుకున్న స్నాన రేవుల
చీకటి పులుముడు ... ఒంటి పై రాలిన రశ్మిని పారబోసుకొంటూ .. కలని పట్టుకొన్న నకిలీ నవ్వు...

ఏడ్చినా ఖాళీల మధ్య కథకి భయం జోడించి .. అదే తెలుసులే .. అని .. ఇంకెక్కడా ఆగకుండా...
ఆ చివరకి వెళ్లి అడుగులు మొదలు పెడతారు.

...................

**కలిసిన తను .. మూడు వరాల గొంతు.. చెంపలకి అద్దిన పాట**

భయం చేరదీసుకొన్న కలకి దూరంలో పడిపోయిన వాన నిద్రలేని రక్షకి .. తిప్పి మార్చుకున్న ...
చీకటితో పగిలిన గాజు ముక్కలని సరి జోడించి.. కన్నుకి పట్టిన చీకటికి తురిమిన నడకతో పట్టుకొని..
ఒళ్ళు పట్టేసిన గదికి పిండుకొన్న నీటి ఋణం నింపుకున్న పగటి మోదులని లోపలికి దిగబెట్టి..
కేకలని వడ్డించిన దుప్పట్లలో.. పారబోసుకొన్న నీటి చెలమల్లో పడి .. తొందరలేని
సమయ నిండివేతలని కలిపి చుట్టిన మాటలని వెదికి .. మోసుకొని ఉంచేసి కటువు రంగుల నిబ్బరం
హడావుడి చేస్తూ.. రుణపడని దుఃఖ పంపకపు కథని తాగి.. మళ్ళీ చేర్చుకొన్న గంటలని నానబెట్టి
పగిలిన సీసాలని చుట్టుకొని.. ఇరికిన నవ్వుని కథకి చేర్చి.. నిండి పొమ్మన్న ముసుగులు లేవదీసుకొని..
జోడించిన కంటిని చూపుకి సర్ది.. కలిసిన తను.. అదే దూరంగా ఉండిపోయిన .. గుహల కేక
కంటిలోని తేమని కడుగుతూ.. హెచ్చరికని చేసుకొన్నకొండల మధ్య .. అప ద్రోణిమి

దాహ నీరుని వెదికే ఇల్లు కిందికి రాలిపోయాక ... నిలువు నురుగులు తేమకి పుట్టిన... మసిరికాలు
పొత్తుగా లేచిన కంటి ముసుగుని బిగించి .. సత్తర padani భయం పోసుకున్న .. నిండు పాత్రలు
వాన గతం గుహల్లో పడి అరుచుకొంటూ.. తీరిక లేని నిద్ర రుజువుని కప్పుకొని.. విడిగా చూస్తూ ...
పల్చని ఆవిరి గొడుగుతో సర్దుకో చూస్తుంది. పిడుగులు కప్పుకొంది ...

..........

భయపడడానికే ఉన్న దేహాలని కప్పిన చీకటికి దొరికిన నిద్ర పంపక నిడివిని అడిగి..
నదీ దాహం కుమ్మరించిన వానకి .. పక్కకి జరిగిన ఊరుని .. ఒప్పించి లాగలేక దొరికిపోతూ.
ఏడవలేని నిస్సహాయతకి రంగుని జోడిస్తారు. గోడలని నింపుకొని తప్పి పోయిన నాటకాలు
మూడు వరాల గొంతుతో కలిసిన తాను .. మరలా చెప్పుకోవడానికి లేని తీరినాకని తాగి..
మసకబారిన కునుకుని చుట్టుకొని.. పగిలే శరీర కట్టుబాట్ల నది కూలగొట్టి.. నిలబెట్టి   ఆధ్యన
నేరమని ఊరుకి చెప్పి.. వంతెన కూల్చి .. మరి కనిపించరు. దొరికి పోయిన ఆనవాళ్లు
అదే కుదరని వేడిమి పోసుకున్న చీకటి రుజువుని నెట్టుకొని.. చేదు  బొమ్మలు... గోడలని నింపుకొని
తప్పి పోయిన నాటకాల ఒడ్డు తడిచిన కన్నుకి మోసిన వేడుకని కలిపి చేసుకొన్న కథలని ..
భయం నిఘాను పడిన పట్టుతో.. నదిని ఇంటి ముందు నిలబెట్టి .. అదిలించిన మాటకి
తొడిగిన హద్దుని కాల్చేసి.. మరకలు తుడిచిన  అద్దాల గదిలో వడపోత  ....
భయంతో పండించి.. అంపకాల నిడివిని చేరదీసుకొన్న జాగ్రత్తలని చేసిన కునుకుల పట్టు..
ఇరుక్కు పోయిన సహన గంధక ఊపుని సరి చెయ్యలేక భయం తో ఏడుస్తూ.. నిలపొడి...
బిగిసిన గదిలో కూర్చొని వెళ్ళిపోయినా  పెద్ద దోసిలి మెడకి వేలాడి తప్పిపోయిన చూపుతో
చిక్కుకొని.. కొంచెం చిక్కబడ్డ నడకని దాటుకొంటారు.

.................

వాళ్ళు ఆ చలి గోళంలో అన్ని సర్ది ఎదురు చూస్తున్నారు.. మసక నవ్వుని అరగదీసి..
సాఫల్య నిద్ర తొనలని  పిసికి పిసికి రసం తీసి.. గాజు కుండల్లో తిరిగే చేప కళ్ళతో ఒప్పిరి అతుక్కొని..
ఛాతీలు గిల గిలమన్న నీటి పొద్దునే పట్టుకొని ఉండిపోయాక .. మంగళ నీటి గుంటలు
ఆ కొండలని కట్టుకొన్న చీరలో తన దేహం దొరకక అల్లాడుతూ.. కలలు దాపురించిన
పిడుగులని మోసుకొని ముక్కలై.. చెప్పడానికే పోలికని తెచ్చుకోలేని ఆందోళ ముద్రాలని
చిలికిన కంటి పాటకి మోసి తెచ్చుకొన్న చివరి వానల గడప.... పొద్దు కుణికిన పొయ్యి
ఆ ఇల్లు ... తాను ఎప్పటికీ కొత్త కాదని ఎంత చెప్పినా .. వినక .. ఏ రాత్రో నదితో మాట్లాడడానికి
వెళ్ళినప్పుడు కూల్చి వెళ్ళిపోయినా కథగా మోసి తెచ్చుకొన్న పడక .. ఎర్ర వాగుల వెన్ను
కంటిలో పోసుకున్న కథకి దూరం పెట్టిన రంగుని దుళ్లగొట్టి .చెంపలకి అద్దిన పాట మొదలై
అలా ఉండిపోయిన కునుకుని కట్టుకొంటూ .... మళ్ళీ కురిసి పోయిన బెంగని ...

వెనక నుంచి ఊపిరిని పట్టుకొన్న గ్రహణాలు కుదుపుని దాటుకొంటూ.. శ్వాస దర్పణ తీర్పులని

వద్దే వద్దని కోప్పడి.. అద్దంలో ముఖం మార్చుకొని.. అదే ఊరిలో అనాథలా అడుగు పెట్టి..

కలని కావాలని ఎవరితోనో గొడవ పడుతుంది... అద్దెకి తెచ్చుకొన్న శ్వాసని ఇక వద్దని లేస్తుంది

కాగబెట్టి అక్కడ ధూప జారుడులో పాట ముందుకు వెళుతున్న ఎదురుగా నిల్చొన్న కొండని

ఎక్కలేక వెక్కిళ్లు పడుతూ.. అద్దిన చీకటికి .. భయం మోసుకొని ఉండిపోయిన కలకి ..

పసుపు రాసిన నిద్ర జాడని సరిచేసి.. కూరుకు పోయిన నమ్మకాన్ని తోడుకొన్న మాటలని తాగి..

అక్కడే గడ్డ కట్టిన శరణు గతిని మార్చి పెట్టుకొంటారు.

..................

**ఒడ్డూ పొడుగు లేని వంట గది.. స్పూన్ల చప్పుడు.. బూజు పట్టిన నవ్వు**

తన కోసమని ఏ ధూళిని శుభ్రం చెయ్యని ఇల్లు.. అది ఏళ్ళ క్రితం వదిలి పెట్టిన .. విఫల ఋణం

తన దేహ పరిమళం తాగిన గోడలు.. కథ విన్న వంట ఇల్లు.. గుమ్మాల తోవలో భావి

వాన వచ్చినప్పుడల్లా .. ఇంకా ఆ నవ్వు కారుతూనే ఉంది.. విపరీతాలు ఎగరేసి పట్టుకొని...

ఇగిరిన నిద్ర తొడుగుతో చీకటి వార్చిన మాటలని దాటి .. కదిలే గుడి..

చక్ర దీపాల విందులో .. శత్రువు కడిగిన కాళ్ళని ధూపంలో నింపి మాటకి

మోసిన కాటుకల నాలిక పిండిన మాటలు.. ఏకపు నిడివిలో మోగిన నడక..

ఇక్కడ మొదలు కావడానికి ఏమాత్రమూ ఆచూకీ దొరకదని ఏడుస్తూ... రుణ నిడివి కేకలు

భయం చేరదీసి కంటిని పోసుకున్న కక్ష్యల్లో తిరుగుతూ.. హద్దుని మార్చి కుదురుకొన్నాయి.

తడబడానికి లేని అపార్ధతని తప్పుకు తిరుగుతూ.. పేరుకున్న హెచ్చరికలని దాటుకొని..

గుహాలని నింపుకున్న చీకటి వరుసలని కట్టుకొని పోయి .. అక్కడ నిలబెట్టుకున్న దేహ జాతరల
కైపుని కట్టుకొని.. కదిలే చల్లని గోడలని తాగి.. వాళ్ళు తప్పిపోయిన కునుకు పట్టుకొని వేలాడతారు.

.................

ఒడ్డూ పొడుగు లేని వంట గది .. ఇరుకుగా సర్దుకొన్నా మా మాటలు .. తెల్లార్లూ గడువులో ఉండి....
చిత్ర పూడికలు వార్చిన గొంతులో పడి .. పోలిక నివ్వెర పడిన కంటి శిక్షణ
పడిపోయిన వీధిలో శత్రు చలనగా నింపుకున్న పగటి కొండ మళ్ళీ దీపమై.. దోసిలిలో పండుతూ ..
హద్దు నేర్పిన కథని వినడానికి సిద్ధపడుతుంది... మాటలని దోరగా కాల్చుతుంది...
విపరీతంగా తోడైన చీకటి అడుగులని ముద్ద చేస్తూ.. ఋణం కట్టిన చీకటి నిలువు ఊడలని కాల్చి
పట్టుకొన్న గుప్పెడు చేతి బిగువులు ఊసిపోతూ.. అద్దిన కంటి సూత్రాలని కలుపుకొని..
రుణ గారడీ ... నిరాకరించి పెట్టుకొన్న తీర్థ రాత్రుల పాటని కడిగి నీరుపోసుకొంటూ..
మోసపోయిన పోలికలని భయంలో నానబెడుతుంది. వెళ్లిపోవాలని అనుకోదు ..
సమయ తీర్థంలో విగ్రహాలు కడిగిన చీకటి .. మళ్ళీ చుట్టుకొన్న నిడివిని పట్టుకొని ..
సాయాసపడి.. కత్తిరించిన అసహన దీర్ఘపు నవ్వుని తాగి.. సోలిపడిన కథకి ..
కదిలే నిద్రకి చూపుని పేర్చి.. ఉడుకుతున్న పాయసం.. పెదాలని రంగు దీపంలో ఉంచి..
మరకలు కడిగిన కుండలిని బోర్లించి.. తన చీర తీసి కింద వేసి కూర్చోమని వడ్డిస్తూ..
కల కూలిపోయింది.. అక్కడే తీరుతున్న చీకటిలో సగం కూలిన ఇల్లు.. ఇక అందులో ఉండొద్దు ..
ప్రమాదమన్నా వినక.. గుక్క పెట్టిన కథకి చేర్చిన అనుమాన గుండాల్లో పడి పూచీ కత్తులేని ఊరు ..
మొదలై అటే వస్తుందని .. గుస గుసలాడి .. మసక ధాతు కేంద్రాల్లో తప్పించుకొంటూ..
తేలికపడ్డ గంటల మధ్య సమయం చేసిన చిందులు ..

.............

పరిధి.. నిద్ర పూడికలు.. చీర గుద్దిన బొడ్డులో పడి చీకటి చిదిమిన ముద్దు.. కలకి నీరుని కడిగి.
లోపల పారబోసుకొన్న నల్ల తానుల గోడని పట్టుకొని.. ఇంకిపోయిన కుండలతో దాహం మిగిలిన నవ్వుని..
ఆ గోడలపై రంగులతో అద్ది.. కన్నుకి చిలకరించి హద్దుని కట్టుకొన్న చీకటితో పడిపోయిన వెన్నుని ..
తిరిగి నదిలో ముంచి కేకలు పెడుతూ.. అదే ఇల్లు కావాలని మళ్ళీ మళ్ళీ చెప్పకొని...
దూరం జరిగిన కథని కొత్తగా చూస్తూ... అమరికని వద్దని.. ఇంటినీ కిందికీ పైకీ మార్చి.. అదిమిన గుట్టు
చప్పుడు కాని వివశ కూర్పుని వద్దని కదిలిస్తూ.. తేరుకోలేని నిబీక్ష ముగింపుని కాల్చి..
కనిపెట్టి వెళ్లిన కొండ. ఏక భ్రమణ కొండ నిలువునా చెమటతో తడిచి .. ఉప్పగా పండి...
ఊలు బొమ్మల దేహం కప్పిన గడువుని లేపుకుని.. భావి అడుగున నిద్ర మెదిల్చిన కలకి ..
దూరంలో పండిన నడకని పట్టుకొని.. ఇగిరి పోయిన మాటలని దాటుకొని దొరికిపోతూ..
బోర్లించిన కుండలు..ఆర్పేసి కట్టెలు.. మసి గుడ్డ ఇంకా తడిచే.. మాయని టాప్...

వాన కప్పుల్లో మాటలని దాచిన పింగాణీ గిన్నెలు.. కొంచెం మూలలో .. స్వప్నల చప్పుడు ..
కప్పుకున్న కర్పూర తనికీలు .. మోసి తెచ్చుకొన్న కునుకుతో.. అక్కడే ఉండిపోయిన చీర..
కొన్ని నీటి ముద్రలు.. తన స్ట్రాప్ తెగిన చెప్పులు.. దుప్పట్లో దొరికిన బొట్టు బిళ్ళలు..
స్నానాల గదిలో నల్ల పూసల తాడు  బూజు పట్టిన నవ్వు తో కారిన దుఃఖం .. నీళ్ల కలక
ప్రయత్నమూ ..నిద్ర ద్రోణుల్లో కమ్మేసిన పగా .. నూరిన పిడుగులా మధ్య ఇల్లుని
చేర్చిన కంటి నిగురు మోసిన కథకి కుదిరిన మునకలు.. రెచ్చిపోయిన పడకలు....
ఉండిపొమ్మని అడగలేక .. ఇంకొక నిద్ర బరువులో కలని దిగ్గొట్టి వెళ్ళిపోతారు
పట్టుకొని అక్కడే మాట మార్చిన శత్రు ఒప్పందం ఏడ్చుకొంటూ.. పిసికేసియాన్ చీకటికి ..
అనువాద పాటని జోడించి కదిలిన కంటిని తాగి .. తప్పించి వెళ్లగొట్టిన కథకి .. భయం అతికి ..
ఇక చాల్లే .. ఇక్కడ నుంచి వెళ్లిపొమ్మని.. మరెవరో అనక ముందే అంటారు
..................

## ఒకరిలో ఒకరు.. రెండు కళ్ళ నివాళి.. అపరీత  కూడలి

ధ్వని వానకి తొడిగిన కన్నుని కప్పిన రంగుల ధూపం.. పొడుగు చుట్టిన నిద్ర పదుగుని నేస్తూ ..
దుఃఖం పోలబోసిన కలకి .. శ్వాస దొరకని భయం కమ్మేక.... విడిపోయిన నోటి దూరంలో
దొరకని ఆధారాల తన్నుకులాటని కుదిపేస్తూ... నీరు పట్టిన చీకటిలో దగ్గుతో నిండిన ...
అమాంత చూపుల నిద్ర గట్టు ని తెగ్గొట్టి.. కొండలని పొర్లించి నవ్వలేక .. భయంతో నిలబడి పోయిన నది..
ఉండిపొమ్మని అన్నవారు.. ఉండకుండానే వెళ్ళిపోతూ.. రాల్చి పోసుకున్న.. కలిపి చేర్చుకొన్న..
నిలువు శరీరాల కుట్రని ఎగదోసి.. మాటని కనిపెట్టి.. కలలో నిండిన దుఃఖ జరీని నేసుకొని ..
ఉడకబెట్టిన చీకటిలో .. పైకి చేర్చిన శ్వాసాలని కలుపుకొని.. కంపిత నిద్ర శరణుని అడిగి ...
చేదు మదింపులకి వాలిపోయిన గోడలని ఎత్తుకొంటూ.. పక్కనే ఉండిపోయిన
చిత్ర స్థలాల్లో నిలబెట్టుకున్న విగ్రహాల్లా .. కొవ్వొత్తి ఛాయలకి గోడలని పండిస్తూ..  ఒకరిలో ఒకరు ..

రుణ నిగ్రహాహీ ఝూము ముంచేసిన సమయ గేట్లని ఎత్తి.. కట్టుకొన్న నిండాలని కాచేస్తూ..
పేరుకు పోయిన నదిని దాటి .. పరామయ దేహ స్వేదం కట్టుకొన్న నమ్మకాల పునాదులు.
భయం మోసుకొన్న పగుళ్లతో నిండిన కథని కట్టుకొని .. పూర్ణ నిడివికి పట్టిన ఉక్కిరి బిక్కిరి శ్వాస.

.................

అక్కడ సరిపెట్టుకోవడానికి ఏదీ దూరం అనుకోని మొదలవ్వదు .. గింజుకొని ఉండిపోయిన
దృఢ రంగుల పొంగని ఊదుతూ .. మసకబారిన చూపుని విదిలించుకొన్న సమయ అవశేష
రాతి ముఖాలని చెక్కుకొని.. వాన గూడులో విరిగిన బండిని కట్టుకొంటూ .. రుణపడి
చప్పరించిన చీకటి దుమారంలో .. మాటకి అట్టేపెట్టిన పునాదిని తోడుతూ... నిలకర జోడీలు
. రెండు కళ్ళ నివాళి.. ఏకం కాని నిరూపాయ ఒత్తిడిని కట్టుకొని .. తెరిచిన తలుపుల మధ్య
కుదిరిన శ్వాస తెగదెంపులు .. వద్దనుకుని దూరం జరిగిన నిద్ర కూడలిలో పోసిన స్నాన గోళాలు
మెత్తని గదిలో పోసుకున్న రంగుల మాయకి ..కుండలు నిండైన నవ్వుని తూలుతూ పట్టుకొని..
ఇగిరిన మాటలకి .. మల్లి చెప్పుకొన్న అప్పటి రోజుల తనిఖీ నవ్వుని తట్టి లేపి.. పిసికిన చీకటి
తెల్లారిపోతూ.. పాలిపోయిన దోసిలి నిండుగా .. మరో పొగ చుట్టిన పరిమళాల చెట్టుని లేవదీసి...
దిగబెట్టిన కునుకుతో.. ధోరణి మాయల కీడుని జల్లించి.. హద్దుని మోసగించిన మాటకి ..
కొంచెం రుచి జోడించిన దేహం పలకరించిన ఇల్లు.. రంగుల మాటకి చెల్లుబాటు కాని నిద్ర నీరుని
పట్టుకొని.. అక్కడే ఉండిపోయిన కథా సారాలు .. ఓపిక పట్టని చీకటి రుచుల కలవరపాటుకు
లేవదీసిన గోడలు.. భయం కలిపినా కలకి రంగు ఊడదీసి.. పోలికని నాకేసి ఏడ్చుకొంటూ....
ఆ శత్రువు భయంలో పడి .. దాడిని తలచుకొంటూ కొండల్లో పడి .. సయాస దీర్ఘమై..
కుదురు లేని దిక్కుని పట్టుకొని.. నిలవర జ్వర తీరికని వద్దని కప్పుకొని .. ఇగిరిన నిద్ర కథల నీటి పట్టు

......................

అక్కడ అందరూ ఎదురు చూస్తూ.. ఎంత మంది ముందు నుంచి పోతున్న పట్టించుకోక ..
అదేంటి తను రాలేదా? అని .. కల్పించబడ్డ ధ్వని రాతలు ఏడుస్తూ.. విరిగిన చీకటి కొండల మధ్య నీరు
దుఃఖం కాపు గట్టిన పగటి దోషపు పుట్టుకని కడిగి.. నిలదోసిన కథకి .. అపాయ భుజాలు దన్నుపట్టి...
రెండో ముఖం పట్టుకొన్న నిరాశ పట్టుని దులిపి ... కళ్ళలో కూలిపోయి .. నిద్ర నగరాలని నెగ్గిన ...
చీకటి తర్జుమాలు... స్వయం ముఖాలన్ని కట్టుకొన్న చీకటి బావిలో పడిన కలలు పండనిచ్చి...
చోటు అడిగి సర్దుకొన్నాక.. అపరీత కూడలి ... చెల్లించుకొన్న నిద్ర రుచుల గడపకి చేర్చిన గొంతు
నిండాకొడులు.. విప్పిన కథలతో తలచుకొన్న ముఖాలని దాటుకొని.. నేరుగా చేరుకొని
ప్రశ్నకి లేవదీసిన కుడి భుజపు నొప్పిని సరిచేసి.. ఆ ఇంటిని చేర్చిన భావిని తనతో తిప్పుకొంటూ ...
ఉండిపోయిన అననుమానాల కూడిక .. నిశ్వాస కొలతల గజాలని తిప్పి కొలుస్తూ ..
కూడలి.. భయం పంచి పెడుతూ.. కథలో మోసిన సయాస నిడివికి చేర్చిన కన్నుని తాగి ..

గిల గిలా కొట్టుకొని.. వగరు నిండిన నుదుటిలో పోసి పెట్టుకొన్న చెట్లని కొట్టి కొట్టి.. నిద్ర వదిలించి..
మాట లోకి మాటని చేర్చి .. నింపాదిగా పోల్చిన భయం ఊసుకి దొరకక ... నిలబోసుకొని ...
హెచ్చరిక లేని పగటి నిద్రలో ..మునిపటి కథని వదిలిన దుఃఖం పోతూ పెడుతూ..
దోసిలి మోసుకొన్న నిలువు గంటల ఉరుము.. మెరుపుని కంటికి అద్దిన చీకటిలో పాలిపోయిన
కలని తెంపుకొని ... నీరు పట్టిన నడకని చెదరగొట్టి.. మూలకి జరిగిపోతూ....
అనుకొన్న చీకటి ఇంటిలో తిరిగిన హద్దుకి చేర్చిన కథలో మలుపు మిగిలి..

.......................

## బోర్లించిన గుడి నాలిక .. మూడు వీధుల ముళ్ళ చేపలు.. నానిన కళ్ళు

నిరుటి నిద్ర లోని కల రంగులు మార్చి.. ఏమార్చిన అడుగులలో దీపం . పగతో తడిచిన నిద్ర దర్శనాల
కొండని పట్టుకొని వేలాడి .. కలబడి చేరదీసిన కంటి కాపలాని పట్టుకొని రాలిపోతూ..
హద్దుని పట్టుకొని చల్లారిన చూపుల నిండుగా చేర్చిన కథకి మోసి తెచ్చుకుకొన్న మాటలు.
నిర్దేశ బిళంలో ఊగిసలాడే శరణు దోసిలిని కదిపిన అవశేష మన్నికని దుప్పటి కింద బరువుగా ఉంచి..
ఆవిరిని ఊది రుణ వినికిడి కలతో నియోధ్య కట్టుకొన్న జలదరింపు .. మళ్ళీ ఖాళీగా కాలే ఇల్లు
. ఉన్నాననే.. ఉండి ఉంటానా?ననే .. ప్రశ్న లేని కొండల కథ.. . తిరగబడి చెప్పుకొన్న చీకటి
చెమటలు చుట్టిన గుట్ట ... వెలపరపు భయంలో పడి తోడుకొని తెచ్చిన నిస్సత్తు ముఖాల బిగువు
సర్దుకొన్నాననే చూపుని కిందికి వదిలి పెట్టాక .. శరీర దేహ నీరుల భయం నేసిన ఇంటిలో
ఇంకా వదిలి వెళ్లక అరుస్తూ... బోర్లించిన గుడి నాలిక.. కన్ను పండిన భయాల నిద్ర కూతలు

గుడిని పాడుకొని. .. నీటి జోలని మట్టి గుంటల్లో కప్పెట్టి .. చేర్చి పెట్టుకొన్న నిలువు గుమ్మాల చేతి బరువు
దుఃఖ ద్రోణుల్లో తిరిగే నిరాశజ తీరుల భ్రమణ శేషం పట్టుకొన్న కొండలని కుదిపి..
తనతో ఉండటమంటే ఆ కేకలని వింటూనే .. దీర్ఘ సంశయ వదిలిన ....
ఈ ఖాళీ దేహం సప్త వర్ణ దుఖంలోకి చెదిరిన కలతో వెళ్లి.. నన్ను నేను కలబెట్టుకొని ఒంపుకొన్న
మహా ముద్రల అర్థాన్ని తెచ్చుకోవడమే... అనుకొని తడబడే గొంతుల గుట్టలో చీకటి రేవులు

................

నదిని కూడా తెచ్చుకొని.. వాసన లేని గతి చుట్టుని కట్టుకొంటూ .. పాకిన దీపాల గడువు
నిలబడలేని నిరూక్ష తికమకలని దాటుకొంటూ.. కలని గట్టి చేసిన రుణ పీడనాల గతిని మార్చి..
ఏమరుపు లేని పోలికని కాదని.. నిలవరపు నిందల పాత గుట్టలో కనబడక ..
గుమ్మం నిండా మాసిపోయిన కంటి దోషాల గుట్టుని దాచిన ఛాతీ పగుళ్లు.. పోటు పెట్టిన కాళ్ళ నిడివి
నిలువు ఊడల కథని భయం చుట్టి కోపంతో చెప్పి .. వాసనలో స్పృహ తప్పాక ...
ఉండక నిండిన గుత్తుల చీకటికి నిలదీసిన శూన్య ముఖాల నిద్ర చెరిగి..
తెలిసిన ఊరునే కలత పండిన శ్వాసతో తిరుగుతూ.. తిరిగి ఆ చోటకే .. నిశ్చర్య దేహ రేఖనాలు
గుండ్రంగా మళ్ళీ చేరుతూ.. మూడు వీధుల ముళ్ళ చేపలు ... తేరుకోలేని బల్లపరుపు చూపులు
వాసన బిగించిన భయం పట్టుకొని .. వదలక.. నది పారబోసుకొన్న వికార నిద్ర కలగా మారి
మరి దొరకక అల్లాడుతూ... హెచ్చరికలని దూసుకొంటూ .. లేవదీసిన అనుమానపు కొండలని
కడిగిన వానల కుండ .. వాసన వాంతులని చేసుకున్నప్పుడు .. ఇల్లూ నేనేం చేయలేనని..
ఈవరూ నాకై ఇల్లుని కూలగొట్టి నవ్వుతున్నారు.. ఇక వెళ్ళులే ... అని ఆషామాషీ గా చెప్పి..
గోలీ షోడాలా నవ్వుతూ మట్టిలోకి వెళ్లిపోయారు. నదులని చిలికి తోడుగా ఉండిపోయారు

..................

మర్రి చెట్టు మొదలులో దొరికిన కొన్ని ఫోటోలు .. మిస మిసలాడే చూపు తోరణాల ..
పోసుకున్న దేహ నీలాల దృష్టి చిత్రం కప్పిన మందలింపుని చేర్చి పెట్టిన కలకి ...
నిషేధ కత్తిరింపులని పట్టుకొని .. తలబాటు నిగువుల కట్టడిలో దొరికి..
నిలాస ఛాయల ఒంటి రాతని అరగదీసి.. కంట్లో చేర్చి పెట్టుకొన్న మాటలని తోసుకొంటూ..
పెడతోవల చప్పుడుని కాల్చి .. నిండు పమిటల తోపులో గుద్దుకొని నిలబడిన గదికి ..
శత్రు ఊడల చీకటి కలతని నజ్జు చేసిన కథతో.. వేలాడిన చీకటి పులకల నొప్పిని వెచ్చజేసి
ఊగిన గ్రహణ ముడికి .. మార్చి చేసిన కదలికనే వదిలి నలిగిన ముఖాలు
దోర మీసం దువ్వుకొంటూ.. రంగు వెలిసిన ఎనిమిది గజాల పట్టు చీర పక్కన వేలాడాక .
ఆ ఇల్లు మరి దొరకదు.. నిస్సత్త కలిగించి పెట్టుకొన్న చీకటి నిద్రల కొండలో ఎవరో ఆగకుండా
తవ్వుతున్న చప్పుడుకి .. మళ్ళీ బతికే శ్వాస దొరకక .. తోకని మాత్రం ఆడిస్తూ..

నది ఎంగిలి చేసి వదిలిన నీరుని అప్పుడప్పుడూ చప్పరిస్తూ.. నానిన కళ్ళు ....

నిలబడి రండి.. దుఃఖం చుట్టుకొని భయం కనిపెట్టిన కథగా రమ్మని ...

అప్పటికే వదిలిన భయం మరుగుతూ.. కదలిక లేని చంచలయాని మండిస్తూ ..

నది మింగేసి వెళ్ళాక .. చేపల చెరువు గా మారి.. ఎవరో దూకి చచ్చి పోయిన భయంతో పాడుబడి ..

జ్వర శిథిలాలతో రోజూ అరుస్తూ అంతలోనే కుమిలి పోయి .. సగం చనిపోయిన గాలితో..

తీగలని అల్లుకొని.. పిచ్చి కొండలని తనలో కలుపుకొని.. భూతాల దిబ్బగా ఉండిపోయింది..

..............................

## కల వాల్చిన మాటల రేవు.. కథలోని గడుసు చూపు ..ముందేం చెప్పలేదు

ఉండిపోయిన యదార్ధ కథలో .. ఒడిసి పట్టిన దుఃఖ నిద్రల గుప్పెడు బియ్యమూ .. నిరూప పూడికలు ..

మోసి తెచ్చిన మట్టి మూటల అమరికని చెదరగొట్టి .. మూలపు నిద్రలేమిని మరిగించి....

కూల్చిన దుఃఖపు మొండెం .. చేరగిలిన నిండు నిరూప పోలికల మధ్య కూరుకు పోయిన ...

పగటి రుజువుల తలుపుని ఊపుతూ.. భయం కారుతున్న గోడలని ఊపేస్తూ.. పట్టుకొని వదులుతూ ....

తెల్లార్లూ కదిలి నిండుతూ.. వదులైపోతున్న దుఃఖ నిడివిని జోడించే చూపుకి చల్ల చేసి ఏడుస్తూ

అన్నం కాలేదని పస్తుతో వెళ్ళిపోయి... బిగుసుకు పోతున్న నిద్ర కలవలపాటుతో ఎక్కి తొక్కిన

మరుపు కొండలు... వద్దని ఎగిరిన చీకటి చాటులో పడిపోయిన కాళ్ళ గడువులో ఊడ్చిన వణుకు...

కథని తాగిన గుడి చుట్టూ తిరిగి .. దీపం మాయం చేసిన గాలిలో కలుస్తూ..

రుణ నిలువని కుదిపిన చీకటికి వెలిసిన గొంతునిచ్చి .. దూరంగా నది వలస పోయిన

బోడి కొండ మధ్య .. ఇంకా ఆగని తవ్వకాల భయం ఊపుకొని.. జోడించిన దుఃఖ కొలతల నొప్పిని
చూడలేక కల వాల్చిన మాటల రేవు ... జతకట్టిన పొగల నిండు ముద్దల జిగురు నవ్వుల కట్టడి
తెల్లార్లు.. మంచు మంట కమ్మేసిన అడుగులని దాచేసుకొంటూ.. దుఃఖ శిలాయ రూపుని
భయంలో పండించి వాళ్లంతా నేను కనిపించలేదని వెళ్ళిపోతున్నప్పుడు..

............

చేతుల్లోకి తీసుకొని.. కథని సగం ఊడదీసి.. ఉండటం సగం వదిలిపెట్టి.. ముద్ర కొలిపివేతలు
కలకి జాగ్రత్త చేసిన గోడలని తాకుతూ.. అవధి లేని కనుసన్నకి మోసిన కలని తోసుకొని..
నిరాయ కంటి సూత్రం అడుగంటిన కలకి తాళ్ళని కట్టి.. భుజాల నెట్టుడు దిగులుని వండి వార్చి..
భయంలో పాతుకొని... కప్పి పెట్టుకొన్న దేహ నిగువులా కన్నుని కాపాడి .. నిలువు గోడల మధ్య ఊపిరి
రాతని చెరిపి.. మసి పూసిన కథకి రెండు పక్కలా కట్టుకొన్న దోసిలి.. చెదురు మదురు రుణ నాడిని
కప్పుకున్న ఇంటి కప్పుని చూసుకోలేక ..తెల్లబడి పోయిన దుఃఖ మందలింపుని కనిపెట్టి .. దూరంలో పొంగి
నువ్వు నన్ను చూస్తూంన్నవనే దుఃఖం చెదర గొట్టిన పగటి తలుపు ఊసుల్లో పడి... నిల్లాపులు
పోలికకి దొరకని నిద్రని పరుస్తారు . కక్ష్యని వదిలి .. నిలువు నడకల చూపుని కనిపెట్టి..
కథలోని గడుసు చూపు .. ముందే కదలదు.. కంటిని చేరుకొని పాటని కనుక్కోలేదు..
మాటని మధ్యలో నరికి ఊసిపోని దుఃఖంలో పడి విల విల లాడదు. చూపుని పట్టుకొని ఆగిపోక ..
చుట్టుకు పోయిన చీకటి నలసని కాపాడి .. లోపల మరిగిన గురుత్వ మైలని తోడైన బావిలోకి దిగబడి..
పోత పోసిన పాత నీరుల విగ్రహం కత్తి దూస్తూ.. మళ్ళీ సిగ్గు విడిచి శరీరం అడిగిన భయం ..
తప్పిపోయిన నోటి రాతని దూరం చేసుకొని... తీరికలేని నిద్రపాడిని ఊరంతా చల్లి ..
నువ్వెవరో తెలియదంటోంది....... తేరుకోలేని రస నిగధ మునకలు చేర్చుకొని పండిపోయిన కథ..

................

ముందేం చెప్పలేదు.... నొప్పికి బరువెక్కి దేహ కథకి పట్టు దొరకక జారిపోయి ..నిలకడ చూపు నిడివి.
కలబడి చేసుకొన్నా కథలని తోడుకొంటూ.. చీకటితో పొడిచిన కన్నుని కదిపి.. విజారపు దొంతిని చెదరగొట్టి
కలని దూరంలో వదిలిన దుఃఖం.. ఏమరుపాటుగా నీటిని వదిలిన ఝాము పడగలో నిద్రపోతూ
ఎందుకు చెప్పలేదు.. చెప్పినా వెనక్కి తీసుకు రాగలిగేది ఏదైనా ఉందా? ఉంటే ఎలా ఉంది?
ఉందనుకోకముందే ఇంట్లో చేరి కంగారుపడుతూ.. తాడు పేనుకొని దూలానికి చేర్చి .. నీరు తోసి
పీల్చిన చీకటి పాలల్లో .. నురుగులు నవ్వుని పాతిన గ్లాసుని .. మాటి మాటికీ నింపుతూ..
అవధికి మోసిన కంటి పాతర తెగిపడ్డ చప్పుడు ... కొండలు రాలుతుంటే చిదిగి పోయిన నది....
ఆలస్యంగా తెలియడం వల్ల దుఃఖం పల్చబడుతుందా?
మళ్లించిన తలుపుకి ఉప్పు పూసి .. దుఃఖం కలబెట్టి .. నిలువు గొంతు కాపలాని దాటి ..
నీరు పండిన కళ్ళకి నొప్పిని అద్ది తీసి .. కలిపిన చీకటి ఆర్చుకొంటూ... పులవర తడి

కదలని కాలనీ.. మోతాదు మించిన భయం రేగిన పొగలతో... కమ్ముకొచ్చిన వణుకుని మోసుకొంటూ....
అవధిని దాటి నిల్చిపోయిన కథకి చేసుకొన్నా ఒప్పంద నిద్రల మధ్య కూరుకు పోయిన కలతతో
పోసుకున్న నిలువెత్తు నెల ఊగిపోతూ.. పాతుకు పోయిన నదిలో కాగడాల గట్టుని ఆర్పలేక....
పాతుకు పోయిన నిద్ర రూపకాలు చుట్టిన ముద్దలని పోతపోసుకొంటూ..నిసజ్ఝరణ
శాప ముద్రలని కట్టుకొని.. వడపోసిన కంటి రుణాలపై పగల గొట్టిన నిప్పుల గోళం.. చిక్కుకు పోయిన
దూరాలని జోడించుకొంటూ.. పేరుకు పోయిన చీకటికి .. రెండో నడకని నేర్పిన కునుకు..
పల్చని వెన్నులో ధార కట్టిన ఊసులని దాచుకొంటూ.. భయానికి రెండో ఊరునిచ్చి మరి కనిపించక...
తేరుకోలేని నిశ్వాసిత ముగింపులని కట్టిన వేడి గదులు.. ఆవిరితో తప్పిపోతాయి...
..............................

## ఊసు రాకడలు... ఒళ్ళు పొంగిన దుమ్ము పడవ .. కలలో నోటి జిగురు

తడబడే నిద్ర నిడివిని కప్పుకొని.. చేరిపోయిన కథలకి .. మంత్ర ఊడలు కమ్మిన చీకటి పాలని మరిగించి
తాడు తెగిన విపరీతాల కలతని నిలదీసే నిద్రని చేర్చుకొని.. పెనవేసిన ఊసు రాకడలు...
యధా తథం .. ఉండిపోయిన కంటి తొర్రలో నుంచి తీసిన భయం ఊరేగి...శరీర నెంపికల
వేడిమిని గుద్దుకొంటూ...సాధ్యత మోసి కలత కలని పోసిన సీసాలని బోర్లించి...కాదనలేక
కలిసిన నడకలా మధ్య కూరుకు పోయిన చంచల నిద్రతో ... భ్రమ దాయణి పట్టుకొన్న నది
కొట్టుకు పోతున్న గట్లని తెగ్గొట్టి అరిచిన చూపులతో ఊగి .మాటలకి పాటని చేర్చి .. గాలిని నేసి
వాడు చూసినపుడు ఆపుకోలేని కోపం కమ్ముకొంటూ.. నిడిసిపట్టిన రుణ కోతల పొడి
జోడించిన చీకటి నింపిన కలకి .. మెరిసిన విగ్రహాల దుమ్ముని దులిపి .. మొండిగా చేరదీసి వీధులని
తనకి వద్దే వద్దని పేచీ పెడుతూ.. ఆ గదిలో తొక్కిన చిందులని... ఇప్పటికీ గోడలు చూపిస్తూనే

తలకిందులవుతాయి...ఎదురుపడిన గుర్తు పట్టలేనట్లు తప్పుకొంటాయి.. దాహం అడగవు
మసి పూసిన గోడలని పగలగొట్టి .. చీల్చిన మహా అనునాదపు గడువులో పోసుకున్న
భయం ఓడిపోయాక .. స్పర్థిత అసహనపు మండలంలో గిర్రున తిరుగుతూ..
దేహ సాక్షి లేని నిరూప దర్శనగా నెట్టుకు పోయిన కాళ్ళని పట్టుకొని .. ఉగ్ర ఛాయాజీరలు...
ఉన్నానని తెలియని నిద్ర శకునాల తో పడి లేచిన దుఃఖం పట్టుకొని చేదు మైలల
నిరూప మసకలు చల్లారిన నిర్దేశ ముంపులు...అంటుకట్టి వదిలేసిన కథలు...
..........................
కొండల్లోంచి ఊడిపడ్డ చెక్క పడవని ఊడల దోసిలితో నదిలోకి దించి నవ్వినప్పుడు..
ఊరు మారలేదు .. గుడి మొండి గంటతో మోగుతూనే .. దుఃఖం కూల్చి గాలి నింపింది...
గుడి ఒక్కమాట కూడా అనలేదు.. ఎండిన నది చెట్లకి తన గోడు చెప్పుకొని ఏడుస్తున్నప్పుడు ..
దుఃఖం చుట్టుకొని పడిపోయిన చీకటిలో .. ఒళ్ళు పొంగిన దుమ్ము పడవ .. నీటి బూరలు
నడుము సవరించుకొని .. సరి చెయ్యని కథలకి తీర్చుకొన్న నిశాలపు మత్తుని కూల్చి ...
ఇల్లుగా వేలాడుతున్న సంభాషణతో తడబడి.. ఉనికి మొత్తమూ పేర్చుకొన్న కథలని కూలగొట్టి..
మళ్ళీ చేరిన సుముఖ దీపాల ఎర్ర నీరు కందిన పాటకి .. కొన్ని నడకల కూర్పుకి పట్టు పట్టి..
కలని మోసిన నిడివి మొత్తమూ ఇసుక పేర్చి.. ఎక్కి పడేసిన ఏటి గట్లపై కోత కొచ్చిన పడవలు
భయం కుట్టిన మంచుతో వణికిన వాన....తీరిక లేని మాటని తీసుకొని వెనక్కి జరిగిన ఇల్లు..
పడిపోయిన చూపుకి .. నిలబెట్టిన నిద్ర చూపుల బెంగకి .. కలిపి చుట్టిన చీలికలు ఎద్దడిని
కట్టుకొన్న నిరూప చప్పుడుల గోడలకి .. తాపడం చేసిన శరీరాలు .. అకస్మాత్తుగా వాగుతూ..
ఇగిరిపోయిన చలన ధూపపు మంత్ర సాయాల కైపుని తోడుకొని జరుగుబాటు లేని పునాదులు.
...................
అప్పటికి తాను కనిపించలేదు.. కానీ తాను ఆ గదిలో వదిలిన అద్దంలో చూస్తున్నప్పుడు..
ముందు ఆవిరి పొగ కమ్ముకొంది.. ఆ తర్వాత ఏదో పాట.. వినీ వినిపించక .. నిస్సారం పీల్చిన పొగ
అందీ అందక ఏడ్చినా కంటి రుణపు తాళ్ళని వదులుచేసి.. వెళ్ళిపోతావా అని అడిగి ఏళ్ళు గడిచినా ..
ఊరు నదిలోకి పోక గొంతులో అలానే గుర గురలాడుతూ.. అవధి లేని చెమ్మల గోడలకి బొమ్మలని
అతికించి .. ఇది వాడు కాదులే అందంలో ఏ బలమూ లేదని తెలిసి ఏడుస్తూ..
తేరుకోలేని విపరీతంలో పడి.. మసక చీకటి వడపోసిన నవ్వుకి... భుజాలని కట్టి ఇంకా తెలియని ...
విన్మూత నిరాల జోడీలు ...గట్టిగా కట్టి పడేసిన చీకటి ఏడుస్తూ.. కబురు చెప్పమంటుంది
వెంటనే కాగడా వెలుగులో నిద్ర పోతున్న తాను .. తన లోపల నుంచి .. అద్దం చీల్చుకొని..
ఓ కల ఆ గదిలో కనిపిస్తుంది.. కలలో నోటి జిగురు .. ఆమెని నాకేదో చెప్పకుండా ఆపేస్తుంది..
హద్దు నిండిపోయిన కంటిలోపడి .. పొడి దగ్గు చుట్టిన కథని ఆరబెట్టి.. ఇక ఈ విసుగు ఇంటికి ఇచ్చి...

నే వెళ్ళిపోతానన్నా.. చెట్టు కూలిన గుమ్మం దగ్గర తలుపు తెరుచుకొని.. మెట్లని నమిలి చప్పరిస్తూ..
నది పొంగి మీదకి వస్తున్నప్పటి కల.. విరుద్ధ రంగుల వీధి డబ్బాలు మోగి.. సూచికగా తెరిచిన ఊరు
నల్లటి శిధిలాల మధ్య కూరుకు పోయిన చలన కోపపు మండలంలో దిక్కు తోచని మంటని జోడించి ...
ఆ కబురు మళ్ళీ వింటారు. ఆ కథని ఒప్పుకోలేమని .. నమ్మడానికి దూరంలో పడి ఏడుస్తూ తోసుకొస్తారు...
చేరదీసిన గంటలని చేర్చుకొని సరిపెట్టుకున్న గంటల చెట్టు... నీటి పోలికల ముంపు...
అరిగిపోయిన నిద్ర నీరుతో.. తోడుకొన్న అవశేష దీపాలని వదిలిన వీధి పండి .. గుడి నిండిపోయింది
..........................

## తోవల అహలీకం .. పొడుగు కలల రొద .. గాలింపు చెమట

తోవల అహలీకం .. జార్చి పోసుకున్న భయపు నిందని కడిగిన కొండలని దాటుకొంటూ..
విసిగిన హద్దులే తెలియని కథ పండుతూ.. వాన గంటల దేహ నిద్ర పండిన కలలని మెత్తగా
దున్నుకొంటూ... తలబాటు లేని విశ్వ భుజాలపై నొప్పిని సర్దుకొన్న అరుపు..
పెనవేసుకున్న నిద్ర రాత్రుల కల ఒంటిగా తిరిగి.. గుడిని వదిలి పెట్టి నదిలో మునుగు తుంది..
గడపలు సగం సిగ్గుని దాటుకొని .. చేర్చిన మత్తుగడల చీకటిలో నింపిన
దుఃఖం వేలాది కదిలే ద్రోహపు పునాదిని కదిలించి .. మరీ తెలియని మాయలో ఇరుక్కొని..
దుప్పటిని లాగేసిన శరీరం పండుతూ... దిగబడ్డ నలత బండి కూరుకు పోయిన చీకటి రాళ్ళ పోతలు
ఉన్నప్పటిలానే మసక నోరు పీల్చిన వాంఛల నిద్ర గుండంలో దేహం ఒడిపోయిన కదలికల్ని కడిగి..

కలబడుతున్న స్వశిత రుణ నదుల గుట్టలో తిరిగిన దెయ్యం కన్ను ఉబ్బిన మర్రి చెట్టుకింద ..
వేలాడుతున్న దీపం.. తలబాటు జరగని నిద్ర గ్రహణం మోసి తెచ్చుకొన్న నీటి కథని
ఆరబెట్టి కొంచెం అనుమతిని అడిగిన నవ్వు.. దోర రంగులతో పండిన చీకటిని మోసుకొస్తుంది.
అడగడానికి ఎవరూ లేరని నిలదీసినప్పుడు.. ఊరూ చూస్తూ ఉండిపోయింది.
తోడు పడడానికి .. పల్లపు నెలలో నది ఉంచి బరువు మోయడానికి ఎవరూ కనిపించక ..
వెనుదిరిగి వెళుతున్నప్పుడు .. ఏ మాత్రం ఒప్పుకొని ఊరు వానగా కురుస్తుంది..
తన కబురుని అక్కడే దాచిపెట్టి.. కాపుకాసిన సమయ ఖాళీలని చేర్చుకొన్న మందలింపు..

................

ఎంత చెప్పినా వినని దుఃఖం తీరుకి .. సాధ్య నిరూప జాగురతని దిద్ది .. కలని ఒప్పుకోక దారిలో పడ్డ
కొండని తప్పించుకోలేక దొరికి పోతూ.. శత్రు నిందని కడిగిన ఆ పెద్ద బజారులో .. దుకాణాల పక్కనే
ఇంకా వేలాడుతున్న ఇల్లు.. గదిని మాత్రం పాతిపెట్టి మరి కనిపించరు... ఫోటోని అడగదు
కథల మధ్య తలంటి పోసుకున్న ఊరు.. జుత్తు ఆరక విరబోసుకొని తిరుగుతూ.. గజ్జెలని ఊపి..
నిరాభీషణ గతి చిత్రం కూలిన అయోమయంలో పడి ... ఊపిరాడని దేహ భుజాల నొప్పిని కాగబెట్టి
కంటి గోషాకి దిద్దిన చాటు సవరింపుల గద్దింపుని కాల్చుకొని .... నిద్రని మార్చుకొని వదులుకోలేక
ఇగిరిన మంతనాల చప్పుడికి మాటలని ఇవ్వక సైగలు గడ్డకట్టినపుడు .. విప్పుకొని కలబడుతూ రవ్వర
తన వదిలేసి వెళ్ళిపోతాడేమోనని కంగారు.. లోపల కుంపటి వెలిగి .. కల మొదలై .. కన్నుకి తగిలి
ముడిపడ్డ గొంతుని తాగేసి.. అదే నేననే పొరపాటుతో .. ఇంకేం అనుకొంటాడోనని. నింపి చూసుకొంటూ .
కానీ లోపల అదే అనుకోవాలని ఆశ.. మళ్ళీ ఇటు చూసి దగ్గరగా వస్తాడని... నిద్ర కట్టుకొని...
ఈఅవరో ఛాతీలోకి ఊదిన పొగతో కుంపటి మరింత రాజుకొన్నాక పొడుగు కలల రొద
ఎంతకీ ఊరుకొని సానబోతల క్రియ తేరుకొని.. గడ్డ కట్టిన ఊపిరి కోతల వెనక సరిదిద్దుకోలేని నాటకం..

....................

ఎవరకి వారే గాలింపు చెమటతో గస పోసిన చీకటి జీరని కడిగి.. దగ్గరగా వచ్చి.. గోడ తగిలి ..
నుదురు కారాక.. నల్ల నవ్వుల జడలో సంపెగని తాగుతున్న పాము బుసలు విని .. శరీర పూత
బుట్టలలో దాచిన కుబుసాల నిద్రని కాల్చి .. పేరుకు పోయిన కథలని వింటూ .. నిక్కచ్చి శిథిల మోడులు
తేరుకోలేని నిద్ర తీవ్రాల గుట్టుని జోడించి .. కలబోసినా కలలకి నిండిపోతూ.. నిండు మూతలు
ఐనా దూరం జరగలేని .. లోపలి బిగువులతో అరిచి .. అక్కడే చెదురు మదురుగా పడి ఉన్న నిలువరి
ఇంటిని .. వాళ్లకి వదలడానికి .. కన్నుని చిదిపి .. నీళ్లలో పోసి తాగించాక .. వడి వడి మలుపులు
నా పని ఇక లేదులే అని .. నది వెళ్లిపోవడం మొదలుపెట్టాక.. గుడి కాపలాలు కూలిపోతాయి...
బొట్టు పెట్టిన గుడి కొండల్లో నిండిపోతూ.. గ్రహణ నీరు మింగిన నది నల్లబడి.. దిక్కు పట్టిన కన్ను ..
నొప్పితో హద్దుని కడిగి.. అద్దకాల నవ్వుతో చేరగిలబడి... సరళ నీరుని పోతపోసుకొన్న ఊపిరి కదిలి..

నిద్ర ఝూములో కనిపెట్టిన దుఃఖ నిడివిని సాగదీసుకొంటూ.. నివ్వెరపాటులో దేహ రుజువులు తీర్చి పెట్టిన చీకటి తలుపుని కదపకుండా ఉండిపోయి.. తనలోంచి లేచిన నిద్ర ఋతువుల మోత అక్కడా ఇల్లు పుట్టలేదని.. నది అటుగా ఎప్పుడూ రాలేదని.. మరో మాటకి చూడడానికి అక్కడ ఇసుక దిబ్బలు తప్ప మరేం లేవని... మట్టి చుట్టిన తలలతో తాటి చెట్లు కూలిపోయాక .. సద్దుడు లేని నిద్ర సెగ నా పడవలు ఉన్న దేహాలని ఎం చేయమంటారని .. పడవ ఎవరినో అడుగుతుంది..

ఎంత భయం దాచుకొని చూడాలని వంగినా .. ఏం కనిపించలేదు .. మిడిసిపడ్డ కొండలు...

నిస్పృహ ఏకం చేసిన గాలి రోడ్లపై.. కాసుకొని కూర్చొన్న దుఃఖ శిధిలాలు కనిపెట్టిన కథకి రెట్టించిన కనుసన్నల కాపుని వదిలి .. ఇల్లు మారిపోతుంది.

..................

## ఆవల దృష్టి ... నిరోపం కట్టే దుప్పటి గొడవ.. నీరు గిల్లిన నవ్వు

శూన్యం పట్టిన గురుత్వ స్థలంలో .. పెడ తోవలు పట్టిన చీకటి నలతని కట్టుకొని..

జోరు పెంచిన కలకి నిరూప రంగుని అద్దిన కాస్త ఊరటలో పడి.. కలని కలబెట్టి నిరూట రంగుల తోడుగా కదిలి ఉండిపోయిన కథనాల నది కొండపై పాకుతూ.. మరో రెండు కొండలంత పైకి లేచి..

సాయంగా శరీరాల్ని అడుగుతుంది.. దిగదుడిచిన గదుల్లో కూరుకు పోతుంది... సమయ నిందింపు గుప్పెడు మాటలు.. కొన్ని మాట తీసుకొన్న కలలు..ఆవల దృష్టి... నెట్టుకు పోయిన నిద్ర చూపుల గుట్టడి నిరూప వ్యతిరేకంలో ఊగిన కళ్ళతో ,,, జోడించ లేని చర్యని సాగదీసి.. కళ్ళని నేలకి కొట్టి...

సాను దీపాల నిద్ర మొండెం కనిపెట్టిన గాజుల డబ్బాలో పిండేసిన కునుకుని సరిచేసి..

సగం తెగ్గొట్టి తీసిన కథని మొదలుపెట్టాక.. ఎవరూ లేరే లెమ్మని .. కాల్చిన సరంజామాల ముద్దని పిసికి

కన్నుకి పట్టిన నాచుని తోమి.. గోడలకి పట్టిన బూజుని దులిపి .. ముఖాలు పట్టుకొని.. ధ్వని కక్ష్య
మళ్ళీ చేర్చుకొన్న గోడలని వదిలి.. చీకటి మడుగులోంచి.. ఆమె లేచి.. కలపై నడిచి..
గదిలో పడుకున్నాక.. దగ్గరకి పోవాలంటే భయం ఊగుతూ.. నిరూప భ్రమల భావిలో పడి....
హెచ్చరిక లేని నిద్ర ఖాళీ కప్పేసిన .. మధ్య భాషణల కొట్టివేతని దూరం చేసుకొని
నింపు పోతలు. గాలి కోతలు.. రుణ భరిణ విప్పి .. తలలో మోసిన కంగారుని ఆరబెడుతూ..
హద్దులేని త్రిగుణ సత్తువుల కొసరు మంటని చిలుకుతూ.. నిరా ఊళనల గతి కొరుకుడు చీకటిని తాగి...

.................

నిరోపం కట్టే దుప్పటి గొడవ...అదే దేహ సగం మోసగించిన ఎడారి కథలో .. తోడు గోళాల నిడివిని సాగదీసి.
చేరదీసి కంటి నీరుని సీసాలో పట్టుకొని.. స్థిమిత గతిని తిప్పి కొట్టిన మాటలకి ఎదురు తిరిగి..
హద్దుని మోసగించిన కునుకుతో.. సోపాన దృష్టికి నిడివి ని కట్టుకొని .. దేహ పాతాళపు చెవిని పట్టుకొని .
విడిదీసిన కునుకుతో చీకటిని తడుస్తూ .. పేరుకు పోయిన నిండు రాతల గుట్టుని ఎగరేసి చూస్తూ..
సగం గురుత్వ నీరు చుట్టిన ఆ ఎత్తు బొమ్మ .. పొడుగు కాళ్ళ చూపు.. గది గాల్లో లేచి.. సేకరణ
ఇల్లుని కిందే వదిలినప్పుడు.. మోసగించిన దుప్పటి బరువుని .. నిండు పాతరలని కట్టుకొని.. తోడు దొరకక
.నది కెరటాలకి కట్టి గుంజుతూ.. దేవులాటగా ఉండిపోయిన దేహ సగంలో కోసి తెచ్చుకొన్న కల నురుగులు
వాంఛని కొంచెం గుస గుసలతో .. తంపట వేసిన నిద్ర జేబులని నింపుకొని.. కట్టి కుదుపుతున్న
అనుమానాల్ని పట్టుకొని.. ఇగిరిన నిద్ర గుణాల రుచిని కలుపుతూ.. కాగితాల హోరు
నివేద తీరికలు లేని కలకి కాపలాగా నిండిన ముక్కలని జోడించి... నిడివి గుచ్చిన కంటి పూతలు
కనబడని వైవిధ్య నిద్ర కూర్పులని జోడించి పిలుస్తూ.. పగబట్టిన కొండలని కాపుకాసే నిగురు చుట్టులు
విప్పి చెప్పుకొని నిగ్రహః రూప తోపుడుల కలకి సగం చల్లారబెట్టిన లోపలి కునుకుని ఉడకబెట్టి..
రుణ కాపలాని తిప్పుకొంటూ మళ్ళీ చేరుకొన్న ఇల్లు .. గుమ్మం దొరకని చెట్టు...

.....................

తను దేహంతో రాలేదు .. నా ఓటమిని తలచుకొని కుంగి.. నీటి పాత్రలు పోత పోసుకున్న బొమ్మల తీరు
కనిపించి.. గోడలపై వాలుతూ ... నెలకి పట్టిన దీపాల నిడివిని గుచ్చిన కలకి పాతుకొని
తేమ గాలి చుట్టిన గొంతు మసకలో యజ్ఞ నిగురుని దులిపిన దేహ రక్షా పాతుకొని.. ఉబుసుపోని కథలని
కలబెట్టిన దుఃఖంలో పడి తిరుగుతూ.. అవధి కాసిన గోడు... శరీర నిర్మితల నిద్ర ఊపుడు
ఎంతకీ స్నానశాలని  వదలక పోయేసరికి .. చప్పుడు లేని నది మింగిన కొండ ఆవలిస్తూ చేరబడి పగుళ్లు
తలుపు కొట్టీ కొట్టి.. తను వెనక కిటికీ నుంచి నదిలా మారి నన్నల్లుకొంది. తాపత్రయాలు కట్టుకొని విడిపోతూ.
స్ఖలన ధారకై నేను ... హద్దుల్ని విప్పుకొని కలత ఊతల చీకటి నేలని దున్ని .. పైకి లేచి..
అల్లాడినపుడు... తను మరో కథ మొదలు పెట్టి.. అక్కడే ఉన్నాయని నమ్మించి నవ్విన కలతో రంగుని
ఖాళీ చేసి .. తొందర పడని గుమ్మాలని దృష్టికి నింపి పెట్టుకొన్న పూడ్చివేతలు.. పండిన నిద్ర

నా ముందు విప్పిన చీరలోంచి కలనీ చూపిస్తూ.. కళ్ళలో అదిమిన నదిని కాల్చి ఎర్రని ధూళిని ఎగరేసి
నవ్వుని వంచని దుఃఖం దగ్గర చేరుకొని... ఎందుకు వినబడటం లేదు నీకు..? అని నిలదీసినప్పుడు...
నా గొంతుని .. చేతి వేళ్ళని సవరించి .. చీకటిని సరిచేసి.. దోసిళ్ళలో కూలిన నడకని చేర్చుకొని..
నీరు గిల్లిన నవ్వు .. కిత కితలు పెడుతూ .. నిండు గోళపు మంధన రుచుల చూపుని సాగనంపి..
చేర్చి పెట్టుకొన్న మహా క్రియల ఎత్తుగడ మార్చిన సమర్ప గుండంలో కలియతిరిగి ..
మళ్ళీ మోసుకొన్న నిద్ర పక్కల గోడని దులిపి.. కలలో కుదిరిన మాటకి నోరుని కట్టి..
రుణ గతితో పట్టు వదిలేస్తుంది...... కౌగలించుకొని.. నేను కాదులే అంటుంది......

........................

## ఎత్తు పోతలు.. నీటి పూతల కన్నెర్ర ...ఆలన కమురు మోత

దేహం చేరదీసుకొన్న రుణ గుబులు కారుతూ .. చడీ చప్పుడు లేని ఇంటిని కట్టుకొని.. బిగించినపుడు
నది ఆ దూరంలో వదిలి పెట్టి.. భయం మాత్రం వెన్నులో తెచ్చుకొని.. సరళ కోపపు మత్తుని కోరిన
నడకతో పోటు పెట్టిన చీకటి కథని తాగి ...ఎత్తు పోతలు.. వదలని నీటి చెమ్మ .. గది గదిలోనూ ....
అదే మాటని చేర్చుకొన్న నిద్ర భంగాలని తడుముకొంటూ.. శ్వాస దీక్షకి దొరికిన భయం ఊగిపోతూ..
శరీర నిస్పృతి బిగిసిన కంటిలో పడి ..అదే నిద్ర ఛాయకి తోడైన కథని చేర్చుకొని..
కలలో మెరిసిన రంగుల పోతని.. నిద్ర పారబోసుకొన్న వరాల కలతకి దేహం చుట్టి కదులుతూ
వదులైన కంట్లో నీరు పోసుకున్న నిద్ర దక్షత రుణ తీరులని చేర్చుకొంటూ.. నిర్గుణ హద్దు
పాతబడ్డ చీకటిలో తప్పిపోయిన నడకని ధిద్దుకొని.. వాళ్ళు మళ్ళీ అదే చోటులో మిగిలిపోతారు

ఆవిరైరి గొంతు.. కల పట్టుకొన్న గాలి గుర్రాల బండి.. నిద్ర విమోలం లో కలబెట్టిన వాన గుండపు
మత్తుని కాదని కలలోకి చేర్చుకొన్న మాటలని విని.. కలబెట్టుకొన్న గోడలని పగతో నులిమి పిసికేసికొంటూ
వినికిడి మంత్ర తీరికని అప్పగించిన నిరూప ముఖాల దొంతర పగిలి మెరుపు పర్చుకొన్నాక..
మసక కమ్మిన ఇసక తోవల్లో పడి కొట్టుకు పోతూ.. వద్దనలేని దుఃఖ పొందికల నొప్పిని సాగదీసి..
నిలువు నొప్పికి ... కలిపి చేర్చుకొన్న పగటి గుమ్మాల నెట్టుడు రాళ్ళకి కుదిపి.. ఆవల శూన్యత
హద్దు తెలియని దేహ బీజం పాతుకొన్న కథని కడిగి.. రెండు నిద్రలు విడిపోయిన కలలోకి చేరుకొని..
సరిచేసుకొంటూ.... పలబడని కంటిలో దొరికిన నిద్రని ధూపాల్లో నానబెట్టి... సానబట్టి.. దిష్టి కట్టి
అంపకాల లేని దుఃఖ స్థిమిత ముట్టుకొన్న గోడలు బీటలు తీసి.. పారిపోయిన పుట్టుకలు
సగం తెరిచిన హద్దుకి నివ్వెర పోయిన వణుకుని చేర్చి ఉడకబెట్టి.. మెళుకువలు పండి
ఇంకి పోయిన నిద్ర నాడుల కైపుకి.. గుచ్చిన కంటి రాతని దుఃఖం పోసి నానబెడుతూ వీధులు ముసిరాక

...................

ఆలన కమురు మోత .. మొదలు కానీ వాసనతో శరీరం మింగిన దిగులు సీసాని .. పొగలో పోసి
మెట్ల దగ్గర పగలగొట్టి.. ముఖాన్ని మార్చి పెట్టుకొని తప్పిపోతూ.. గదుల నీరుని సంచీలోకి ఎత్తి
అంత మాట ఎందుకు అన్నారాని.. మళ్ళీ మళ్ళీ గుర్తు చేసుకొంటూ.. నిలకిందుల చెమట మూటలు
పారబోసుకొన్న వాన దోసిలి అంచుని లాక్కొని.. దోసిలిలో ఎర్రగా కాల్చిన చెట్టు .. ఊపిరి గట్టు
జోడు నిద్రల గదిలో ఊరట లేని దుఃఖ శిధిలం చేర్చిన గంటలని మడతపెట్టి.. కూలగొట్టి
ఆ చీరాల బీరువాలో .. ఏదో అనుమానించే కదలిక కనిపించినప్పుడు .. మాటలు కట్టుకొని
నా పెదాలకి రిజిస్టర్ ఐనా సన్నని నవ్వుని తుడుచుకొంటూ.. ఎండిపోయిన చీకటి తేమలు
వాంఛ నమిలిన చీకటికి రంగుని పోసి తడుపుతూ.. ఉన్నాననే రక్ష కూలిపోయాక.....
తలుపు గెడని సరిగా ఉందా? లేదా? అని లాగి చూసి.. దీపం సగం కొరికిన దుప్పటికి బొట్టు దిద్ది.
శరీరం మొత్తం చెమట పరిమళంతో ముంచి.. దీర్ఘాలు పోయి.. నడుముని దగ్గరగా ఊపుకొంటూ....
వెన్నులో పాతుకొన్న మొక్కని చూసి ఏడుస్తూ.. నిలబడే రంగు జతల కలతని కట్టుకొని
కలబెట్టిన కాముడు నొప్పి వెనక ఇంకెవరో .. మాట తీసుకొన్న మధ్యలోనే లాక్కుపోయారని ..
నది చెప్పి.. నా పడవని ఎక్కు.. అక్కడ బిక్ష తీసుకొని వెనక్కి వద్దువు గాని .. అంది.
నా ఒప్పుకోలే కోసం ఆగదని నాకు ముందే తెల్సు... వెళ్లి వచ్చేసిన ఇల్లు....

......................

వద్దనుకొన్నప్పుడు నీటి పూతల కన్నెర్ర కాపలా పెడుతూ.. ఎక్కడికి పోతావులే అని.
నిద్ర పోయినపుడు తను వచ్చింది.. నా వాంఛ కోసం అన్నీ ఇచ్చింది... చేదు నిద్రికలు
నేను తెలియని కంగారుని పట్టుకొని.. ఇగిరి పోయిన చూపుకి పల్చని నిద్ర గ్రహణం
వడపోసిన కథతో దగ్గరై.. పూడిక తీసిన నిలువు కళ్ళ ఆరబోతని కట్టుకొంటూ .. నిలకడ ఊపులు

జడ అల్లుకొని.. నూనె పూసుకొని.. చీకటి జల్లుకొని.. వర్షం పట్టిన సీసాలని పాతి పెట్టిన కలకి
దూరం జరిగి.. తేరుకోలేని కెరటాల మధ్య ఊరబోసిన కథని తాగి.. మైళ్ళ జ్వరంతో నిండి
నిద్ర ఖాళీలని వదిలిన నది.. అదే ఇల్లు నన్ను నమ్ము నమ్ము.. అని అరిచి..
నేను నమ్మి వెళ్లే లోపు సుడిలో చిక్కుకొని.. ఒకే పెద్ద అరుపు.. నిద్ర సొరంగంలో
మాట తీసుకొన్న దేహవాకిలి చేసుకొన్న తీర్మానం... అడుగంటిన శ్వాసల మధ్య కూలిన మట్టి గోపురాలు
ఇంకో కదలిక లేక ముందే కత్తి తో తెగ్గొట్టిన మాటలుగా .. కేవల నిద్రలో పడి.. తలకిందులు కలకి
దొరికిపోతూ .. అద్దకపు నవ్వుల దళసరి గుణ సత్తువ మోసుకొన్న కత్తి దూస్తూ.. తీరిక లేని సడి గీతలు
తవ్విన మహా గోళంలో చూపు సరిచేసిన పగటి నాలికలపై కరిగే మత్తు మందు... చెలగాటం
బొమ్మ కళ్ళని ఎత్తి నవ్వి .. ఇక చాల్లే.. అని.. దూరంలో కోపం పట్టుకొని ఊగిపోయింది.

..........................................

**4.హద్దు పట్టిన సెగల జోడి.. తల జాడింపుల మెరుగు... నీటి పొగలు**

**( చితి కుండలు కాళ్ళ కింద గుచ్చుకొన్నాక ...)**

**Death .. page of dark ends. she herself define the beath ...gathering of frictional voices ... dream clusters to elevate the body .. final sentences of fear circles...**

**సాధారణ గతులని దాటి వెనక్కి పోయిన చీకటితో.. నిద్రల వెంట తొలిగిపోయిన**
**తలుపులని పట్టుకొని.. నిండి పోయిన గదులతో.. చెక్కిన రాతి కొండలతో నిండి చెమ్మగిల్లని**
**చూపుని..అరచేతిని.. మథింపులని పెట్టుకొని.. తెల్లార్లు నమిలేసిన దుఃఖ నెంపికల .....**
**ఒరిమిడి గది లాక్కొని శ్వాసకి చేర్చిన రంగు గ్రహణం కూలిన పగటి మాటని మళ్ళీ చెక్కి..**
**కళ్ళలో కూరుకు పోయిన నిద్ర పొగల చెమటని తుడుచుకొంటూ.. రుణ కవ్వింపులు..**

విరళ ముఖాలని కాల్చిన ధూము గుండాల్లో ముంచేసిన ... పెదాలని హద్దు పట్టిన సెగల జోడి...
చితి నిర్జనలో మోసుకొచ్చిన కంటి చూపుని కడిగిన స్మశానం ఇంకేదో చెబుతుంది..
అప్పటికే వినిపించుకోవడానికి ఎవరూ లేరు. ఆ పైన దుప్పటిలోనూ కదలిక లేదంటారు....
సాఫల్య నిద్ర మూర్తుల కక్షతో.. నల్లని శ్వాసకి దట్టించిన గొంతులతో.. తోడు పడిన కళ్ళకి ...
గంధపు చెంపలపై.. మాసిన గోడలని మెట్లకి అతికించి ... నిరక్ష్య సాధ్య ధ్వని మరిగి...
నిషారా తలమునకలుగా కవ్వించిన నిద్ర రుజువుల గట్టుని పట్టుకొని..
వచ్చిన దారినే వెళ్ళడానికి .. వాళ్ళు ఎలా వచ్చామో కూడా మర్చిపోయారు.
సామ్యాలు ఏకం చేసిన చిత్ర తోపుల్లో కలబడి .. నించొని ఉండిపోయిన కథని కలలోకి కూర్చి..
పెద్ద గొంతుతో గింజుకొని... మాట మాత్రం ఇవ్వని శత్రువుని సగం నరికి ఊరబెడుతూ...
కట్టి పోసుకున్న శరీర నిడివిని పట్టుకొన్న చీకటి చావుని అద్ది తీసి .. ..నిర్ఘాంత జారవి నొప్పికి
రెండో భుజం ఇచ్చి కట్టుకొన్న సమాధాన నిద్ర గ్రహణాలు దిమ్మరబోసుకొని..
భయం పూసిన కన్నులో .. ఇంకే వానకి దొరకని దేహ గ్రహణపు పూడికని నింపుకొంటూ..
కదిలే నీటి పూనకాలే తెలియని ఆకర్ష గోళంలో నీటి మెరుగు.. ఒంటి కరుగుల నల్ల దూరాల నిడివి..
సగం మళ్లించిన మాటల ముట్టడి .. ఇంకా తెలియని సగంలో పాడుబడిన కథల కట్టడిని వెదికిన
నిండు మూటల కట్టడిని కప్పుకొని.. విప్పుకొని పోయిన భయాల నిశిత అంపకం మూతపెట్టి...
తలపడ్డాం .. మళ్ళీ చేరుకొని నిద్ర భూమిలో కాటుక నిప్పుని దులిపిన వానల పక్క కొంచెం
ఈడ్చుకు వెళుతున్న చప్పుడు.. నిద్ర కర్షణతో అమోఘ గతి పట్టుకొన్న మెట్ల గది..
మరో మాటకి తెలియని సందర్భ చలన కృతికి సంకెళ్లని పోసి.. కొంచెం సర్దుకొన్నా ...
జోడీ నడకల ఆలవాలం.. దర్శన మాత్రంలో పడి రాలుతున్న శకున నిగ్రహాలు...
పేరుకున్న కంటి పోటుని శుభ్రం చేసి దుఃఖం పారబోసుకొన్న నడక పై ..

................

నిద్ర వాలులు కరిగి మళ్ళీ వెళ్ళడానికి లేని దుఃఖం ..కసి పోసుకున్న హద్దుని కాటేసి..
ఉనికి మొత్తం నిద్ర ద్రోణుల్లో పడి ముక్కలై .. హద్దుపెట్టిన పొగలని తాగిస్తున్న చితి చుట్టూ
సీసాలు.. నిద్ర మతిని సరిచేసే అద్దకపు చీకటిని పీల్చుకొంటూ ... నిర్వ దక్షణ
కథ పాతిపెట్టుకొన్న రుచికి .. మాట అడ్డం పడిన కథకి.. దుఃఖం సరళం చేసిన కలకి ..
మళ్ళీ కలుస్తానని చెప్పిన చూపుని చప్పరించి.. కుండల్లో పోసిన జ్ఞాన చిత్తడి భస్మ సెగ ..
స్టవ్ వెలిగించినపుడు తగలగానే .. టీ కప్పు చేతిలోంచి కిందపడి భళ్ళున పగిలింది
ఇప్పటికి ఎవరూ .. ఇదే అని వినని నిద్ర తోడుతో.. విశ్చర్య సాధన గర్భ ముఖాలు
చివరి పల్లకీ యాత్రలో భయం పోసుకున్న నది అడ్డం పడి .. నిండు గటువుల చీకటి తోపులు ..
ఎంతకీ ఒప్పుకోక కొండలతో గొడవపడి .. చంచార్య నిద్ర తోపుల్లో ఇగిరిన నాజూకు పరిమళ

**ఊపుని చేతుల్లో పట్టుకొని .. ఊరబెట్టిన కంటి రాతకి చేర్చిన మంట.**
**రాత్రై నిద్రలో ఉలిక్కిపడ్డప్పుడు శరీరం కాలుతున్నట్లే ఉంటుంది..**
**అది జ్వరం అని అతను.. లేదు.. నా ఛాతీ లోపల ఎవరో కుంపటి వెలిగించి వెళ్లారని నేను..**
**ఘర్షణ నేర్పిన మెరుగు కాళ్ళ మధ్య గుడి జారిపోతూ.. భిక్షని తీసుకొచ్చారని?**

**......................**

**అదే వినమంటే అర్ధమయ్యేది కాదు.. అసలక్కడ అర్ధమే లేదు.. జోరించని కష్ట ధూపపు నిర్యలు**
**పగిలిన గోళం చుట్టూ తిరిగి .. విపరీత సమయాల కూర్పుని కప్పుకున్న భయాల నూలు పొడి,,**
**చీకటి వదులుని కనిపెట్టి .. మాట వెనుక శబ్ద తోరణాల నిలువు కల కట్టుకొన్న మసి పూతలు**
**చీకటి తాళాల రొప్పు.. మాట్లై పుంతల్లో నా బండికి కట్టిన వెన్ను వణుకుతూ.. నిలువుల్లో పడి ..**
**పెద్ద అరుపుతో తిరగబడుతుంది.. అలాగే వెళుతూ ఉంటుంది.. స్టేషన్ విరుచుకు పడుతుంది**
**మహా విషయ మానుల్లో భగ భగ మండుతూ .. చితి వర్ణం విడిచిన దేహ రుణాల ఖైదు**
**పెనవేసుకొన్న స్థిమిత చర్యల చీకటి కలతకి నేసుకొన్న విడి విడి నిడివి దూరాలని దాటి ...**
**అప్పటి చితి బొమ్మలు వేలాడుతున్న గోడలు.. నిండిపోయిన కాలి నడకల కూర్పు ముంపులు**
**ఆ రాత్రి ఎక్కడికో ఎగిరి వెళ్ళిపోయిన ఆచూకీలు.. నిందలు పడ్డ ఖాళీ నిరుముల దేహ సడి**
**తల జాడింపుల మెరుగు...నిద్ర తదనాలని దృష్టి పట్టుకొన్న కథలకి .. పాత గండాలు...**
**నేర్పిన కళ్ళ మెరుగుని దాటి .. అప్పగించి వెళ్లిపోయిన నటనలని కట్టుకొని .**
**చేజారి పోయిన విసుగులు.. నిండి ద్రవపు మొండితనాలని దాటుకొని పక్కకి నిండిపోయిన**
**ఖాళీలని చేర్చుకొని.. అలవాటు కాని చితి ఎండ కింద భయం చనిపోతూ.....**

**.............................**

## పరారలీత హద్దుల కౌగిలీమన ... నిరోధ దేహ జిలుగు.. మాసిన నాలికల కలుగు

నిద్ర గమన రుతు చిత్రం మరిగిన దేహం .. ఒక పరాశ్రయ శ్వాస దుర్గం కూల్చిన ఊపిరి కొలతగా ..
చావుని చాటుగా చూసి.. కలకి తెచ్చిన మాటలని కొరుకుతూ వెళ్లి.. పరారలీత హద్దుల కౌగిలీమన .
గతి గడించిన నిద్ర తానులని చింపి కట్టుకొంటూ.. ఋణం తీరని మైకం పట్టి .. నిర్ఘ్య సంధి
తూలిన గంటల మధ్య చెట్లు కూలుతూ .. కంటి పూనకాలు చీకటిలో తచ్చాడిన ముంపులని సారబోసి
ఆ పెద్ద హాలులో .. నిలువెత్తు బొమ్మల మైకం కమ్మిన కన్నుని తాగి.. పోతపోసిన నీటి జల ని కుదిపి
కథలో కూలిన నిద్ర రుచుల కైపుని కలదిప్పి.. చితి గాలింపులో ఒడిపోయినా కన్నుని చిదిపి ..
పైకి చేరి కలిసిన నిద్ర గుండాలు ... ప్రాణ నిలలిత కట్టుబాటు ని తెంపుకొని .. సమేత రుణ దారపు
మునిగింపు తేమలు .. నిర్లక్ష్య ఉద్రేక నిశ్చల రంగుని నెట్టుకొని.. శరణుని కోరుతూ .. లిపి స్థితులు

ఆ మూల కిటికీలో ఇంకా రిబ్బన్ కట్టిన బొమ్మ అలాగే గాల్లో లేచి .. స్నాన గుంజాటనలో పిసుక్కొన్న
నిద్ర గుణాలు... కలిపి పెట్టుకొన్న నిద్ర ఖాళీలని కట్టుకొని .. ఇల్లుని మోసుకొని ..
విరోధ నిద్ర కూర్పుల నొప్పికి కాపడం పెట్టి.. కళ్ళకి రాసిన పసుపు ఊటల మెడని సాగదీసి..
సగం మార్చిన చూపుకి విరిచిన దుఃఖం పట్టుకొని.. దేహ జిలుగుని దులిపిన గ్రహణ వాలులు..

.....................

ఊరు పేర్చిన సంతర్పణలో తాను వచ్చి వెళ్లిందని.. నా కంటి శూన్యం లో కురిసిన వాన తో తెలిసి ..
దృష్టి నావని పట్టుకొని .. చెదురు మదురు అంపకాలని కట్టుకొన్న నిద్ర చుట్టూ .. ధూప సల్లత
సరిపోని చాపల్య గుండాలని కట్టుకొని.. ఆ భావులని చివరి స్నానం లో మూత తీసి ..
లోపలి చూసినపుడు.. రెప్పలు విప్పినట్లు.. చీకటిని తొరిపి నిద్ర గూడులో గడ్డకట్టినట్లు...
నీటి తలుపు విప్పుకొన్న భావి లోపల చితి కాలుతున్న ఛాయలు.. నిరోధ దేహ జిలుగు..
కలబోసిన నిద్ర తగువుని సరిదిద్ది .. అతుక్కొన్న మాటలని తీరిక చేసుకొని.. నిర్ధర శిక్షకి
అద్దిన కలతల కూర్పుని వదిలి పెట్టి .. నిండుగా మెరిసిన కంటిలో.. చీకటి జారిన హద్దుకి చెదిరి
కూలిన విపరీతాలని దాటుకొని అదే మాటకి బట్ట కడతారు .. వెదురు ఊలని ఎత్తుకొంటారు
సర్జన గ్రహణ ధూపం ఒడిలో పోసుకొని .. నల్లని నిద్ర గడువు ఎత్తి పెట్టుకొన్న దోసిలిలో ,.
నిర్గుణ దేహ కలిమిని పట్టుకొని .. రెండో గుడిలో .. చితి పండించిన నిగ్రహ మూర్తిని పోతపోసి...
పక్కకి లాగిన చెదురు మదురు నింపి పోతల ప్రదీక్ష చిహ్నన.. మరో మాయ సముదాయపు ..
మంత్ర స్థలంలో .. మందగించిన కునుకు ముంపునీ పట్టుకొని .. చితి మోడులు.. మతి జోరులు
దిగబడ్డమహా ఛాయల గ్రహణ కూర్పుని అరగదీసి.. నిప్పు పెట్టుకొన్న ఇంటిని కడిగిన ...
నిద్ర జోరుతో.. పిసికేసిన గోడలు ఇంకా ఆరిపోక.. సాధన రీతిని కలబెట్టి మిగిలిపోతూ.. భ్రమర కూలన
నిరూప కలతని సరిచేసి చీకటి విపాలయ దండన.. సగంలో ఆగిపోయాక...

................

విపరీతాలు చల్లారి పోయి అరవడం.. కాళ్ళని జోడించి దుఃఖంలో పడి పొర్లిన .... నిండు మునకల
దేహ సవరణ చితితో కలిసి .. ఆ దూరంలో పడి కొట్టుకొనే... పాట సరళ పొడుగుతో ముట్టడించి ..
అదను చూసి ఎగిరిన చీకటి నీలాస సంధుడి ... పేటికలు పండిన గ్రహణం కాలిపోతూ ..
బూడిద కుప్పలు.. నది ఇగిరిపోయిన చీకటిలో .. అరుపుని వదులుకొని కెరటాల్లోకి వెళ్ళిపోతూ ..
కాల్చిన సకిలింపుని సరి చెయ్యలేక నిద్ర విరిగిన సాధ్య మరుపు నిలువరింతల్లో... విడువక కాదని
కొండా వాలులో కుప్పలు పడ్డ కాళ్ళని జోడించి కూర్చిన చీకటి సమదాపుల్లో... అర్ఘ్య ద్రోణిమి
విసిగిన నిద్ర కుదుపుల చిత్తడి పాదాల మధ్య ఊగే శరీర నిఘూర వేడుకని చెదిర్చి .. కల పారబోసుకొన్న
శరీర దోషపు మంద్రతలని వదులుకొని .. సమ కేవల నిడివి.. అందిపోసుకొన్న దేహ పునాదుల కిందనే .
ఇల్లుని ఊడదీసిన గోడలని కప్పుకొంటూ .. తీరిక లేని చావు ముచ్చట చుట్టిన స్మశానం చీరనివదిలేసింది

ఉద్రేక నిర్ణయ తీరాలని కలుపుకొని.. అక్కడే ఆవాహన కి నేర్పిన చీకటి రాజీలని కార్చుకొని... శ్వాస జడి భయం కోసిన శరీర జాలం ..కొన్ని దప్పుల దీర్ఘ సంతులనం చెదిరిన కథలో ముఖం దాచుకొని.. కాస్త తీరికని .. కొన్ని గంటల చప్పుడుకి నేర్చిన ఛాతీ గంటు లని తిరగదోడి.. పలమారిన చీకటి దోసిలి అద్దిన చూపు మూటలని విప్పి చల్లుతూ ... చీకటికి రెండో వ్యూహం తెలియని చాటులో విడిగా కూలిన నీటి చప్పుడుని ... అనుకూలంగా ఒత్తిన చితి నిద్ర సమయంలో కల భయంలో పాతుకొని... నిశి భద్ర ఖాళీలని కాల్చుకొని .. కోపం పోసుకున్న వాళ్ళ చుట్టూ.. నిరూణ జాతర రోజుల అల్లాపం చెదరగొట్టి..... .ఉండిపోవడానికి లేని నిద్ర విరుగుడు మంటల్లో చేరగిలి... .కాస్త ధూప నివ్వెర కథలు విని.. మట్టి అంతంత గోపురాలుగా లేచి తిరుగుతూ.. ఎండిపోవడానికి లేని గొంతుని కాపాడి . పేటికలు నిండిన నడకలని దాటుకొని మళ్ళీ మాటతప్పుతారు. కలవలేమనే అరుస్తారు...

........................................

## విస్మయ ద్రోహకి .. చేదు స్థలమ .. గుడి మేటలు

విశ్రమ భయశాలలో పడి.. కన్నుకు పట్టిన చెమట పోగుల చీకటికి నెలలు నిండిన గుడి కథ.. చీకటి అడుగుని కట్టబెట్టి.. ఆయుధం ఎక్కుపెట్టిన ఎర్రని శ్వాసలతో. నిఘార నిద్రపోటు ఊరి చివరని చేరినపుడు నల్లని చితి ఆమ్ల వాసనల మట్టిని తెరిచిన భస్మ గ్రహణ గుండం. మహా విపత్తుని ఆర్పే చితి పక్కగా తను కూర్చొని స్నానం చేస్తుంది.. నేను దుఃఖాన్ని తాగి.. ఆ వర్ష జీబురులో బూడిదని ఒంటికి పూసుకొంటున్నప్పుడు .. నవ్వింది.. కదలలేదు చిత్ర భ్రాంతికి కట్టిన ఏడు రంగుల సీతాకోక చిలుకల గుంపు ఎగిరినట్లు.. వాలు నదులు... భయం గుచ్చిన చీకటి ఆరబెట్టుకొని.. ఈ నిషా కంపిత గోళంలో ఊగే .. ఎత్తరి గ్రహణ గాజులు ఈ భ్రమణ కక్ష్య అటుపక్కకి రా... నాతో కలిసి..అక్కడ నీ మరో పుట్టుకల పుల నివ్వెరలు..

మరో నాటకం జరుగుతూ సగానికి ... అన్ని కలతల మలుపులని దాటి వచ్చేసింది...
కానీ  ముందుగా ఇక్కడ నాతో పాటు స్నానం చేస్తేనే మనం అక్కడికి వెళ్ళగలం  .. అంది..
అదొక వణుకు తున్న కుండల్లో కర్పూరం భగ్గున మండినట్లు ఉంది ఆ గొంతు.. చుట్టూ..
వశీకరణ పరిమళం.. మృత్యు జాడల పశ్చిమ నిద్రలో భయం పేర్చిన తుది కవ్వేరలు
దుప్పటి కింద జోకొట్టి వెళ్లిన దుప్పటిలా నోరు తెరచుకొని.. నూనె మడుగులు చెలరేగి...
నేను తనని ఎందుకు నమ్మాలి? అని నేను అడగ లేదు. తను వినలేదు
ఎందుకంటే .. తను విస్మయ ద్రోహకి అని నాకు ముందే తెల్సు.. కథ పట్టుకొంది
నిశ్చలన దేహ రీతిని చెక్కే సమయ కందకంలో .. ఆచూకేలని పీల్చిన చీకటి రోతని మింగి..
నిద్ర పట్టుని ఒంటికి పూసి పంపే కళ్ళు ఆమెకి మాత్రమే ఉన్నాయి. భయాల కత్తెర...
కానీ నా బట్టలన్నీ తీసేసి.. అక్కడ స్నానం చేస్తున్నప్పుడే .. ఎవరో మరో చితి వెలిగించారు..
నేను పూర్తయిన తర్వాత . అనుకొన్న గదిలో..స్నానం  మళ్ళీ మొదలుపెట్టాల్సి వచ్చింది..
అలా ఒక దాని తర్వాత ఒకటి చితి వెలుగుతూనే ఉంది.. నేను స్నానిస్తూనే ఉన్నాను.
తన తేమ నవ్వుల మధ్య నా శరీరం చీకిపోతూ ఉంది. మాట తేరుకొంటూ జారిపోతుంది
కొన్ని దశాబ్దాల తర్వాత ఆమె నవ్వి .. ఈ అమాస రోజైనా వస్తావా ? అంది.
అనేక చీకటి బిళాలని అమాంతం అప్పుడే మింగి.. కాగడాలు పండే ఛాతీలతో భగ భగ లాడుతూ..
నేను అక్కడే వెలుగుతున్న చితి చూపించి .. అది నేనే అన్నా ..
ఆమె మళ్ళీ పిడుగు పడి రాలే వర్షం వేపు చూస్తూ .. ఆ చితి మీద కూర్చొని నిప్పుల స్నానం చేస్తూంది.
మెరుపులు కప్పుకున్న గొడుగు కింద ఉత్సవం మొదలైంది.

..................

సఫలత తెలియని చిత్ర దర్శపు ముఖాల వెంట పడి .. దుఃఖ నిండా కలిగిన భయ తేలికల ఊపు
మహా ముడిని కప్పిన చలన మూర్తి .. ఏడుస్తూ.. కదిలే దేహ సాధన పై.. ఆముగ్ధ బంధన చర్యని
సరి చేయక ముందే .. కట్టుకొన్న నిద్ర స్థలాల తీరికని కడిగి.. బొట్టుని ఉంచక ముందే .. ఆరిపోయిన
సమయ పూచీకల భద్రశాలని ఇంకా గాలులతో నింపక ముందే.. పట్టుబట్టిన నీటి గిన్నెలో నవ్వు  ..
చలన భారపు చీకటి తొడిగిన గ్రహణ మిధ్య ఇంకా .. తన దేహం విప్పక ముందే .. తల్చి..
నింపుకున్న కొండలు ఇంకా బరువెక్కిన నడకతో చివరకి చేరి దూకక ముందే ... ఊతపు మైల
అప్పుడే పోసుకొని శ్వాసల చిటికెడు మట్టి గుప్పెళ్ళని .. పాటతో తెర్చి.. దూరంలోకి చూసినపుడు
చేదు స్థలమ .. విశ్వ నిగ్రహపు కథలని కట్టుకొని.. కుండల గట్టు దగ్గర .. నీరు పడ్డ వేసవి గ్రహణం
నది ఎండిపోయి నడవలేనప్పుడు ... అక్కడే ఉండిపోయిన దేహ శిఖరాల కొట్టుడు ఎంతకీ ఆగక ..
విగ్రహాలని కాపుగాసి .. ఉతికి పెట్టుకొన్న శరీర కౌగిలిలో పడి .. దేహ సాధ్యం కానీ నిరాశ చిత్రం
వెలిసిపోయిన కంటిని కాగబెట్టి.. గర్బ నిషాణం మోసుకొన్న దూరాలపై చిందులు...

.............

స్పృహ చనిపోయిన దూరంలో పాతుకొన్న గుడిమెతలు..పెద్ద గంటల భుజం నేసుకొన్న నిశిత చీకటి
అమాసని బొద్దు చుట్టూ కట్టిన గడపల మధ్య దాచి .. తెలియక పట్టిన తేనె గిన్నెలో రంగరణ
మరో కథకి పట్టుని ఇచ్చి కదిలినప్పుడు మోసుకొన్న వరుస ద్రోణుల్లో .. నెలల కబురు
ఊపిరికి నిలువ చేతుల కూర్పు దొరకని .. ఆయుస్సు స్నానత దొరకని మంతనాలని ఊపుకొంటూ.. ఋణం
మాటు వేసిన కన్నుకి సరిచేసి చీకటి నిల్వల గుట్టుని విప్పి.. దోసిలి కప్పిన చీకటి తాగి ...
మాదక ఉరుము మోసుకొన్న నడకని లాగి పెట్టి.. కథలో కూరుకుపోతూ.. పగటి ఋణం పండిన కల
హద్దుని అద్దిన కంటి చూపుకి నిర్వాణ మంత్ర దాపుల్లో అల్లుకున్న గుడి మేటలు... వరుస పూనకాలు
వచ్చీ .. పోనీ మలుపులని కడిగి.. నిశ్వాస కదలికనే కడిగిన హద్దులే వెంట కూలబడి.. మాట తీరక
మసక రేవుల కంటి ధూళిని ఊదుకొన్న పొద్దుల బయటకి ఉరిమి చూస్తూ.. కనిపించనే లేదు..

...............................

## నసిగిన కూర్పు ... ఉండి - పొమ్మని.. కల నరాల మడి

వెంటనే ఒప్పుకోవడానికి భయం అడ్డం పడి .. ఏ మాట ఇవ్వొద్దని చెబుతున్న .. చితి నలిగి...
నల్లని పసిరికా ఊడలతో ఆ ఇంటిని .. కొన్ని లక్షల తేనెపట్టులని పట్టుకొని.. విశ్వపు రుచి ద్రవ్యాలన్నీ
నింపి చేసిన ఆ విందు.. అక్కడ పర్చిన శ్వాసల క్రమంలో దేహం తేలికై ఎగురుతూ ..
శూన్య నిద్రాణ కూర్పుని చల్లారబెట్టి తెలిసిన పగటి నిడివి... అద్దకపు గండాలు...
. మలుపులని దాటి రెండో పక్క చెదిరి పోయిన మాంస కూపాల జోరు... నిద్ర కణతల హోరు
నిలువెల్లా పట్టేసిన వణుకు మునిగిపోతూ ... సవరింతల నెట్టుడు గదిలో లొంగిపోని కసికి దొరికిపోతూ...
దొరికిన మాటలని కాదని కప్పుకున్న భయంతో సగం చల్లారిన కన్నులో నిద్ర కట్టుకొని....
ఆమె చేయించిన స్నాన పరిమళం వదలక.. నిద్ర వాకిలిలో కాల్చిన తెల్లవారు ఝాము

మంచు నిఖరపు పొగని తాగక ముందే .. మత్తు చుట్టిన కథకి దూరంలో ఉండిపోయిన కన్నుని కప్పి ..
నిద్ర తీరికల ఖాళీ అలాత పట్టుకొన్న దృశ్య భ్రమని కని పెట్టి.. నసిగిన కూర్పు..
అద్దం పడ్డప్పుడు .. మార్చి చేసుకొన్నా ఒప్పంద తీరికలని కలబెట్టి.. వంతులేసుకొని..
మాట మార్చిన దుఃఖపు నిద్ర ధూళిని కప్పుకున్న సామానులని జోడించి .. కాళ్ళని ఊపుకొంటూ...
ఆవిరి గుట్టల్లో పారబోసుకొన్న నడకని కట్టుకొంటూ.. నిషిద్ధ మరలికని కట్టుకొన్న గోడల మధ్య తగలబడి..

................

మాటి మాటికీ అదే మాట.. నా ఊరు.. నా వాళ్ళు.. నా రాత బల్ల .. రోజూ చావుని గుర్తు చేసే అద్దం.
.మలిన దర్శన చేయించే స్నాన శాల.. భుజాలు కూలిన గుడి.. సగం తవ్వి వెళ్ళిపోయినా కొండ ..
ఏడుపుని రాల్చి.. ఎండిన బాటలు మధ్య కూలిన పడవల సంతలో తప్పిపోయిన .నాజూకు
ధూపాల గోడలు... గ్రహణ జ్వరంలో తడిచి పోయిన మత్తు మండలపు పునాదులు...
చిల్లులు పడ్డ నా వెదురు బొంగు.. అన్నీ వదిలేసి.. అక్కడే తనతో ఉండి పొమ్మని.. .ఆర్ఘణాలు
ఒప్పుకోవద్దన్న అరుపులు ఆగవు.. కానీ ఆ అరుపులు ఎక్కువయ్యే కొద్దీ .. ఉండిపోవడానికి చీకటి
పులుముకున్న నటనని దులుపుకొన్న రంగులని ...ఏకా ఏకం చేసి శరీరాల్ని వదిలి పెట్టి
వానబుట్టలో పదిలం చేసిన కునుకు వెచ్చబడుతూ...రెచ్చిపోయిన ధ్వని ఝూములో అద్దిన .. సర్దిన..
నిద్ర కూర్పుల చీకటి నలత...జ్వరపు ఇల్లుని గోడలకి తిప్పి కొట్టిన భయం చిలకరించి...
లోపలి మత్తు లాగేస్తూ.. ఆమె దేహంలోకి చితిలా కాళీ చేరుతున్నానా .. అనే భయం
ఊపుతున్నప్పుడు.. అంతా .. నే చూసుకొంటాలా ... నువ్వు మళ్ళీ ఇటు రానక్కర లేదని . అంటూనే
అంతా నీ చోటే .. అదీ .. ఇదీ అన్నీ నువ్వే.. ఆ టేబుల్ వెనక కర్టెన్ కప్పిన మంచం అలానే ఉంది..
మోసం చెయ్యడానికి.. మోసపోవడానికి ఈ రాత .. అని .. చితి బూడిదని నుదిటిపై అలికి ..
నల్ల పాముల గుట్టలో వెలిగించిన కర్పూర విగ్రహంలా నవ్వింది.. పూసల మెట్లకి పట్టిన ఊడలు
దేహ ఊర్ధన ఛాయలో చితి పొగ కమ్మిన కిటికీ పక్క ఇంకా కలిపే చప్పుడు..
నిషామర్మాణ కాలిపోయిన కలకి దగ్గరగా బాలురు వెక్కిన పొట్టతో.. ఎవరో ఆయాస పడుతూ..
మరీ ఇంత ఎత్తు కొండ మీద ఉండాలా? అని ముద్దుగా కోప్పడుతూ..

...............

దున్నేసిన కల నరాల మడి .. ఆమూలాల నిట్రాట ఇంటిని పక్కకి తోసి.. ఇంకెవరూ రారులే అని..
చెవిలో నవ్వి.. భయం నూరిన పచ్చడితో అన్నం కలిపి .. ముద్ద నోటిలో పెట్టినపుడు..
చీకటి అలవాటు కానీ భద్ర నాలికని తురిమిన కాటుక గుండ్రల్లో పేరుకున్న దుఃఖం ఏడ్చి..
కథల కునుకుని అప్పగించిన రుతు నిద్ర ల పడకని సర్ది.. పూనిన మంటల్లో కూలబడి...
ఆ మూలలో గది చనిపోయిందని . నివాళి బొమ్మని సిద్ధం చేసినపుడు.. రంగు పూయని ఇల్లు కనిపించక ..
వాళ్లకి అబద్ధం చెప్పి వెనక్కి పంపాక .. ఎండ పడిన గ్రహణ దోషపు ద్రోణుల్లో కట్టి తెచ్చిన పొట్లాలు.

కొంచెం దేహ నిడివిని సాగదీసిన కాంతితో.. సూచీ భయాల కథకి చేర్చిన మలుపులని ఒప్పుకొని..
అక్కడే గంటలు గడిపిన శరీర తూనికలని కత్తిరించి.. గోడల్లోకి కూరిన రహస్య గుహల కేకని ఉడకబెట్టి..
వచ్చి వాలిపోయిన భయాల కొండల్లో .. ఇంకా రెక్కలు రాని పడవ ఎగరాలని ముక్కలై..
తుళ్ళి పడిన తెరచాపల్లో శరీరాలు.. నిర్జన గుహలు తొల్చుకొని . చూపు సన్నగిల్లి ముక్కలై..
నిర్గమ దేహ పూచీలు .. ఆచూకీ మండిన కలకి .. నిండు నిద్రని కప్పిన మహా సంధి .
కుదిరిన ఋణం .. మల్లి చెప్పుకొన్న ఇంటి దారి కలిసిపోయినపుడు. ఇంకేదో చెప్పుకొని
ద్రుష్టి శాలలో పడి పోయిన శరీర వివరాలు .. నిద్రలో తిరిగి.. వంతులేసుకొన్న .. మతి సాధన
చీకటి కొట్టివేతలు కలని పక్కకి లాక్కుపోయి.. మరి తెలియని చోటులో ఆగిపోతుంది...

..................................

## బొమ్మ సెల ... ఆరడి నిఖావి .. ఐదు వేళ్ళ కలాటం

భూమి చొచ్చుకు పోయిన గాలి బిళంలో ... మాటకి పొంతన లేని దుఃఖ నిలువు కమ్ముకొంటూ..
నీటి ముంపు.. నిప్పుకొండలు తురిమిన ఆవిరి కొండల్లో పడి నది .. చితిని కలుపుకొంటూ ...
పైకి నిగణ ముఖపు ఆకాశ దర్శన చేసుకొన్న ముట్టడిని పట్టుకొని.. చేదోడు లేని నిద్ర జాలం
పేర్చిన చితి తూర్పులో పడి కొట్టుకొంటూ.. అటూ ఇటూ పేచీలని వదిలిపెట్టి...
వ్యతిరేకమూ.. నిద్ర చేలనల కాపు గంటలు మోసిన బూడిదలో పడి . సరెల్ల కప్పడి మిగిలిపోతూ.
సూచన లేని హెచ్చరికని పండిస్తూ.. ఐదు వేళ్ళ కలాటం.. మైల గుంపులో శరీర రథాలు
ఉమ్మడి కూర్పు.. మాడిన గోడలని దాటుకొని.. కొంచెం చిరిగిన బట్టలతో.. చేరదీసుకొన్న..
ఎండ వలస నిద్ర ద్రవం కలుపుకున్న కలలో వినపడి.. దిక్కు తోచని నిద్ర జ్వరం వణికిన

పెదాలని కలుపుకొని.. మసకపోసిన చెట్ల కాలువని తవ్విన మధ్య నీటి దిబ్బల మధ్య...
పట్టుకొని నిండిపోయిన పగటి గ్రహణ దోషపు పాత తీరుని చప్పరించిన రేవుల్లో . తొందర పడి
కెరటాలకి నీరు దొరకని నురుగుని .. భయంలో కప్పి.. ఇల్లు మాసి పోయిన కేకలని పట్టుకొని ..
పై నుంచి పారబోసి ఏడుస్తూ...చీకటి తప్పుకొన్న ఝాము శత్రువు నిలదీసిన కథని చెప్పి...
ఉండడానికి ఒప్పుకోక ఏడ్చి కదిలిన నిద్ర గ్రహణ తీరుని కప్పుకొని .. విశ్వాస కవ్వింపుకి కట్టిన నడకని కలిపి
హద్దుని చెరుపుకొంటూ.. తీరికలేని నిద్ర కథల తాకిడిని దాటి .. రెచ్చిన కంటి ధారని కట్టుకొని..
మరో మసక నేర్పుల కథకి చేర్చిన పేజీలని పట్టుకొని .. దులుపుతూ.. మాట వెనక మంట పలకక
నిందలు మోగిన పోలికలని చెరుపుకొని.. ఏక బిగిన నిందలని దాచుకొని.....

.............

చితి నిద్రని శుభ్రం చేసి.. నదికి జడ దువ్వి .. పూలు తురిమి .. మాటని పంచి..
గొంతులో కట్టిన దేహ నిర్మల గట్టుని కడిగిన హద్దుని దాటుకొంటూ.. విల నడకకి చేరబడి...
వచ్చీ రాని ఆరడి నిఖావిగా పోసుకున్న వాన ప్రదక్ష భయం ఊరడిల్లాక మండుతూ..
అదే దేహం.. శరీర క్షత్రశాల .. తరిగి పోయిన శ్వాసలోని గుప్పెడు పరిమళ నిప్పుల కుండ
పైన పర్చుకొన్న నడకని కట్టుకొంటూ .. రుణ సూక్తం కమ్మిన గుస గుసలో .. పొరబడి
నిలదొక్కుకోలేని నాజూకు ఊపిరి పట్టుని దులిపి.. కదిలే మాయా చలన గతికి పట్టుకొన్న
నీలాప దూరాల గుట్టు.. కళ్ళాపి జల్లిన ఇంటి ముందు శరీరాన్ని దించి.. కలత నూనెని పోసుకున్న
బెంగని తుడిచి.. గాజుల బొంగరం చెప్పిన సమయ నిద్రల భయం కూలబడి.. పరుగులు పడి
రంగు పోసుకున్న నిద్ర గదుల్లో శరీర దర్పణ నిద్రాలకి వలస తీరిన కట్టు కథలని దాటించి..
అంచు మసకలు కమ్మేసిన మంచులో చితి వెలగక అలాసపడి .. మూడు కళ్ళ చూపుని మార్చి..
చేసుకొన్న ఒప్పంద పేటికలని దూరం జరిపి నిలవపడి... తిరిగిన చీకటిలో పట్టుకొన్న ఖాళీ గదులు

. ................

ఎవరో ఎదురుపడి .. ఎప్పటిలా ఏమీ అడగక తప్పుకు వెళ్ళిపోయినప్పుడు . వింటానని...
అదే ఆఖరి నెల ని పట్టుకొన్న విరామ గండం.. కడిగిన కొండల దగ్గర నెమ్మి తీసిన కథకి కూర్చిన
హద్దులోని కాటుకజాలుగా ఉందని .. మరో మాటకి దూరం కానీ విపరీతంలో
ఇరుక్కొని బొమ్మ సెల గా మారి బెంగ పడి .. ఆ పెద్ద పొగరుల గొంతులో మరిగిన నిప్పుని కలబెట్టి..
తేలిక కానీ నిషేధ ఋతువుల గడువుని కాలదన్ని . ఇల్లుని కాగబెట్టి చితిని చేసి..
. మళ్ళీ చిత్ర కలతని వండి.. వడ్డించకుండా వెళ్లిపోయిందని.. అనుకొన్న మధ్య ఊపిరి నడవాలో తిరగబడి
అక్కడే చెట్టుని కొట్టి.. ముక్కలు చేసి చితిని పేర్చారని ఏడుస్తూ....చెప్పుకొని చూసి ఆగి చెప్పుకొంటూ...
దుఃఖం ఆరిపోయిన స్మశానం ముందు నటించి వచ్చానని అన్నప్పుడు.. నెరవేరని దేహ గతుల
ఋణం కాలిపోయిందని గుక్కపెడుతూ .. అవధి లేని హెచ్చరికల కింద .. ఊరిపోయింది ...

క్షణ మూలాల్లో తగలబడిన నడక...కూల్చి పట్టుకొన్న పడకలని సర్ది .. అప్పగించుకొంటూ రుణ ఊళ
అక్కడ ఉన్నదీ నేనేగా అన్నప్పుడు .. తను నాముందే కూలిపోయినా.. చితిని కలబెట్టినా...
ఆరారగా తిని తిరిగిన చీకటి సన్నని గతి తప్పిన చితిని కడిగి.. భయం నెరవేరని బొట్టుని వదిలేసినా..
ఎంతసేపు కూర్చొన్న ఆ పాటకి లాండింగ్ నోట్ దొరకక మనకి వినిపించదు అంటే
వినక ఏళ్లగా అక్కడే .. ఊడలు కట్టిన ఇల్లు.. శ్వాసలు గడ్డ కట్టిన దుఃఖం తీరక .. పొరబడి...
సవ్వడి అరిగిపోయిన కంటి తీరుని చెక్కుతూ.. పైకి తెచ్చుకొన్న నీటి పొలతల పునాదుల మధ్య
తిరిగే పోలిక లేని శరీరాల రూప మతి. స్థితి చిత్రం కడిగిన మంచు రథాల కట్టిన నీటి కథల సంకెల...
ఎంత బిగించినా వదులై పేటికలు నదిలోకి వెళ్ళిపోతూ.. ఆపనూ లేక ఏడుస్తూ....

...........................

## స్వరుగ్ద ఆశ్ర కైపు.. కొండ చివర చెట్టు.. కొసల అర్థమ

తనలో తనుగా లోయలని బతికించుకొంటూ ...నిద్ర ధూపపు మండలంలో కమ్ముకొస్తున్న
దుఃఖ నిద్రల కథని తాగి.. నిండీ కనబడని పునాదుల కథని పైకి లేపి దూరం జరిగి...
మైల మోసుకొన్న సమయ నిందలని వదిలిపెట్టి.. నిరూప భయంగా ఉండిపోయిన పేటిక చుట్టూ
తన పాట తిరుగుతూ.. స్వరుగ్ద ఆశ్ర కైపు .. పట్టేసిన గొంతులోని మైకపు దడని నింపుకున్న ఇంటిని కప్పెట్టి
నెలబాటు నిద్ర స్పర్శల కుట్టడికి నేర్చిన చూపుని అద్దుకొని .. చర్యల మధ్య దిగబడిన కునుకుని
కప్పుకొంటూ.. తేరుకోలేని కథని మోసిన పగటి తాళం చెవుల తలుపుని అలాగే పట్టుకెళ్లిన
ధ్వని నిరాయు మథింపుని కూలబెట్టిన పోలికని తుడిచి పెట్టి...మాటకి మాట కట్టిన పులకల నివ్వెరపాటు
నది నిమజ్జనం చేసుకొంటూ.. ఇక ఆ ఇంటిని వీధులకి పంచేయమంటోంది. గారడీ కంటి రాతలు..

కప్పి ఉంచుకొన్న శరీర భద్ర తాకిడి ముక్కలై.. కంటికి కనిపించని చీకటి కొసలని పిండుకొని..
ఇంకిపోయిన కథకి రెండో మలుపులో చితిని అలాగే ఉంచి .. ఇంకెవరో రావాలని..
ఊసులు రాసి పెట్టుకొన్న దీర్ఘ భయాల మధ్య నటనని కాలబెట్టి .. రంగు దులిపిన కథ ఏడ్చుకొంటూ ..
నిండి వెళ్ళిపోయిన కునుకు...దేహ ద్రవంతో పోతపోసుకొన్న మధ్య దర్పణాల కవ్వింపుని సాగదీసి..
భయం చుట్టూ చేరి .. కనబడని కాళ్ళ నిడివిని కోసిన చీకటి నిద్రల ధూపంలో పడి పోలిక దొరకక...

..................

అన్నీ అలానే ఉండిపోతాయి.. కథ చెప్పుకొన్న మా ఊరి కొండ.. కొండ చివర చెట్టు..
నవ్వి రాలిన మంచు జాడలు తుడిచిన గోడ.. వాలి పోయిన నిద్ర మొండాల గుడి..
తాటి తోపుల్లో ఉండిపోయిన ఎర్ర కళ్ళ నివ్వెరపాటులోని దీప రాజీల కలత..
నెల తప్పిన చీకటిలో ఇదే నది పక్కాగా .. పూరి పాకలో రాళ్లతో జోడించుకొన్న నా రాత బల్ల ..
లైట్ వెయ్యని దేహ భూమి పందిరి కింద .. ఇంకా సర్దే ఉండిపోయిన స్నానాల గది.. చివరి రేవులో ..
ఇంకా చెదిరిపోని కాళ్ళ ముద్రలు.. కూర్చిన కథలోని నిద్ర తీరికల కథకి పోసుకున్న
చెమట రాత్రుల గుంజాట.. పక్కకి తప్పి పోయిన నిద్ర మూర్తుల కంగాళీ మునకలని తెచ్చిన చీకటి
గుయ్యారాల కింద ,, రాలిపడ్డ శత్రు నింద పట్టేసియాన్ గర్భ మూలాల నొప్పిని కడిగి...చెక్కేసి...
మందు రాసి. రంగు పూసి.. గోడలు ఒంపి.. భుజాల బరువుని ఒంపుకుని.. చీకటిని ఒడిలో పెట్టుకొని..
శూన్య మాయల చెదిరిన రుణాల కథని అప్పగించి.. హద్దులకి ఊపిన కంటి రాధని చెరిపి..
కలబోసుకొన్న ఒంటిపై మెడలు నిలబడలేదని .. కొండలు కూలిపోయాక .. దట్టించి పెట్టుకొన్న...
కేకలని వడపోసి.. నుదిటి హోరుని కట్టి చేసుకొన్న కొండల మధ్య రాజీతో చితి కాలుతూ ,,
నిర్భయ గతి చేసుకొన్నా గ్రహణ రీతుల కల్లోల నిర్గమ మంత్ర తోపుల్లో నిండి వెళ్లిపోయిన శత్రు పూర్ణాలు
కలకి పునాది లేదని ఊరు తెల్సుకొని వెళ్ళిపోయాక .. చితి పండ లేదని వాళ్ళు భయంతో పారిపోయాక

....................

ఆ కంటి కొసల ఆర్ద్రమ రాల గొట్టిన కథలో పడి.. దుఃఖం గింగిరాలు పోతూ.. చితి రూప ధుంధన
అవధి చుట్టేసిన కంటిలోపడి లేవదీసుకొన్న నిద్ర మూలకాల దేహం.. ఒరిగి కప్పుకొన్నాక
శరీర ఋతువు మళ్ళీ లేచినపుడు .. శ్వాస తీర్థంలో ఒప్పుకొన్న కథని తిరగ రాసి.. చీకటిని మూసి
ఊపేసిన కథల నిద్ర జోరులో పైకీ కిందికీ ఐ.. నివాళి మందిరంలో ... తాను తప్ప ఎవరూ లేరు..
గుప్పెడు మట్టి తన చేతుల్లోనే ఉంచుకొని ఏదో పాడుతుంది.. ఇసుక వదులుతుంది
మందిరం గాల్లో లేచి నదిలోకి చేరి తేలుతుంది.. శ్వాస తీరికలు పట్టుకొన్న శరీర బరువులు వద్దని..
రంగులు మారుతూ.. కెరటాలు ఊగుతూ.. నిలిచిపోయిన దుఃఖ గోషకి .. ..సగం దేహం బయటపడి...
అద్దక చూపులు కట్టుకొన్న చీకటి భయం చెలరేగి మాటలని తాగుతూ.. హెచ్చరిక లేని దేహ చర్య కి
నిలువు రీతుల గుప్పెడు చెమట నీళ్ళని కట్టిన మాటలతో .. అవధిలో తిరిగి .. అంచులని తెగ్గొట్టి

తెచ్చి పోసుకున్న ఆవిరి కూపాల వాన గుట్టుని తవ్వుకొని.. నిండు తలుపుల కుండలు..
రెండోసారి మరి దొరకదని .. భయానికి అటు తిరిగి చెప్పుకొంటారు. కథలని వదలరు....కట్టుకోరు
స్వరుగ్ద అర్థమ రాత్రిని పురుషుడి ముందు నిలబెట్టి .. సగం స్త్రీగా పేటికలని నింపి పాడుతూ
నెలలు పోసుకున్న స్నాన భావిలో ఉనికి చుట్టుకొని చెదర గొట్టిన కలకి ... నిండు కూపాల మరుపుడు
జోరు పట్టిన పడవ ఊపుల మధ్య చితి కనిపిస్తూ.. సంభాషణ మొదలుపెట్టి.. కలబడిన నెలలని
అడ్డుకొన్న చీకటితో నమిలేసిన కంటి రాతని తుడిచి.. చెల్లిపోయిన రాత గదులని కట్టుకొని వెళ్ళిపోతూ
కలబెట్టిన కెరటాలని బలంగా కమ్ముకొని ఆగింది. ఆగి ఇక వెళ్ళనని అంటుంది ,,,,

..............................

## దులిపిన మంచు మెడ .. నేసిన తేనె జల్లు.. స్నాన ఊళకి ....

నిధిగ్ద నిస్వా ఊళనలో పీఠికలు దాచిన చితి కుండ.. నీళ్ల కుండల్లో పాకుతున్న పాముల గుట్ట ..
మెరిసి రాలిన వాన పట్టుని దులిపి .. కలలోకి చెప్పుకొన్న మాటలని దాటుకొని కదిలే కథతో..
ముఖాలని దిలి పెట్టి తన్నుకులాడిన చీకటికి .. నిందడితో చుట్టుకొన్న చావుని అంటగట్టి..
శ్వాస నిరూపిత నిద్రలోనే ఉండిపోయిన దేహాల గాధని మార్చి రాసుకున్న నాటక శాలల్లో.. పడి
తప్పించుకు తిరుగుతూ.. నిస్త్రాంతక భూమి ఏడ్చిన కలకి పండిన నిద్రని కాల్చుకొని .. ఇంకి పోయిన కథ
భ్రమణ కూర్పుని కాదని పట్టేసిన చీకటిని భయంలో నానబెట్టి చేసిన అరుపులు..
నిద్ర ధరించిన పూనకాలని కట్టుకొని .. చేయికి చేయి కలిపిన శ్వాస పూర్ణాలు ..
తగలబడిన కంటిలోపడి కొట్టుకు పోతున్న నిందిత స్మారకాల పునాదులని కనిపెట్టి ..

పిసికేసిన నటనలని దాటుకొని.. ప్రపూర్ణ మూలల్లో పొడి చల్లిన కన్నుకి .. ధూప కావెడలు ..
నిలబెట్టిన పడవలు .. నది ముంచేసిన నటనలతో కాపలా ఉండిపోయిన కథకి ..
నిప్పుల వేదికని సరి చేసి ఇగిరిన శ్వాసిత నిగ్రుపుల పగటి జీరలు వదిలిన కన్ను..
పాతబడిన నిద్రలేని చీకటి కాదని అడుగు దూరంలో ఉండిపోయిన స్మశానం ..
నిద్ర పూర్వాల గతికి పంపిన చీకటిలో మూసేసిన కాటుక నీరులా దాహ రూపుల కట్టడి..
దులిపిన మంచు మెడ ... పిలిచి పంచుకొన్న నిరూప దేహాల చివర .. వినిపించని చీకటికి దొరికిన
ఉనికిని జోడించి కదిలిన కాళ్ళని పాతుకొని.. కూలబడిన ఇళ్ళని అడ్డుకొన్న మాటలతో
త్వరపడి నిండాలని కాల్చిన మాటలకి చెదిరిన దుఃఖ పూర్ణ గతులని కట్టుకొంటూ..
ఒడిలో కూలిన అమాంతపు కథని దగ్గర చేసుకొంటారు. విని చెదిరిపోతారు....

...............

భయమూ.. చీకటిలో తేలిపోయిన నిద్ర రాత్రుల మధ్యలో ..తన పడవలో ఎక్కించుకున్న చితి ..
ఇంకా మండుతూ.. విని చెదిరిపోతారు...నిర్వ దీపపు కాను సన్నలో తడిచిన భయం మోసుకొన్న
నడకని దాటుకొంటూ.. పెనవేసుకున్న నిద్ర ఊపుని జోడించి పెట్టుకొన్న కొండలని కాదని ..
మళ్ళీ చేరుకొన్న నిర్యాణ గాలి గుబులు పడుతుంది. సాఫల్య దేహ ఋతువుకి చెదిరిన
కంటిలో తలమునకలు ... తడిచి రాలిన తెగదెంపులు చీకటిలో ఒరిగి .. నొప్పి పెడుతున్న
చర్యల మధ్య తిరుగాడే భయం ఏడుస్తూ... సఫలత తెలియని నిద్ర దోషాలని కట్టుకొని..
చీకటిలో వదిలేసిన శరీరాల... సాఫల్య భ్రమణ గుక్క పట్టి ఏడుస్తూ .. తేరుకోలేని ఒరిపిడి గదుల ఉక్క
నిరాకాళిత దేహ భూమి కూల్చిన కథకి .. మాటకి.. మన్నించలేని తీర్మాన మెలికలు
పోసుకున్న నిద్రకి.. ఆ లోపల దీవిలో నెమ్మదిగా దించి .. గుహలో సర్దుతున్నప్పుడు ..
నేసిన తేనె జల్లు .. వాన రాకడని పట్టుకొని.. జల్లించిన చూపుల నిందని కాపడం పెట్టుకొంటూ..
నిద్ర చర్యల కూర్పుని కట్టుకొని .. విడిగా ఉండిపోయిన మంచు మెడలు ప్రవహిస్తూ...
చెమట మూటల కంటి చెమ్మని ఆరబెట్టి.. . లోపలి కునుకు చెదిరిపోతూ .. నిద్ర దోషిత నరికిన గోడలు
పక్కకి తీసి పెట్టిన కథని నేర్పిన మాటలు.. మంత్రం తీరికల పట్టుని దులిపి.. ఉండబట్టలేక
కళ్ళలో కూరుకు పోయిన మట్టి గోడల నింపుకున్న ఇరుకు ఇళ్ల మధ్య పాట బతికించే కొండలు
చెలరేగిన ఆయుస్సుల మండపంలో ... మళ్లించిన ఆఖరి దేహపు చితి కుండ నిండా భయం
చేరుకొన్న చితి చిత్ర మెరుపుల్ని జోడించి కట్టుకొంటూ.. కూలబడలేమని వెళ్ళిపోతారు

..................

బిగువు మెరిసిన స్నాన ఊళకి .. ఆ పొద్దు దూరంలో పడి ..
పోలికలేని రుణ గ్రహణ ముట్టడికి తెచ్చిన కాళ్ళ పరదాలు.. నడకని కనిపెట్టలేక .. సాధ్యమూ..
నిద్ర ఖాళీల మధ్య అదిమిన కేక.. లోపల కూర్చొని ఏడ్చిన మహా శపధ నిరూణ గాలింపు..

నేనని ఉండిపోని కలత బొట్టుని దిద్దుకొని.. తనతో తెరిచిన ఇల్లు.. వెనక గుమ్మము లేదు..
చెట్టు వదలదు.. నది మరో గురుత్వ ఊలంలో పడి ... కోరిన దేహ నిందని విప్పుకొని...
నిద్ర కావెడ నింపిన శరీర మూలకాలని జోడించి .. పెనవేసుకున్న పగటి నిద్రల మధ్యనే
కలని వద్దని రెండో వీధిలో .. ఆ మూటలో ఏ ఉందని ఆగడగానే ... మాయం కాలేని వస్త్ర దీపం
చెవుల్లోకి నిండిన పగటి చప్పుడు .. నిద్ర జోరుల వడపోత .. చీకటి నిడువుల మట్టి నేత
కంటి నిద్రని అడగని రసాయన చీకటికి పోలిక దొరకని వెన్నులో పాతి పెట్టిన కథనే చేరుకొని..
మాసిపోయిన కునుకు చుట్టిన చీకటి రుజువుకి నేర్పిన ఇల్లు .. గుర్తుపట్టలేక పోయాక,,,,
ఇంకా సరిపోని వాన తడిని దుప్పట్లో పట్టుకొని.. పడవ ఇక రాదా ? అని అడుగుతుంది .
..................

## ముసిరిన ఎండ లోతులు.. గజ్జెల పురుడు.. సాగిన ఋణం

తెల్లగా పాలిపోయిన నిద్ర దర్శన మూర్తుల ఒడిలో తిరుగుతూ.. భయం మరిగిన చితి పండుతూ..
నిరాకార సంధి చూపుని పట్టుకొని .. రాలిపోతున్న దీపాల సగం వీధిని కత్తిరించి..
అదిమి పెట్టిన కలకి నిండు పూతల నిడివిని కూల్చి.. జత చేసి తగలబెట్టి...నీలాడుతూ
అంపక శరీరం రేగిన సూచనలు .. నిండు రాత్రుల కథని కలిపిన చీకటిలో .. పండిపోయాక
రుణ నిభక్త కలవలపాటుని కట్టుకొని.. ఉండిపోవడానికి సిద్ధ పడ్డ చితి .. పుట్టు నరాల మెలిక తీసి
భద్ర కొండని తొలచిన దుఃఖ నీరుని పొగ చేసి ఊదేస్తూ.. ఒళ్ళంతా నిప్పు కుండలని బోర్లించి..
నిద్ర సవరణ పోగుల దూళిని పట్టుకొని.. ఫోటో ఫ్రేములో బిగించి.. చిత్ర తోపుల నిరాకరణ మధింపుని
మార్చి చేసుకొన్న ఒప్పంద కథని తాగి .. మత్తులో పడిన గుట్టలని దులిపి .. అదేం కాదని

చితి సమాధానం పట్టుకొని ఊగిపోతారు. చెలరేగిన పుట్టుకలని దగ్గర చేసుకొంటారు...
ఆ ఇంటి మధ్యలో వేలాడుతూ .. ఏక దేహం రెండుగా చీలి....మరింత పొద్దు పోయాక...
విశ్వ రుణ కథలని కట్టుకొంటూ .. పెనవేసుకున్న చీకటి పట్టుకొన్న మృత్యు సంధి
కదిలిన కాంతిలో పడి .. దిక్కు జారిపోయిన కలకి భయంతో దగ్గరకి జరిగి.. కలత తోరణాలు
నింపుకున్న దుఃఖ జమిలి మంద్రతలు నింపుకొంటూ.. ముసిరిన ఎండ లోతులు
..కనబడి ... కనబడక నిల్చొని చూసుకొన్న చితికి .. మొదటి నిందని దిగదుడిసిన
నిద్ర పూతలతో .. ఒడిలో చల్లుకొన్న మాటలని బరుగుగా చెక్కి.. పెదాలతో పిండి....
పల్చబడ్డ భయ సమేత నిద్ర గ్రహణ కూపాల్లో ఇరుక్కొన్న మహా ధూప నివేశంలో ఊరేగే కథ..

................

కొండలు రాల్చిన చితి నిప్పుల మధ్య వాన గూడులు మరుగుతూ.. దేహ పొగని వాలమని...
దుఃఖ సంధిని వదిలి పెట్టిన మాటకి లోపల ఉండిపోయిన కదలిక తురిమిన కక్ష్యల్లో నిండాలని
తొక్కుకొంటూ .. విరిగి పోయిన సమ సాధక నివ్వెరలో కూరుకు పోతూ.. హద్దు పట్టుకొని..
అక్కడే కేంద్రం లేని ఎత్తు కెరటాల నదిని కేకలు పెట్టిస్తూ గజ్జెల పురుడు.. ధామిత రేణువుల శరీరం
అది మొదలు కానీ యుద్ధ ధారగా తనని చుట్టుకొని ఉండిపోయిందని ఒప్పుకొంటూనే ..
ఆ మహా దేహం మింగిన వేలాది శరీరాల్ని కొండలు చేసి ప్రసవిస్తూ.. దుఃఖం చేరదీసుకొన్న మంథన
కలలని జోడించి నేర్చుకొన్న ఆవిరి గదుల్లో నిద్ర పూనికలు. అవమానతని కట్టుకొని..
వలస పోయిన నిద్ర ద్రోణుల్లో ఉండిపోయిన అనుమాన రాజీలని సర్దుకొని.. ప్రతి సమాధానాలు ..
మూర్తి కప్పిన నిద్ర తోరణాల కూర్చి వేతలు. పొడుగు నిద్ర చర్యల మాటకి ఎదురుగా ఉన్న
భూమి పడకని సర్దక ముందే .. వెళ్ళిపోయినా ఖాళీల్లో చితి పొగలు.. నోరు విప్పిన పేటికలు..
భయమనే రెండో అవమానంతో దుప్పటి సర్దుకొని పుడుతూ....వివర్ణన లేని మొదటి అడుగు...

......................

నీటి కలకలం .. నోటి పాటని చుట్టుకొన్న నిద్ర సగంలో పడి కోలుకోలేని దుఃఖ సంధిని చెదరగొట్టి..
ఇంకా మరో నిమిషం తెలియని కథ కరుగుతూ.. చెప్పుకొంటూ వెళ్ళడానికి సిగ్గుపడి..
తలకిందులు మాటకి తన్నుకులాడి.. దుఃఖ చర్యని ఊపుకొన్న మగతకి మాటని దాచిపెట్టి..
కూలిపోయిన శ్వాస నొప్పిని అరగదీసి.. భయం నీళ్లు పర్చుకొన్న ముంపులో కొట్టుకుపోతూ...
స్మశానంలో బట్ట మార్చుకున్న మరో పోలికని అద్దుకొని.. ఇంట్లో పోసుకున్న నీటి డబ్బాల దాహ దీపం
కునుకుతూ.. చితిని వెలిగించి.. ఏళ్లగా అది కాలుతూనే ఉంది.. పొద్దు మొదలుకాక ముందే...
మాట చనిపోని మసక ఎండని తాగి.. కూలిపోయిన నిద్ర పిడుగుల మండపంలో . తారాడుతూ
ఇంకా పూర్తి కానీయని రొప్పుతో.. ఎగ కౌగిలిని మంచులో చుట్టి నవ్విన నది.. స్నానానికి కూర్చొంది.
ప్రభావ నిద్రగా ఏడ్చిన కన్నులోపల తొల్చుకు పోతున్న నిద్ర పూర్ణ స్థితిని కూల్చి.. చేర్చి పెట్టి

అయోమయం సాగనమోపిన కారుకు కొండల నోల్లని ఊరంతా చెప్పి.. మాట తీసుకొని తలుపులన్నీ
మూసేసాక అర్ధమై.. ఆ చితి వేదిక పైనే తన పాటని అరగదీసుకొని మండుతూ.. నొవ్వలి రేగుతూ
దుఃఖ నిమిత్త గూడుని.. గాలి లేని నదిగా చుట్టి.. గోడలకి వేలాడదీసి.. నీటితో.. పండీ.... రాలీ
కంట్లో పోసుకున్న నిద్ర దర్శన మూర్తుల కథలో ఉంచుకొంటూ.. పొలమారిన గుహలతో...
రుణ తాఖీదులని దులిపి పెద్దగా చేసిన విగ్రహాలు నిలబడి.. కాపలా కాసిన గాలి రొదలని వదిలి
ముడిపడ్డ వీధుల్లో కూరుకున్న విగ్రహాల ముడుపుకి .. పేటికని కట్టి.. కేకలని వదిలిపెట్టి...
అక్కడ దాహమడిగినప్పుడు కంగారు పడి శ్వాసని వదిలేసిన భావి.. చేత కానీ పెద్ద కన్నులో ఊరట...
ఎక్కవ కలబెట్టిన కథకి తీసుకొన్న మాటలని దగ్గర చేసుకొని.. విడి పోయిన విపరీతాల నిలువు గొయ్యి
మట్టి కలతని నిలదీసే ఉరుము.. నిడివి తగ్గించిన భాసనలో కూలబడిన కుండలకి చిల్లులు పెట్టి...
సగం ఊసు తెలిసిన బొమ్మ కళ్ళు తెరవక ముందే.. ఏదో మిగిలిపోతుంది....

.....................

## `అంపక జాడీలు .. లోపల కలిసిన నవ్వు.. చిలికిన నేరం

దేహం పట్టుతప్పిన చితి చుట్టూ మసక పోసిన చూపుని పట్టుకొని తిరుగుతూ.. వాలిన సమయం నుంచి
జారి... హద్దుని ఏమార్చి తిరిగిన చీకట్లో .. పెనవేసుకొన్న అంపక జాడీలు.. నిద్ర ఊలలు.
ఉండమిని( చెప్పిన కథల ఖాళీల్లో పడి ... చెప్పి చేర్చుకొన్న నిద్ర కోతలతో గుత్తులు పడ్డ భయం..
నేననే నిరాకరణ చనిపోక ముందు.. నిర్మల గతి సాంద్ర శరీర నిరూప పగటిని తోడుకొని..
అదే మాటకి .. రెండు నిద్రపురాలని పట్టుకొని కాల్చిన నదికి రెండో ముఖం.. నిండిన ఊరు
వదిలిన నల్ల వర్ణ దుర్గంలో బిళాలు ... చేదుగా తోడిన భావిలో నిద్ర మండల కూర్పులు...
అందిపుచ్చుకొన్నది చెమట ఊటల సొరంగంలో వేరు చేసిన భయపు ఖాళీల గుట్ట ....
నిద్ర గతుల కలిచివేతని వదిలిపెట్టి.. మమయించిన కన్నుకి తాగి .. ఊతాన్ని నింపిన చీకటిలో వెలి.
తనదనే ఇల్లు ... నీటి గుణం పారబోసుకొన్న చావు నిండిన కథని అద్దుకొంటూ.. రక్కిన గోడలు
రుణాల కైపుని కట్టి రాల్చిన స్వశిత దోష నిర్మాణ ముట్టడిని తన్నుకొంటూ.. సాగిన భుజాలు
మాట తెలియని కొన్ని వరాల మాదే నిద్ర మూర్తిని కనిపెట్టిన .. పల్చని వెన్ను చోటులు..

కొత్త కాదని ఇక ఉన్నదేదో చెప్పుకోరు.. మాట పండిన కథలో మలుపు తీసేస్తారు...

............................

నిద్ర సగంలో కూరుకు పోయిన కలని పట్టుకొని .. దుఃఖ నివ్వెరపాటులో కుదుర్చుకున్న
శ్వాస ఊర్పుల కలతని కలలో పెంచుకొంటూ.. కథకి కొన్ని వంతుల చీకటి నెలలని కలిపి.. రుబ్బుతూ..
పెదాలు విడిచిన చోటులో పడి.. పోలికని తుడిచేసి దుఃఖ స్థలంలో ఛాయా కలుగులు.. నిరుగులు
విపరీతమయ్యే గాలి కొండల్లో పేరుకున్న నటనల బూజు గొంతుని దులుపుకొంటూ.. అల్లాపాలు
ఋణపడ్డ ఆపదల కట్టురాతని మళ్ళీ చెక్కి ...మెదిగిన నవ్వులో గాలి ఒలకబోసి.. కథ నిండింది
అద్దాలని తెగ్గొట్టి అక్కడే మాయకి లొంగి.. ఇల్లు కట్టుకొంటారు.. చుట్టూ భయాన్ని పాతిన చెట్లని
ఊరేగిస్తారు.. ఎదురుపడా తప్పుకొంటారు . తనకి చెందని ఇంటిలో మంచం వేసి పిలుస్తారు
తీవ్రమో.. నిద్ర గుణం విడిచి పెట్టిన లోపల కలిసిన నవ్వు . మొండి చూపులని పట్టిన నల్ల పద్దుల గోడ
అదురుపాటుతో కప్పుకున్న దృష్టి అర్పణ చలిత మధింపుని .. నిండుగా తేలిన కథలకి కట్టి...
కాటుక రేవులో దిగపెట్టిన ముఖం తిప్పుకొని.. ఇంకి పోయిన ఊరి లోయలో ఆ పెద్ద సమయనిడివి కుదిరి...
దీపపు నిద్ర రాతని తుడిచి.. గదిలో వాలిన చేయొకటి పడవల కూర్పుని మింగేసిన గాలి మేటలు...
భయ పూతల నిడివి కాల్చిన మహా సగంలో ముహూర్త చితిగా పట్టుకొన్న ఒరుగుడు ఒడి...
ఊరి చివర వంతెన పక్క దేహ భారం వదిలించుకొని చితి స్నానం చేస్తూ.. కళ్ళలో చేరి....ఊరట
రుణ పరాకులు నొప్పిని సరిచేసి.. మళ్ళీ చూపుకి దొరకని దుఖంలోకి పట్టుకొని .. ఊపిరాడక

.....................

మాటని కోసి తెచ్చుకొన్న జమిలి భయంలో ఊరటకి దొరకని చూపుని సర్దుకొని.. ఉండలేమని....
ఇల్లు మరో నిద్ర దర్శనలో బలమై .. కుదిరిన తలపోత గుండాల పెళుసువేతని పెద్దగా సాగదీసి.
. కట్టి పోసుకున్న చితి సముదాయాలు చుట్టూ చిలికిన నేరం.. వాన నది ఏడ్పుతో నిండిన రైలు అరుపులు
కొన్ని వీధి బొమ్మల ఆట .. కలిసి తిప్పుకొన్న నటనల వేదికపై.. కాలు దువ్విన నిద్ర రావాలని ఊది..
మంట ఎగిసాక .. బరువు మోసిన చీకటి నలతకి పాడుబడ్డ కథని తోసి.. ఇల్లునిక తెల్లార్లూ కడగలేక
పగటి రంగుల జుత్తుని దువ్వి.. నేత చీరల గుట్టలో చుట్టి పెట్టిన చితి నిద్ర .. అంపకాల మోడు
పెద్ద వానతో దిమ్మరబోసిన కథతో .. ఊపిరి పట్టుకొన్న కలల సాగుడు ఊపుని కట్టుకొని..
అదే దూరంలో పడిపోయిన నిద్ర దర్పణం శిఖరం పట్టిన మెలుకువ.. కలబారుతూ.....
వెళ్ళిపోయినా పడవల చెమట పండిన పెదాల మధ్య నూరుకొన్న చితి సమయ కత్తిని నూరి..
కథ కావలి పెట్టుకొన్న నిద్ర దర్శన తలకిందుల గుప్పెడు మాటలు వద్దని బావిలోకి పోసేస్తుంది ...
పురాయ సన్నని కోపాలతో .. దూరంలో కూలిన నడకకి రెండో నిద్ర చూపరి మాట.. కిందికి తోసి
వినక ఏడ్చిన కలలో భయపడి.. పోత పోసిన నిద్ర గొంతులో .. తాగి తిరిగిన చీకటి ఊటలు తాగిన
మహా ద్రవపు నీటి బోగేల్లో కథ ...నిమిష నరకపు తడి మైదాన విష విగ్రహాల నషా...అడుగంటి .. ఇక తేలక ..

మాసిపోయిన గోడలని కొట్టుకొని.. ఝూము గతిని కసితో నిలిపిన దుప్పటి వెనుక . నీటి జ్వరం పాకి
వాడు కదలికల్ని గీసిపోతాడు. పట్టుతప్పిన మాటలకి రంగు పులిమి వెళ్ళిపోతాడు....

............................

## కదిలే నిద్ర గున్నం .. ఒడుల గట్టు ..మసిలిన గది కంకులు

తెల్లగా రుద్దిన కంటిలో చీకటి ఆదుకున్న పెద్ద ఒడ్డుని .. నింపేసిన కౌగిలి పోతల్లో కన్ను తడిచి..
కాదని నిలిపేసిన కథా చిత్రితకి మోసితెచ్చుకొన్న మాటలని కడిగి.. కలలో ఉండిపోయి
ధూప సంధాన కృతిని కప్పుకొని.. లోపలే ఉండిపోయిన కథని ఆ పెద్ద నిద్రలో ఉడికించిన కలతో.
తేరుకోలేని ముఖాలని సగం రుద్దుకొంటూ.. కలిపిన నిద్ర గుణాల పట్టుని దులిపి...
కదిలే నిద్ర గున్నం.. తేరుకోవడానికి లేని పునాదిని కప్పుకొంటూ .. కథలో ఇంకిపోయి
విసిగిన నిద్ర రాతల మధ్య కూలిన మాటలే .. తన ఇల్లు ఈ పక్కనే అని.. ఇంకో వంతెన దగ్గర ఆగి...
ఇల్లు వదిలేసిన దేహభావిలో కూరుకు పోయిన కథలని సరిచేసుకొని ... ముఖాలని తిప్పి చూసుకొంటూ
రెండు పక్కలా చెదిరిపోయిన కల కుచ్చిళ్లని సర్ది.. నిద్ర జువ్వుమన్న కథగా.. వినీ వినక ముందు...
సరదాతో నెట్టేసిన దుఃఖ నివురు రంగులని దులిపి.. ఒరిగిన నిద్రల కంటి రాతని తుడిచి..
మళ్ళీ తప్పిపోయిన కుదురు గుమ్మాల ఊరు మొత్తమూ.. చేరి కొండలని సరిచేసి తవ్వేస్తూ ..
విశిధ నీలాప ధ్వని గుప్పంలో ఒదిగిన నటనలని కట్టుకొని.. రంగు చీరల్లోంచి జారే బొట్లు

మళ్లించిన మలుపుల చివర హుసూరుమనే దేహ గుణం కరిగిన వంతెనలు.

.......................

నిశిత పరిమితంలో ఒరిగిన దుఃఖ సందడి కోసిన నటనకి దూరం జరిగి .. పట్టు రాల్చుకొన్న
అప్పగింతలని.. వంతుల వారీ మోసి.. తల బాదుకొన్న నిద్ర కూపాల మెట్టుని కొట్టుకొంటూ...
ఇక నిద్రల మహా విరూపంలో అద్దిన కలత ముఖం సాగదీసుకొన్న మట్టి మునక . శ్వాస కినుక.
మాటకి తెరిచిన కలని తాగి.. అటు ఇటు కూలి.. ఇంకిపోయిన ఒడుల గట్టు.. తెంపి వెళ్లిపోయారు
నెలపోత ఎంత ఏడ్చినా పట్టించుకోక దుఃఖపు కేకని దులిపిన గొంతులో గరగబడి...
పది పోలికలేని ఆయుస్సు బయట కలదిరుగుతూ.. మిశ్ర మిలీయంలో కంటి నిధిని పోగేసి..
చాటు తలుపు చెక్కిన కథకి .. చితి చేర్చి.. పొగల నోరు తెరిచిన కొండ ఏడుస్తూ.. కాపుగాసి
భయం నింపి మోసిన కావెడ .. భూమి కలత గతుల మధ్య పల్చని స్థితి ముఖాలన్ని కడిగి.
. పారబోసుకొన్న చీకటి ని కొలుస్తూ .. గంభీ నియాల కొత్త చప్పుడు నాలికని మింగిన భయం
చివర అరుపు.. నిడివి పొంతనలు కట్టుకొన్న నడకని వదిలి .. పెద్ద గోళపు నిస్త్రయంలో పడి..
పోలికని నిలుపుకొని.. నిద్ర చూపరుల మొండెం తెగిన చీకటిని కడిగి...కట్టి పోసుకున్న చీకటి
ఊది పట్టుకొన్న నిద్ర గోడల మరుపుని కట్టి.. కల చేరదీసుకొన్న రెండో రుణపు వీధిలో ..
మొండెం మిగిలిన ... నల్ల నాలికల గోడని లేపి ....తల లేని గుడి .. నల్లబారి ఏడుస్తుంది.

..............................

ఏకో రహం .. ధ్వని మండలంలో చెలరేగి చుట్టుకొన్న నిమిత్త దేహాల కట్టుడు మెట్లు..
తిరగబడ్డ తీరుని నింపి పెట్టుకొన్న గ్రహణ ఊపుతో.. కాస్త తెలిసింది.. మరి కాస్త ఊరుకొంది...
కాస్త ఒప్పుకోక నింపుకొన్నదీ అదేనని మసి పూసిన చూపుకి ఋణం కట్టి.. తేరుకోలేక...
పాత ఊరి గుడిని కాల్చేసిన సమాధి బొమ్మలని తిరిగి కట్టి... నులిమిన మంచు దుప్పటి బరువుని కాల్చి
భయం రెండోసారి వదిలిన సగం సేకరిత ఇంటిని దుళ్లగొట్టి...కథ చెప్పుకొన్న అలసట కరిగిన నిద్ర
గుణాల మత్తుని కుదిపి ... మసి రాసిన నోటికి కేకలని కడిగి పెడుతూ .. మాట మెలికలు పడి ముద్ద కట్టి
దుఃఖం చెదిరిపోయిన నిషా గుణాల మరుపుని కట్టుకొని... తెల్లార్లు మోసపోయిన భాషణని కట్టుకొని
. కత్తి జులిపిన యుద్ధ నిరావారీయ కూర్పులో . సదా నిరాకారణాల కొప్పుని దువ్వి .. విరబోసిన కన్నులో
దిగబడ్డ సన్నని నాలికల పదునుని కుదిపి.. కలలో ఉంచిన గ్లాసు నీళ్ళని బోర్లా పడి తాగి.. ఉండిపోవడానికి
మరో నిద్ర కూపంలో విగ్రహం దొరకక .. నీరు పట్టిన గొంతుతో .. తమక మందలింపుని కాచి వడపోసిన
కూర్పులని జోడించి ఆర్చుకొంటూ.. పేర్చుకొన్న పునాదులని వడపోసి కదిలిన శరీర ద్రోణుల్లో పుకార్లు.
అక్కరలేని అమాస నిద్ర చితి చల్లారి.. గమన నిషికి మోసిన .. ఏర్పాట్లు సరిపోలేదని.. వివరం తెలియక..
దున్నిన మసిలిన గది కంకులు .. శరీర బజారులో .. రొమ్ము పీల్చిన చెమట గుట్టల్లో ...నిందలు కరిగి..
మాంస ధ్వనికి మోసి తెచ్చిన చీకటి కలబెట్టి.. వంతులేసుకొన్న కొండల మధ్య నదిని పట్టుకొని.. పిండేస్తూ

అద్ది తీసిన చూపుకి చెమర్చిన నిద్ర ఆచూకీలని ఆ ఎత్తులోంచి  వదిలి ... కళ్ళలో దాటుకొని....

వదిలేసిన కొన్ని మాటల మధ్య భయం తిరుగుతూ.. స్మశాన చూపుకి .. నిందలని కలిపి చుట్టి...

నెరవేర్పు కలకి పట్టుకొన్న రథాల వీధిలో ఊరేగింపు దొరకబుచ్చుకొని.. చెరి సగం చేసుకొని...

సరళ ఊపుని పగతో నింపుకున్న చీకటి నిలువు  దిగబోసిన  విగ్రహం నల్లగాచితిలో కాలుతూ..

నిరంప కోతకి విప్పుకొన్న రాజీ గతం తుడుచుకొని.. తేరుకోలేని ముఖాలు చెదిరి.. ఉండిపోయింది .

................................

## బటన్ తీసిన ఏడుపు.. కలలో నీరు .. సాగిన వెక్కిళ్లు

నిద్ర ధూపపు మెత్తని కళ్ళని నీటిలో నానబెట్టి.. సరి చెయ్యని దర్శన కత్తిరించిన చీకటిని నేసుకొని..

చితి అంపకపు గదులని కప్పుకొని..తడబడే చీకటి ముద్దలని తడిపి..బటన్ తీసిన ఏడుపు..

.నది చేసుకొన్నా దీపాల ఒప్పందం కట్టుకొన్న హోరులో తన్నుకులాడుతూ పడిపోయిన దుఃఖ ముఖాల

నొప్పిని అరగదీసి..  పోతపోసుకొన్న శ్వాస గీతలని చెరిపి.. సరిగా చదవని గోడలు మరేదో చెప్పాక...

గుండ్రాల్లో పడి తప్పుకొన్న చీకటి ఝూములో శరీర నింద కప్పుకొని వాన కొండలు పీల్చిన ఆవిరి

కుండలు.. రుద్ధి పోయిన శ్వాస నిరోహణ గతికి కట్టిన...వేరు రాతల చివర కూలబడి....

దేహ తీర్మాన గత్తరతో నిందలని  కప్పుకొని  ఏడ్చిన దూరాల్లో .. నిండు ఆవిరి పోతల పుట్టుకలు

పిండి వదిలేసిన సగం గొడవ ఏడుస్తూ .. తేరుకోలేని విపరీత రుణపు మత్తుని కరిగించే మంచు ఊడలు

అల్లుకున్న ఇంటిని .. తేడాగా  తెచ్చుకొన్న  ఊపులతో.. కుండలో నీళ్లు కదులుతున్న కుదుపు.. తన రాకని

మత్తులో ముంచి.. కన్నుకి పోసుకున్న సాధన విరుపులు కట్టడికి పట్టుకొన్న వర్ణ తాలాల బిగువు..

నెమ్మదిగా లోపలకి వదిలిన భయం పొగ కమ్మేసిన దుఃఖ నిద్రల కలలేమిగా ఉండి...

నిరూప క్షేత్రంలో పడి .. నింపుకు పోయిన చేదు గొంతులు పొగరుని విడిచి.. నిఘారణ తీవి
వీలుకాని విన్యాస నిద్ర గ్రహణాలు కమ్మిన నొప్పిని కుదిపి.. నిఘా మంచు పాతర్ల కల చుట్టూ ..
సర్దుకొని కలలోకి పోతూ.. హెచ్చరికని సరిచెయ్యక ముందే శ్వాసలోకి చేర్చి మర్చిపోతారు.

................

ఏదో తెలియని నిర్బంధ కోత .. పట్టి లాగిన సంతర్ప దుఃఖంలో విసిగిన అవధి...నిలువు చెమట
ముడులని వాదులు చేసి ... ఇంటి కావలింతని... నిధార్ధ సిద్ధంలో ముంచి .. కన్నుకి దొరకక
ఆవలించిన కలని దాటుకొంటూ.. విడిగొట్టుకోలేని మాయకి అర్ధం ఇచ్చిన కథ ...
ఏక నిండని కట్టిన మహా రుతు గొడవలో వాలిన కలకి దూరం జరిపిన మసక తీర్థం ..
వదిలేసిన కంటికి భూమిని చేర్చిన చూపుని ఇస్తూ.. కుర్చీలో దుప్పటి .. కూజాలో పాము మెలికలుపడి
లోపల ఎవరో ఉన్నారని చెప్పి వెళ్లిన భయం.. ఇంకా దుప్పటిని పర్చి నీళ్లు చల్లక ముందే...
నిద్ర కాల్చిన పగటి గడువుకు.. నిషా దట్టపు వినికిడి రంగుల కొట్టంలో భయం నరికిన.. విశోధ...
చీకటి చిందుని పై నుంచి కిందికి దించి.. ఋణం పోసుకున్న శరీర సాధకి .. ముడి చుట్టుకొని..
కొండ పై నుంచి దూకాక .. కింద నదిలో కెరటాలని తోడిన చీకటిలో తమలపాకుల గుట్ట తేలుతూ..
ఆమె వాలగానే నది పండి ఎర్రగా వెళ్తూ ...కదిపి చూసన మత్తుతో ఎంగిలి పునాదిని తవ్వకొని..
కలలో నీరు .. ఉడికిన అన్నం .. బోరు పడ్డ వాడుక .. తరిగిన తల.. నానిన కలల వాసన
వాన మోయలేని కొండలు మెరుపుల్లో చిక్కుకొని.. నిద్ర నటించిన శత్రు కాగడాలు నిండా మరిగి..
పెద్ద మంటల కుదుపు.. ఎర్ర రంగులో పడి ఉబ్బిపోయాక .. చప్పుడు లేని కన్నుని తాగి..

...............

విడిపోయి ఉండిపోవడానికి లేక .. దీపం చక్క దిద్దిన చీకటి మోసుకొంటూ.. దేహం నింపుకొని...
పల్లకీ ఆవిర్లు కక్కుతూ .. వద్దన్నా శరీరంతో సాగిన వెక్కిళ్లు స్పర్ధ తెరలు మండుతున్న చీకటిలో
కనిపించక... వెళ్లిపొమ్మన్న శత్రు పాదాలని అచ్చులు పోసి.. మట్టి నమూనాలుగా గుర్తు పడుతూ..
హెచ్చరికని కప్పి చూసిన కథకి ఊరేగి .. తనతో తెచ్చుకొన్న నడకకి .. మీద కాల్చిన చర్యల...
పట్టు గ్రహణం తీర్చి పెట్టుకొన్న మొక్కులుగా కొండగా చేదు ముఖాల నొప్పికి చీకటిని సర్ది
భూమి చిత్ర దోషపు మందలింపుని కడిగి .. దులుపుకొన్న సమయ సందర్భ చిత్ర వ్యాకులంలో పడి .
మరో నొప్పికి చుట్టిన కాగడాలతో గోడలు కాల్చాక.. వినీ వినిపించని కుదుపు పోసుకున్న ఒరిపిడి నిద్ర
ద్రోహమి పోసుకున్న గతుకుల నిర్యాణ శోధన కప్పుకొని .. చీకటి వలసలో తప్పిపోతూ.. నిందన
అతడే నిద్ర ఝూముకి .. చూపు అప్పగించిన సాధన రుచిని చప్పరించి .. పెద్ద జుత్తు చెట్టుని అడ్డంగా
నరికి.. చీకటి మెడకి వేలాడదీసి...దట్టమైన ఆయుస్సుకి మోసిన కథలని కూరి .. కూర్చి.. కూలబడి
ముడిపడ్డ మత్తు కుండలు నింపుకున్న ఋణం .. అంతటా కమ్మేసిన దుఃఖంలో పడి ముక్కలుగా
ఒకేసారి కుమ్మరించిన రక్త తీరికని సర్ది.. పండిన గ్రహణ నిద్రలో పేటికలని దాటించే నల్ల పొగల నేలపోత

అక్కడకి చేర్చుకొని.. జాగార వాకిలిని నీళ్లలో ముంచి.. తోడుగా వెనకపడ్డ రుచుల నొప్పిని కడిగి..
బొట్టు దిద్ది.. కలలోకి చేసిపెట్టుకొన్న దూరాల మధ్య కూలింది.. దుమార ఇళ్ల పై కప్పులపై దేహాలని పేర్చి
పాటలు వదిలాక...సవ్వడి నెలలతో నడవ లేక .. ఉండిన రుణ పునాదుల్లో దిగబడి...ఊలపడి..
పిసికిన గ్రహణ భయాలతో అడ్డుకొన్న విగ్రహాలు.. దర్పణ తీర్థాలకి పండిన గుట్టు చప్పుడు ముఖాలు ...
చితి కాలుతున్న కళ్ళ నిద్ర ఊపులో కలని కాదని చెప్పుకొని ...ఉండిపోవడం మాటకి తెలియక ..
పొర్లాడుతూ...కథ వినక ముందే .. కొన్ని మాటలు బుట్టలో వేసి.. బూరా అందుకొంటారు
కొంచెం ఋణం పట్టిన దేహం కలిసిన నొప్పిని తొడిగి.. మాటని కాగబెట్టి ఊరుకోలేని నిద్ర తిమ్మిరిని
కట్టుకొని..కదిలి రేగిన రుణ పేటికని చెట్టుకి వేలాడదీసి .. భయాన్ని ఏమరుపాటుగా నదిలోకి జార్చి ..
కొండ ఒడిలో చేరి ఏడుస్తూ... మళ్ళీ ఆ ఇంటి విందుకి పిలుస్తావాని అడుగుతారు
......................

**ఈడ్చిన నెలల రంకె .. ఉండ కట్టిన గొంతు.. చెమట అలమట**

భయం కొంచెంగా నమిలేసిన కథని కలలో ఉంచేసి.. ఇల్లు కనబడకుండా పోయాక.. మాట గుప్పి
చాచి పోయిన మాటలని దాచుకొని.. మరిన్ని చితుల మొత్తంగా ఛిద్రమైన నేను. ఉండని గది...
గదిలో పారబోసుకొన్న పేటికల మధ్య తను కనిపించనే లేదు.. డప్పు చెదిరి పోయింది...
పాటని అడిగింది గాని దిగబడుట లేనప్పుడే ముఖాలు మార్చుకొంటూ పోయిన
మహా నిద్రకి చేర్చుకొన్న గతి మలుపులో ... కాటేసిన మంటలు గర్భంలోకి ప్రవహించి ..
ఆ కొండా మీద పడడానికి వస్తున్నప్పుడు.. నది పైకి ఎగిరి.. వానగా కురిసి.. కొండా కరిగి..
మట్టిలో మోసుకు పోయిన భయాల కైపుని లాగి ...ఉండ కట్టిన గొంతు.. పొరపాటు ఎలానూ ఈ గదిని
సర్దనివ్వదు.. ఎనిమిది దిక్కుల కథని చెల్లాచెదురు చేసిన నిద్ర కథకి రంగుగా మార్చి..
కంటి పూసలని గుచ్చినా దుఃఖపు దండలో నిద్ర సగం కరిగిన కలని పట్టుకొని.. తనక్కడే ఉంది.
పాద స్మశానానికి వెళ్ళాలిగా అని .. తొందరపెడుతూ.. కుండలని తట్టి చూసి.. పెదవి విరిచి...
గర్భపు ఎంపిక ఇంకా పూర్తవలేదని శూన్యం పెద్ద గొంతుతో విరుచుపడ్డప్పుడు .. వించర్య

మరొక మహా నడకలో దేహ ధూళి మోసిన స్నాన శిఖరం.. ఆడలేక ఊర్పుడులు

..............................

పారబోసుకొన్న నిద్ర గదుల కన్ను.. నొప్పి తీసిన కలకి చేర్చిన చెమట అలమటని శరీరం పండిస్తూ..
కదిలే నిద్ర దర్శనాల ముట్టడికి మోసి తెచ్చుకొన్న కాసింత నీరులా నది .. గర్భ నిషావి...
పొడిగా కేకలు పెడుతూ.. ఉన్న పళంగా చేసుకోని ఒప్పంద రంధిని రద్దు చేసి.. మరో దేహం కట్టుకొని
మాయమై.. అయోమయ నిడివిని సాగదీసిన కథకి కప్పుకున్న నిద్ర రీతులని కప్పెట్టి.. శేష గుణీత..
దుఃఖపు మంత్రం స్థావరంలో పడి తప్పుకు పోతున్న .. మతి తప్పిన గోడలు ఎదురు తగిలి ఏడుస్తూ
పైన పర్చుకొన్న ఆవిరి కొండపై చెట్లు మొలుస్తూ.. చీకటి గుండ్రంగా తిరిగి.. తిరగబడి ..
మళ్ళీ కొన్ని కూపాల గట్టుని చెదరగొట్టిన చూపుకి పేర్చిన కథ... నిరా రేణువుల కప్పుని కూల్చి
ఎక్కడా తిరిగి అడగని దోషపు మండలంలో పిసికేసిన నిద్ర తుది దగ్గుని సర్దుకొని..
దుఃఖం రెండో పంపకపు కదలికనే చేర్చి కప్పిన చూపుని పట్టుకొని.. అక్కడ సర్దిన కాస్త బెంగకి .
. నీరుని లాగేసి కంగారుగా . తలని రెండో చెవిలోకి లాగి. ఇది ఆ ఇల్లేకదా ? అని అడిగినప్పుడు ..
మరో మాటకి దూరం జరిగిన నెట్టుడు గొంతుతో నిండిపోయిన మంచు గుట్టల కిందనే
కొంచెం కాపుగాసిన నిద్ర చెదిరిన కలకి .. తుది గడపని పండించి.. చితికి దగ్గరగానే నది తీసుకొచ్చిన
ఇంటిని చూసుకొని.. తనలో తను మెలికలు పడి .. ఓ కొట్లాటలో నిజం తెల్సిన శత్రువు దొరికాక...
నిండిన నెలల కలల కొలతని విశ్వంలోకి విసిరి .. నది వంతెనతో నల్ల దుఃఖంతో పైకి ఎక్కుతూ..
మన మాయ గడువు కాల్చిన అడుగుని సర్ది దిద్దక ముందే ఎవరో ఎత్తుకెళ్ళి పోయారని ఏడుస్తూ...

.........................

దీప నెప్పులని కట్టి చెప్పుకొని.. జోడించిన కలతకి .. ఇంటి బోర్డుని హత్తుకొన్న నిషాయ గతి మొక్కుని తీర్చి..
ఝాము మోసుకొని తెచ్చిన కలలో పట్టు తప్పాక ఈడ్చిన నెలల రంకె ... పెదాల్లోంచి జారే శిలలు
అక్కడే ఉంది.. జోరు నింపిన కంటి కుండని నింపుకొని.. ఆర్ద్ర స్థితి సంప్రాప్తనలో.. నిద్ర దంపుడు
ఇంకో నిద్ర పేజీని పోసుకున్న రంగుల శ్వాస వెలిసిపోయిన దుఃఖ పునాదులపై తేమ మాయల సవ్విరి..
కిందనే గొడుగు పట్టిన చీకటి తెర్చుకొన్న కొండల దిష్టిని తీసి .. రెండో మెడకి సమాధానమిచ్చి..
చావు మోసిన ఆరో భూతపు సవ్వడిలో కాల్చుకున్న శరీర నిమ్నతల గుట్టు.. పాతకాల మెట్టు
మహాపరాధనకి తెచ్చిపెట్టుకున్న కదలికల్ని ముట్టుకొంటూ.. నిషిద్ధ గొంతులు పూనికని కడిగి ..
పట్టేసిన గొంతు సూత్రాల కంటిని తీర్చుకొని .. శాపిత దృష్టి పోలికలని సరి చేసుకోలేని .
. ఆపద కళ్ళని పట్టుకొని నెలలని కనిపెట్టి.. అదే వెదకడం.. ఇది అది మాత్రమేనని ఒప్పుకోవడం..
మరో నెలకి కూడా దొరకని దూరంలో కడిగిన వాన కట్టుని సరిచేసి కలలోకి వెళ్లడం..
ఉండిపోవడం గురించిన మాటలు అడుగంటిన భయం.. తేరుకోలేని నిర్జన పూతలు...
ఆయుజ్య నిద్ర కరుకుల కథని పంచిన చీకటికి రెండో మరక తుడిచిన స్మశానంలో

తన మాటల రంగుని తుడిచి పోసిన కళ్ళలో పడి ,. వీధుల్లోకి నిలబడి .. కథకి చెప్పిన మాటలని కంటూ . నిద్ర ముఖాలు జారిన మత్తుకి తెర్చుకొన్న విపరీత గుడిని మొండిగా తీర్చుకొన్న ... నిలవెల గుహలని దాటుకొని.. వర్ష దీపం సరిచెయ్యని మాటలకి తీర్చుకొన్నఆపనిద్ర కూర్పుల కొట్టివేత కథల పునాదిని చేర్చిన మాటలు. ఇక మరోసారి ఉండవని కలలో పాడుకొంటారు...

........................

## కాల్చిన భోగ ముడులు.. పేర్చిన బరువు కెరటాలు.. నింపిన గట్లు

నిర్గుణ తాకిడి చేసుకొన్నా ఒప్పంద నిద్రలో పడి మునకలైన...నిజగతి చిందర వందరలు దుఃఖ నిరూప మంద్రతని తాగిన గతి చిత్ర కదలికనే కాగబెట్టి .. భయం ఊడ్చుకొని... అద్దిన నిద్ర జ్వరపు కూల్చివేతలని దాటుకొని.. నిద్రని జరుపుకొంటూ పోయినపుడు పగిలిన గాలి దిక్కులు పట్టుకొని.. రాలిపోయిన వాన గోళంలో .. పునాదులని జోడించుకొంటూ .. నేర్చిన కూర్పు నిరూప ధ్వని కాల్చివేతకి .. స్మశాన మితిని సరిచేసిన కౌగిలి .. కలలో పాకిన పాముల ఆచూకీ నీటి పుట్టటలు ఈదుకొంటూ .. భయం కట్టిన ఆయుస్సు బయట కార్చిన నిందలు...విసిగిన శ్వాస జీర రెండో దూరంలో మార్చుకున్న ముఖాల మధ్య చిక్కులు పడ్డ నిద్ర వాకిలిని తుడుచుకొని.. నదికి వెన్నుని సర్ది .. మహా స్వజీర పట్టు విడుపులని వాల్చి పెట్టుకొన్న చీకటి కొండలో .. వాన కుండలు నిండిన కథకి సగంలో మోసుకొన్న నిద్ర దిక్కుని పట్టుకొని చెలగాటమాడి.. తేరుకోలే...ని కంటి రథం దిగబడ్డ కుదుపుతో .. నిరూడీ కలుపుకున్న పాటలని చేర్చి పెట్టిన కథగా ఉన్నాయని కోప్పడి.. మసక వడపోసిన దుఃఖపు రెండో విడిదిలో కూలబడి.. మేకప్ చేసుకొని...

ఇలాగే రాత్రంతా నది ఏడిస్తే.. అంతా ఆవిరైపోయి .. టచ్ అప్ చేసిన పెదాలు గుచ్చుకొంటూ...
వాన వంతెనలు ఖాళీ చేసుకొన్నా పెద్ద శరీరపు చితి .. ఎన్ని ఏళ్ళైనా కాలుతూ.. నీరిల్లుతూ...
కాల్చిన భోగ ముడులుదుమారపు పొగల్లో చిక్కుకొన్న ఇల్లు...మరి వినిపించని వెనక తలుపు

.........................

అనుకోకుండా దొరికిన స్మశానం.. అంతా బాగా జరగలేదని ఏడ్చి.. ముఖం తీర్చుకొన్న ..
మరో చిక్కని చీకటిలో ఊపిరి అజాలు దొరకక .. కట్టి తెచ్చుకొన్న విసరపు బొమ్మల పట్టుని దులిపి..
కొన్ని మాటలు.. కుండలు..గజ్జెల మాల.. నెలల స్నానపు నీళ్ల పాదు.. ఉరవడి చొచ్చుకొని..
గుక్క పెట్టిన చీకటిలో ఝూము పోసుకున్న కూల్చివేతలు.. పేర్చిన బరువు కెరటాలు ...
అయోమయ దేహ తీరులతో.. గుట్టు చప్పుడు కాని నిద్ర వెగటు నవ్వులు...నేలబారు మంటలు
కరిగిన రెండో గోడ చివర మోసుకొన్న కబురు... పొగ ఊదిన కొండలు ఏడుస్తూ.. నిలకడ వాలి..
నది చేసుకొన్నా ఆవిరి ఒప్పందం భయంలో చేరి కూలిపోతూ .. చిత్ర పుట్టుకని చిలికి ...
మాట వినని దుఃఖం తెచ్చుకొన్న ఖాళీల మధ్య .. అదే శరీరం .. వడికిన చీకటి గుయ్యారపు నీటి కూపం
మారు వడ్డించని కలతో కలిసి కూలిపోయిన పెద్ద గొడుగుల భయం పోసుకున్న శబ్ద మాత్రికల పోటు
చప్పుడుని ఉడకబెట్టి .. కథలో లాగి పడేసిన నడకని దాచుకొని .. నిద్ర జాతరలు మోసిన రథం
ఇంకో మాట వినని కథతో కలని తాగి మసకబారిన మాటలే .. రెండోసారి వెనక పడి...
అక్కడే చెదిరిన కథలకి .. తాడు కట్టి లాక్కొన్న గుప్పెడు దేహ ద్రవాల కలయికనే పట్టి తెచ్చుకొంటూ..
తేల్చుకోలేని నిపేక్ష భుజాల బరువుని తోడు తెచ్చుకొన్న కంటి పోటు.. సర్దుకులాడి....

.............................

ప్రపార్థ లయం మోసి తెచ్చుకొన్న పెద్ద అండల తూగుని తోడు తెచ్చుకొని.. కక్షగడుతూ
నిలాస గరుకుని రుద్ది.. మసి పూసిన గోడలని కూలగొట్టి.. తెచ్చి పెట్టుకొన్న సగం నిరాకరణ
మూర్తులని పట్టుకొని .. అక్కడే ఉండిపోయిన కథా నిద్రల మధ్య తిరుగాడే నిద్ర దర్శన నమూనాలని
దాటుకొని.. ఇంకిపోయిన నిద్రజడలని దువ్వుకొని.. ఇంకేం తెలియదా అదే నువ్వనే మాటని పట్టుకొని
తడి ముఖాలని నింపుకున్న మాటలకి దూరం జరిగి.. తచ్చాడుతున్న ముఖాలన్ని పట్టి లాగి...
ఎంపికలేని నిద్ర దూరాల్లో పడి .. పోలిక కట్టుకొన్న ఇంటి మూలల్లో పాతుకొన్న చీకటిని కడిగి
పలుకు దూరంలో మంచు పోసుకున్న నిద్రలకి స్మశానం మాట తీసుకొని కరుగుతూ.. భయ సావెడ
నిద్ర మెట్లని కాల్చి పెట్టుకొన్న మహా దోష నిరూపంలో కూలిన గట్టుని . పగగా లాగి....
సమయంలో పంపిన నిద్ర రాశుల బరువుని కత్తిరించి .. పరాపిత గర్భ నీరుకి మోసిన కుండలు
సడబాటు లేని ముగింపు మునకని చేరదీసి కౌగిలికి .. ఏడు గడపల కూల్చివేతని అప్పగించి..
అవతలకి దాటడానికి ముందే చీకటికి దొరికి పోయిందని చెప్పుకొని మరి ఏదీ వినదు....
తేరుకోలేని నింపాది ముఖాలకి వరం పెట్టిన చీకటి రంగుల కీడు గడ్డకట్టి.. భయం ఊగుతూ.

స్వార్థతకి వెన్నుని ఇచ్చిన కొన్ని కాళ్ళ జతల మధ్య .. గడ్డ కట్టిన నడకతో తిరిగే కొండ..

సంపెంగ పరిమళ శ్వాసని పీల్చిన మట్టి పుట్టల్లో .. నిర్గ చీకటి వెసులుబాటుని మెదిపి .. సాగిల్లి

రాత్రి.. కొన్ని మందలింపులు .. మాట తీసుకొన్న కంగారులో పడి.. కదలిక లేని నదిని ..

గాజులతో నింపి ..చేతుల మధ్య కెరటాలని తిప్పుకొంటూ.. మాట నేర్పి .. కాళ్ళని ఒడిసిపట్టి...

సమయం స్మశానంలో గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతూ.. వెనక్కి వెళ్లిపోయింది ..

........................

## హోరు పట్టిన కాల్పుల పొగరు... శ్వాస నివ్వెర .. లోపల పొగ

చితి కాలడం మొదలైందిగా? అని.. ఆమె వెర్రి నవ్వు నవ్వుతుంది. గస పోసిన శ్వాసతో...

దుఃఖం వేలాడుతున్న ఆ రాత్రి ఆ పొడుగు రైలులో.. వంతెన లేని లోయని దాటుతూ..

అరిచిన నది రైలుని పట్టుకొని.. ఆ కొత్త పాటని అడుగుతుంది.. కాపలా లేని కథ

హోరు పట్టిన కాల్పుల పొగరు.. ఇది కాదని మార్చి సర్దుకొనేలోపు .. అలవాటు పడక

వలవేసి కలని కాదని మీదకి దూకుతూ.. సాధ్య దీపపు పట్టుని కలబెట్టి .. రుణ భావిలోని పోలికలు

విసిరేసిన శరీరాలు.. ముక్కలైన బోగీలు.. స్మశానమంతా నిండిన సందడి.. కథలో పడి

అప్పుడే భయం సన్నగా మొదలై.. సమయ జీరాహణ లోకి చొచ్చుకొని.. కలబడి

దుఃఖపు విఫల నిద్రల కథగా ... మొండి గతుల ఇంటిలో .. నిశ్చలించిన కంటిని తాగి తూలిపోతూ

. చావు కూడు మండుతున్న చేతుల్లోంచి ఏడూ రంగులు వదిలిన పెద్ద చీకటి చనువు కలని తిప్పుకొని ..

తప్పిపోయిన నిరాపాయదకి మోసిన రైలు కంటిలో ... కిటికీలని గాలి అలలకి కట్టి .. పాటలు పొంగిపోతూ

ఇంకా చావు మగత ఆరిపోలేదని ..కుదరని ఒప్పంద చనువుకి లేవదీసుకొన్న శరీర కుట్ర కరిగి..

నిద్ర అనుపాత ఒరవిడికి లేచిన దుప్పటి కింద వేలు నలిగిన కేకని వదిలి ... నిద్రని కార్చిన నిషావి..
నీటిలో తడుపుకొన్న చలి మంటపాలు చేసుకొన్న ఒడంబడిక చనువుని కాదని వాళ్ళు కోప్పడతారు .

...........................

చెప్పి పోయిన వికార గదిలో సైరన్ వింటూ.. అన్ని సర్దిపుచ్చుకొన్న నిద్ర పురాల ఊతాన్ని తెచ్చుకొని ..
చీకటిని పంచుకొంటూ.. సాధిత భూమి .. రొమ్ము చుట్లని కరిగించి.. మహా దోషపు కథకి ..
లేని ముఖాన్ని జత చేసి కదిలే నిద్ర గుర్రుని కుదిపి.. పగిలిన దుఃఖ మందలింపుని కట్టుకొంటూ..
రుణపడ్డా గోడలని దులిపిన నిద్ర గోతుల్లో పిండేసిన కన్నుని వేడికి ఉడకబెట్టి..
మారిన ఇంటి సూత్రంతో .. నేరుగా మొదలైన యుద్ధం.. మాట మాత్రంగా తూలి ఎగురుతున్న దేహాల గుట్ట
బ్యాంలోకి చేరి అడుగంటి పోతూ.. విరుద్ధ నిడివిని కట్టుకొన్న దారి గ్రహణపు నిందని కరిగించి ..
మాట మార్చిన కల దగ్గరయ్యాక ఊరుకోలేక మార్చిసిన ఊరుని దాటుకొని.. పొగ భారాలు
మహా ధూప చరణం తో ఎత్తిన గొంతుని ఖండన లేక స్మశానంలో ఏళ్లగా ఆగిపోతూ.. విపర్యాలు
హద్దు పరాయి కూల్చివేతని కరిగించి .. వాన నిండాలని కలిపినా ఊపుడు గ్రహణాలుగా
మారి వెర్రిగా చూస్తూ .. నిద్ర కలబెట్టిన కంగారులో విరిగిన కదలికతో రుణపడి .. వెక్కిళ్లు పడి
విప్పుకొన్న భయం పేటికలని కాదని .. గుట్టు చప్పుడు కానీ నిద్ర దోషం చేర్చుకొన్న
పక్కకి తిరిగి కట్టుకొన్న చీరని వదులు చేసి .. ఆ నల్ల గోడల్లో కలిసిపోయి.. భయం ఊపుతో సడిని కడిగి
చీకటి నడకని జోడించి పెట్టుకొన్న వణుకుని బుట్టలో దాచి.. రంగు ఋణం అరగదీసి...
మరో ఋణం మోసుకొన్న భిన్న ముఖాల నల్లని కలని దాచుకొని.. పోతపోసుకొంటూ....

..........................

అరుస్తున్నారు.. చిందిన తాళాలతో చీకటి నాకేసిన భయం తిరగబెట్టిన కదలిక పక్కగా .. బెంగపడి..
కాళ్ళని దాటుకొని.. కంటికి దొరికి .. నిద్ర దర్శన గతిలో కూరుకుపోయిన విరుపుని పట్టుకొని .
లోపల పొగతో మండే చితి శరీరాలు.. దేహ నిగ్రహ పొందుని కప్పుకొని.. ధ్వని పూనకాల ఎద్దడి రంగుల గుట్ట
విదిలించిన కంటిలో దోషిత అనుశాసిత చూపుని తిరగబెట్టి కథ చెప్పుకొని.. మాట తీసుకొన్న నీటి గదిలో ..
వర్ణ సమలతని కడిగిన హద్దులే వెంట ఊగిసలాడి కునుకుతూ .. ఇంటిని మళ్ళీ మళ్ళీ చూసుకొని..
అర్థం లేని మాటలతో సైగలు చేస్తూ .. భయం కట్టిన నిద్ర దోషాల తోరణ మూర్తుల కథని కౌగలించుకొని..
హెచ్చరిక లేని అపవాదు నిద్రలో పడి మరో చోటు లేక ...దొరికిపోయిన గాలి తీర్మానాలని తరిగి...
నువ్వు అక్కడ లేవుగా? అని .. నేను.. లోయలో కూలడం చూశానని తను తగవులుపడుతూ .. పులకడ
విసిరేసిన దుఃఖపు పోలికలని కడిగిన వాన కుండల్లో గడ్డ కట్టిన కంగారుని జోడించి చెప్పుకొన్న
నడకకి పోల్చి చెప్పుకొనే కేలండర్ లేక తను దూరం జరిగి.. ఇదే నా సమయమని .. చోటుకి చెప్పుకొంటూ
అక్కడా ఇక్కడా చెప్పుకొని తిరుగుతూ.. చితి శుభ్రం చేసిన చేతులని తీసుకొని కళ్ళకి అడ్డుకొంటూ..
నియామ నిరాకరణతో వెదికిన నిద్ర ఊపుల కథకి మోసుకొన్న కలనీ పట్టుగా దూరం చేసి..

నిడివి లేని కాకపోతలతో వేలాడదీసి.. కలలో కరిగిన బావిలోంచి మొదలై ఆక్రమిస్తూ ఊరు మొత్తాన్ని తాగేయడం ఒప్పుకోలేక ... నేను ఒప్పుకోలేను అంది.. తడబాటుని కనిపెట్టినా వినిపించుకోక... మరో పక్క చితి సిద్ధం చేసుకొన్నా రథం .. స్మశానం ముందు దిగబడ్డ . .ఎర్ర బొగ్గుల కుండ ఊదుకొంటూ లాక్కొని పోయేందుకు ఎవరూ లేరని గుక్క పెడుతూ... .మరలా చెప్పుకొన్న ఊరి చివరి కథగా ఎదురై హద్దుని నిలదీసిన కథతో ఊరుకోలేని మాటలని పొంది.. కథలోకి కూరుకు పోతూ పేటికలు అటు పక్క వంతెన కింద తీర్థం మొదలైందా ? అని అడుగుతుంది.. చాల నెమ్మదిగా గాలిని తోడుకొంటూ.. ఒప్పుకోవడానికి నేనెవరిని ? అడిగిన తను ఎక్కడ మిగిలింది?

.............................

## కీడు మోసిన పల్లకీ .. గోకిన కొండలు. అక్కడ చెదర లేదు.

మొదలైనప్పటి చీకటి రుజువుని కప్పుకొని .. నిద్ర దొంతర్ల మధ్య కూలిపోయిన కలకి .. నిడివడి పట్టుతప్పిన చూపుని సాగదీసి.. కొంచెం నిద్ర రుచి తాగిన చితిలో ఇరుక్కుపోయి.. నిద్ర చెమ్మ చలన ముంపులో పడి కొట్టుకుపోతున్న కదలికనే దాటించుకొంటూ.. అయో నిర్ధాకిని పీడనకు దొరికిన అనుమానిత ముఖాలని చూపులకి పంచి.. విషుప్త దేహ ద్రవాల గ్లాసుని తాగి కీడు మోసిన పల్లకీ .. ధ్వని చెరువుని జోడించి చేసుకొన్నా నటనలని వద్దనుకుని.. నిండిపోయిన చీకటి కాట్లు...దుప్పటి గుండాల వెనక కదులుతున్న కాళ్ళు పెదాలని నలుపుతూ.... దుఃఖ చింతన కప్పుకున్న మాటలని దులిపి . పెద్ద పల్లకీ చేయాలని మింగేసిన నడక ఆ మూలలో సర్దుకొంటూ...చేర్చిన చితి లెక్కింపుని పట్టుకొని స్మశానం అక్కడే గొంతు సరిచేసుకొని ఏడుస్తుంది.. . పోసుకున్న నడకల నిడివి కాలిన చితి మధ్యంలో పది.. నదిని తాగుతూ... ఆరాయ మిళితం.. ఆరబెట్టినా కంటి రాతని తట్టుకొని .. ఒరిగిన ఊరిలో పొడవైన స్తంభాలని సాగనంపిన దృశ్య చెమర్పుకి పట్టు తప్పిన పాటని జత చేసి.. పెద్ద చప్పుడుతో పీల్చుకొంటూ..

సమయ నిద్ర గోకిన చీకటి మృత్యు దేహంలో పాకుడు పెట్టిన కునుకుని కావాలనుకొని..
ఇంకిపోయిన కథకి ఆ దూరంలో ఉండిపోయిన నిద్ర చూపుల కారణ మలుపుని దాటుకొంటూ..
వాలిపోయిన శరీర శ్వాసకి మోసి తెచ్చుకొన్న గంటలని పట్టుకొని.. కలత పాటుల అలవాల గతి
నల్లని కొండల్లో పెనవేసుకున్న దుఃఖ నిద్రలని చూపుకి పోసుకొంటూ.. విరగ్గ నిద్ర ఊడలు
రుణ తీవ్ర గదుల్లో కూలడిన మందలింపులని ఖాళీ చేసి.. ఊరుని కొండ వానలో కరిగించి ...
మళ్ళీ తాను దొరకదని తెల్సినా.. వదిలేయక ఉండలేని నిద్ర తాపకంలో ఊరేగి... చల్ల ముంతలు
మోసుకొన్న స్మశాన ఋణం బరువెక్కి చీకటి నిందలోకి కూలిన దర్శన ముఖాల నిక్కరింపు..

...............................

లోయ ముందు రైలుని చూడగానే పెద్ద చేతులతో అల్లుకున్న నిద్ర కదలికల మత్తుని కూరుకొని..
నీటి గొంతుతో కాల్చుకున్న పునాదులని దాటుకొంటూ.. రెండో కొండలో దాడిచేసిన సూచీలు
రుణ పడ్డ వికార దర్శన ముంపులో తిరిగే చీకటి అవస్థకి .. నిలువు గోడని పటం కట్టి ఊరేగిస్తూ
తెచ్చిపెట్టుకున్న పునాదులని వద్దని గోకిన కొండలు ... అలాత చెమటలు కంటి సొరంగంలో
వెళ్లిపోవడానికి .. ఉన్నామని అనుకోవడానికి .. చేర్చి పెట్టుకొన్న కంటి శోధనలు కూర్పుని
కట్టుకొన్న నిద్ర ధూపాల గతికి సరిపెట్టుకొని.. మరిన్ని మాటలని కుదిపి .. కోప తీరికలు
గొంతులో పొంగిన కలకి .. నిప్పు కుండని కట్టి . గట్టు బయట మోసగించిన కథని పట్టుకొని దాటమని
. భయం రెండో అనుసరణగా ఉంచేసి స్మశానంలో పడి పాడుకొంటూ.. నిద్రసారం మరీ అరగదీసాక
వీరభూమి తాహతుకి మించిన కథకి ఇటు పక్క నిండుకొన్న రసాయన మాదకతకి నొవ్విడి
నిండి ఉండిపోయిన రంగుల గుట్టుని విప్పుకొని .. రక్షా నిషేధిని కప్పుకున్న శ్వాసల కట్టుడు రాకలు
తెల్లబోయిన మాటల మధ్య ఊగిసలాడే నిద్ర దేహపు ఒరుపుని ఇంకా రుద్ది ఆర్చుకొంటూ..
తేలిక కానీయని నిద్ర తోరణ నొప్పిని వెచ్చజేసి.. నిద్ర తప్పించుకొని ఊరు గుప్పుమంది
కప్పుకున్న నిద్ర దేవరింతల కుదుపు మొత్తమూ పొంగి.. ద్రవ నిరాగిణి కూల్చిన పెద్ద గదుల నీటి ఇల్లు
కాళ్ళ దగ్గర దిమ్మరబోసుకొన్న పోలవరపు ముఖాలన్ని పోతపోసుకొన్న చీకటి పిడుగుల వీధి..

.............................

కాసింత పట్టు వదిలిన చీకటితో అడుగులు పడినా అక్కడ చెదర లేదు... మాట కుదిరిన జుత్తు పోతలు
మాట తీసుకొన్న నిద్ర దీపాల మధ్య కలిసిన శరీర తూనికలని కాదని.. సముదాయ నివ్వెరల ధూళి
గడిచిన దర్శన కలతలకి తాడు కట్టి ఊపిన కలతలని జోడిస్తూ .. పాటకి కుదిరిన మంచు మోడుల చితి
తేరుకోలేని గడువుకు చేసిన ఒప్పంద కూర్పులని వద్దని.. చెలగాటపు నిందలని దగ్గర చేసుకొని..
అలవాటుగా ఉండిపోయిన నిద్ర నల్లని శిలలని దులిపిన నదిలో .. పారబోసుకొన్న కలతలని ..
కట్టుకొన్న నిద్ర నదుల నిడివిని సాగదీసి.. కన్నుకి పట్టిన రుణాల కవ్వింపుని ఏమార్చి..
ఏదీ అలానే కదలక ఉండిపోవడంతో ఊరు .. గడ్డ కట్టిన శ్వాసల మధ్య . ఊరికినే ఎగిరి..

ఓ రాతి కొండలా కొట్టుకొని.. కొట్టుకొని.. పేలిపోతుందని.. తలపోసుకొన్న నిద్ర గ్రహణాలు కుట్రని కప్పుకొని

పాటని వెదుకుతూ హద్దుల్ని వద్దనుకుని.. ఇంటి నీరుకి మొలచిన కంటిలో ఆ కథని మొదటగా చూసి

ఇగిరి పోయిన చలన చీకటి ఋణం కరువై.... మూట గట్టిన పునాదుల మధ్య చితి పొగ చెలరేగి....

. దుఃఖంలో పిసికిన నిద్ర ధూపాల బిళం లో కేకని దాచుకొన్నామని..

కరిగిన నిశ్వాస గురుత్వ తమక మూర్తులని ఏకం చేసిన దిగులుతో పండుతూ.. కనబడరు

...........................

## సమ ధీస్మాన .. నెగడు ఊపు .. లాగిన నిర్లక్ష్య అద్దాల పటం

ఊగిసలాడిన నిద్ర భయం ఊరేగే కంటిని తవ్వుకొని.. నిశిత కక్ష్యల్లో పెనవేసుకున్న రుద్దేసుకొన్న

నటనలని...ఆధాన చప్పరింతలు నోటికి చేర్చి...అర్ధ దేహపు నిద్ర సగంలో పడి లేవలేని కలతో కలిసి

పాకుతూ....అపార్థ ధ్వనికి చేర్చి పెట్టిన కాటుక స్థలంలో చల్లారిన వేడుక...ఇంట్లోకి రాలి...

శుభ్ర కెరటాల మధ్య కుదిరిన ఒప్పంద కునుకుని దాటుకొని.. మళ్ళీ శరీరంగా చీకటి మాయతో

నింపుకొని...సరికాని నిద్ర భూతమై .. భయం పట్టుకొని ఏడుస్తూ.. నలత రంగుల పూడిక

ఇంకిపోయిన కథల జోరుని సరిచేసి కట్టుకొన్న నిద్ర తీరికల కలతని కట్టుకొన్నగోడల మంట

నిర్భయం మూర్తుల కట్టు కథని తీర్చి.. మరిన్ని శ్వాస గ్రహణాలు దిద్దుబాటుని జోడించిన ...

సమ ధీస్మాన .. కదిలే చూపుకి .. కదలని చీకటిలో పిండుకొని .. నిలబడిన శ్వాస గొట్టంలోకి దిగే భయం

నేర్చుకొన్న పగటి దోషపు కంటి నీరుని.. చేర్చి.... మహా గ్రహణ నిద్ర రేవుల్లో కలబడి నిండుతూ

నిల్చొని నిలవక ఉండిపోయిన గుట్టుని విప్పిన కలతలని ఇంకా విడిపోనీయక గంటలే కప్పుకొని..

దాటుకొని.. ఊరడిలేని కథకి.. రెండో ముఖం ఇచ్చిన కునుకుకి మార్చి పెట్టుకొన్న ఆలంగమ..

ఒప్పంద సందర్భాలు మోసుకొన్న కటిక పగటిని .. నిండు చీకటి అడుగులోని బురద
చూపుని పాడుబెట్టిన ఇంటిలో కట్టుకొన్న విషారపు మగతలని . సరిపోని. ఒంటి నిండా కట్టుకొని
తోడు దొరికిన శరీర చుట్టు కొలతలని నెట్టుకొంటూ.. పెదాల నిడివిని తెరిచి చొచ్చుకొని..
అంపక మలుపుల్లో కాల్చిన గోడలని .. నది పెట్టుకొన్న బొమ్మలని కూల్చి.. మూర్ఛన మతిలో పడి
కట్టుకొంటూ ....చెల్లాచెదురు నిట్టూర్పుల గడియని బిగించి...తలుపులకి వేలాడుతూ
హద్దుకి చెదిరిన నటనలని వదిలేసి.. కలలో లోపలి ఇంటిని కలిపి పాతుకొన్న ఊరు..

.............................

ఊట పోసుకున్న కొండలని కట్టుకొంటూ.. ధ్వని మధింపుని పోసుకున్న చీకటిని తట్టిలేపుకొని..
ఒదిగిన కట్టుడు రాతని ఒద్దిగించి .. పారబోసి కసి రాత్రంలో ఊసులు పెట్టుకొన్న
కంటి శూలపు పదునుని రుద్దుకొంటూ.. రుణ పార్శ్యం తప్పించిన హద్దుల ఆరబెట్టుకొని .
కూలి పోయిన నటనల సూచనని కాదని .. ఘర్ష రుతు మారకంలో ఊగిన చీకటిని అలికి....
జోడింపులేని దుఃఖం కూర్చిన కాంతిలో దోష రహిత కదలికని సరిచేసి కనిపిస్తూ
నెగడు ఊపులో సగం భయమూ.. సగం నిద్ర తీరుని కట్టిన మాటలు.. చేసిన కలలు
మిగిలి పోసుకున్న నిద్ర కథల కొట్టుడు రాతకి మిగిలిన చీకటి తీరుని చెక్కి ... నలుగు పెట్టి
మళ్ళీ కుదిరిన పుట్టుకుల గడువుకి .. ముఖాలు పాతుకు పోయిన నాచు కొండల్లో . చిక్కుకొని
ఇంకా కాళ్ళని నమ్ముకొన్న స్మశానం పండుతూ కాలిన.... నీరు ఊరిన గుట్టు బయట కథలని
కూల్చిన విందుకి చేర్చిన కొన్ని తీరికలని గుద్దుకొంటూ.. మళ్ళీ పెట్టిన కేకలని దాటుకొని...
కలవర్ద నిండు రాళ్ళ కట్టడికి మోసి తెచ్చుకొన్న నడక.. కూరడి పోయిన శాసన మట్టి దిబ్బలు..
శ్వాస గుండ్రల్లో కన్ను పెట్టుకొన్న...చెట్ల కింద మట్టి ముంతల వాన గుబులుని నేసుకొంటూ...

.........................

శ్లేష మంగళ ధూపం మోసి తెచ్చుకొన్న నటనలని కుదిపి .. ఆగమని వెళ్ళిపోతూ ...
మాటకి రెండో ఋణం కట్టుకొన్న అవధిని దాటించి.. ఇనుప నుదురులలో మోసుకు తెచ్చిన చెమట
కుదిపేసిన కంటి చూపులో పడి పోలిక లేని విపరీత గారడీ ని తట్టుకొని.. మళ్ళీ వినక
కూలిన రైలు ముక్కలని జోడించుకొంటూ.. లోయ పెట్టిన అరుపులో కూరుకు పోయిన భయం ..
కన్నుకి పట్టిన నిశ్చింత కదలికనే హద్దుల వెంట కూల్చుతూ.. నడకని అన్ని మాటలతో పట్టుకొని
తేలికగా ఉండిపోయిన.....మాట చల్లారిన .... కౌగిలి రుణ తీరంలో లాగిన నిర్లక్ష్య అద్దాల పటం...
పెర్రేగి పోయిన చదును నిద్రల తీరిక లేని చీకటి అలవాలపు ముంపులని కరకు మాటలని ..
చేర్చి పెట్టుకొన్న రంగులని .. అద్దకపు మరుపుని నెట్టుకొని.. చెంపలని నిద్ర రంగుతో పులుముకొని
అణిచివేసిన కళ్ళకి చూపులని దిగబెట్టి ... కల్లలాడుతున్న నిద్ర వేడుకల నిప్పుని బలంగా ఊదుతూ
నటనలని వేసి తెచ్చుకొన్న ... మరుపు దుస్తుల్నికట్టి వదలని నిందలని దాటుకొంటూ...

కథలతో ముహూర్త గోడలని చించుకొన్న ... నిలబెట్టుకున్న కాళ్ళని ... దగా పడ్డ ఊరుని కొరికి...
నదికి పెట్టుకొన్న చేదు ముంపులతో.. మాటకి .. మన్నన తెలిసిన దుఃఖ నిమ్న మాయల తోపుడులో
నిలువెతలకి పట్టుకొన్న నూనె మడుగుల మంటల్లో చిక్కుకొన్న చీకటికి మోసి తెచ్చిన కథలు..
ఉండడానికి .. లేకపోవడానికి మధ్య ఆగి .. ఇక కనిపించవు...
......................

## అమాంత గేలం.. మూత పెట్టిన కంటి కబురు..మోస తీరులు

చేదు గండాలు .. చెమర్చిన పగటి భుజాలని నెట్టుకొని.. సపర్య నెట్టుడుని దాటుకొని..
సమాధి మాయలని అప్పగించిన చీకటిలో పేరుకు పోయిన దొంతర్లని శ్వాస కథలకి కట్టి ..
పేరుకు పోయిన నిద్ర మోడులని దించిన నల్లని గోడలని పులుముకొంటూ.. నిక్షరి
తేలిక కాని చీకటి విసిరిన నటనలని విడిచిపెట్టి . తనలో తను మోసపోయిన చీకటితో.
నేసుకొన్న కొండల మధ్య అమాంత  గేలం పట్టి చిక్కుకొన్న చీకటి .. రొమ్ము నడకతో పండి
తరిమిన కథలని ఒప్పంద కుదుపులకి .. నిలువు రాత్రుల గుట్టుకి తెరిచిన చూపుకి .. విలబడి
పడదోసిన తలుపులని తడుతూ.. కోపగించని నల్లని భుజాలతో. తలపోటు నిద్రల గదిలో తిరిగి...
. గదికి తీర్చిన టీ చుక్కలని కలుపుకొంటూ.. సాధిత కంటి రుణాలని అద్దుకొంటూ..
పెనవేసిన రుణ చప్పుడుకి దండించిన కథలని.. అప్పగించిన నెలల మాటున కందిన భయాన్ని
రంగులని అద్దిన నిశేష భూమికి చెమర్చిన కంటి నెలలని .. పాడుబడిన భావిని...
దింపి చేరదీసుకొన్న మాటల వరుస.. చేదతో తోడిన నిద్ర రాట్నాల కల మగత

ప్రమోహ దీపాలని కట్టుకొన్న మహా చీకటి అనుసంధాన కలవరపు శ్వాసల కుదుపుకి ..
నెరవేరని మాటల మధ్య గంటలని దాటి కప్పుకున్న నిద్ర పూర్వ గ్రహణ మూర్తుల
కల్లోలంలో పది.. గట్టు తెలియని దీపాల సగం వనుకు వడపోసిన అద్దం ..
దూరంలో స్మశానం చూపిస్తూ....అదే శరీరం కావాలని అద్దాన్ని పగల గొట్టి .. అరుస్తూ
.............................
సాఫల్య దీపాలని సరి చేసి .. నిద్ర ధూపాల మధ్య చిక్కుకొన్న మాటలని కట్టుకొంటూ..
మూత పెట్టిన కంటి కబురు ... లోపల నిద్ర చెరిగిన నిప్పులని .. జోడించి పెట్టుకొన్న పడక ..
. మార్చేసిన ఇంటిని .. కిటికీలకు నింపిన కథకి నిలిచి పోయిన రంగుల వెంట
ఋణం ఆరిపోయిన కబురు.. మళ్ళీ తెచ్చుకోలేని నిద్ర ఖాతాని కనిపెట్టి ఉసురు పోసుకొంటూ
కలబోసుకొన్న చావు రాట్నాల బట్టని చుట్టిన కొండలని కాదని .. కలకి దుప్పటి పర్చిన మంచు ఊళలు
నది అవన్నీ తీసేసి స్నానానికి రమ్మన్నప్పుడు మాటలు కొంచెం సిగ్గుపడి . చితుల మునక
కథలకి ఒల పోసుకున్న ఆయాసం మందగించిన రైలులో మరేదో కల కనిపించక ..
విరిగిన హద్దుల్లో కూడిన దోష చూపుల గుట్టుని కట్టుకొంటూ.. నిగర్భ మాయా సంధికి చేర్చి ఉంచిన సిగ్గు..
నింపి తెచ్చుకొన్న నటనలని దులుపుతూ.. అవధికి నెట్టిన కలని తాగి ...బోర్లా పడ్డ గోళం
. సొమ్మసిల్లిన మాటలని తీసి తెచ్చుకొన్న కుదురుతో.. నుదురు పగిలిన కంటి కబురు
అంపకాలని దాటించి పెట్టుకొన్న శుభ్ర నివేళ రాతల్లో తెర్చుకొన్న గుమ్మాలని తిప్పి పెట్టుకొంటూ..
లోబడని కంటి శోధనని వద్దని .. చెంపలపై చెమర్చిన తీరిక మందలింపుని కప్పి పెట్టుకొని..
చెదిరిన విస విసలతో చేర్చిన నల్లని కొండలని వారగా పెట్టిన రైలుకి .. పోత పోసిన స్టేషన్ కూతలతో..
మంచు కాలిన నది పై పొగని కట్టి.. కూపీల్లో పడి.. ఆవిరి పట్టిన కిటికీలని కళ్ళలో నానబెట్టి ..
మసి పూసిన నోటి చివర పెద్ద మాటలు....అందిపోసుకొన్న అలసట కరిగిన నిద్ర గోపురాల దొంతర
దులిపిన నిద్రలతో .. పీల్చి పెట్టుకొన్న చీకటి అనుసంధాన రాత్రుల్ని కప్పుకొని.. తేల్చిన వినికిడి..
.......................
సన్నాహాలు చేయని చీకటిని వదులు చేసి .. పలవరపు నిద్ర నదిని .. కథ వరకు చేర్చిన మత్తు ఊడల
కన్నుని పాతుకొని.. ఉండలేక పోయిన నిష్ఠ నిగ్రహాల బొమ్మ కళ్ళతో కల ఆదుకొని చెలరేగి
ఓడిపోయిన కలకి నిండిన రంగుల ముద్ద కాటుక రేవులో నానిపోతూ .. నదిని చల్ల చేసాక
పోలిక తెలియని ఆందోళ మూర్తుల ఖనన పేటికల ఇనుప కాళ్ళని.. చెక్క చక్రాల ఇంటి గడపని..
జోడించి చేసుకొన్నా ఒప్పందాల కుమిలివేతని అరగదీసి...సాగదీసిన చీకటి
ఆ దగ్గరలో వినిపించిన గది చుట్టూ గడ్డకట్టిన నుదిటిలోదిద్దుకొన్న మాటలు.. చెలమార్పులు
సన్నని పూసలతో అల్లుకున్న గొంతుని కుదిపి.. ఇగిరిన చూపు బరువు నిద్రకి దోషం తీసి .
తనకి ఇదే పుట్టుకని నవ్వి మళ్ళీ చెప్పుకొంది. వెనక నుంచి తర్వాత రా ... అంది.....

పడిపోయిన కళ్ళని .. వంతులని పోసుకున్న దేహ శీర్ష్యం తాకి.. నిలువెల్లా ముక్కలై ..
కుదిపిన నిద్ర దర్శన మోతాదుల కూర్పుని సరిచేసి పెట్టుకొంటూ.. నిడివి మోతల రొద
గ్రహణ తీరికల బరువుని రుద్దిన స్మశానం పెద్ద హోరుతో పరుగులు పెట్టి.. రైలుగా మారి..
నదిని చీల్చుకొంటూ.. చావు కలని చుట్టిన నొప్పికి బూజు దులిపి . శ్వాసని తొరిపి వెచ్చజేసి.
కథలో ఉండిపోయిన దేహ ఋణం కట్టు తెంచుకున్న మాటలని పోసుకొంటూ..
చీకటి అనుగమన సాధన ఏడ్చి.. కథని మోసి తెచ్చుకొన్న పగటి దుమారం కట్టుకొన్న పులకింతతో .
. అర్ధకపు నిద్ర నదులని తవ్వి.. కప్పుకు పోయిన నిస్పృహ రాళ్లతో కౌగిలి తిప్పి పెట్టుకొన్న
నిరాశ చిత్రాల లయంలో పేరుకున్న నిషిద్ధ తమక గంటలని ఎగదోసి ఏడ్చుకొంటూ..
ఆ మార్పుకి మిగిలిన ఇల్లు ఇక్కడే పడి ఉంది.. రమ్మని పిలుస్తూ.........

.......................

## ఏరువాకల రథం .. కలిపిన అన్నం .. పెరుగు కుండ

ఎవరో ఒకరిగా స్మశానం చేరుకున్నాక .. భయం విరగదీసుకొన్న కొండ .. తోడుకున్న పెరుగు కుండ
వాన గుట్టుతో కొంచెంగా పగిలి .. మాట చుట్టూ కాల్చి పోయిన నిద్ర గుర్రుని పండిస్తూ ..
తేరుకోవడానికి లేని నిషిద్ధ ముఖాల కైపుని కట్టుకొని.. అర్ధ చాపల్య విస్తరణ ముట్టడికి చేర్చిన దృష్టి
ఇగిరిపోయిన కలకి రెండో వర్ణ హద్దుకి చేసిన కలతని కూర్చి.. దృష్టి మైకం కమ్మిన నడకతో..
హద్దులే తెలియని చీకటి ఋణం తీర్చుకొన్న మాటలని దులిపి.. పట్టుకొన్న నది నాభిలోని పరిమళం
పైన కమ్మిన పొగలని దాటుకొని.. ఊరు వేలాడిన నదితో.. గాల్పు కొట్టిన ఆ ఒడ్డుని కూలదోసి ఏడుస్తూ
విడిపోయిన ఒప్పందాల మధ్య మునిగిపోతూ.. తలపోటుతో కోరిన రక్షా చిత్రాల నిడవడి పోకడ
కైపుని మోసి తెచ్చుకొన్న విరుపుని పోగొట్టుకొని.. ఇదే కథగా మాట తీసుకొని.. కంధర
నిండాలని ఆరబెట్టినా కన్నుకి చివర చేరిన నిప్పుని ఊదుకోని.. ఇంకిపోయిన కూతవేటు దూరంలో ..
పేటిక వదిలిన ఏరువాకల రథం .. నది తనకి ఏమీ తెలియని చోటులోకి వెళ్ళిపోయి . కొండ ఊగి..
దుఃఖం చెదరగొట్టిన శబ్ద నిద్ర ల కథని నేర్పి మళ్ళీ ఆ మాటని కూడా వినకుండా... వెళ్ళిపోతూ...

గాటన పడ్డ అనుమాన రాతలు కాస్త పక్కకిలాగి.. మరో నిద్ర దర్శన ముఖంగా లేని
చేమార్పుని తట్టుకొని.. నిద్ర వాకిట దర్శన కృతిని పట్టుకొని.. సాగదీసిన కథకి ..
వాలిన చావు గడపలో పోసుకున్న స్నాన కూర్పుల మంటని పోగేసుకొని.. ఇంకిపోయిన గుండాలతో ..
ఆది పోలికల మాటలని కడిగి .. అంత ఎత్తు గురుత్వ ఝాము తుడుచుకొన్న మసక రేవులు.

...........................

చిత్రం నమిలేసిన శరీరం భయంలో ఊగుతూ.. నిద్ర ధ్వనికి కాపడం పెట్టిన ఊపిరి జాడలు...
అవధి కూల్చిన కంటి పరీక్ష పట్టుకొన్న నిద్ర ఝాముల ముట్టడికి జోడించిన మసక కన్నుతో..
చూపు వదిలిన నిద్ర దారిలో కల అడ్డం పడి. లాక్కుపోలేక ఓడిపోతూ.. కథ మూటలు
చలన మండపంలో నిలువుగా చేరిన చీకటి నిద్ర మాత్రలు కరిగిన సమయ నింపుపోతలని
చెదరగొట్టి .. కనబడని నిద్ర సాధనకి మార్చిన కథతో ఎదురుపడి.. గొంతు తడితో కలిసి....
చీకటి పోసుకున్న నిరుటి హద్దుని కలుసుకొని.. మాటలని దులిపి .. కథల తలుపు తెరిచి....
కరకు నిద్రల గండం తప్పించుకున్న ఆపదని వడపోస్తూ.. కలిపి చేసుకొన్న నిర్ణయాలని తట్టుకొని .
. కలకి పోతపోసి పెట్టుకొన్న పునాదులని లాక్కొంటూ.. రుణ తాకిడికి తేరుకోలేని భూమి .. విస్తడ
రెండో కలతని సరిచేసి .. కప్పుకున్న నిద్ర భూమి పులకింపుని జోడించి...కౌగిలి పంటలు
కప్పిన శ్వాసని చితిలో ఉంచి పొట్లం కడుతూ ... సడి చెయ్యని నిద్ర గ్రహణ మండలపు చిత్తడి
కలిపిన అన్నం ఎర్రగా ఐపోయాక .. తను వచ్చివెళ్లిందన్నప్పుడు.. అక్కడ ఇల్లే లేదు
మళ్ళీ ఈ తెలియని భయమెందుకని ఎవరో వెనక నుంచి నల్లగా .. స్మశాన జాతరకి వేలు చూపిస్తూ..
పులుపు పట్టిన చీకటిని దులుపుకొని నవ్వుతారు. పగకి రాలిన మహా కదిలికల ఎండని కాదని ..
పట్టు తప్పిన కునుకుతో రాలిన కెరటాల కొప్పుని దువ్వుకొని.. నది ఇల్లుని వదిలిన దీవి దూరంలో ..
చిక్కుకొని....నిస్సా రేవుల కల్లోలంలో తలమునకలై.. పట్టుదొరక ఎగిరిపోతూ.. కాటుక సుడి
ఇష్టం పోసుకున్న మహా నాలికల వరం.. దీవెనల గుట్టల వెనక ముహూర్తం...

..........................

కొంచెం ఆ పైన వాన దట్టపు కొండ మధ్యలోంచి దించిన పెరుగు కుండ.. ఉట్టి నీరు
నాలిక చాపి చూస్తున్న స్మశానం .. భయం నల్లగా మరుగుతూ.. శోధన మార్చి పెట్టుకొన్న
దీపాల కంటి సాగదీసి .. కునుకు కార్చిన ఝాము మందలింపులో పడి కదిలే శ్వాసకి
చెంపల బరువులో పాట కరిగిన స్మశాన గాలికి నీలిగి చితి మోసిన భయం..అభయం
కుండలు సర్దిన ఇంటిలో చీకటి పోల్చిన పోటు భావి మోసిన అలికిడి మంతనాలు
అలవాలపు పొట్టి గొంతులు చెదిరిన కొంచెం గట్టు పట్టిన నిద్ర సాగుల నవ్వు.. ఏక సారం .
. నివేద భూమిలో మోసి తెచ్చుకొన్న ఆపద .. కదిలే రుణపు ముట్టడికి చేర్చిన పునాదులని
కాదని జోడించి పోయిన కక్ష్యలు .. మధ్యలో దూరం జరుపుకొని చూసిన చీకటి అంటు రాతలు.

ఇక్కడ కొన్ని తప్పించుకోలేని నివేశ రాత్రులు .. కట్టి పడేసిన సంధి సూత్రాల విరుపులు.

. లోబడని ముఖాలతో మాటలని వదులుకొని ఒడిపోయిన చూపులు ...తలపోత కక్ష్యలు

. దాచేసిన అక్కడి చావులతో .. చెరిపేసుకొన్న నిద్ర మూర్తుల కల్లోలం చేర్చుకొన్న

ఆయుధ గమనాల ముట్టడి కి చేర్చుకొన్న చీకటి పూతలు. తెలిసి పాలిపోతాయి

..................

## కలస్థిత పునః .. వీస్లీత నిహీల .. కదిలే సన్న గొంతులు

ఆగిపోవడమనే వెకిలి నింద కూలినపుడు.. గది చుట్టూ ముళ్ళు గుచ్చి వేలాడదీసిన కళ్ళు ఏడ్చి

చెప్పుకొన్న .. మట్టి గోతాములు దాచిన పేటికల కల ఏడ్చి.. కదిలి .. ఋణపడ్డ నదిలో వదిలిన దీవి

నిద్ర రాట్నపు ముట్టడికి చెదిరిన రుణ పట్టుని తాగి.. సంధి మాత్రపు చీకటి నిర్ఘనల కట్టు తెంచుకున్న

నిద్ర నమూనాల కేకని వడపోసి .. రెండో వీధిలో కుదుర్చుకున్న మాటల ఒప్పంద ముద్రలని

తుడుచుకొని.. కాస్త తప్పించుకు తిరిగిన నిద్ర విరుపులు కక్ష్యని దాటుకొంటూ.. శిధిల భాషణ నిప్పు..

గతి పడగలు విప్పినా మంచు దుప్పట్ల చితి ఎంతకీ వెలగక .. నదికి చుట్టి పెట్టిన దేహం అలానే

ఉండిపోయింది. ఇంకొకరికి తెలియని కథని ఒప్పుకొని తడిచిపోతారు...నిశి బజారుల రుణపు కేక

చీకటి అప్పగించిన కదలికనే తప్పుపడుతూ.. మరింత నల్లబెట్టిన దుఃఖం.... చేతులతో నలుపుకొని

కలస్థిత పునః వారధి పట్టుకొన్న నల్ల మైదానాల పట్టా విడుపుని కట్టుకొని.. మంత్ర నిధుల ఎత్తుగడ

నరాల తిమ్మిరి గతికి జోడించి పెట్టుకొన్న కొండల మధ్య కూరుకు పోయిన కాటుక చెట్ల వరం తో చీకటి

మరింత చిక్కబడి.. చిక్కుకు పోయిన కలని.. ఉండమని అనక ... వెళ్ళడమూ చూడలేక వదిలేస్తుంది.

హద్దు చెదిరిన కంటి శీతల వణుకుని స్మశానంలో వదిలి.. రెండు కొండలూ దూరం జరిగాయి
నది మళ్ళీ అటు చూడకుండా వెళ్ళిపోతుంది.. నిశ్చిత గ్రహణ ఊర్పులు పొద్దుని చూసుకొంటాయి
ఎక్కువ నిస్పృహ కట్టిన గోడలని వద్దని కదిలే చేతుల నిందని వడపోసి పెట్టుకొంటూ..
తేరుకోలేని దేహ గుహలో ఊడ్చిన మంటని తిప్పుకొని.. తడిచిన గోడలమధ్య చెమట నిండిన చితి..
పరిమళా దీర్ఘ రాత్రిలోకి పాడుకొంటూ.. సంబంధ నిద్ర లేని అసమాస నిద్ర తీరికలని జోడించిన
పెద్ద కళల దుమారంలో శ్వాస మార్చిన నది.. చావు భయాన్ని పలకరిస్తున్న కొండ.

.........................

ఒకేఒక మహా భ్రమణ కౌగిలి .. ఏళ్ళ అనుభవంగా పండి.. కక్ష్యలు నింపిన వానని కుండలకి ఎత్తి
దుఃఖం తేరుకొని కట్టుబాటుని తుడిచి.. కన్ను పోసుకున్న చెమట కుండలిని పదవులకి కట్టి..
అదే చితి బూడిదని నమ్మబలికిన స్మశానం బట్టలు మార్చుకొని.. భావిలోకి మళ్ళీ దూకి బయటకి రాక
రెండో సముద్ర ముంపులో వేలాడిన కథతో పోసుకున్న నిద్ర రీతుల కన్నుని నేసుకొన్న
ఛాతీల బరువుకి .. గాలి నింపుకోలేక .. ఆలాప మండల ద్యుతిని మోసిన నిన్నటి గాబు వాసనకి
ఏడ్చిన ఇల్లు వీస్లీత నిహీల .. రుణ బొంగరమై ఊగే నిద్ర మూర్తుల గదికి నేసిన మత్తు పడగలు
కదలికనే కట్టుకొంటూ.. మరో సన్నాహా ముంపునీ కట్టుకొని .. విసిరి వేగిన నదిని కలుసుకొని
అక్కడే మాటకి రెండదో ఋణం పోసి ఉడకబెట్టిన కంటిలో తూగుతూ.. తూలి పడి...
నిక్కచ్చి గండాలు ఒరిసి పోయిన బొమ్మ పాటలో కదిలిన మంచు కొండలకి పూనిన గత్తర
రుణపడటం తెలియని చీకటికి.. తడిచిన గదిని అద్ది తీసిన ఏమార్పు ద్రవ మూర్తుల కట్టడి ..
అక్కడ సగం.. ఇక్కడ సగం అతకలేక.. పొగ గోడల రంగు తెలుసుకోలేక.. నివాళి మూటలతో ,,
హద్దు చెరిపిన మాటలకి నాలిక తడిపి.. రెండు గడపల కూర్పు మించిన చూపుకి నివారని
ఉండిపొమ్మని చెప్పలేక గది వణికిపోతూ.. ఇంటిని దూరం చేసుకొని.. సలబోత నిడివి నిందలు
కలని దూరం చేసి తప్పించుకు తిరుగుతూ .. వినిపోవడం లేక ఉండిపోవడం చెప్పుకొని..

...............................

కదిలే సన్న గొంతులు ... నిశ్వాస రంగు పూతలు కరిగి మంచు ఊలతో దొరికిన కథని ఊపుకొంటూ..
ధునిలో పడిన కలని నెట్టుకొని .. సమయ ఆవేశంలో పికిలిన వణుకు గొంతుని కుదిపి..
భయం మరో పునాదిని ఒప్పుకొని చితి బయట కాపలా .. కాస్తూ.. వస్తున్నా అతిథికి వెచ్చని నిప్పుని వడ్డించి..
కొండ పై నుంచి కోసి ఉంచుకొన్న కలనీ కప్పి.. చూపుని వదిలేయమని .. పట్టుతప్పి...
దోసిలి ఒగ్గి.. తెల్ల నవ్వులోంచి ఎర్ర ప్రవాహం రాల్చి.. చెదిరి పోయిన గుడిని .. తలుపులు కట్టిన ఊడలని
ఊడదీసుకొంటూ.. నింపాయిన మాటలని కుదిపి .. నెట్టుకొస్తున్న నిద్ర జాగారాల కంటి రాతలు
నసిగిన నిద్ర రాత్రుల కైపుని కాగబెట్టి.. తీరిక లేని నిద్ర నిందని కప్పుకొని విషయా నిద్ర గీతాలని
తుడిచిన కంగారుని కాదని .. ముడి బిగిసిన కునుకుని అలవాటుగా చుట్టుకొంటూ..

నిషేధ గంభీర నిద్ర ఒడిలో పడి .. కాటుక మడి పండక .. చక్కటి కల మసకలని జల్లించుకొని..
సంభాళించుకొన్న మసక నీటి కెరటాలని తోడుకొంటూ .. కొట్టి చేసుకొన్న గోడల నిడివి గోతులు...
చెదిరిన మూల చూపుల వేడిని తిప్పుకొంటూ.. నిద్ర చప్పుడు వినకుండా చీకటిని తాగి ..
మళ్ళీ చేరదీసుకొన్న నటనలని .. బట్టని మార్చుకొని.. పొందిక చేరని నలుపు దట్టపు కళతో..
హద్దు తాగిన తూలుతో....అనుకోని విడిచి పెట్టిన స్మశాన మల్లింపులని దగ్గరకి లాగి..
భూమికి వంతు పాడిన చూపుని కట్టుకొంటూ.. తెల్ల చీకటి తేరుకోలేని నిద్ర మూతల మధ్య
మట్టి కుండ కదులుతూ. మట్టి రుణాలు కోసుకొన్న.. చితి మంటని అందుకొన్నాక ..
ఏడ్చిన నది ఆవిరై కట్టుకొన్న పునాదులు.. చెల్లిపోయిన ఆకర్షణల పట్టుని కట్టుకొంటూ వెళ్లిపోతాయి

.................. 14.3.2006